Volume V
Book No. 2

9th August, 1988
Tuesday
(18 Sravan, 1910 S.E.)

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | | | Pages |
|---|---|---|---|
| 1. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | .... | 155 |
| 2. | స్వల్పవ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు | .... | 187 |
| 3. | సమాచారం నిమిత్తం కోరిన అంశం : | | |
| | క్లినిక్కులలో ద్రవరూప మందుల కొరత గురించి | .... | 195 |
| 4. | సభా కార్యక్రమము | .... | 196 |
| 5. | రూలు - 304 క్రింద ప్రభుత్వము | | |
| | దృష్టికి తెనుకువచ్చిన విషయములు : | .... | 199 |
| | (1) శ్రీమతి శ్రీదేవి మృతిని గురించి | .... | 199 |
| | (2) ఏలేరు సొరంగం కూలిపోవుట గూర్చి | .... | 202 |
| 6. | సభా సమక్షమునందు వుంచిన పత్రములు | .... | 211 |
| 7. | 1988 - 89 సం.నకు వార్షిక ఆదాయ, వ్యయపట్టిక ( బడ్జెటు ) | | |
| | 1988 - 89వ సం.నకు గ్రాంట్లకొరకు అభ్యర్ధన | | |
| | అభ్యర్ధన నెం. XLVIII పౌరసరఫరాల పరిపాలన | | |
| | అభ్యర్ధన. నెం. XXXI వ్యవసాయం | | |
| | అభ్యర్ధన నెం. XXXV సహకారం | | |
| | అభ్యర్ధన నెం. XXXIV అడవులు | | |
| | అభ్యర్ధన నెం. XXXII పశు సంవర్ధన | | |
| | అభ్యర్ధన నెం. XXXIII మత్స్య పరిశ్రమ | | |
| | (ప్రతిపాదించబడినవి) | .... | 212 |

[Continued on 3rd cover]

Printed by the Director of Printing, Government of Andhra Pradesh, Hyderabad at Kamalambika Press, Nellore on behalf of M/s. Nellore Printers Association Nellore.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి : | శ్రీ జి. నారాయణరావు |
| ఉప సభాపతి : | శ్రీ ఏ. వి. సూర్యనారాయణ రాజు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక : | శ్రీ బషీరుద్దీన్ బాబుఖాన్ |
| | శ్రీ ఏ. మహీపాల్ రెడ్డి |
| | శ్రీ కె. వివేకానంద |
| | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | శ్రీ శివరావు షేట్కార్ |
| | శ్రీ డి. చిన్న మల్లయ్య |
| కార్యదర్శి : | శ్రీ ఇ. సదాశివరెడ్డి |
| సంయుక్త కార్యదర్శులు : | శ్రీ ఏ. వి. జి. కృష్ణమూర్తి |
| | శ్రీ వి. వెంకటేశన్ |
| ఉప కార్యదర్శులు : | శ్రీ పి. సత్యనారాయణశాస్త్రి |
| | శ్రీ పి. వి. కె. ఎల్. ఎన్. వి. రాఘవశర్మ |
| | శ్రీ కె. ఆర్. గోపాల్ |
| సహాయ కార్యదర్శులు : | శ్రీ టి. మురళీధరరావు |
| | శ్రీ వి. వి. భాస్కరరావు |
| | శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి |
| | శ్రీ బి. కె. రామారావు |
| | శ్రీమతి ఎస్. జి. సుమిత్రాబాయి |
| | శ్రీ ఏ. ఈశ్వరశాస్త్రి |
| | శ్రీ ఏ. పద్మనాభన్ |
| | శ్రీ జి. సూర్యనారాయణ రెడ్డి |
| | శ్రీమతి ఎం. వి. యస్. జయలక్ష్మి |
| చీఫ్ రిపోర్టర్ : | శ్రీ ఎం. హెచ్. కేశవరావు |

8. విద్యుచ్ఛక్తి శాఖామంత్రి వేసిన ప్రకటన
—రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి గురించి .... 227

9. 1988–89 సం.నకు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెటు) .... 229
1988–89 సం.నకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

XLV శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన, పరికరాలు
XXXVII నీటి పారుదల.
XXXVIII చిన్న తరహా నీటి పారుదల
XXXIX విద్యుచ్ఛక్తి అభివృద్ధి. .... 229

—

(కొనసాగుతున్నది)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారము, 9 ఆగస్టు, 1988 వాల్యూం V నంబరు-2
శక సం. 1910 (శ్రావణం-18)

Tuesday 9 th August, 1988 Volume V No.-2
(18 Sravan, 1910 S. E.)

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

పదకొండవ సమావేశము: పన్నెండవ రోజు

మంగళవారము, 9 ఆగస్టు, 1988.

సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### ప్రొద్దుటూరు గౌరీశంకర్ కళాశాలలో ఎస్. సి. ల కొరకు ప్రత్యేకించిన నిధుల దుర్వినియోగము

111—

*9553— సర్వశ్రీ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్) పి. సుబ్బయ్య, (పలమనేరు) కె. ఎర్రనాయుడు, (హరిశ్చంద్రాపురం) ఎస్. సత్యనారాయణ, (సికింద్రాబాద్) కె. సత్యనారాయణ, (ఇబ్రహీం పట్నం) కె. హరీశ్వర రెడ్డి (పర్గి) ఎ. చంద్రశేఖర్, (వికారబాద్) సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కడప జిల్లా, ప్రొద్దుటూరు గౌరీశంకర్ జూనియర్ కళాశాలలో, తప్పుడు హాజరు పట్టికపై 10 లక్షల రూపాయలను తీసికొని దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా:

* An astrisk before the name indicates confirmation by the member·

(అ) సంబంధిత అధికారుల ఆశీర్వాదములతో హాస్టలులోలేని అనుసూచిత వర్గముల విద్యార్థుల పేర్లను అట్టి తప్పుడు హాజరు పట్టికలో చూపడం జరుగుతున్నదా;

(ఇ) అయినచో, దానిపై తీసికొన్న చర్య ఏమి?

సాంఘిక సంక్షేమశాఖా మంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి):—

(అ) అవునండీ.

(ఆ) అవునండీ,

(ఇ) సంబంధిత అధికారులపై 5-4-88 తేది సాంఘిక సంక్షేమ (ఎ) శాఖ జి. ఓ. ఆర్. టి. నెం. 178 లో విచారణ జరగవలసివుండగా, వారిని సస్పెన్షనులో వుంచడం జరిగింది. 25-6-88 తేది సాంఘిక సంక్షేమ (ఎ) శాఖ. ఆర్. టి. నెం. 391 జి. ఓ. లో కడపజిల్లా జాయింటు కలెక్టరును విచారణాధికారిగా నియమించడం అయింది విచారణాధికారినుండి నివేదిక అందవలసి వున్నది.

శ్రీ కె. హరీశ్వరరెడ్డి: ఈ గౌరీశంకర్ జూనియర్ కళాశాలలో ఎన్నో లక్షల రూపాయల దుర్వినియోగం జరిగింది. ఎన్నో తప్పుడు పేర్లు పెట్టి దుర్వినియోగం చేశారు. ఇలా ఎన్ని లక్షల దుర్వినియోగం జరిగింది? ఇప్పుడు వారికి ప్రిలిమినరి ఇన్ఫర్మేషన్ వచ్చి ఉండవచ్చు. అదే విధంగా లేని విద్యార్థుల పేర్లు తప్పుడుగా పెట్టిచేయడం వల్ల ప్రభుత్వ డబ్బు ఎంత దుర్వినియోగం జరిగింది? ఈ విచారణ కమిటీ ఎంక్వయిరీ ఎప్పటిలోగా పూర్తి చేస్తుందో దయచేసి చెపుతారా?

శ్రీమతి కె. ప్రతిభాభారతి:— జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌వారు 21-5-87 న జిల్లా విజిలెన్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్, కర్నూలువారిని ఎంక్వయిరీ చేయమని చెప్పడం జరిగింది. తద్వారా వారు ఎంక్వయిరీ చేసి 13-2-88 న నివేదికను జి. ఎ. డి. వారికి పంపించారు. వారియొక్క రిపోర్టులో రు. 10 లక్షల ఫ్రాడ్ జరిగిందని వారు తెలియజేసారు. 1985-86. 1986 - 87 సంవత్సరాలలో రు. 2,99,612, 1987 - 88 లో 7,38,000- మొత్తం రు. 10 లక్షల ఫ్రాడ్ జరిగిందని చెప్పారు. తద్వారా డిపార్ట్‌మెంట్‌వారు 5-4-88 న డెప్యూటీ డైరక్టర్, కడప, శ్రీ గురప్పను, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీ ఎస్. కె. వేణుగోపాల్‌ను, శ్రీ ఎస్. రంగయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిని, శ్రీ ఎమ్. నవీన్‌చందర్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేశారు. వీరిని 5-4-88 న సస్పెండ్ చేశారని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

డాక్టర్ కె. వీరయ్య (వేమూరు):- ఈ సమస్య చాలా తీవ్రమైనది. మంచి ప్రశ్న వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కాలేజీలోను లక్షలాది రూపాయల దుర్వినియోగం జరుగుతోంది. తెనాలిలో డాక్టర్ అంబేద్కర్ జూనియర్ కళాశాల ఉంది. గత సంవత్సరం ఎస్. వి. హాస్టల్‌కి సంబంధించి వారు. రు. 25 లక్షలు డ్రా చేసి రు. 10 లక్షలు పిల్లలకు పంచి ఇవ్వలేదు. మూడు సంవత్సరాల లెక్క చూస్తే రు. 40 లక్షలు, రు. 50 లక్షలు కాజేసినట్లు ఉంది. దీనిపై వెంటనే ఆ ప్రిన్సిపాల్‌మీద ఆ కరస్పాండెంట్‌మీద వెంటనే ఏక్షన్ తీసుకోవలసినదిగా మంత్రిగారిని అభ్యర్థిస్తున్నాను. దీని విషయములో రాష్ట్ర వ్యాప్తముగా సర్వేచేసి ఇలా కోట్లాది రూపాయలు దుర్వినియోగం కాకుండా చూడాలని మనవి చేస్తున్నాను.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- విజిలెన్స్ వారు రికమెండ్ చేసిన అన్ని కేసులలో సస్పెండ్ చేయడం జరిగింది. సస్పెండ్ చేస్తాముకూడా. గౌరవసభ్యులు ఏదైతే తెలియజేసారో అది స్పెసిఫిక్‌గా తెలియజేసినట్లయితే ఆకేసు నేను ఎంక్వయిరీ చేయిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- కంప్లయింట్‌చేయడం. తరువాత సస్పెండ్ చేయడం బాగానే ఉంది. 10 లక్షలు తిన్నవాడిని సస్పెండ్‌చేస్తే అతనికి వచ్చిన నష్టం లేదు. కొన్నాళ్ల తరువాత తిన్నగా తిరిగి అపాయింట్ అవుతాడు. అతను తిన్న డబ్బును వసూలు చేయడానికి అతని ఆస్తులను జప్తు చేసే ప్రయత్నం చేయకపోతే ఏమి లాభం?

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- ఫైనల్ రిపోర్ట్ వచ్చిన తరువాత ఏవిధంగా రికవరి చేయాలనేది చూస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఈ ఫైనల్ రిపోర్టు వచ్చేసరికి అక్కడ ఆస్థి మిగలదు. డబ్బుతిన్నాడని. ప్రయిమా వేసి ఉందని అంగీకరించిన తరువాత డబ్బు వసూలు చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? సస్పెండ్ చేయడంవల్ల అతనికి నష్టం లేదు ప్రభుత్వానికి ఉపయోగం లేదు. 10 లక్షలు తిన్నాడు. లక్ష భోజ్యాలు తిన్నవాడిని ఒక భోజ్యం లెక్కా అన్నట్లుగా ఉంది 10 లక్షలు తిన్నవాడిని సస్పెండ్‌చేస్తే లెక్కఏమిటి? మీరు దయచేసి ఇప్పటికైనా అతని ఆస్థి జప్తుచేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- ఆస్తిని జప్తుచేసి వారిదగ్గర నుంచి రికవరి చేయడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. అయితే ఫైనల్ రిపోర్టు రావలసి ఉంది. రెండు నెలల్లో రిపోర్టు ఇవ్వమని జాయింట్ కలెక్టర్ గారికి చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఈ లోపల ఆస్థి పోతుంది.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:— నేను గౌరవసభ్యులకు తెలియజేసాను. వెంటనే సస్పెండ్‌చేయడం జరిగింది. రిపోర్టు రెండు నెలల్లో ఇవ్వమని జాయింట్ కలెక్టర్‌గారికి చెప్పాము. గౌరవసభ్యులు ఆస్తులు జప్తులుచేసి ఆవిధంగా పరిష్కారం చేయాలని అన్నారు. ఈ విషయాన్నికూడా పరిశీలించడం జరుగుతుంది.

శ్రీమతి రజనరమణి :- (విశాఖపట్నం-2):- ఎస్. వి. బి. వి. లకు ఇచ్చే ఫండ్స్ దుర్వినియోగం జరుగుతున్నాయన్న విషయం ప్రభుత్వానికి తెలుస్తూనే ఉన్నది. మరి ఏదైనా దృష్టికి వచ్చినప్పుడు ఏక్షన్ తీసుకోవడం, సస్పెండ్ చేయడం కాకుండా ప్రత్యేకంగా దానికి ఒక సెల్ ఏర్పాటుచేసి ఎటువంటి మిస ప్రోప్రియేషన్. మిస్‌యూజ్ జరగకుండా ఉండడానికి ఏదైనా ఆలోచన ప్రభుత్వ దృష్టిలో ఉందా అనేటటువంటిది మంత్రిగారు తెలియజేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:— కలెక్టర్స్ రెవ్యూచేయడం జరుగుతూ ఉంది. ఐనా మిస్‌యూజ్ జరుగుతున్నాయి ఫండ్స్ అంటున్నారు. గౌరవ సభ్యురాలు చేసిన సూచన పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ వి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్):- ఇప్పుడు సభ్యులు అందరు ఆందోళన వ్యక్తం చేశారు. బి. ఎ. ఎస్. టి., ఎస్. వి. లకు మనము స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాము. అక్కడ కాలేజీలలో చదవకుండా అక్కడ ఉన్నటువంటి ప్రిన్సిపాల్స్. లెక్చరర్స్ ఫండ్స్ మిస్‌యూజ్‌చేయడం జరుగుతోంది. ఇది జరగకుండాఉండాలిఅంటే ప్రతి స్టూడెంటును ప్రతి నెల స్కాలర్‌షిప్‌కి సర్టిఫికేట్ పెట్టమనండి. ఆ సర్టిఫికేట్ కాలేజీ ప్రిన్సిపాల్‌నుంచి తీసుకొని పెట్టాలి లేకపోతే లేదంటే మనము దీనిని అరికట్టవచ్చు.లేకపోతే ఎవరినో సస్పెండ్ చేశామంటే ఒకటి రెండు కేసులు కాదు. ఇది రాష్ట్రం మొత్తానికిసంబంధించినది కాబట్టి ఈ విషయం ఆలోచిస్తారా?

శ్రీమతి కె. ప్రతిభాభారతి:— అసలు ఫ్రాడ్ జరిగినటువంటిది ఈ ప్రిన్సిపాల్ డెప్యూటీ డైరక్టర్‌తో కుమ్మక్కయి చేసినటువంటిది. కాబట్టి అసలు ఫ్రాడ్ అనేటటువంటిది జరగకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):— ఇంత పెద్ద ఎత్తున ఫ్రాడ్ జరిగినప్పుడు ప్రభుత్వానికి ప్రయిమా ఫేసీ ఉందని స్పష్టమయినప్పుడు సస్పెండ్ చేసి వారి దగ్గర అస్తులు జప్తుచేసి తీసుకోవడం కాదు. ఆచర్యలకు వీలుఉండదుకూడా. చట్ట ప్రకారంగా వీలులేదు ఎ. సి. బికి అప్పగించి క్రిమినల్ ప్రొసిక్యూషన్ కొరకు ప్రభుత్వం వెంటనే ఏక్షన్ తీసుకుంటే అన్నీ బయటపడతాయి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చేయవచ్చును. ఆ విధంగా చేయడం జరుగుతుంది.

ఉ॥ 8-40

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- క్రిమినల్ యాక్షన్ తీసుకోమనండి. ఎ. సి. బి. కి కేసు ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్:- సింపుల్ కేస్ ఆఫ్ బ్రీచ్ ఆఫ్ మిస్ ప్రొప్రియేషన్, క్రిమినల్ బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్, వెంటనే ప్రాసిక్యూట్ చేస్తే సరిపోతుంది కదా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి: తప్పకుండా ప్రాసిక్యూట్ చేస్తాము.

## కట్టు బానిసల పునరావాసంలో నిధుల అపహరణ

112—

* 8823 - సర్వశ్రీ సి. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), జి. యదగిరిరెడ్డి (రామన్నపేట): సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) మెదక్ జిల్లా, శివంపేట రెవిన్యూ మండలంలోని పిలుట్ల గ్రామంలో 120 మంది కట్టు బానిసల ఆర్థిక సముద్ధరణ పేరుతో లక్షలాది రూపాయలు అపహరింపబడిన విషయం వాస్తవమేనా;

(ఆ) అనధికారులు మరియు సర్పంచ్‌తో పాటు శివం పేట మండల రెవిన్యూ అధికారి బూటకపు కట్టు బానిసలను గుర్తించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, బూటకపు కట్టు బానిసలను గుర్తించినందుకు అధికారులపైన మరియు వారికిచ్చిన మొత్తాలను తిరిగి రాబట్టుటకు కూడా తీసుకున్న చర్య ఏమి ?

(అ)శ్రీమతి కె. ప్రతిభా భారతి :- లేదండీ, మండల అభివృద్ధి అధికారి ద్వారా శివంపేట రెవిన్యూ మండలం, పిలుట్ల గ్రామంలోని 56 మంది వెట్టి కార్మికులకు మాత్రమే రూ. 3.22 లక్షల వ్యయంతో పునరావాసం కల్పించడమయింది. ఆర్థిక సహాయ పథకం పేరుతో నిధులేవీ దుర్వినియోగం జరుగలేదు.

(ఆ) ఈ వాస్తవానికి సాక్షాధారం లేదు.

(ఇ) మండల రెవిన్యూ అధికారి క్షుణ్ణంగా దర్యాప్తు జరిపిన తరువాత మొత్తం 56 మంది వెట్టి కార్మికులకు గుర్తించడమయింది. వారినుండి ప్రమాణ పత్రాలను కూడా పొందడం జరిగింది. అందువలన అధికారులు, అనధికారులపైన చర్య తీసుకునే ప్రశ్నకు తావులేదు.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :- అధ్యక్షా, ఎంత తప్పుడుగా జరిగింది ? ఎంత తప్పుడు సమాధానం సభలో వస్తోంది ? మీ దృష్టికి ఒక విషయం తెస్తాను. 56 మంది కట్టుబానిసలకు పునరావాసం కల్పించే విషయంలో రు. 3.22 లక్షల వ్యయమైందని అన్నారు. అసలు కట్టుబానిసలను ఉంచుకున్న యజమానులను ముందు అరెస్టు చేయాలి. ప్రాసిక్యూట్ చేయాలి. అంతేగాక వెట్టికార్మికులుగా 56 మందిని బూటకపు వ్యక్తులను గుర్తించి వారినుండి రు. 5 వేలు కూడా తీసుకున్నట్లున్నారు. వారికి పునరావాసం కల్పించే విషయంలో ఆ రకంగా చేసిన అధికారులపై ఏమి చర్య తీసుకుంటారు? ఏ. సి. బి. తో విచారణకు పూనుకుంటారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- అధ్యక్షా, పునరావాసం కోసం 74 మందిని ఇంతకు ముందే గుర్తించాము. లింగోజి గ్రామం నుంచి 55 మందిని గుర్తించాము. జిల్లా స్థాయిలో ఒక కమిటీ ఉంటుంది. దానికి చైర్మెన్‌గా జిల్లా కలెక్టరు ఉంటారు. జాయింట్ కలెక్టరు, డి. ఆర్. డి. ఎ ఆఫీసర్ మెంబర్స్‌గా ఉంటారు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- కలెక్టరు చైర్మెన్‌గా ఉంటారని తెలుసు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- చెప్పనివ్వండి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఒక మెంబర్‌గా ఉంటారు. డెప్యూటీ డైరక్టరు కన్వీనరుగా ఉంటారు. వారు జిల్లాల నుంచి ఇచ్చిన సమాచారం ప్రకారంగా థీయరిటికల్‌గా కలెక్టరుగారు వెరిఫికేషను చేసి ఇవ్వడం జరుగుతుంది. సభ్యులు ఫ్రాడ్ జరిగిందని చెబుతున్నారు. స్పెసిఫిక్‌గా ఒక కంప్లయింట్ ఇచ్చి ఇంత మొత్తం దుర్వినియోగం అయిందని అంటే, ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అక్కడ ఎం. ఆర్. వో. సృష్టించారు. అక్కడ స్థానిక అనదికారులు కలసి ఈ కార్యక్రమం చేశారు. కుంభకోణం చేశారు. చట్టంలో క్లియర్‌గా ఉంది. కట్టుబానిసలుగా ఉంచుకున్న వారిని ముందు అరెస్టు చేసి, ప్రాసిక్యూట్ చేయాలి. పునరావాసం కోసం ఆర్థిక సహాయం చేయాలి. చట్టాన్ని అతిక్రమించి, పెద్ద కుంభకోణం చేశారు కనుక తిరిగి సంపూర్ణంగా విచారణ చేయడానికి అధికారులను పంపమనండి. విజిలెన్స్ వారిని పంపి విచారణ చేసి, సంబంధిత అధికారులపై కఠిన చర్య తీసుకోమనండి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ముందే చెప్పాను. స్పెసిఫిక్‌గా ఇస్తే ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి :- పిల్లుట్ల గ్రామంలో 56 కేసులు. ఇది స్పెసిఫిక్ కాదా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- ఎంక్వయిరీ చేయిస్తాను.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :- ఎవరితో చేయిస్తారు ? సి. బి. సి. ఐ. డి. తో చేయించమనండి.

శ్రీమతి ప్రతిభా భారతి :- అభ్యంతం లేదు.

శ్రీ జి.యాదగిరిరెడ్డి :- కట్టుబానిసల విధానంలో ఇక్కడే కాదు, ఇతర జిల్లాలలో కూడా వేల రూపాయలు బాకీ ఉన్నారని, ధనవంతులు కట్టుబానిసలుగా ఉంచుకుంటున్నారు. వాటిని ప్రభుత్వ దృష్టికి తెస్తే, వారికి స్వేచ్ఛ కల్పించి బాధ్యులపై చర్య తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఇంత వరకూ ఒక్క స్పెసిఫిక్ కేసు కూడా రాలేదు. గౌరవ సభ్యులు కానీ ఇతరులు కానీ శాఖకు ఇవ్వలేదు. వస్తే చర్య తీసుకోవడానికి ప్రభుత్వం ఎప్పుడూకూడా సిద్ధంగా ఉంటుంది.

శ్రీ జి. యాదగిరిరెడ్డి :- హామీ ఇస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- సభలో చెప్పింది హామీ అనే అనుకుంటా.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :- ఈ కట్టుబానిసలను గుర్తించడానికి రెవిన్యూ మరియు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌లకు సంబంధించినది. ఇద్దరూ కలసి చేయాలి. ప్రతి జిల్లాలో ఏ ఏ గ్రామాలలో ఎంతమంది ఉన్నారనేది రెండు డిపార్ట్‌మెంట్స్ కలసి గుర్తించి, ఎడ్జెస్ట్ చేస్తూంటారు. గత నాలుగు సంవత్సరాలుగా ఆ కార్యక్రమం మానుకున్న విషయం వాస్తవమా ? భూస్వాములకు కోపం వస్తుందనో ఏమో వెనక్కి తగ్గారు. ఇప్పటికైనా చేస్తారా ? ఇది సెంట్రల్ వారి స్పాన్సర్డ్ స్కీం. రాష్ట్రప్రభుత్వం అందుకు తగ్గ మ్యాచింగ్ గ్రాంట్స్ ప్రొవైడ్ చేసి వెనుకటి మాదిరిగా కట్టుబానిసలను విముక్తి చేయడం తక్షణ కార్యక్రమం తీసుకుంటారా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- గత నాలుగు సంవత్సరాల నుంచి నిలిపారని అన్న మాట సత్యదూరం. ప్రతి సంవత్సరమూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు 50 శాతం చొప్పున మ్యాచింగ్ గ్రాంట్స్‌ను ఇస్తారు. 1985-86లో రు. 50 లక్షలు, 1986-87లో రు. 1కోటి 88 లక్షల 77 వేలు, 1987-88లో రు. 37 లక్షల, 56 వేలు ఇవ్వడం జరిగింది. ఎక్కడా ఆపలేదు. కార్యక్రమం సాగుతోంది. డబ్బు దుర్వినియోగం అవుతోంది అంటూ స్పెసిఫిక్‌గా చెబితే ఎంక్వయిరీ చేయిస్తాను. ఎలాట్ అయిన డబ్బు సక్రమంగా అందించవలసిన బాధ్యత ఉంది. ఎలాట్‌మెంట్ మానలేదు. నాలుగు సంవత్సరాల నుంచి సక్రమంగా జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారూ, సభ్యుల ఆందోళనను గుర్తించండి. వాస్తవంగా బాండెడ్ లేబర్‌కు ఎలాట్‌మెంట్ విషయంలో ఫ్రాడ్ లేదు. స్టాటిస్టికల్ పర్పస్ కోసం పెద్దఎత్తున డబ్బు కాజేయడం అనే దానిపైన ఆందోళన ఉంది.

శ్రీమతి ప్రతిభా భారతి :- స్పెసిఫిక్ కంప్లయింట్ వస్తే చర్య తీసుకుంటాము. ఇంతవరకూ ఒక్క ఫ్రాడ్ విషయంలో కూడా కంప్లయింట్ రాలేదు.

శ్రీ ఎ. మహీపాల్‌రెడ్డి (ఆర్మూరు) :- బాండెడ్ లేబర్ ఉపయోగించిన వారిని ఎందరిని ఇంతవరకూ బుక్ చేశారు ? ఎంతమందికి శిక్షలు వేయించ కలిగారు ? కనీసం ఒక్క సింగల్ కేసయినా చెబుతారా ?

శ్రీమతి ప్రతిభా భారతి :- సి. బి సి. ఐ. డి ఎంక్వయిరీకి ఆల్‌రెడీ ఒప్పుకున్నాము కదా.

## మండలస్థాయిలో యువజన భవనాల నిర్మాణం

113—

* 9042 — శ్రీ కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం) :- యువజన సేవలు, క్రీడలు సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) దశలవారీగా ప్రతి మండల ప్రధాన కార్యకేంద్రంలోను ఒక యువజన భవనాన్ని నిర్మించడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందా ;

(ఆ) అయినచో, ప్రతి మండల ప్రధాన కార్యకేంద్రం ఎప్పటికి యువజన భవనాన్ని కలిగి ఉంటుంది ?

యువజన సేవలు, క్రీడల శాఖామంత్రి (శ్రీ జె. ఆర్. పుష్పరాజ్)

(అ) మరియు (బి)

దశలవారీగా ప్రతి మండల ప్రధాన కార్యస్థానంలో యువజకు భవనాన్ని నిర్మించడానికి ప్రభుత్వం విధాన నిర్ణయాన్ని తీసుకోలేదు. మండల ప్రధాన కార్యస్థానంతో సహా గ్రామీణ ప్రాంతాలలో యువజన క్లబ్బులకు నిర్మాణం ఖర్చులో 50 శాతం సబ్సిడీని మంజూరు చేయడానికి ఒక పథకం ఉంది.

గతంలో 6 స్థలాల్లో యువక కేంద్రాలను నిర్మించడం జరిగింది.

శ్రీ కె. నాగేశ్వరరావు :- భవన నిర్మాణానికి ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకోలేదని మంత్రిగారు చెప్పారు. అయితే యువజన క్లబ్బుల నిర్మాణానికి 50 శాతం సబ్సిడీ ఇస్తామని చెప్పారు. అందుకు సంతోషం. ఇంతవరకు ఎక్కడైనా నిర్మించారా? నిర్మిస్తే ఎక్కడెక్కడ నిర్మించారు? మండలాలలో యువజనులను ప్రోత్సాహించటానికి ఈ క్లబ్బులను ఎందుకు నిర్మించకూడదు? ఉ॥ 8-50

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :- ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకోలేదు కాని గ్రామీణ ప్రాంతాలలో మండల కేంద్రాలలో సహా రిజిష్టర్డ్ యూత్ క్లబ్స్ వుండే, అక్కడ యువజన కార్యక్రమాలు ప్రోత్సాహింపబడుతూ వుంటే 50 పర్సెంట్ సబ్సిడి ఇవ్వటానికి పథకం వుంది. జిల్లాలలో యూత్ సెంటర్ సంబంధించి 15 జిల్లాలలో భవనాలు నిర్మించడం జరిగింది.

శ్రీ ఎ. మాధవరెడ్డి :- (భోన్గిర్) 50 పర్సెంట్ కంట్రిబ్యూషన్ ఇస్తే ప్రభుత్వం 50 పర్సెంట్ ఇస్తుందని మంత్రిగారు చెప్పారు. నా నియోజకవర్గంలో గత మూడు సంవత్సరాల నుండి యువజనసంఘాలు 50 పర్సెంట్ కంట్రిబ్యూషన్ కట్టటానికి సిద్ధంగా వున్నట్లు ఎన్ని రిప్రజెంటేషన్స్ ఇచ్చినా ఇప్పటివరకూ మంజూరు కాలేదు. రాష్ట్రంలో ఇంతవరకూ ఎన్ని రిప్రజెంటేషన్స్ వచ్చాయి? ఎన్ని పెండింగ్‌లో వున్నాయి? ఎన్ని కట్టించారు?

శ్రీ జె. ఆర్ పుష్పరాజ్ :- రిప్రజెంటేషన్స్ వుంటే అన్నిటినీ మంజూరు చేయడం జరుగుతుందని సభాముఖంగా హామీ ఇస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మంజూరు కాదు. ఎన్ని కట్టించడం జరిగిందని వారు అడుగుతున్నారు.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :- ఇందులో రెండు అంశాలు వున్నాయి. ఒకటి ప్రభుత్వం పూర్తి గ్రాంటు ఇచ్చి నిర్మించే భవనాలు. తరువాత కొత్తగా ప్రవేశపెట్టింది. 50 పర్సెంటు సబ్సిడి ఇచ్చింది. గతంలో ఆరు బ్లాకుల్లో ప్రభుత్వం నిర్మించిన భవనాలు వున్నాయి.

శ్రీ కె. వి సుబ్బారెడ్డి :- (నెల్లూరు) జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో మనం క్రీడలలో చాలా వెనుకబడివున్నాము. వీటికి సంబంధించి కేంద్రం నుండి మనకు ఫండ్స్ ఏమైనా వస్తున్నాయా? ఆ ఫండ్స్‌ను రాబట్టటానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? క్రిందటి సంవత్సరం కేంద్రం నుండి ఎంత వచ్చింది. ఎంత ఖర్చు పెట్టారు?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :- యూత్ యాక్టివిటీస్‌కు కేంద్ర ప్రభుత్వం నుండి ఒక్క నయాపైస కూడా మనకు రాలేదు. అటువంటి స్కీము కూడా లేదు.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచిపూడి) :- నా నియోజకవర్గంలో మూడు మండలాలు వున్నాయి. అక్కడ కంట్రిబ్యూషన్ లేకుండా ఆడిటోరియంలు కట్టించటానికి పూనుకుంటారా?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :- ఆడిటోరియంలకు సంబంధించి ప్రత్యేక ప్రశ్న వేయండి.

## కరీంనగర్ జిల్లాలో దేవాలయ భూముల కౌలు చెల్లింపు

114-

9834 - సర్వశ్రీ జి. నాగిరెడ్డి, (ధర్మవరం) : పి. చంద్రశేఖర్, కె. వెంకటరావు, (మల్లీశ్వరం) : పి. వెంకటరత్నం, (తిరువూరు) : శ్రీమతి వై. సీతాదేవి, (ముదినేపల్లి). దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కరీంనగర్ జిల్లాలోగల 4000 ఎకరాల విస్తీర్ణంగల దేవాలయభూములలో 3000 ఎకరములకు కౌలుదార్లు వరుసగా ఎనిమిది సంవత్సరాలకు పైబడిఏమి చెల్లించలేదన్న విషయం వాస్తవమేనా;

(ఆ) దేవాదాయశాఖ అధికార్లు కౌలుదార్లతో చేతులు కలిపినారా;

(ఇ) అయినచో, విచారణ జరిపి, దోషులను శిక్షించుట ప్రభుత్వము యోచించుచున్నాదా?

దేవాదాయశాఖ మంత్రి, (శ్రీ ఎన్. సత్యనారాయణ) :-

(అ) కాదండీ.

లభ్యమయ్యే సమాచారం ఆధారంగా జిల్లాలో దేవాలయాల పేరుమీద 12 13. 10 గుంటల భూములవున్నది. భూములలో కొంత భాగం కౌలుకివ్వడం జరిగింది. వార్షిక కౌలును సంస్థలు వసూలు చేశాయి. సేవలు చేస్తున్న పూజారులకు భూమిఅధికంగా వుంది. వారు కౌలు మొత్తాన్ని చెల్లించాల్సిన బాధ్యత లేదు. కౌలుకిచ్చిన 220. 18 ఎకరాల రూ. 53106/-ల మొత్తం వార్షిక కౌలును వసూలు చేయడమయింది. అర్చకత్వానికిగాను 992 32 ఎకరాలపై కౌలు ఏది చెల్లించడం లేదు.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. వెంకటరావు:— ఎంతమందికి కౌలుకు ఇచ్చారు? ప్రైవేటు నెగోషియేషన్స్ ద్వారా ఇచ్చారా లేక పబ్లిక్ ఆక్షన్ ద్వారా ఇచ్చారా? ఈ భూమిని అనుభవిస్తున్న అర్చకులలో ఎంతమంది దేవునికి సేవలు చేస్తున్నారు?

శ్రీ ఎన్. సత్యనారాయణ:— గత అయిదు సంవత్సరాల నుండి 42 మంది కౌలుదార్లకు ఇవ్వడం జరిగింది. పబ్లిక్ ఆక్షన్‌ద్వారా కౌలుకు ఇవ్వడం జరిగింది. అర్చకులందరు సరిగా సర్వీసు చేస్తున్నారు.

శ్రీ పి. చంద్రశేఖర్:— వసూలు చేసిన 53 వేల రూపాయల కౌలు మొత్తం ఎనిమిది సంవత్సరాలలో వసూలు చేశారా, అయిదు సంవత్సరాలలో వసూలు చేశారా, లేక ఒక సంవత్సరంలో వసూలు చేశారా? అర్చకులలో ఎన్ని కుటుంబాలవారు వున్నారు?

శ్రీ ఎన్. సత్యనారాయణ:— ఎరియర్స్ అనేది లేదు.
అర్చకులు ఎంతమంది వున్నారనేదానికి ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— 220 ఎకరాలు కౌలుకు ఇవ్వడం జరిగింది. మిగిలిన భూమి అర్చకుల చేతుల్లో వుంది. వారందరూ సర్వీసు ఇనాందార్లు. వాటిని కౌలుకు ఇచ్చే సమస్య లేదు. 220 ఎకరాలను ఎంతకు కౌలుకు ఇచ్చారు?

శ్రీ ఎన్. సత్యనారాయణ:— 220 ఎకరాలకు ఎకరానికి 250 రూపాయల చొప్పున వసూలు చేస్తున్నాను,

శ్రీమతి వై. సీతాదేవి:— 220 ఎకరాలలో మెట్ట ఎంత, మాగాణి ఎంత? ధాన్యరూపంలో కౌలు వసూలు చేస్తున్నారా. లేక డబ్బురూపంలో వసూలుచేస్తున్నారా, ఎంత వసూలు చేస్తున్నారు? రెవిన్యూకు ఎంత పోతున్నది? దేవాలయానికి ఎంత మిగులుతున్నది?

శ్రీ ఎన్. సత్యనారాయణ:— 1213 ఎకరాలలో 250 ఎకరాలు మాగాణి. మిగిలింది మెట్ట. మాగాణికి 250 రూపాయలు ఎకరానికి వసూలుచేయడం జరుగుతున్నది. అది రెవిన్యూకు సరిపోతున్నదా లేక మిగులుతున్నదా అనే దానిపై ప్రశ్న ప్రత్యేకంగా వేయండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఈ దేవాలయ భూములు పేదవారి సాగులో వున్నవారిని తొలగించవద్దని ఇది వరకు చెప్పినాము అన్నారు. అలా ఆర్డరు వేస్తామన్నారు. ఆ అర్డరు వేసి వుంటే సభ ముందు పెడతారా? ఉ॥ 9-00

శ్రీ ఎన్. సత్యనారాయణ:— పేదవారిని తొలగించడం లేదు. తొలగించవద్దని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వబడ్డాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఆ ఇన్‌స్ట్రక్షన్స్ కాపీ ఒకటి మాకు యివ్వండి. ఇప్పుడు ప్రభుత్వం పేదవారిని అక్కడక్కడ తొలగిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- ఇన్‌స్ట్రక్షన్ ఇచ్చామని చెప్పారు గదా. కావాలంటే ఒక కాపీ మీకు అందజేస్తారు.

## జాతీయ రహదారి అధికార మండలి ఏర్పాటు

115—

*9809— శ్రీ ఎ. మాధవరెడ్డి:- రోడ్లు, భవనాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:-

(అ) భారత ప్రభుత్వం తన పథకాల నిర్వహణకై జాతీయ రహదారుల అధికార మండలిని ఏర్పాటు చేయడానికి యోచిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో. సదరు ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించిందా?

రోడ్లు, భవనాలశాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి):-

(అ) పత్రికా ప్రకటనలు మినహా అధికారిక సమాచారం ఏది లేదు.

(ఆ) లేదండీ.

శ్రీ పి. మాధవరెడ్డి:- కేంద్రప్రభుత్వం రోజు, రోజుకు రాష్ట్ర ప్రభుత్వాలకు వుండే అధికారాలన్నీ తీసుకోవడమేగాకుండా ఎప్పటికప్పుడు పెత్తనంచేస్తూ ఇదికూడా చాలదన్నట్లు ఈరోజు రాష్ట్రప్రభుత్వ అధీనంలోవున్న నేషనల్ హైవేస్ అథారిటీని పెట్టాలని కేంద్రప్రభుత్వంవున్న సందర్భంలో రాష్ట్రప్రభుత్వం ఏదయినా ప్రొటెస్ట్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి లెటర్ వ్రాయడం జరిగిందా?

శ్రీ కె. జానారెడ్డి:- ఇది కేంద్ర. రాష్ట్రప్రభుత్వాల సంబంధాల పరస్పర సహకారానికి భంగకరం అని, ఇది కూడని పనని చెప్పి మన ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రికి లెటర్ వ్రాయడం జరిగింది.

## వంతువారీ పద్ధతిపై సాగుకొసం నీటి సరఫరా

116—

*9106- శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):- పెద్దతరహా, మధ్యతరహా సాగునీటిశాఖమంత్రి దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా:

(అ) మెరుగైన జల నిర్వహణకై తుంగభద్ర ప్రాజెక్టు కాలువక్రింద సాగు కోసం వంతువారీ నీటిసరఫరా పద్ధతిని ప్రవేశపెట్టిన విషయం వాస్తవమేనా:

(ఆ) అయినచో, దానికి సంబంధించిన వివరాలెవ్వి:

(ఇ) సాగుకై నీటి సరఫరాను అధికం చేయటంకోసం ఇతర నదుల బేసిన్లకు కూడా సదరు పద్ధతిని ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైన వున్నదా?

భారీ, మధ్యతరహా సాగునీటిశాఖామంత్రి:- శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి.

(అ) అవునండి.

(ఆ) 1987 – 88 సంవత్సరం రబీ కాలంలో సాగునీటి నిమిత్తం నీటిసరఫరాలో వంతులవారీ విధానాన్ని ఈ క్రింది ప్రాంతాలలో ప్రవేశపెట్టడం జరిగింది.

(I) ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో తుంగభద్ర ప్రాజెక్టు దిగువ కాలువ

(II) తుంగభద్ర ప్రాజెక్టు ఎగువకాలువ మొదటిదశ కనికల్ చెరువు.

(III) రాజోలిబండ మళ్లింపు పథకం.

(ఇ) 1987 ఖరీఫ్ కాలంలో, నీటిని నిల్వచేసే దృష్ట్యా కృష్ణాడెల్టాలో వంతులవారీ పద్ధతి ప్రవేశపెట్టడమయింది. ఇతర నదీ పరీవాహక ప్రాంతానికి సంబంధించి వంతులవారీ విధానం ప్రవేశపెట్టడం ఆవశ్యకతను బట్టి పరిశీలించడమవుతుంది.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :- మైలవరం డామ్ క్రింద ఇదే మాదిరి ప్రవేశ పెట్టినారు. అది మంత్రిగారు ఎందుకు చెప్పలేదు. మంత్రిగారు ఒక మారు స్టేట్‌మెంట్ ఇస్తూ నది జలలాను ఆదా చేసి కరువు ప్రాంతలకు తరలిస్తామని చెప్పారు. పేపర్ స్టేట్‌మెంట్ కూడా ఇచ్చారు. మరి ఏ మాత్రం నీరు కూడబెట్టారు? కరువు ప్రాంతాలకు నీరు తరలించే ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో వుందా? అలాగే తుంగభద్రా నీరు సక్రమంగా రాలేదని జూన్‌ప్రాంతంలో—

Owing to inadequate water in the Thungabhadra reservoir, a spokesman of the Agriculture Department has called for changesin the water release programme to enable ryots to attain the full food production level. He said erratic rains in June and the consequent poor reservoir level had become regular feature in the recent past, leading to delayed water release in the canals. This resulted in delayed planting after the production period, followed by heavy rains, which affected advarsely the crops during the flowering season in September-October and induced past attacks.

దీని గురించి ప్రభుత్వం ఏమయిన ఆలోచన చేస్తుందా? హై లెవల్ కెనాల్ క్రింద కాని, లో లెవల్ కెనాల్ క్రింద కాని నీరు యిస్తే రైతులకు ఏమయినా ఇబ్బంది జరుగుతుందా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- తుంగభద్రాడామ్ లో లెవల్ కెనాల్ క్రింద రబీ కాలంలో 50 వేల ఎకరాలకు నీరు యివ్వాలని ప్రకటన చేసిన దానిని, మొత్తం 65 వేల ఎకరాల విస్తీర్ణానికి నీటి సరఫరా చేయాలంటే వంతుల వారి విధానాన్ని ప్రవేశపెడితే విజయవంతం అవుతుందనే వుద్దేశ్యంతో మొన్న కర్నూలుజిల్లా ప్లానింగ్ బోర్డుతో చర్చించి రైతుల యాక్సెప్టెన్స్‌ను, ప్రజాప్రతినిధుల అనుమతిని పొంది దాదాపు 65 వేల ఎకరాలకు మామూలుగా 11.5 టి. ఎం. సి.ల నీరు కావలసివుంటే కేవలం 7 టి. ఎం. సి.ల నీటితోనే అక్కడ ఈ విధానాన్ని విజయవంతం అయింది. ఇదే పద్ధతిని మొన్న కృష్ణా డెల్టాలో రబి కాలంలో ప్రవేశపెట్టి సాంపుల్‌గా చేయడం జరిగింది. వేరియస్ రీజన్స్ వలన అక్కడ ఎంత నీటిని కూడబెట్టడమనేది నిర్ధారణ చేయలేదు. ముఖ్యంగా మైసూరారెడ్డి ఎంత నీటి పరిమాణం నీటిని ఈ కృష్ణా బేసిన్‌లో కూడబెట్టగలమని అడిగారు. ఇందులో వున్న ఇబ్బంది డిస్ట్రిబ్యూటరీ విధానం అంతా కూడా కేవలం ఒకటే విధానానికి అలవాటుపడటం, ఇప్పుడు ఒక క్రమపద్ధతిని అవలంబిస్తే వంతుల వారి విధానాన్ని మార్పు చేయవలసి వస్తుంది. రీ మోడలింగ్ ఆఫ్ కృష్ణా డెల్టాను సూచించడం జరిగింది. తరువాత నీటిని ఎలా ఆదా చేయాలనేది ఇంప్లిమెంట్ చేయవచ్చని నిన్నటి సాంపుల్స్ మీద తేలిందని మనవిచేస్తున్నాను.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :- మరి లో లెవల్ కెనాల్‌ను కృష్ణా డెల్టాలో ఎందుకు తేలేకపోయారు.? లో లెవల్ కెనాల్ క్రింద 11 టి. ఎం. సి.ల నీరు వస్తుంటే 7 టి. ఎం. సి.ల నీరే యిచ్చినామని అంటున్నారు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- పెద్ద ఏరియా కాబట్టి నిర్ధారణ చేయలేకపోయాము.

We could not determine the actual quantify.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :- ఇప్పుడు ఈ వరబంధి విధానాన్ని ఆర్. డి. ఎస్. ప్రాజెక్టు క్రింద ప్రవేశ పెట్టనున్నారు. అది వాస్తవమే. అది చాల చక్కటి విధానం. దాని విషయంలో ఎవరికి వేరే అభిప్రాయంలేదు. కాని డిస్ట్రిబ్యూటరి విషయాన్ని గురించి మంత్రిగారు చెప్పినప్పుడు కొన్ని చోట్ల వెట్ కల్టివేషన్ వున్న పొలాలు కొన్ని క్లాసిఫై కాబడి, కొన్ని ఐడిల్‌గా క్లాసిఫై కాబడి, కొన్ని వేరే విధంగా క్లాసిఫై కాబడ్డాయి. ఈ విధానం లోపల డిస్‌ప్యూట్ కావాలన్నప్పుడు ఆయకట్టును రీ లోకలైజేషన్ చేసే విషయంలో ముఖ్యమైన బాగాన్ని ప్రభుత్వం నిర్వర్తించినప్పుడు ఈ వరబంధి విధానం విజయం అయ్యే అవకాశం వుంది కాబట్టి ఈ రీ లోకలైజేషన్ యాస్‌పెక్ట్‌ను డిస్ట్రిబ్యూటరీ వైజ్‌గా సవరించి ఎలాంటి ఇబ్బంది లేకుండా అయ్యే విధానాన్ని ప్రభుత్వం ఎప్పుడు చేపట్టవలచింది?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- ఈ వరబంధి విధానానికి గౌరవ సభ్యుల సూచనలు చాలా అవసరం. ఇది ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఎన్ని దినాలలో చేయగలమనేది చెప్పలేము. ఎందుకంటే వరుసగా 30, 40. సంవత్సరాల నుంచి వచ్చిన విధానాన్ని మార్చాలంటే కొంత సవరించవలసిన అవసరం వుంది. అయితే ఈవిధానాన్ని అమలుపర చాలని చాల చోట్ల నుంచి డిమాండ్ వస్తున్నది. కాబట్టి తప్పనిసరిగా ప్రభుత్వం పరిశీలించి వీలైనంత త్వరలో రీ లోకలైజేషన్ చేయడం జరుగుతుంది.

శ్రీ జి. నారాయణప్ప (ఉరవకొండ) :- తుంగభద్రా లో లెవల్ కెనాల్స్‌లో ఈ వరబంది విధానం ప్రవేశ పెట్టిన దాని వలన అధికంగా ఆయకట్టు ఏమయినా వచ్చిందా? లేకపోతే హై లెవల్ కెనాల్‌లో నీరు లేనందువలన ఈ వరబంది విధానం ప్రవేశపెట్టి అన్ని ఆయకట్టలను స్టెబిలైజ్ చేస్తున్నారా? గత సంవత్సరంలో ఈ వరబంది విధానంలో వేస్టేజ్ ఎక్కువగా వుంది. ఎందుకంటే ఒక కాలువ వేసిన తరువాత ఆ కాలువలో నీరు వచ్చే దానికి ఆలస్యం అవుతుంది, వారం రోజులలో నీరు కావలసివచ్చినప్పుడు అది అందక వేస్టేజ్ ఎక్కువగా ఉంది. ఈ విధానం వలన ఎంత నష్టము జరిగింది. ఎంత ఆయకట్టుకు సక్రమంగా నీరు యివ్వలేకపోయినారో ఆ వివరాలు మంత్రి గారు తెలవిస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- హై లెవల్ కెనాల్ కనికల్ డామ్ క్రింద ఈ వర బంది విధానాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది.

The main purpose of this system is to spread water to more area.

కనికల్ ఏరియాలో కేవలం లిమిటెడ్ ఏరియాకు యివ్వకుండా ఎక్కువ ఏరియాకు యివ్వాలనే వుద్దేశ్యంతో ఈ విధానాన్ని ప్రవేశ పెట్టి విజయవంతంగా ఇంప్లిమెంట్ చేయడం జరిగింది.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్):- ఈ డిస్ట్రిబ్యూటరీస్ రెగ్యులర్ ఫ్లొ కోసం డిజైన్ చేసినవి. వారబంది సిస్టమ్ పెట్టటంవల్ల, డబుల్ డిస్‌చార్జి రావడం ఉ॥
వల్ల డిస్ట్రిబ్యూటరీస్ బ్రీచ్ అవుతున్నాయి. దానివల్ల వారి టరన్ వచ్చేవరకూ నీరు 9-10
అందడం లేదు. ఆ బ్రీచ్ ఫిలప్ కాకపోవడంవల్ల వారు 15 రోజుల వరకూ ఆగవలసి వస్తున్నది. అనేకసార్లు మంత్రిగారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకురావడం జరిగింది. డిజైన్ లోపంవల్లా, డబుల్ డిస్‌చార్జి డిస్ట్రిబ్యూషన్‌కు సట్టనందువల్ల వారబంది సిస్టమ్ రిమోడల్ అయ్యేవరకూ పూర్వం వున్న సిస్టమ్ వుంటే బాగుంటుంది. అపాత సిస్టమ్ కొనసాగిస్తూ ఒక డిస్ట్రిబ్యూటరీ క్రింద ఒకే పంట వేసుకొనేట్లుగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— నీటికొరత వున్నప్పుడు ఈవిధానం అవలంబించడం జరిగింది. ఈ సంవత్సరం ఖరీఫ్ కాలంలో ప్రవాహం వుంది కనుక ఈవిధానం అమలు జరగటానికి వీలువుంది. డబుల్ పంటలకు నీరు ఇవ్వడంవల్ల డిస్ట్రిబ్యూటరీస్ దెబ్బ తింటున్నాయని సభ్యులు చెప్పారు. ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో వాటిని బాగు చేయడానికి నేచురల్ వాటర్ మేనేజిమెంటు ప్రాజెక్టు క్రింద శాంక్షన్ అయినదని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:— తుంగభద్ర ప్రాజెక్టు క్రింద ఎలా ఇస్తున్నారో అదే విధంగా గోదావరి డెల్టాలో రెండవ పంట విస్తీర్ణానికి పూర్తిస్థాయిలో రెగ్యులర్‌గా ఇవ్వటానికి అవకాశం వున్నదా? గత సంవత్సరం మొత్తం పది లక్షల ఎకరాలలో వంతుల వారీగా ఇచ్చినందువల్ల అత్యధిక దిగుబడి వచ్చినట్లు తెలుస్తోంది. అది వాస్తవమా? పూర్తి విస్తీర్ణానికి వంతుల వారీగా ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— గోదావరి డెల్టాలో ప్రస్తుతం బైనియల్. ట్రైనియల్ అని జోన్స్ వున్నాయి. వాటి ప్రకారం ఇంతవరకూచేస్తూ వచ్చారు. గత సంవత్సరం గోదావరి డెల్టాలో ఖరీఫ్ పంట దెబ్బతిన్నందువల్ల అక్కడి ప్రజా ప్రతినిధుల, రైతులు కోరడంవల్ల అన్ని జోన్స్‌లో రబీ రెండో పంటకు ఇవ్వడం జరిగింది. కొన్ని చోట్ల రైతులు తమంతటతాము టరన్‌సిస్టమ్‌కు ఆమోదం తెల్పినందువల్ల 10 లక్షల ఎకరాలలో అది జయప్రదంగా నిర్వహించడం జరిగింది.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:— గత సంవత్సరం మాదిరే ఈ సంవత్సరంకూడా చేస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— రిలోకలైజేషన్ అనేది పాలసీ డెసిషన్,

శ్రీ వి. రామ్‌భూపాల్ చౌదరి (కర్నూలు):— తుంగభద్ర లోలెవెల్ కెనాల్‌వద్ద కోడమూరు సబ్‌డివిజన్‌లో టెయిలెండ్ ఏరియాస్ వున్నాయి. టరమ్ సిస్టమ్‌లోకూడా అక్కడకు వాటర్ రావడంలేదని ప్రభుత్వదృష్టికి వచ్చిందా? అక్కడి ఆయకట్టుదార్లకు నీరు ఎలా అందచేస్తారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— అది మాదృష్టికి రాలేదు. వస్తే చర్య తీసుకుంటాము.

## హైదరాబాదు నగరాన్ని మహానగరముగా ప్రకటించుట

117—

*8672:— శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— పురపాలకశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:—

(అ) హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలను మహానగరముగా ప్రకటించుటకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా,

(ఆ) భూగర్భ సబ్-వేల నిర్మాణమునకు ఓవర్సీస్ డెవలప్‌మెంట్ ఏజన్సీ (ఒడిఎ) నుండి ప్రభుత్వము సహాయమును అభ్యర్థించినదా?

మునిసిపల్ పరిపాలనాశాఖామంత్రి:- శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి:-

(అ) లేదండి.

(ఆ) లేదండి.

శ్రీ వి. రామ్‌భూపాల్‌చౌదరి:- మంత్రిగారు చెప్పింది సత్యదూరం, పోయిన సమావేశంలో సబ్‌వేస్ నిర్మిస్తామని చెప్పారు. మెట్రోపాలిటన్ సిటీగా డిక్లేర్ చేయటానికి కావలసిన అర్హతలు ఏమిటి?

**Mr. SPEAKER:-** He has already declared that any city which has more than 10 lakhs population is declared Metropolitan City.

శ్రీ వి. రామ్‌భూపాల్‌చౌదరి:- యాబిడ్స్ మొదలైనచోట్ల సబ్‌వేస్‌చేపడతామని గత సమావేశంలో చెప్పారు. ప్రెస్ స్టేటుమెంటుకూడా ఇచ్చారు. జంటనగరాలలో ఏఏ జంక్షన్స్‌లో సెలక్టు చేస్తున్నారు? మెట్రోపాలిటన్ సిటీగా డిక్లేర్ చేయటానికి కావలసిన అర్హతలు ఏమిటి?

శ్రీ బి. వి. మోహనరెడ్డి:- 10 లక్షలకు మించి జనాభా వుంటే అది మహానగరం. హైదరాబాదులో ఆల్‌రెడి 20 లక్షలకు పైగా వుంది కనుక ఇది మహానగరమే. అనుకోవాలి. మహానగరంగా కేంద్ర ప్రభుత్వ డిక్లేర్ చేయాలి. సెన్సస్ ప్రకారం కేంద్రప్రభుత్వం ఏ. బి. సి. అనే కేడర్స్‌గా డివైడ్ చేశారు. హైదరాబాదు బి క్లాస్ కేడర్‌లో వుంది. ఎ క్లాస్ పరిధిలోకి రావాలంటే కేంద్రప్రభుత్వ అనుమతి కావాలి.

మిస్టర్ స్పీకర్:- అధికారులు మీకు సరైన సమాధానం ఇవ్వడం లేదు, వారు అందులో ఫెయిల్ అయ్యారు. మెట్రొపాలిటన్ సిటీలో మెట్రొపాలిటన్ మేజిస్ట్రేటు వుంటారు, వారికి అదనంగా పవర్స్ వుంటాయి. దీనికి సరైన సమాధానం రావాలంటే ఈ ప్రశ్నను పోస్టుపోన్ చేయాలనుకుంటున్నాను. మనకు తెలిసినంతవరకూ మెట్రోపాలిటన్ సిటీ ఇదీ. మంత్రిగారు ఏ బేసిస్ మీద సమాధానం ఇచ్చారో వారు వెరిఫై చేసుకోవాలి. అధికారులు ఏ బేసిస్‌మీద వారికి ఈ ఇన్ఫర్మేషన్ ఇచ్చారో మంత్రిగారు తెలుసుకోవాలి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట):- మంత్రిగారు వివరాలు తెచ్చేందుకు వీలుగా మేము కొన్ని ప్రశ్నలు అడగటానికి మీరు అనుమతి ఇవ్వండి. మా ప్రశ్నలకు కూడా మంత్రిగారు తరువాత వివరాలు చెబుతారు.

మిస్టర్ స్పీకర్:- సరే.

శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్):- ఎ. క్లాస్, బి. క్లాస్ అని డిసైడ్ చేయడానికి వున్న నారమ్స్ ఏమిటి? ఎ. క్లాస్ కావడానికి మన సిటీకి అర్హత వున్నదా? లేదా? ఇక్కడ సబ్‌వేస్ నిర్మాణానికి ఎక్కడెక్కడ ప్రపోజ్ చేశారు? ఎన్ని కేంద్రప్రభుత్వానికి పంపారు? మీ వనరుల నుండి ఎన్ని చేయించగలరు? ఆ వివరాలుకూడా తెల్పండి.

ఉ॥ 9-20 శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా. ఈ ప్రశ్నయొక్క ఉద్దేశం ఏమంటే- ఈ హైదరాబాదు సిటీకి ఉన్న మునిసిపల్ లిమిట్స్, కాకుండా ప్రక్కన కొత్త క్రొత్త కాలనీలు, గ్రామాలు వస్తున్నాయి. అక్కడగల సర్పంచ్‌లు, పాతసర్పంచ్‌లు జిగ్ జాగ్‌గా కాలనీలు పెంచుతున్నారు. సరైన డ్రైయినేజి సిస్టం కానీ, వాటర్ సిస్టం కానీ లేదు. కనుక ఇప్పుడు కాకపోయినా ఏ 5 సంవత్సరాలకో 10 సంవత్సరాలకో సిటీని ఎక్స్‌పాంఢ్ చేయవలసివస్తే, జిగ్‌జాగ్ కాలనీస్‌వల్ల ఇబ్బంది వస్తుంది కనుక. 15 20. కి. మి. వరకు ఢిల్లీలో లేదో బాంబేలోవలె గ్రేటర్ హైదరాబాదు అని డిక్లేర్ చేసే ఆలోచన ఉందా? అయితే ఈ సబ్‌వేస్‌ను నిర్మించడం మాత్రమే కాకుండా సైడ్‌లో బారికేడ్స్ నిర్మాణం చేస్తారా? కొన్ని ముఖ్యమైన రోడ్లలో రోడ్ ఆబ్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి స్లో మూవింగ్ వెహికిల్స్‌ని బాన్‌చేస్తారా?

మిస్టర్‌స్పీకర్:- ఆ విషయాన్ని చూడడానికి మునిసిపల్ కార్పొరేషన్‌కు పవర్ ఉంది,

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మహానగరంగా పరిగణిస్తారా అంటే లేదన్నారు. మహానగరంకాదు. నగరాన్ని నగరంగా అన్నా ఉంచండి. గ్రామపంచాయతీలాగా తయారయింది. ఒక్కరోడ్డులోకూడా ప్రయాణించే పరిస్థితిలేదు. చెత్తకుండీలు లేవు. మోరీల పరిస్థితి అంతే. గ్రామ పంచాయతీకంటే అధ్వాన్నంగా తయారుఅయింది. మజ్లిస్. కాంగ్రెస్ మజాచేస్తున్నారు; ఇంకా సిటీని బాగుచేయడానికి ప్రభుత్వం డబ్బులివ్వడం లేదంటున్నారు. వీరేమో ఢిల్లీని-కేంద్రాన్ని బ్లేం చేస్తారు. నగరం చెడిపోయింది. హైదరాబాదు సిటీని చక్కదిద్ది: రోడ్లు. డ్రైయినేజి, బాగుచేయడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు నిర్ణయిస్తారా?

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ ఆల్‌రెడీ పోస్ట్‌పోన్ అయింది.

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్):_ చేయండి. కాని ఈ సారైన మంత్రి గారు సరైన సమాధానంలో రావాలి. మెట్రోపాలిటన్ సిటీగా చేయడం లేదని వారన్నారు. చేయకపోవడనికి కారణం ఏమిటి? చేసే ఉద్దేశమన్నా ఉందా? ఒ. డి. ఎ, క్రింద సహాయం తీసుకున్నారా సబ్‌వేస్‌కోసం? తీసుకోకపోతే ఏవిధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టే ఆలోచన చేస్తారు? ఎక్కడనుంచి ఫండ్స్ తెస్తారు? ఇది సంవత్సర న్నర క్రితం వేసిన ప్రశ్న. అప్పటి నుంచి దీనికి సమాధానం రాబట్టుకునే తీరిక మంత్రిగారికిలేదా? సభపట్ల నిర్లక్ష్యవైఖరి ఏమిటి?

మిస్టర్ స్పీకర్:_ మంత్రిగారి లోపంలేదు. అధికారులు సరైన సమాచారం ఇవ్వాలి.

శ్రీ జె .సి, దివాకరరెడ్డి (తాడిపత్రి):_ దున్నపోతులు మొదలైన పశువులను పరలించే కార్యక్రమం చేపడతారా?

మిస్టర్ స్పీకర్:_ ఎం. సి. హెచ్. యాక్ట్ ఉంది. కౌన్సిలర్స్ వారి పరిధిలో చేయవచ్చు.

## గుంటూరులోని జనపనార మిల్లు మూసివేత

118___

*9666___సర్వశ్రీ పి. వెంకటపతి(సత్తెనపల్లి) పి. రామయ్య (నిడుమోలు) ఎం. రామకిషన్‌రావు(ఖమ్మం) ఎన్. రాఘవరెడ్డి, పిహెచ్. జయరాం బాబు(గుంటూరు__2) మహ్మద్‌జాన్ (గుంటూరు_1) యన్. క్రిష్ణమూర్తి (మాచెర్ల) యం. యస్. యస్. కోటేశ్వరరావు (మంగళగిరి) కె. వీరయ్య, ఏ. చిత్తరంజన్ (ఆచంట) ఏ. లక్ష్మీనారాయణ (మిర్యాలగూడ) : కార్మికశాఖ మంత్రి దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా :

(అ) గుంటూరులోని బజరంగ్ జనపనార మిల్లును నిరవధికంగా మూసివేయుట వలన ఆ మిల్లు కార్మికులు ఎదుర్కొంటున్న ఘోర పరిస్థితులను గూర్చి ప్రభుత్వానికి విదితమేనా;

(ఆ) గుంటూరు, బజరంగ్ జనపనార మిల్లును తిరిగి తెరిపించటానికి ప్రభుత్వం ఇప్పటివరకు తీసుకున్న చర్య లెవ్వి ?

కార్మిక, ముద్రణశాఖ మంత్రి శ్రీ పి. శివారెడ్డి :

(అ) గుంటూరులోని బజరంగ్ జూట్ మిల్లును 2_5_1988 నుండి తాత్కాలికంగా మూసివేసిన కారణంగా కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలు ప్రభుత్వానికి తెలుసును.

(ఆ) రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాతో సహా బ్యాంకర్లతో సంప్రదింపులు జరిపి తరువాత కార్మిక, పరిశ్రమల శాఖలతో అనేక సార్లు చర్చలు జరపడం జరిగింది. ఇందుకు తోడుగా మిల్లును తిరిగి ప్రారంభించటానికి కృషి చేస్తూ, ప్రత్యామ్నాయంగా తగిన యాజమాన్యాన్ని గుర్తించడానికి కూడా మార్గాలు అన్వేషిస్తున్నాం. త్వరలో మిల్లును ప్రారంభించటానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. అంతేకాకుండా, కార్మిక చట్టాలను ఉల్లంఘించినందుకు మిల్లుపై చట్టరీత్యా చర్య తీసుకోవడమయింది.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, మంత్రిగారి సమాధానం వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించడం లేదు. 2–5–1988 నుంచి తాత్కాలికంగా మూసివేసిన కారణంగా కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలు మాత్రమే ప్రభుత్వానికి తెలుసా? గత రెండు సంవత్సరాలుగా మూసివేసిన సంగతి ప్రభుత్వానికి తెలియాలి. ప్రభుత్వం గత ఆగస్టులో బలవంతంగా వత్తిడి చేసి తెరిపించినప్పటికి, ఒక నెల రోజులు తెరచి, తిరిగి మూసేసిన సంగతి ప్రభుత్వానికి తెలుసా? తిరిగి మరొకసారి అట్లాగే తెరిపిస్తే రెండు మాసాలుంచి మూసేసిన సంగతి ఈ ప్రభుత్వానికి తెలుసా? గత రెండు సంవత్సరాలుగా 3 వేల మంది కుటుంబాల వారు అల్లాడిపోతున్నారు. గుంటూరు జ్యూట్ మిల్లులో ఒక కార్మికుడు ఆకలిచావుకు గురి అయిన విషయం తెలుసా? కలెక్టరు గారు ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. చాలా దారుణంగా ఉంది. 2–5–1988 నుంచి మూసివేసిన కారణంగా మాత్రమే కార్మికులు కష్టాలను ఎదుర్కొంటున్న విషయం మాత్రమే తెలుసు అనడం సమస్య తీవ్రతను తగ్గించినట్లు కాదా? ఈ మిల్లు మేనేజ్‌మెంటును స్వాధీనం చేసుకుని ప్రభుత్వమే చేపడుతుందని వచ్చిన ప్రకటన వాస్తవమా? కాదా? అయితే ఈ సమాధానం ఈ పూట చెప్పడం ఎట్లా సాధ్యం అవుతుంది? కనీసం ఈ మిల్లును ఇప్పుడయినా స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తారా? మిల్లు యజమానులు తమ ఆస్తులను అమ్ముకునే ప్రయత్నం చేస్తున్న మాట నిజమా? ఏ అర్ధరాత్రో మొత్తం ఎత్తివేసి పోవడానికి ఏర్పాట్లు చేసుకుంటున్న మాట ప్రభుత్వానికి తెలుసా? అటువంటి యాజమాన్యాన్ని స్వాధీనం చేసుకొనే సందర్భంలో జరిగిన సంగతి. బెంగాల్‌లో ట్రాంవే కంపెనీ కార్మికులను ప్రజలను ఇబ్బంది పెట్టిన సందర్భంలో తాత్కాలికంగా యాజమాన్యాన్ని స్వాధీనం చేసుకుంటూ ప్రత్యేక చట్టాన్ని తెచ్చిన విషయం ప్రభుత్వానికి తెలుసా? ఆ రకంగా అటువంటి ఆచరణాత్మకమైన బిల్లు తెచ్చి, యాజమాన్యాన్ని స్వాధీనం చేసుకుంటారా? ఆ రకమైన ప్రతిపాదనలు ఉన్నాయా? యాజమాన్యాల మీద ఏ రకమైన చర్యలన్న తీసుకున్నారా?

శ్రీ పి. శివారెడ్డి :— అధ్యక్షా, నేను మంత్రిగా నియమించబడిన తరువాత 12 ఆగష్టు 1987లో ఈ మిల్లును తెరిపించడం జరిగింది. తరువాత కూడా మూసివేస్తే మళ్ళీ బలవంతంగా తెరిపించాము. ఆఖరుసారిగా 2–5–1988 న తాత్కాలికంగా మూసివేశారని చెప్పాగా. అంతేకాని రెండు సంవత్సరాలలో మూసేయలేదని, కార్మికులు అప్పుడు కష్టాలు పడలేదని కాదు. ఈ సమస్యను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నది.

చట్టరీత్యా ఏమేమి చర్యలు తీసుకోవాలో అన్ని తీసుకుంటుంది. చర్యల గురించి మనవి చేస్తాను. 2-6-1988న 345 కార్మికులు వారికి రావాలసిన బకాయిలు 15-7-85 నుంచి 11-3-1988 వరకు డెప్యూటీ లేబర్ కమీషనర్ ముందు క్లెయింస్ సబ్మిట్ చేశారు. దాని విలువ రు. 4 లక్షల 98 వేల 249. వాటిని అనుమతించి, ఆర్డర్స్ పాస్ చేశారు. 1-7-1988 న 345 మంది కార్మికులు తమకు రావలసిన బకాయిలు గురించి క్లెయిం చేశారు. రు. 19 లక్షల 73 వేల 620 మాత్రం....

శ్రీ పి. వెంకటపతి : నేను అడిగిన ప్రశ్నకు వారి సమాధానానికి సంబంధం లేదు. మిల్లును మూసేసుకుని పోయేముందు, మూసేయడానికి అడిగినప్పుడు తీసుకునే చర్యలు చెబుతున్నారు. మిల్లును తెరిపించే చర్యలా ఇవి ?

శ్రీ పి. శివారెడ్డి : 9 సార్లు సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆఖరిసారిగా గత 2-8-1988 న యాజమాన్యాన్ని, సంబంధిత పరిశ్రమశాఖ సెక్రటరీ, బ్యాంకర్స్‌తో సమావేశంజరిపాము. 8 వ తేదీలోగా మిల్లును పునఃప్రారంభించడమా, లాంగ్ లీజుకు ఇవ్వడమా, సేల్ చేయడమా అనేది నిర్దిష్టంగా నిర్ణయించుకొనిరావాలని చెప్పాము. యాజమాన్యం 8 వ తేదీన వస్తామన్నారు. 8 వ తేదీన గౌరవ సభ్యులతో సమావేశం కూడా ఏర్పాటుచేశాము కానీ యాజమాన్యం రాలేదు. రాకపోగా ఈ ఉదయం ఒక టెలెక్స్ మెసేజ్ పంపారు. సభ్యులు వత్తిడిచేస్తే ఆ మెసేజ్ చదువుతాను. ఆ మెసేజ్‌మీద ప్రభుత్వానికి నమ్మకంలేదు. నిన్న కూడా ఐ. డి. యాక్ట్ 10 బి క్రింద నోటీసు ఇవ్వడం జరిగింది.

యాజమాన్యంమీద ప్రభుత్వానికి ఎటువంటి సానుభూతిలేదు. కార్మికుల సంక్షేమం పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. టేకోవర్ చేయడం గురించి గౌరవసభ్యులు అడిగారు. ఈ ప్రభుత్వ విధానం మనవి చేస్తాను. ఎక్కడైన సిక్ ఇండస్ట్రీస్ ఉంటే వాటిని స్వాధీనం చేసుకోవాలని, వాటిని కార్మికులకు నేరుగా అప్పగించాలని, వీలైనంత వరకు కార్మికులకు యాజమాన్యంలో భాగస్వామ్యం కల్పించాలనే ఆలోచన ఉంది. దానికి సంబంధించి ఒక శాసనం చేయాలని ఆలోచిస్తున్నామని మనవి చేస్తున్నాను. ఉ॥ 9-30

శ్రీ పి. వెంకటపతి : ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నట్లుగా ప్రకటన వాస్తవం అవునా కాదా ?

శ్రీ పి. శివారెడ్డి : అధ్యక్షా, నేను మనవి చేసాను. ప్రభుత్వం ఈ ఆలోచనలో ఉంది కనుక గౌరవసభ్యులు అటువంటి ప్రెస్ స్టేట్‌మెంటు ఇచ్చి ఉండవచ్చు కాని నేరుగా ప్రభుత్వం తీసుకొంటున్నామని మాత్రం ఇవ్వలేదు.

శ్రీ పి. వెంకటపతి : అటువంటి స్టేట్‌మెంటు పత్రికలలో ఇచ్చారు.

శ్రీ పి. శివారెడ్డి : ప్రభుత్వపరంగా ఎటువంటి ప్రకటనలు చేయలేదు. 22-6-1988వ తేదీన ముఖ్యమంత్రిగారి దగ్గర ఒక సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది. ఆ సమావేశంలో ఈ సిక్ ఇండస్ట్రీస్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ముఖ్యమంత్రిగారు ఆలోచన వెలిబుచ్చడం జరిగింది. దానిని ఆధారంగా చేసుకొని గౌరవసభ్యులు ప్రకటన ఇచ్చిన మాట వాస్తవం. అందువల్ల దానిని తీవ్రంగా పరిగణిస్తున్నాము. ఏమైనా శాసనం చేయాలని ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ పరంగా ఆలోచిస్తున్నారు అని మనవి చేస్తున్నాను. ఈ చట్టంలో నేరుగా ఏ రకంగా రాష్ట్రప్రభుత్వం ఈ సిక్ ఇండస్ట్రీస్‌ను స్వాధీనం చేసుకోగలదు, ఏవిధంగా అడ్డంకులు ఉన్నాయి అనే విషయం గౌరవసభ్యులకు తెలుసు. ఇది కంకరెన్స్టు సబ్జక్టు అని కూడా వారికి తెలుసు. కనుక దానికి తగిన ప్రొవిజన్సు గురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం కూడా చట్టాలను అధిగమించలేదు.

శ్రీ పి. వెంకటపతి : రెండు సంవత్సరాలనుంచి మీరు ఏమి చేస్తున్నారు? అక్కడ కార్మికులు చస్తున్నారు.

శ్రీ పి. శివారెడ్డి : గౌరవసభ్యులు ఒక సూచన వేసారు. నేను సభాముఖంగా మనవి చేస్తున్నాను. యాజమాన్యాన్ని ఒక నల్లుల బుట్టతో వేయడానికి అవకాశం ఉందా అని అన్నారు. అవకాశం ఉందో లేదో తమరు నిర్ణయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్, రామకృష్ణారావు : ఈ సిక్ ఇండస్ట్రీస్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని కార్మికులకు అప్పగిస్తామని చెబుతున్నారు. సిక్ ఇండస్ట్రీస్‌ను కార్మికులకు అప్పగించడం కాదు. ప్రభుత్వం నడిపితే సాధ్యం అవుతుంది. గత రెండు సంవత్సరాల నుంచి అనేకసార్లు ఈ జూట్ మిల్లును తెరుస్తామని చెప్పడం తరువాత మూసివేయడం జరుగుతున్నది. అటువంటివాటిని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నడిపితే తప్ప మార్గాంతరం ఉండదు. అందుచేత ఇప్పటికైనా ప్రభుత్వం దానిని స్వాధీనం చేసుకొనడానికి హామీ ఇస్తుందా ?

శ్రీ పి. శివారెడ్డి : ఇది నేరుగా ఆలోచించినప్పుడు ఇది నా కార్మిక శాఖకు సంబంధించిన సమస్య కాదు. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు పోవాలి. ప్రభుత్వం చిత్తశుద్ధితో దీనిని ఆలోచిస్తున్నదని మనవిచేస్తున్నాను. ఈ రాష్ట్రంలో 45 సిక్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. వాటిని ప్రభుత్వం తీసుకోవాలనేది నాకు సంబంధించిన విషయం కాదు. అది ఇండస్ట్రీస్‌కు సంబంధించింది. ప్రత్యేక ప్రశ్న వేస్తే సమంజసంగా ఉంటుంది.

శ్రీ ఎమ్. రామకృష్ణారావు : ఈ పరిస్థితి ఉందని మీరు రికమెండు చేయవచ్చు కదా ?

శ్రీ పి. శివారెడ్డి : ప్రభుత్వ పరంగా సిఫారసు చేయడం జరిగింది, ముఖ్యమంత్రి గారు తీవ్రంగా ఆలోచిస్తున్నారని మనవి చేస్తున్నాను. నేరుగా సిక్ ఇండస్ట్రీస్ తీసుకోవాలని అంటే రెండు ప్రోవిజన్సు ఉన్నాయి. ఐ. డి. ఆర్ యాక్టు క్రింద ఒకటి, రెండవది ఇండస్ట్రీస్ డెవలప్‌మెంటు అండ్ రెగ్యులేషన్ యాక్టులోని 18—ఎ ప్రకారం కేంద్ర ప్రభుత్వం వారిని ఈ మిల్లును స్వాధీన పరచుకోవాలని కోరడం. సిక్ ఇండస్ట్రీస్ కంపెనీ యాక్టులోని సెక్షను 52 ప్రకారం బి. ఐ. ఎఫ్. ఆర్. దరఖాస్తు పెట్టుకోవాలి ప్రత్యేకమైన అధికారాలు అంటూ ఏమీలేవు.

శ్రీ సిహెచ్. జయరాంబాబు : అధ్యక్షా, ఈ బజరంగా జూట్ మిల్లు గత 40 సంవత్సరాలుగా ఉంది. దాదాపు 20 లక్షల రూపాయలు దీని ద్వారా పరోక్షంగా ప్రత్యక్షంగా ప్రభుత్వానికి ఆదాయం రావడం జరుగుతున్నది. 1987 సంవత్సరంలో 10 మాసాలు ఈ మిల్లును మూసివేయడం జరిగింది. దాని విషయంలో పోయిన సంవత్సరం కాలింగు అటెన్షను రూపంలో ఇక్కడ మాకు అవకాశం ఇచ్చారు. మేము శాసనసభలో మాట్లాడిన తరువాత దానిమీద ప్రభుత్వం చురుకుగా ప్రయత్నం చేస్తే 10 రోజులు పని చేయడం జరిగింది. తరువాత పరిశ్రమలకు కరెంటు ఇవ్వడం లేదనే కారణంతో లే ఆఫ్‌ను ప్రకటించారు. మే 2 వ తేదీనుంచి ఆ మిల్లును క్లోజ్ చేయడం జరిగింది. పవర్ కట్ పోయినా అది తెరవలేదు. దానిమీద ప్రభుత్వం చేసినటువంటి చర్యల గురించి మంత్రిగారు ప్రకటన చేసారు సంతోషం. జూన్ 23 వ తేదీన పత్రికలలో ఒక ప్రకటన వచ్చింది. గుంటూరులోని బజరంగ్ జూట్ మిల్లులో చట్ట విరుద్ధంగా లాకవుట్ పెట్టిన కారణంగా మిల్లు నిర్వాహణ బాధ్యతలు మిల్లులోని కార్మికులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని గుంటూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి. శాసనసభ్యులు అయిన డా॥ ఎం. యస్. యస్. కోటేశ్వరరావుగారు ఒక ప్రకటన చేసారు. దానితో గుంటూరులో అలజడి బయలుదేరింది. ఆ మిల్లు నా నియోజకవర్గంలో ఉంది. మాజీ మంత్రిగారు ఆ ప్రకటన చేయడంవల్ల, ప్రభుత్వ పక్షానికి చెందిన ముగ్గురు శాసనసభ్యులు ఉండడంవల్ల ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటున్నదనే ఆలోచన కార్మికులలో ఉంది. కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు గుంటూరు వచ్చినప్పుడు ఆయనను కలిసి ఈ విషయం గురించి అడగడం జరిగింది. బాధ్యత కలిగిన వ్యక్తి ఆ స్టేట్‌మెంటు చేసారని భావిస్తున్నాను. ఇది ప్రభుత్వానికి సంబంధించిన ప్రకటన అవునా కాదా ? ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారని ఆ ప్రకటనలో ఉంది. మంత్రిగారు దీనిని గురించి వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. శివారెడ్డి : 22-6-1988 వ తేదీన గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి దగ్గర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో గుంటూరు జిల్లాకు సంబంధించిన శాసనసభ్యులు పాల్గొనడం జరిగింది. ఆనాడు ప్రభుత్వ పరంగా సిక్ ఇండస్ట్రీస్‌ను స్వాధీనం చేసుకొని కార్మికులకు అప్పగించాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రిగారు అని ఉండవచ్చు. దానిని ఆధారంచేసుకొని గౌరవసభ్యులు డాక్టరు ఎమ్. ఎస్. ఎస్. కోటేశ్వరరావుగారు ప్రకటన ఇచ్చి ఉండవచ్చు. నేను దానిని డినై చేయడం లేదు. కాని ప్రభుత్వ పరంగా ప్రభుత్వం తీసుకొంటున్నది అని నా శాఖకు సంబంధించి కాని ఏమీ నిర్దిష్టమైన ప్రకటన చేయలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జాని : ఈ యాజమాన్యం గురించి గత రెండు సంవత్సరాల నుంచి అనేకసార్లు ఈ సభదృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఈ యాజమాన్యం కార్మిక వ్యతిరేక చర్యలను అవలంభిస్తున్నది. ఏవో చిన్నచిన్న నెపాలు పెట్టి మిల్లును మూతవేయడానికి ప్రయత్నం చేస్తున్నది. గత రెండు సంవత్సరాలలో రెండు మాసాలు పని చేసిందేమో ? గత ఆగష్టులో తెరిపించామని చెబుతున్నారు. తెరిపించిన కొద్ది రోజులకే మూతవేసారు. మళ్లీ లేబరు డిపార్టుమెంటువారు ఒక నోటీసు ఇస్తే తెరిచి ప్రభుత్వం కరెంటు కోతపెట్టిందని మూతవేయడం జరిగింది. లే ఆఫ్ చేసినప్పుడు కనీసం సగం జీతాలైనా పే చేయాలి ఇన్నాళ్లనుంచి - దాదాపు 6, 7 మాసాలనుంచి ఒక పైసా కూడా కార్మికులకు ఇవ్వకుండా మోసంచేస్తూ ఉంటే ప్రభుత్వతం ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నది. యాజమాన్యానికి సమావేశాలకు రమ్మని నోటీసులు ఇచ్చినా వారు మిమ్ములను లెక్కచేయకపోతే వారిని రక్షించడానికి మీరు ఎందుకు ప్రయత్నం చేస్తున్నారు ? పత్రికా ప్రకటన చేసారా అంటే అవునండి అని అన్నారు. ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రిగారు స్వయంగా దీనిని స్వాధీనం చేసుకొని కార్మికులకు అప్పగిస్తామని పత్రికా ప్రకటనలు చేయడాన్ని మంత్రిగారు ఈసభలో సమర్ధించారు. ఆ పత్రికా ప్రకటనల మీద మీరు వెంటనే స్వాధీనం చేసుకోవడానికి తీసుకొంటున్న చర్యలేమిటి ?

శ్రీ పి. శివారెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందని గౌరవ సభ్యులు అన్నారు. ఉదాసీనంగా వ్యవహరించవలసిన అవసరం లేదు. దానిని తెరిపించింది ఎవరి మెహర్బానీ గురించి కాదు. నేను మంత్రి అయినప్పటినుంచి కార్మిక సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని చిత్తశుద్ధితో ప్రయత్నం సాగిస్తున్నాను అని గౌరవసభ్యులకు తెలుసు. యాజమాన్యంమీద నమ్మకం లేదు కనుక లేఆఫ్‌కు సంబంధించి చర్య తీసుకున్నాము. వారికి ఇవ్వవలసిన ప్రావిడెంటు ఫండుకు సంబంధించి బోనస్‌కు సంబంధించి— అన్నింటిపైన చర్యలు తీసుకున్నాము. తీసుకున్న చర్యలు గురించి నేను మనవి చేసాను.

శ్రీ మహమ్మద్ జానీ:- ప్రభుత్వము తీసుకున్నటువంటి చర్యలవలన వారి ఆకలి దప్పులు తీరుతున్నవా? అక్కడ పనిచేసినటువంటి కార్మికులు ఆకలి చావులు చస్తున్నారు. వారు బీహారు నుంచి, బెంగాల్‌నుంచి వచ్చినటువంటి కార్మికులు. వారికి యిక్కడవేరే పని చేసుకుని బ్రతకడం చేత కాదు. వారు పస్తులు పడుకుంటున్నారు జీవనోపాధి లేక. వారికి వెంటనే జీతాలు యిప్పించే ఏర్పాటు చేస్తారా? ఉ॥ 9-40

శ్రీ పి. శివారెడ్డి:- అధ్యక్షా. ప్రభుత్వపరంగా చట్టపరంగా తీసుకోవలసిన చర్యలు తీసుకుంటున్నాము. ప్రాసిక్యూషను ఫైల్‌చేయడం, ఐ. డి. ఏక్టు క్రింద ఫైల్ చేయడం జరిగింది. క్రిమినల్ కేసుకూడా రిజిష్టరు చేయడం జరిగింది. యాజమాన్యం మీద ప్రభుత్వానికి ఏమీ కాపాడాలనిలేదు. చివరగానిన్నటిరోజునకూడా ఆజిల్లా గౌరవసభ్యులతో మాట్లాడడం. యాజమానిని రావాలని కోరడం, అయన రాకపోయినా టెలెక్స్ మెసేజ్ యివ్వడం జరిగింధి. సెక్షను 10-బి క్రింద నోటీసు ఫైనల్‌గా యివ్వడం జరిగింది. ప్రాసిక్యూషను నోటీసు మీద సంతకం చేయడం జరిగింది.

శ్రీ మహ్మద్‌జానీ:- వేజెస్ యిప్పిస్తారా వారికి అని సూటిగా నేను అడుగు తున్నాను. దానికి సమాధానం చెప్పండి.

శ్రీ యం. బాగారెడ్డి:- లే ఆఫ్ ప్రకటించారు. లే అఫ్ పిరియడులో వారికి జీతాలు యివ్వాధా?

శ్రీ పి. శివారెడ్డి.- 11-4-1988, 30-4-1988 తేదిన లేఆఫ్ ప్రకటించడం దానిమీద ప్రొస్సిక్యూషను చేయడం 5-7-88 తేదిన నమోదు చేయడం జరిగింది. ఆ పిరియడుకు సంబంధించి అన్నిరకాలైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

శ్రీ మహ్మద్ జానీ:- అక్కడ కార్మికులకు వేజెస్ పే చేసినారా?

శ్రీ పి. శివారెడ్డి;- 345 కార్మికుల గురించి క్లెయిమ్సు 4.99,249-50 పైసలు గురించి ఆర్డర్సు యివ్వడం జరిగింది. 1-7-1988 వ తేదిన 345 కార్మికుల గురించి 19,73,620-00 క్లెయిము యివ్వడం జరిగింది. 4-7-1988 వ తేదిన 942 మంది 52,67.381-00 గురించి దీని మీద ఆర్డర్సు పాసుచేసున్నాడు.

శ్రీ మహ్మద్ జానీ:- కార్మికులు వారి న్యాయమైన కోర్కెల కోసము ఏదైనా అక్కడి అలజడి చేస్తే వారిని చితకబాది జైళ్లలో పెడుతూ ఉంటారు. అక్కడ యాజ మాన్యము పెద్ద మోసముచేస్తూ ఉంచే యజమానిని అరెస్టు చేయడానికి ఎందుకు వెను కాడుతారు?

SRI P. SIVA REDDY : It is a combined unit. The State Government have no authority to take over.

SRI MOHAMMED JANI: How is it Sir. Iam asking one question and the Minister is saying something else. I want to know.

లేబరు మినిష్టరుగా మీరు వారి హక్కులకు సంబంధించి రక్షించేందుకు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? రాష్ట్రప్రభుత్వానికి కార్మికులయొక్క హక్కులను సంరక్షించ వలసిన బాధ్యత ఉన్నది. కార్మికులు యేమైనా అలజడిచేస్తే వారిని తీసుకునిపోయి జైళ్లలో వేస్తున్నారు. వారిని పోలీసు యిష్టము వచ్చినట్లు చితకబాదుతున్నారు. అట్లాంటి యజమానులకు అరెస్టు చేయడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతున్నది.

SRI P. SIVA REDDY; I have already stated the action taken by the Government and made the position clear.

ఈ ప్రభుత్వము చట్టరీత్యా తీసుకోవలసిన చర్యలను తీసుకుంటూనే ఉంది. వారిని నల్లులు కొట్టులో పెట్టండి అని అన్నారు. అరెస్టు చేయడానికి ఎందుకు వెనుకాడుతున్నారని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ యన్. రాఘవరెడ్డి :- యాజమాన్యము 90 రోజులు నోటీసు లేకుండా లే ఆఫ్ ప్రకటించడానికి లేదు. 90 రోజులు రూలు పాటించలేదు. కన్‌కరెంట్ సబ్జక్ట్, యిది కేంద్రప్రభుత్వమునకు సంబంధించినది, మేము ఏమీ చేయలేము అని అంటు న్నారు. రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన లేబరు డిపార్టుమెంటు చేయవలసిన బాధ్యత ఉన్నదా? లేదా ? యిది కేంద్రప్రభుత్వానికి సంబంధంలేదు. టేక్ ఓవరు అయితే. మాత్రం కేంద్రప్రభుత్వానికి సంబంధం ఉంది. 90 రోజులకు సంబంధించిన విషయంలో లేబరు డిపార్టుమెంటు చర్యలు తీసుకోవచ్చును యాజమాన్యం మీద.

శ్రీ పి. శివారెడ్డి:- సెక్షను 25 ప్రకారము ప్రాసిక్యూషన్ చేయటం జరుగు జరుగుతున్నది.

శ్రీ యన్. రాఘవరెడ్డి:- వారి భోజనము కొరకు కంపెని వేలము వేసేందుకు ఆర్డరు యివ్వండి, అప్పుడైనా యజమాని మీవగ్గరకు పరుగెత్తుకుంటూ వస్తాడు. అట్లా, కాకుండా వారిమీద ప్రాసిక్యూషన్ మొదలుపెట్టామంటే ఎట్లాగు?

శ్రీ పి. వెంకటపతి:- సుప్రీంకోర్టుకు పవర్సు ఉన్నాయని ప్రయివేటుగా వారు మాతో మాట్లాడినప్పుడు చెప్పినారు. హృదయపూర్వకంగా చేయాలి. అనేభావము వారిలో కలుగుతున్నట్లుగా కనపడింది. ఇక్కడ చేయవలసింది ఏమిటో వారికి అర్థము కావడంలేదు. సుప్రీంకోర్టు పవర్సు ప్రకారం లేబరు డిస్‌ప్యూట్స్ కోర్టు అని ఏదో ఉన్నది. మీరు ఆ విధానాన్ని గురించి ఎందుకు ఆలోచించరు? దాని పరిష్కారము గురించి ఆలోచించండి.

శ్రీ పి. శివారెడ్డి:- ఇండస్ట్రియల్ ఏక్టు 15 (2) ప్రకారము మేము ప్రపోజలు పెట్టామని చెప్పారు. ముందుగానే సంతకము పెట్టడం జరిగింది అని మనవిచేస్తున్నాను.

## ప్రవాస భారతీయులచే సూపర్ స్పెషాలిటీస్ ఆసుపత్రులు

119—

*9316- సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగరరావు, ఎ. నరేంద్ర:- ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:-

(అ) విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదులలో ప్రవాస భారతీయులు సూపర్ స్పెషాలిటీస్ ఆసుపత్రులను నిర్మిస్తున్న విషయం వాస్తవమేనా:

(ఆ) అయినచో, సదరు ప్రవాస భారతీయులకు ప్రభుత్వం సమకూరుస్తున్న సదుపాయాలేమిటి?

వైద్య, ఆరోగ్య శాఖామాత్యులు (డాక్టరు డి. వెంకటేశ్వరరావు):-

(అ) అవునండీ.

(ఆ) ఈ ప్రాజెక్టు అమలును త్వరితం చేసేందుకు సంబంధించిన ప్రభుత్వ శాఖల నుండి అనేక ఆమోదాలను. అనుమతులను పొందడానికి ప్రవాస భారతీయులకు "ఎన్‌రిచ్" సహాయపడుతున్నది.

డా॥ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి : ఎన్‌రిచ్ సంస్థ గురించి ముందుగా మంత్రిగారు ఎక్స్‌ప్లయిన్ చేయవలసివుంది. ఎన్‌రిచ్‌వలన యన్. ఆర్. యస్ కు హెల్ప్ చేయబడు తున్నదని మంత్రిగారు చెప్పారు.

What is the number applications received from NRIs, the Minister should say,

వారికి శాంక్షను చేయడానికి యన్. ఆర్. యస్.కు ప్రభుత్వము ఏ ప్రాతిపదిక మీద శాంక్షను యివ్వబడుతున్నది. యింతవరకు ఎన్ని అప్లికేషన్సు వచ్చాయి. అందులో ఎన్ని అప్లికేషన్సు శాంక్షను చేయబడినవి. దానికి సంబంధించిన లిస్టు మాకు అందచేయండి. మాకు ఉన్న సమాచారం ప్రకారం అధికార పార్టీకి చెందిన యన్. ఆర్. యస్.కు పర్మిషను శాంక్షను చేస్తున్నారని తెలిసింది. అది ఎంతవరకు నిజము ?

డాక్టరు డి. వెంకటేశ్వరరావు : అధికార పార్టీ అని అటువంటిది ఏమీలేదు. అటువంటి అపోహ సభ్యులు పడవలసిన అవసరం లేదు, లిస్టు అంతా నాదగ్గర ఉంది. సుమారు 19 మంది వివిధ స్థాయిలలో హాస్పిటల్స్ నిర్మాణానికి అప్లికేషన్సు ఉన్నవి. కొంతమంది పర్సూ్య చేస్తున్నారు. కొంతమంది పర్సూ్య చేయలేకపోతున్నారు. ప్రారంభించిన బిబీ కాన్సరు హాస్పిటల్ హైదరాబాదులో ఉంది. యల్. వి. ప్రసాద్ కంటి ఆస్పత్రి 10 కోట్ల రూపాయల వ్యయంతో శ్రీ గుళ్లపల్లి నాగేశ్వరరావుగారికి మునిసిపాలిటి వాటరు ఫెసిలిటీ, లాండు ఎక్విజషను కల్పించడం విషయం ఏన్రిచ్ వీరికి సహాయపడింది. యిది ప్రారంభించబడి చాలా విజయవంతంగా నడుస్తున్నది. డాక్టరు ప్రతాపరెడ్డిగారు 21 కోట్ల రూపాయలతో అపోలో హాస్పిటల్ అని ఒక హాస్పిటల్‌ను సెప్టెంబరులో ప్రారంభించడానికి సన్నాహాలు హైదరాబాదులో జరుగుతున్నవి. అదే కాకుండా డాక్టరు జి. కె. రొక్కం, సౌది అరేబియా నుండి, మరొక డాక్టరు సౌది అరేబియా నుంచి ఈ విధంగా....

గౌరవ సభ్యుడు : లిస్టు పెట్టించండి,

డాక్టరు డి. వెంకటేశ్వరరావు : వారు అందరూ వైజాగులో హుండా ద్వారా తీసుకోవడం జరిగింది....

Mr. Speaker : Why not the Minister furnish a list ?

Dr. D. Venkateswara Rao : That I may do Sir.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ఎండో-క్రైనాలజీ శాఖలు

120—

*8731—సర్వశ్రీ మహమ్మద్ జాని, సిహెచ్. జయరాంబాబు : ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) రాష్ట్రంలో ఏదేని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎండో-క్రైనాలజీ శాఖను నెలకొల్పినారా; అయినచో, అట్టి ఆసుపత్రుల పేర్లేవి;

(ఆ) గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అట్టి విభాగమును నెలకొల్పుటానికి ఏదేని ప్రతిపాదన ఉన్నదా ?

డా॥ డి. వెంకటేశ్వరరావు :

(అ) రాష్ట్రంలోని ఈ క్రింది ఆసుపత్రులలో ఎండో-క్రైనాలజీ శాఖలను ప్రారంభించడమయింది. ప్రతి యూనిటులోను ఒక ప్రొఫెసరు, ఇద్దరు అసిస్టెంటు ప్రొఫెసర్లు ఉంటారు.

1. ఆంధ్ర వైద్య కళాశాల / కింగ్ జార్జి ఆసుపత్రి, విశాఖపట్నం.
2. కర్నూలు వైద్య కళాశాల / ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కర్నూలు.
3. ఉస్మానియా వైద్య కళాశాల / ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, హైదరాబాదు.

4. గాంధీ వైద్య కళాశాల / గాంధీ ఆసుపత్రి, సికిందరాబాదు. ఈ యూనిటు అసిస్టెంటు ప్రొఫెసరుతో నిర్వహించబడుతున్నది.

(ఆ) లేదండీ.

శ్రీ మహమ్మద్ జాని : "బి"కి లేదని సమాధానమిచ్చారు. నేనైతే డాక్టరును కాదనుకోండి. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో దక్షిణాది కోస్తా ప్రజలందరూ అక్కడకు వచ్చి చికిత్స తీసుకొంటున్న సంగతి ప్రభుత్వానికి తెలుసా ? దక్షిణ కోస్తాలో ఎండో క్రయినాలజీ అంటే గ్రంధులవల్ల వచ్చే వ్యాధులు, ఇతర డయాబిటీస్‌గాని మరీ కోస్తా ప్రాంతములో వున్న ప్రజలకు అక్కడ నీరు త్రాగడంవల్ల ఈ వ్యాధులు వస్తున్నాయని అంటున్నారు. ఇవి నివారించడానికి ఈ ఎండో క్రయినాలజీ డిపార్టుమెంటు వుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడెక్కడున్నాయో సెలవిచ్చారు. గుంటూరు ఆసుపత్రిలో ఈ డిపార్టుమెంటును నెలకొల్పవలసిన ఆవస్యకత ఎంతయినా వుంది. అనేకమంది ప్రజలు నాకు ఈ జబ్బును గురించి వుత్తరాలు వ్రాశారు. మంత్రిగారికి కూడా వ్రాయడం జరిగింది ఆ డిపార్టుమెంటును గుంటూరు ఆసుపత్రిలో పెట్టడానికి ఎంత ఖర్చవుతుంది? గుంటూరు ఆసుపత్రిలో పెట్టకపోవడానికి ప్రభుత్వము యొక్క జాప్యానికి కారణం ఏమి? ఇప్పుడయినా పెట్టడానికి ప్రభుత్వానికి ఉద్దేశముందా ?

డా. డి. వెంకటేశ్వరరావు : సూపర్ స్పెషాలిటీస్‌లో వున్నటువంటి శాఖలలో ఇదొక శాఖ. అన్ని చోట్ల అన్నీ వుంటాయనేది ఏమీలేదు. గుంటూరులో ఈ డిపార్టుమెంటును పెట్టడానికి వచ్చే బడ్జెటు కాలంలో పరిశీలన చేస్తాము.

శ్రీ మహమ్మద్‌జాని : ఎండో క్రయినాలజీ అంటే ఏమిటి ?

డా. డి. వెంకటేశ్వరరావు : ఈ ఎండో క్రయిన్స్ అనేవి గ్రంధులు. ఆ గ్రంధుల్లో కొన్ని రసాలు ఉత్పత్తి అవుతాయి. వాటివల్ల మన శరీరానికి సంబంధించిన గ్రోత్ ఆధారపడి వుంటుంది.

శ్రీ మహమ్మద్ జానీ : గుంటూరులో ఆసుపత్రి పెట్టడానికి ఎంత ఖర్చవుతుంది? ఆ డిపార్టుమెంట్ పెట్టడానికి ప్రభుత్వానికి వచ్చిన యిబ్బంది ఏమి?

డా. డి. వెంకటేశ్వరరావు :— ఒక ప్రొఫెసర్, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్స్ బయోకెమిస్ట్, లాబ్ టెక్నీషియన్స్, కొన్ని పరికరాలు దాదాపు వాటికి సంబంధించి నాన్ రెకరింగ్ ఎక్స్‌పెండిచర్, జీతభత్యాలు కాకుండా, అదనంగా 8 — 10 లక్షలదాకా వుంటుంది.

26—7—88 వ తేదీన వాయిదా వేయబడిన ప్రశ్న

## షెడ్యూల్డు బ్యాంకులలో మార్జిన్ పైకం నిల్వలు

17—

*9677— సర్వశ్రీ ఎ. లక్ష్మీనారాయణ(మధిర), పి.వెంకటపతి, బి. వెంకటేశ్వర రావు మరియు ఎన్. రాఘవరెడ్డి :— సాంఘీక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ;

(అ) షెడ్యూల్డు కులముల రాష్ట్ర ఆర్థిక సంస్థ రంగారెడ్డి జిల్లాలోని ఆర్థిక సంస్థలు, బ్యాంకులలో 1933 నుండి 20 శాతం మార్జిన్‌పైకంగా 50 లక్షల రూపాయలను నిల్వ చేసిన విషయం వాస్తవమేనా ;

(ఆ) లబ్ధిదారులకు బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు అసలు ఋణములు విడుదల చేయని విషయం వాస్తవమేనా ;

(ఇ) బ్యాంకులనుండి పైకమును తిరిగి తీసికొనుటకు, ఎస్ సి.ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ పనితీరును మెరుగుపరచుటకు కూడా తీసికొన్న చర్యలేవి ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— (అ) ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాల సహకార ఆర్థిక సహాయ సంస్థవారు జిల్లా షెడ్యూల్డు కులాల సర్వీసు సహకార సంఘం ద్వారా షెడ్యూలు కులాలకు చెందిన లబ్ధిదారులకు ఆర్థిక మద్దతు కార్యక్రమాల అమలు కోసము బ్యాంకులకు మార్జిను పైకం క్రింద 1983—84 నుండి 1987—88 వరకు గల కాలంలో రు. 233.11 లక్షల మొత్తాన్ని విడుదల చేశారు.

(ఆ) లేదండీ. వివిధ పరికరాల క్రింద షెడ్యూలు కులాలకు చెందిన లబ్ధిదారులకు బ్యాంకులు రుణాలు విడుదల చేస్తున్నాయి. పత్రాలు వ్రాసి ఇవ్వడం మొదలైన కొన్ని లాంఛనాలు పూర్తికాక పోవడం వల్ల సాధారణంగా జిల్లా సంఘాలద్వారా మార్జిను పైకం విడుదల కావడానికి బ్యాంకులద్వారా పథకాలను ప్రారంభించడానికి మధ్య కొంత సమయం పడుతుంది.

(ఇ) పథకాలను ప్రారంభించటానికి జరుగుతున్న జాప్యాన్ని తగ్గించేందుకు జిల్లా సంఘాలద్వారా నిరంతర పరిశీలన జరుగుతున్నది. ఈ పథకాలు సత్వరంగా ప్రారంభించేటట్లు చూడడానికిగాను ప్రతి బ్యాంకుతో తదుపరి చర్య తీసికొనేందుకు పథకాలను ప్రారంభించే పనిని పర్యవేక్షించేందుకు రాష్ట్రంలోని జిల్లా సంఘాలన్నింటికి ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాలు సహకార ఆర్థిక సహాయ సంస్థ మేనేజింగు డైరక్టరు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు.

శ్రీ పి. వెంకటపతి :— ఈ ప్రశ్న పోస్ట్‌పోన్ కావడానికి ముఖ్యమైన కారణం ఇపుడు మంత్రిగారు చెప్పిన సమాధానమే. "కొంత సమయం" అంటే ఎంత సమయమని ఆ రోజు అడిగాము. అసలు ప్రశ్నయొక్క సారాంశమేమంటే ఒకటిన్నర లేక రెండు సంవత్సరాల నుండి మార్జిన్‌మనీ, సబ్సిడీలు బ్యాంకుల్లో నిలువవుండి పేరుకొనిపోయాయి. ఆ తరువాత కొంత కాలానికి లోను శాంక్షన్ చేయనందువల్ల, తిరిగి ఈ సంస్థలకు డబ్బులు చేరుతున్నాయి. ఈ విధంగా వస్తున్న బోలెడంత డబ్బు షెడ్యూలు బ్యాంకులకు కలిపి వస్తున్నది. అటువంటి సమాచారాన్ని బయటకు తీసుకొనిరావలెననే ఉద్దేశముతో, నిజమైన అర్హతగలవారికి సహాయం అందడంలేదని, కాగితాలమీదనే వుంటున్నది తప్ప, బయటకు రావడంలేదని చెప్పి, ఈ ప్రశ్నకు ఈవాళ సమాధానము చెప్పడంలో కాకపోతే, కొంతసమయం పడుతుందని అన్నారు. ఆ కొంత సమయం ఎంత అనేది స్పష్టంగా చెప్పకపోవడంవల్ల మాకు అర్థం కావడం లేదు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :— కొంత డిలే అలుంది. అది వాస్తవం ఆ డిలే జరుగకుండా కొన్ని కేసులలో నెల రోజులు పట్టవచ్చు, కొన్ని కేసులలో ఇంకా లేటు కావచ్చు. లేటు జరుగుచున్నదని గత రెండు రోజుల క్రిందటనుకుంటాను — ఈ విధమైన ప్రశ్న వచ్చినప్పుడు, ఇక మీదట డిలే జరుగకుండా మండల స్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో కమిటీలున్నాయి. అవి అన్నింటిని థరోగా డిస్కస్‌చేసి, ఏవిధంగానూ లేట్ జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— మరల మంత్రిగారు అదే సమాధానం చెబుతున్నారు. ముఖ్యంగా షెడ్యూలు బ్యాంక్సు యివ్వకముందు, ఎస్. సి. కార్పొరేషన్ తన మార్జిన్ మనీ నిధులను మంజూరుచేసి, షెడ్యూలు బ్యాంకులలో జమ చేసింది. ఆ రకంగా రంగారెడ్డి జిల్లాలో 50 లక్షల రూపాయలు సంవత్సరాల తరబడి నిలువలు వుండి, చివరకు నిరాకరించిన తరువాత ఆ డబ్బును ఇంతవరకు జమకట్టలేదు. ఆ రకమైన నిర్దిష్టమైన ప్రశ్న వుండిపోయింది. ఇది వాస్తవమైన విషయం. అసలు ప్రభుత్వ విధానము ఈ బ్యాంకులకిచ్చే శాంక్షన్స్ అనుమతి తీసుకోకుండా ముందుకు ముందే ఎస్. సి. కార్పొరేషన్ మార్జిన్‌మనీ శాంక్షన్ చేసి బ్యాంకులలో జమ కట్టడం ఏ మేరకు సబబు ? ఇది సంవత్సరాల తరబడి ఆగివుంటుందా లేదా ? దానితో షెడ్యూలు బ్యాంకులు వ్యాపారం

చేసుకొంటున్నాయి. వీరికి లోను దొరకడంలేదు. మార్జిన్‌మని చెల్లించి నష్టపోవడం జరుగుతున్నది. ఇది రంగారెడ్డి జిల్లాలో జరిగింవా లేదా ? మొత్తంగా ప్రభుత్వం విధానం ఇందులో సరిగ్గా లేదనేది ఈ ప్రశ్నయొక్క సారాంశం.

శ్రీమతి కె. ప్రతిభా భారతి : 50 లక్షల రూపాయలన్నది సత్యదూరం. గౌరవ సభ్యులకు నేను ఇదివరకే మనవి చేశాను. రు. 233.11 లక్షలు విడుదల చేయడం జరిగింది. అందులో 200.1 లక్షలు ఖర్చు చేయడం, మిగిలిన ఎమౌంట్ రు. 33.10 లక్షలు బ్యాంకు వారి దగ్గర వుండడం – ప్రతి సంవత్సరం 1983–84 2 లక్షలు, 84–85 లో 5.50 లక్షలు, 1985–86 7.25 లక్షలు, 1986–87 8.25 లక్షలు, 1987–88 లో 10.10 లక్షలు మొత్తం 33.10 లక్షల రూపాయలను బ్యాంకు వారి నుండి వాపసు తీసుకోవడం జరిగింది, రంగారెడ్డి జిల్లాలో అని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : వాపసు తీసుకోవడం జరిగిందని వివరాలు చెప్పారు. ఈ 233 లక్షల రూపాయలు ఒక సంవత్సరానిదే యిచ్చారు. మేము మొత్తం రంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న అన్ని అవకతవకల గురించి అడిగాము. అదే సంవత్సరాలవారిగా ఎంతమంది బెనిఫిషియరీస్‌కు మంజూరు చేసి. సబ్సిడీ రిలీజ్ చేశారు ? ఎంతమందికి యివ్వకుండా వాపసు చేశారు ? ఏ కారణంవల్ల బి. సి. లకు తిరాకరించారు ? అరువా హులైన లబ్ధి దారులున్నారా ? వుంటే ఎవరికయినా నిరాకరించారా ? నిరాకరిస్తే ఎందుకు నిరాకరించారు ? బ్యాంకుల అంగీకారంతో అక్కడ సెలెక్షన్ జరుగుతున్నది. రామయ్య గారికి యివ్వాలని సెలెక్షన్‌చేస్తే, రామయ్యకు యివ్వకుండా మరొకరికి యివ్వడంలోవున్న ఉద్దేశ మేమిటి ?

ఉ॥
10–00 ఇపుడు కూడా బ్యాంకులవారు వారుయిచ్చే భాగం ఆపుకొని గవర్నమెంటు యిచ్చే మార్జినల్ మనిని మాత్రమే బెనిఫిషిపియరిస్‌కు యిచ్చిన సందర్భాలు ఉన్నాయి. దానిమీద మంత్రిగారు ఎంక్వయిరీ చేయిస్తారా ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి : రాష్ట్రి మొత్తంమీద 1983–84 సంవత్సరం నుంచి 6298 72 లక్షల రూపాయలు రిలీజ్ చేశాము. అప్లికేషన్స్ రిసీవ్ చేసుకున్నవి 10,15,479 వాటికి డబ్బు మంజూరు చేయడం జరిగింది. ఇందులో కొంత డిలే జరిగింది. కాని బ్యాంకులవారు మార్జినల్ మని కంటే ఏమీ యివ్వలేదని సభ్యులు అంటున్నారు బ్యాంకు వారు వారి రీజన్సు వారు చెబుతూ డిలే చేస్తున్నారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : "అక్క అరవడమే కాని బావ బ్రతకలేదు" అన్నట్లు ఉండకూడదు. ఇపుడు మంత్రిగారు డబ్బు రిలీజ్ చేసామంటున్నారు. కాని దానివల్ల ఎంత మంది బెనిఫిషియరీస్‌కు బ్యాంకుల ద్వారా అప్పు వచ్చింది ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి : అందరి అప్లికేషన్స్‌కు డబ్బు రిలీజ్ చేసాము అంటే అర్థం అందరూ బెనిఫిషియరీస్ అనే అర్థం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : ఈ బ్యాంకువారు లోను యివ్వకపోవడంవల్ల ఒక ప్రోబ్లమ్ ఏర్పడింది. అసలు బెనిఫిషియరీస్‌కు ఏలాంటి సహాయం రావడంలేదు. బ్యాంకర్స్ యిష్టం వచ్చినట్లు ప్రభుత్వం నడపవలెనా ? లేక ప్రభుత్వం యిష్టం ప్రకారం చేయాలా ? ప్రభుత్వం డబ్బు మార్జినల్ మని రూపంలో బ్యాంకులవారు డిపాజిటు చేసుకుంటున్నారు. కాబట్టి దీనిమీద ఒక హైలెవెల్ కమిటీవేసి ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను. దీనిమీద ఒక వెల్యూయేషన్ ఎవాల్వ్‌చేయాలి కదా ?

మిష్టర్ స్పీకర్ : ఒక హైలెవెల్ కమిటీవేసి దీనిని స్ట్రీమ్‌లైను చేయండి.

శ్రీమతి కె. ప్రతిభాభారతి : తప్పకుండా ఏర్పాటుచేస్తాము.

## స్వల్ప వ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు.

## ఉపాధ్యాయుల ఉద్యోగ నియామకముపై ఆంక్షలు.

120—ఎ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 10068: సర్వశ్రీ కె. అచెన్న (సంతనూతలపాడు) ఏం. కాశిరెడ్డి, (కనిగిరి) పి. రాంభూపాల్ చౌదరి, ఆర్. చెంగారెడ్డి (నగరి) ఎస్. వెంకటయ్య, (కొండనగర్) సి. నర్సిరెడ్డి(మక్తల్) ఎస్. నరసింహారెడ్డి ( ముషీర్‌బాద్ ) మరియు యు. సాంబయ్య, (నేరేళ్ల)

విద్యాశాఖామంత్రిగారు దయచేసి యీక్రింది విషయములు తెలిపెదరా:—

(అ) ఉపాధ్యాయుల ఉద్యోగ నియామకముపై ప్రభుత్వం ఆంక్షలు విధించిన విషయము వాస్తవమేనా.

(ఆ) ఉపాధ్యాయుల కొరత కారణంగా అనేక ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన దెబ్బతిన్న విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా?

(ఇ) అయినచో. ఆంక్షలను తొలగించుటకు తీసుకున్న చర్యలేవి?

విద్యామంత్రి (శ్రీ పి. ఇంద్రారెడ్డి):-

(అ) అవునండి.

(ఆ) మరియు

(ఇ) ప్రభుత్వ పాఠశాలలో అధ్యాపకుల ఖాళీలలో నియామకం కొరకు యిప్పుడుఉన్న బాన్‌ను తీసివేయవలసిందిగా ఫైనాన్స్ డిపార్టుమెంటువారిని, జనరల్ ఏడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటువారిని కోరడం జరిగింది,

శ్రీ కె. ఆదెన్న:- అసలు యీ ప్రభుత్వ పాఠశాలలో ఎన్నిఅధ్యాపకుల పోస్టులు ఖాళీలు ఉన్నాయి? రాష్ట్రవ్యాప్తంగా, సైన్సు, లెక్కలు టీచర్సు పోస్టులు ఖాళీలుగా ఉంచడంవల్ల 10వ తరగతి పరీక్షలలో 20శాతం విద్యార్థులకంటే తక్కువపాస్‌అయినట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఎక్కడైనా ఉపాధ్యాయులు పిల్లలకు చదువు చెబుతారు. కాని మా ప్రాంతంలో తెలివిగల విద్యార్థులచేత క్లాసులలో విద్యార్థులు పాఠాలు చెప్పించు కుంటున్నారు. కాబట్టి సైన్సు, లెక్కల టీచర్సును వేసుకోడానికి వెంటనే చర్యలు తీసు కోవడానికి గడువుతో జవాబు యిస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- గౌరవసభ్యులు ఆదెన్నగారు చెప్పినట్లు ఈ ప్రభుత్వ పాఠశాలలో అధ్యాపకుల ఖాళీలు ఉన్న మాట వాస్తవమే. 1218 వేకెన్సీ ఉన్నాయి. ఫైనాన్స్ డిపార్టుమెంటు జి. ఓ. నెం. 320 ప్రకారంగా 1987 సంవత్సరంలో యీ జి. ఏ. డి. వారు ఏ ఎంప్లాయిమెంటులో వేసుకోవడానికి వీలులేదని బ్యాన్‌చేసినందు వల్ల అవి ఖాళీగా ఉన్నాయి. ఏడ్యుకేషన్స్ డిపార్టుమెంటువారు వెంటనే ఆ బ్యాన్‌ను రద్దు చేయవలసిందిగా కోరడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారు తప్పుడు సమాచారం చెబుతున్నారు. మొత్తం పాఠశాలలో ఏన్ని ఖాళీలు ఉన్నాయనేది చెప్పాలి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- మాదగ్గరఉన్న సమాచారం ప్రకారం చెబుతున్నాము. ప్రభుత్వ పాఠశాలలు అంటే డి. ఇ. ఓ. కంట్రోలు క్రింద ఉండే పాఠశాలలో అని అర్థం,

శ్రీ ఎన్, రాఘవరెడ్డి:- పంచాయతీరాజ్ పాఠశాలలు ఎవరి క్రిందకు వస్తాయి?

శ్రీ వి. రామ్‌భూపాల్‌చౌదరి:- రాఘవరెడ్డిగారు యిప్పుడు రిలవెంటు క్వశ్చన్ వేసారు. ఈ ప్రశ్నను ముఖ్యమంత్రిగారికి వేస్తే బాగుంటుంది. ఎందుకంటే యిందులో మూడు డిపార్టుమెంటులు ఇమిడి ఉన్నాయి. పంచాయతీరాజ్, మునిసిపాలిటీ, ఎడ్యు కేషన్ డిపార్టుమెంటుకు సంబంధించిన టీచర్సు విషయం కాబట్టి ముఖ్యమంత్రిగారు జవాబు చెబితే బాగుంటుంది. ఒకవైపు అన్ ఎంప్లాయిమెంటు ప్రోబ్లమ్ ఉన్నప్పుడు స్కూల్సులో టీచర్సు లేనపుడు యీ బ్యాన్ ఎందుకు పెట్టారు? ఈ బ్యాన్‌ను ఎప్పుడు ఎత్తేస్తారో ఒకడేట్ పెట్టి మంత్రిగారు సమాధానం యిస్తారా? ఎన్ని రోజులలో యీ ఉపా ధ్యాయుల రిక్రూట్‌మెంటు స్టార్టు చేస్తారు?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- పంచాయతీరాజ్ డిపార్టుమెంటువారు యీ బ్యాన్‌ను లిఫ్టు చేసారు. ఇక ఉరుదూ టీచర్సు విషయంలో 100 మందిని నియామకం చేసుకోడానికి బ్యాన్‌ను లిఫ్టుచేయడం జరిగింది. డి. ఇ. ఓ కంటోర్రిలలో ఉండే ఏడ్యుకేషన్ డిపార్టు మెంటువారి ప్రభుత్వపాఠశాలలో ఉపాధ్యాయుల నియామక విషయంలో బ్యాన్ లిఫ్టు చేయడానికి పైనాన్స్ డిపార్టుమెంటువారికి ఫైలు పంపడం జరిగింది. 4 రోజులలో యీ 1218 వేకేన్సీలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు సంబంధించి భర్తీ చేయడానికి. బ్యాన్‌లిఫ్టు చేయడానికి తగుచర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

మిష్టర్ స్పీకర్ : ఎడ్యుకేషన్ డిమాంచ్ అప్పుడుకూడా ఇది చర్చచేయడం జరిగింది.

శ్రీ పి. నర్సిరెడ్డి : అవును అధ్యక్షా పంచాయతీరాజ్ వాళ్లు అపాయింట్ ఉ॥
మెంట్స్‌పై బ్యాన్‌ను తొలగిస్తూ జి. ఓ. జారీచేశారన్నారు. చాలా సంతోషం. ప్రభుత్వ 10-10
పాఠశాలలో ఇంకా 1200 పై చిలుకు వేకెన్సులు ఉన్నాయనీ, వాటి గురించి పైనాన్స్ డిపార్టుమెంటుకు వ్రాశామని మంత్రిగారు చెప్పారు. సంతోషం. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పదలచుకొన్నాను. కన్నడ, మరాటీ మీడియం స్కూల్స్‌లో వేకెన్సీలు సంవత్సరాల తరబడి అట్లాగే ఉంటున్నాయి. నా నియోజకవర్గంలోని నారాయణ్ పేట అనే పట్టణంలో గల కన్నడ, మరాటీ మీడియం స్కూల్స్‌లో ఖాళీలు అలాగే వున్నాయి. ఎన్నిసార్లు రిప్రజెంట్ చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. అందువల్ల గవర్నమెంట్ క్రిందగానీ, పంచాయతీరాజ్ శాఖ క్రింద వున్నటువంటి కన్నడ, మరాటీ మీడియం స్కూళ్లలోగల వేకన్సీలను ఈ మాసాంతంలోగా భర్తీ చేస్తారా ? ఖాళీలను అలాగే పెట్టడంవల్ల అనేక స్కూళ్లలో 10 వ తరగతి పరీక్షలలో జీరో రిజల్ట్ వచ్చింది. ఆ పరిస్థితి పునరావృతం కాకుండా చూస్తారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- నాశాఖ బడ్జెట్ డిమాండ్‌కు పది రోజులముందు నర్సిరెడ్డి గారు ఈ ప్రశ్న వేశారు. జవాబు వస్తుంది. ఎక్కడెక్కడ కన్నడ, మరాఠీ, తమిళ పాఠశాలలు ఉన్నాయో వాటి సమాచారం తెప్పించుకోవడం జరుగుతోంది. వాటిలో 98 పోస్టులు ఖాళీగా వున్నట్లు తెలిసింది. కాన్‌స్టిట్యుయెన్సీ ప్రకారం మైనరిటీ ల్యాంగ్వేజెస్‌కు అవకాశం ఇవ్వాలి. కాబట్టి ఆ పాఠశాలలలో అధ్యాపకులను నియమించే కార్యక్రమం చురుగ్గా చేపడతాం. పంచాయితీరాజ్, మండలాలు, మునిసిపాలిటీలు - ఇలా వివిధ వ్యవస్థల క్రింద వున్న కన్నడ, మరాఠీ, తమిళ పాఠశాలలలో అధ్యాపకులను నియమించ డానికి ప్రభుత్వం చొరవ తీసుకొంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నర్సిరెడ్డి :- ఉర్దూ మీడియం స్కూళ్లలో నియమించడానికి టీచర్ ట్రెయినింగ్ పొందిన అభ్యర్థులు లభించనప్పుడు గ్రాడ్యుయేట్స్‌ను నియమించడానికి ఎగ్జెంప్షన్ ఇచ్చారు. అదేవిధంగా కన్నడ, మరాఠీ మీడియం స్కూళ్లలో నియమించ డానికి ట్రెయినింగ్ పొందిన అభ్యర్థులు లభించనప్పుడు గ్రాడ్యుయేట్స్‌ను నియ మించేదుకు ఎగ్జెంప్షన్ ఇస్తారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- తప్పనిసరిగా పరిశీలించి చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ యం బాగారెడ్డి :- మైనారిటీ ల్యాంగ్వేజెస్ స్కూల్స్‌లో టీచర్లను నియమిస్తా మన్నారు. చాలా సంతోషం. అయితే ఈ సందర్భంలో ఒక విషయం మంత్రిగారి దృష్టికి తేదలచుకొన్నాను. మన రాష్ట్రంలో మైనారిటీ లాంగ్వేజెస్ స్కూల్స్‌ను మనం ఏ విధంగా ఎంకరేజ్ చేస్తున్నామో అదే విధంగా ఇతర రాష్ట్రాలలో తెలుగు మీడియం స్కూల్స్ పట్ల ఆ ప్రభుత్వాలు శ్రద్ధ వహించేటట్లు చూడాలి. మొన్న నేను కర్ణాటకలోని గుల్బర్గా జిల్లాలోగల కంచారం, మిర్యాన్, గుర్‌మిట్‌కాల్ ప్రాంతాలకు వెళ్లాను. అక్కడ తెలుగు మీడియం స్కూల్స్ ఉన్నాయి. కర్ణాటక ప్రభుత్వం ఏమి అంటున్నది అంటే మీకు 8, 9, 10 తరగతులు కావాలంటే కన్నడ మీడియం పెడతాము కాని తెలుగు మీడియం పెట్టము. తెలుగు టీచర్స్‌ను అపాయింట్ చేయము అని కర్ణాటక ప్రభుత్వం అంటోంది. అందువల్ల మీరు ఈ ప్రభుత్వం కన్నడ మీడియం స్కూల్స్‌ను ఎంకరేజ్ చేస్తోంది. అదే విధంగా మీరు కూడా తెలుగు మీడియం స్కూల్స్‌ను ఎంకరేజ్‌చేయండి అని ఆ ప్రభుత్వంతో చెప్పవలసిన బాధ్యత మీపై వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- కర్ణాటకలోని గుల్బర్గా జిల్లాలో చించోలీలో తెలుగు మీడియం పాఠశాలలు పెట్టవలసిన నైతిక బాధ్యత కర్ణాటక ప్రభుత్వంపై ఉంది. నేను మూడు రోజుల క్రితం కర్ణాటకకు వెళ్లినప్పుడు కర్ణాటక గవర్నరుగా వున్న వెంకట సుబ్బయ్యగారి దృష్టికి ఈ సమస్యను తేవడం జరిగింది. వారు వెంటనే సంబంధిత మంత్రి వర్యులను పిలిపించి వారితో సంప్రదించి అక్కడి కర్ణాటకలోని తెలుగు మీడియం పాఠశాలలో అధ్యాపకులను నియమించే విషయంలో తగుచర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. నేను పర్సనల్‌గా కర్ణాటక మినిష్టరుగారితో కూడా చర్చించడం జరిగింది. గుల్బర్గాలోని తెలుగు మీడియం స్కూల్స్‌లో 8, 9, 10వ తరగతులలో కూడా బోధన చేసే అధ్యాపకులను నియమించే కార్యక్రమాన్ని గురించి కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి :- అధ్యక్షా, ఈ ప్రశ్నకు ముఖ్యమంత్రిగారు సమాధానం చెపితే బాగుండేది. రాష్ట్రంలో దాదాపు 20 వేల టీచర్ల పోస్టులు ఖాళీగా వున్నాయి. వాటిని భర్తీ చేయడానికి ముఖ్యమంత్రిగారు సమగ్రంగా సమాధానం చెప్ప

గలుగుతారు. ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్, పంచాయితీరాజ్, మునిసిపాలిటీ ఇలా వివిధ డిపార్ట్‌మెంట్స్ క్రింద స్కూల్స్ ఉన్నాయి. ఏమైనప్పటికి రాష్ట్రంలో ఇన్ని వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా వుండడం దురదృష్టకరం. మనం ఇప్పటికీ విద్యా విధానంలో వెనుకబడి ఉన్నాం, కాబట్టి ఈ మూడు శాఖల మంత్రులు, ముఖ్యమంత్రి గారు ఈ పోస్టులను భర్తీ చేయడానికి ప్రయత్నిస్తారా? ఇక అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో హిందీ సబ్జక్టును తొలగించే ప్రతిపాదన వున్నట్టు తెలిసింది. అది నిజమేనా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— నర్సింహారెడ్డిగారు తెలియచేసిన విషయాలు ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో హిందీని తొలగిస్తున్నారట.

శ్రీ పి ఇంద్రారెడ్డి :— దానిని కూడా పరిశీలిస్తాము.

శ్రీ యు. సాంబయ్య :— అధ్యక్షా, గతవారం మంత్రిగారు సమాధానం చెప్పారు. రాష్ట్రంలో 5952 శాంక్షన్ అయిన పోస్టులు ఫిలప్ చేయడం జరుగలేదు. వాటిని ఈ సంవత్సరం ఫిలప్ చేస్తారా? దాదాపు 20 వేల టీచర్ పోస్టులు రాష్ట్రంలో అవసరమున్నాయి. కాబట్టి వెంటనే భర్తీ చేయాలి. టీచర్ల కొరతవల్ల విద్యా ప్రమాణాలు పడి పోవడమే కాకుండా ఇన్‌డైరక్టుగా ప్రైవేటు విద్యా సంస్థలవారిని ఎంకరేజ్ చేయడం జరుగుతోంది. అందువల్ల టీచర్ల పోస్టులను భర్తీ చేయవలసిన అవసరం ఉంది. ఇక అప్పర్ ప్రైమరీ స్కూళ్లలో హిందీ పండితుల పోస్టులను ఎందుకు భర్తీ చేయడం లేదు ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— విద్యా ప్రమాణాలు పెంచడానికి అధ్యాపకులు అవసరం. అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం చురుగ్గా చర్య తీసుకొంటుంది. ఇక హిందీని ప్రభుత్వం గౌరవిస్తుంది. హిందీ పండితుల పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం చర్య తీసుకొంటుంది.

శ్రీ డి. నారాయణరావు (పాతపట్నం) :— కన్నడం, ఉర్దూ మరాఠీ మీడియంలలో టీచర్లను భర్తీ చేస్తామన్నారు. కానీ ఒరియా టీచర్లు కూడా ఉన్నారు, అది కూడా మైనారిటీ లాంగ్వేజి కనుక జవాబు చెబుతారా? ఒరిస్సాలో ఒరిస్సా ప్రభుత్వం బార్డర్ జిల్లాలయిన శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో మైనారిటీ లాంగ్వేజెస్ కమిటీ వేసింది. ఉ॥ 10–20

ఒరిస్సాలో తెలుగువారు చాలా మంది ఉన్నారు కానీ ఒరియా పోస్టులను నింపడం లేదు. సరిహద్దు జిల్లాలయిన అన్ని జిల్లాలకు కూడా మన రాష్ట్ర ప్రభుత్వం శాసన సభా కమిటీని పంపించడానికి ఏర్పాటు చేస్తుందా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ఒరిస్సా, శ్రీకాకుళం విషయంలో గౌరవ సభ్యులు చెప్పిన మేరకు ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటు రిపోర్టు తెప్పించి ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

( ఇంటరప్షన్ )

శ్రీ నాయని నరసింహారెడ్డి :— ఇంతకు ముందు హిందీ 6వ తరగతికి ఉండేది. ఇప్పుడు 8వ తరగదికి పెట్టారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— హిందీ పండిట్స్‌ని తీసేశారు. దాని విషయం చెప్పకపోతే ఎట్లా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— హిందీ మీద సెపరేట్ క్వశ్చన్ వేయమనండి. వివరంగా చర్చించవచ్చు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ముగ్గురు మంత్రులను సమావేశపరచినట్లయితే మాట్లాడవచ్చు. పరిస్థితి అర్థం చేసుకోండి. 20 వేల మంది స్పెషల్ టీచర్లను తీసేసారు. సమాధానం చెప్పకపోతే ఎట్లా ? పంచాయతీరాజ్ శాఖా మంత్రిగారు ఇదే సభలో చెప్పారు. విద్యాశాఖ నుండి అనుమతి రాలేదన్నారు. వీరేమో ఇచ్చామంటారు. ఆ స్కూల్ పరిస్థితి ఏమిటి ?

( ఇంటరప్షను )

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— వారి ఉద్యోగాలు పోవని అప్పర్ ప్రయిమరీ స్కూల్స్‌లో హిందీ పండిట్స్‌కి సంబంధించి మంత్రిగారిని హామీ ఇవ్వమనండి. వారిని ఎక్కడయినా ఎడ్జెస్ట్ చేస్తారా ?

( ఇంటరప్షను )

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఈ విషయం తేలాలి. సభ మొదలయినప్పటినుంచి అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- ఈ విషయంలో చాలావరకూ అందరికి ఆందోళన ఉంది. చాలా అన్యాయం జరిగిందన్నారు. మంత్రిగారు ఫ్యాక్ట్స్. ఫిగర్స్‌తో చెప్పే సమాధానం చెప్పారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- చెప్పలేదు. 20 వేల మందిని....

మిస్టర్ స్పీకర్:- వారు చెప్పిన ఫిగర్స్‌తో మీరు అంగీకరిస్తారా లేదా అనేది నాకు సంబంధం లేదు. మీరనుకునే సమాధానం రావాలి అంటే....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మేము అనుకోవడంలేదు. వాస్తవం కాకపోతే మీరు ఇచ్చే ఏ శిక్షకయినా బద్ధుడవుతాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- గౌరవ సభ్యులు అందరూ చెప్పినట్లుగా నేను స్వయంగాకూడా చూశాను. డి. ఇ. వో. కంట్రోలు ఉన్నటువంటి ప్రయిమరీ, సెకండరీ స్కూల్సులో 1218 ఉద్యోగాలున్నాయి. పంచాయతీరాజ్ మంత్రిగారు మొన్ననే 6 వేల ఉద్యోగాలు శాంక్షన్ అయినట్లు. పోస్టులను క్రియేట్ చేయలేదని అన్నారు. విద్యార్థుల సంఖ్యనుబట్టి రేషియోనిబట్టి మరొక 15 వేల ఉద్యోగాలు ఇంకా అవసరం. అన్నీ కలిపితే 20 నుంచి 23 వేల మంది ఉపాధ్యాయులను నియమించకపోతే ఇప్పుడున్న పాఠశాలల్లో నేర్పడం అసంభవం అవుతుంది. ఫలితంగా రిజల్ట్స్ తక్కువ అవుతాయి. ఫైనాన్షియల్ పొజిషన్‌వల్ల అరకొర సమాధానం తప్ప. సంపూర్ణంగా సమాధానం రాదు. కనుక విద్యాశాఖ. పంచాయతీరాజ్‌శాఖ అవసరమైతే మునిసిపల్ శాఖా మంత్రులు ముఖ్యమంత్రిగారు చర్చించి, కనీసం ఈ ప్రజాశిక్షాంతానికైనా 23 వేలు, 25 వేల ఉద్యోగాలలో కనీసం 10 వేల ఉద్యోగాలయినా భర్తీ చేస్తామని చెప్పడానికి సిద్ధం అయితే మా నియోజక వర్గాలలో అధ్యాపకులు, అధికారులకు చెప్పి, ప్లాన్ చేసుకొని భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తాము. అట్లా కాకుండా చేశామని వీరు, చేయలేదని వారు అంటే. జిల్లా పరిషత్‌లోగల స్కూల్స్‌లో ఖాళీలను భర్తీచేయడం సాధ్యంకాదు, కనుక దయచేసి ఈ సమస్య గురించి మరొక సమయం తీసుకొని వాయిదా వేసి ముఖ్యమంత్రిగారితో సమాధానం ఇప్పించండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఒక్క విషయం వినండి అధ్యక్షా,....

మిస్టర్ స్పీకర్:- రాఘవరెడ్డిగారూ, మీకు 5 నిముషాలు ఇప్పుడే సమయం ఇస్తాను. కూర్చోండి. అయినా బడ్జెట్ డిమాండ్‌లో చర్చ అయింది. ఈ ప్రశ్నకు ఇంత టైము ఇచ్చే అవకాశమే లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నాకు సమాధానం. రాలేదు

మిస్టర్ స్పీకర్:- మీకు అవకాశం ఇవ్వలేదు. అవకాశం ఇచ్చినప్పుడు ప్రశ్న వేయండి. అప్పుడు సమాధానం తృప్తికరంగా వస్తుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది ముఖ్యమైన ప్రశ్నండి.

మిస్టర్ స్పీకర్ : నేను మీ రెస్క్యూకు వస్తాను. ముఖ్యమైన ప్రశ్న కనుక మంత్రిగారుకూడా సమాధానం ఎంతో ప్రయత్నంచేసి చెప్పారు. పూర్తిసమాధానం రాలేదు. దానిగురించి, ముఖ్యమంత్రిగారు, విద్యాశాఖమంత్రిగారు. పంచాయతీరాజ్‌శాఖా మంత్రిగారు, మునిసిపల్‌శాఖామంత్రిగారు నలుగురు కలిసి ఫ్లోర్ లీడర్స్ కలిసి ఒక సమావేశం ఏర్పాటు చేయాలని అంటున్నారు. కనుక దాని గురించి నేను ఆలోచిస్తాను. ఆ రకంగా సమావేశం ఏర్పాటు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):- ఈ సమావేశాలు అయ్యే లోగానేనా?

మిస్టర్ స్పీకర్:- ఈ సమావేశాలు అయ్యేలోగానే-

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- ఈ పంచాయతీరాజ్. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వ్యవస్థ ఎట్లా ఉందంటే "దో మహల్లోంకే బీచ్ మే ముర్గీ"లాగా ఉంది. వాటి మధ్య విద్యార్థులు నాశనం అవుతున్నారు. 25 వేల మంది టీచర్లు లేక చదువు చెప్పక. నానా అవస్థలుపడి, పరీక్షలు వ్రాస్తే ఒక్కమార్కుతో ఫెయిల్‌అయినవారు 18 వేల మంది ఉన్నారు సంవత్సరం పొడుగునా చదివించిన తల్లిదండ్రులకు అసంతృప్తే మిగిలింది. దానికి ప్రభుత్వానికి బాధ్యత ఉంది. టీచర్లను ఇవ్వకుండా నానా అవస్థలూ పెట్టారు. కనుక 18 వేల మంది విద్యార్థుల విషయంకూడా చెబితే బాగుంటుంది. టీచర్ల నియామకంకూడా చేయాలి, చెప్పమనండి. కనీసం హ్యూమనిటేరియన్ గ్రౌండ్స్ మీదయినా చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:- సమావేశం జరుగుతుంది కనుక మీరొక నిర్ణయానికి రావచ్చు. ఫ్లోర్ లీడర్స్, సంబంధిత మంత్రులతో మీటింగ్ ఏర్పాటుచేసే విషయంలో ఎక్స్‌పెడైట్ చేస్తాను. దానివల్ల డెఫినిట్ ఆన్సరు మీరు పొందవచ్చును.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- వారిని జవాబు చెప్పమనండి. స్పెషల్ టీచర్ల పరిస్థితి ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- చాలాసార్లు వచ్చింది. బడ్జెట్ డిస్కషన్‌లోకూడా వచ్చింది. ఇంతకుముందుకూడా జవాబు వచ్చింది. కనుక రిపిటీషన్ అనుకుంటాను.

స్వల్ప వ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు ముగిసినవి.

# సమాచారం నిమిత్తం కోరిన అంశం :
# —క్లినిక్కులలో ద్రవరూప మందుల కొరత గురించి

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మొన్న మీరు లేనప్పుడు డెప్యూటీ స్పీకరుగారు ఉన్నారు. హాస్పటల్స్‌లో మందుల కొరత విషయంలో వారు వెంటనే హవుస్ కమిటి వేశారు. నేను, కాశిరెడ్డిగారూ, మంత్రిగారూ, వేణుగోపాలాచారిగారు ఎం.యల్.ఎ. క్వార్టర్స్‌లో గల హాస్పిటల్స్ విజిట్ చేశాము. ఆయుర్వేదిక్ మందులు కానీ హోమియో మందులు కానీ ఇక్కడ డిక్లేర్ చేసిన మందులలో సగం కూడా లేవు. కొన్ని నామ మాత్రంగా కూడా లేవు. టించర్స్ వంటివి లేవు. వేరే హాస్పిటల్స్ చూడాలని విజయ నగర్ కాలనీకి వెళ్లాము. అక్కడ కూడా సగం కంటే తక్కువగానే మందులున్నాయి. తరువాత అక్కడుండే కాంపౌండర్లు, డాక్టర్లు చెప్పారు. తాము వద్దన్న మందులు ఇస్తారని, ఎక్స్‌పైరీ డేట్స్ మందులు ఇస్తారని కనుక ఎంక్వయిరీ కమిటీ వేయించాలని మంత్రిగారితో చెప్పాలి.

ఆరోగ్య, వైద్యశాఖామంత్రి ( డాక్టర్ డి. వెంకటేశ్వరరావు ) :— గౌరవసభ్యులు చెప్పిన దానిపై ఆ రోజున ఈ సభలో ఇచ్చినటువంటి అస్యూరెన్స్ ప్రకారం వెంటనే ఎమ్. ఎల్. ఏ క్వార్టర్స్‌లో ఉన్నటువంటి హోమియోపతి, ఆయుర్వేద క్లినిక్స్, అదే విధంగా విజయనగర్‌కాలనీలో ఉన్నటువంటి హోమియోపతి క్లినిక్ — ఇవన్నీ తనిఖీ చేయడం జరిగింది. దానిలో వారు ఆరోజు అడిగినటువంటి ప్రశ్న,ముఖ్యంగా ద్రవపదార్థాలకు సంబంధించిన మందులు లేవనేటటువంటి కంప్లయింట్స్.దానికి సంబంధించి అక్కడ చూచినపుడు ద్రవ పదార్థాలకు సంబంధించినటువంటి మదర్ టించర్స్. ఇంకా కొన్ని ప్టెరింగ్స్, అంటే హోమియోపతిలో ముఖ్యంగా ప్టెరింగ్స్ అనేటటువంటివి లిక్విడ్ ద్రవాన్ని కొన్ని ప్టెరింగ్స్‌లో ఉంచి దానిని ఈ చిన్నచిన్న గోలీలకు సంబంధించినట్టివి ఎంత కావాలంటే అంత తీసుకొని దానిని ఉపయోగించుకుంటారు. అక్కడ మదర్ టించర్స్, నేను ఇక్కడ చదివినటువంటి 11 మదర్ టించర్స్ అని చెప్పి సభలో చదవడం జరిగింది. ప్రతి పి. హెచ్. సి లో కాని ఆరోగ్య కేంద్రములో కాని ఉండవలసినటువంటివి. అయితే అక్కడ ఇంకా కొన్ని ఎక్కువే ఉన్నవన్న విషయం గమనించడం జరిగింది. మొత్తం మదర్ టించర్స్, అంటే దాదాపు 30, 40 లేవనేటటువంటివి కొన్నిచోట్ల కనపడిన సత్యం. అయితే ఈ విషయములో గ్రాస్‌గా కనపడింది. విజయనగర్ కాలనీలో కనపడిన విషయం ఏమిటంటే ఈ ప్టెరింగ్స్ అనేటటువంటివి ద్రవ పదార్థాలు ఉన్న లిక్విడ్స్ కాకుండా కొన్ని ఆయింట్‌మెంట్స్, ఇతర గోలీలకు సంబంధించిన మందులు అక్కడ ఇచ్చినటువంటి బడ్జెట్‌లో వారు తెప్పించుకుంటున్నటువంటి మందులు అతి త్వరగా అయిపోతున్నాయి. సంవత్సరానికి రు. 3 వేల బడ్జెట్ అయితే

అయింట్‌మెంట్స్ త్వరగా నాలుగైదు నెలలకే అయిపోతున్నాయి అనేది ఉంది. అయితే ఈ స్ట్రింగ్స్ గత సంవత్సరం అంతకు ముందు సంవత్సరం సప్లయి చేసినవి వారి దగ్గర ఉన్నాయి. వారు ఇది పైఅధికారులకు వ్రాసినాకూడా దీనిని పట్టించుకోకుండా ప్రతి సంవత్సరం అదే విధంగా సప్లయి చేస్తున్నారని, అవసరం ఉన్నటువంటివి, అవసరం లేనటువంటి వాటి విషయంలో వ్యత్యాసం గుర్తించబడలేదనేది మాత్రం కనుగొనబడడం జరిగింది. వెంటనే నేను మా అడిషనల్ సెక్రటరీగారిని డి. యమ్. ఇ గారిని ఎంక్వయిరీ ఆఫీసర్‌గా వేసి పూర్తిగా విచారణ చేసి సమగ్రమైన నివేదిక అందించమని కోరడం జరిగింది. అది రాగానే దీని మీద తగిన చర్య తీసుకుందాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— నాసిరకం మందులు ఇస్తున్నారని కంప్లయింట్ ఇచ్చినా రెక్టిపై చేయలేదని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :— రిపోర్టుతెచ్చిస్తామని చెపుతున్నారు. నాసిరకమా, తక్కువ మందులు ఉన్నాయా అనేటటువంటి విషయాలన్నిటి గురించి రిపోర్టు తెప్పిస్తాము అంటున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అందులో వానస్టిషియల్ మెంబర్స్‌కి కూడా వేయమనండి. వారి ఎమ్. ఎల్. ఏ. కూడా వచ్చారు.

Mr. Speaker : All right.

## సభా కార్యక్రమము

Sri V. Ramabhupal Chowdary : Regarding suspension of duly elected Mandal Presidents I gave an adjourment motion.

Mr. Speaker : I have already disallowed. It cannot be discussed in the House. It has no immediate and public importance.

అది అంత ఇంపార్టెంట్ కాదు.

I have already taken a decision where respective parties discuss. You please come to my Chambers.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి : మేము 304 క్రింద ఇచ్చాము.

Mr. Speaker : I considered that and I did not find anything in that.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి : వేరే విషయం....

మిస్టర్ స్పీకర్ : వేరే విషయం అంటే

Please come to my Chambers.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి : హౌస్‌లో తెచ్చినవే డిజెతా అవుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ : హౌస్‌లో అసలు చెప్పలేదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి : హాస్టినవర్ డిస్కషన్‌కి నోటీసు ఇవ్వమని అన్నారు. దానికి రిజక్ట్ చేశారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : నల్లగొండ ప్రావర్‌లో గత మూడు నాలుగు రోజుల నుండి వయిలెంట్ ఇన్సిడెంట్స్ జరుగుతున్నాయి. చాలామంది ఇంజూర్ అయ్యారు. తరువాత చనిపోయారు. మరి శాసనసభ జరుగుతున్నప్పుడు తప్పకుండా మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వవలసిన అవసరం ఉంది. చాలా భయోత్పాతంగా ఉంది. ప్రజలు పోలీసులకు కంప్లయింట్స్ చేసినప్పటికి సరయిన చర్యలు తీసుకోవడం లేదు. వ్యక్తులు చనిపోవడం జరిగింది. ఎంతోమంది హాస్పిటల్స్‌లో ఉన్నారు. దయచేసి మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వాలి. మేము 304 గా కూడా ఇచ్చాము. అది చర్చించడం వేరే విషయం కాని....

What preventive steps the Government are taking ?

Mr. Speaker : I will ask him to make a statement on that. This is not Zero Hour:

శ్రీ మహమ్మద్‌జానీ : నాగార్జున యూనివర్శిటీ గత వారం రోజుల నుంచి మూతపడి ఉంది. మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. అక్కడ వైస్‌ఛాన్సలర్ లేకుండా ఉండడంవల్ల విద్యార్థులకు వాన్‌టిచింగ్ స్టాఫ్‌కి మధ్య జరిగిన ఘర్షణ మూలంగా తగాదా ఏర్పడడంవల్ల పూర్తిగా యూనివర్శిటీని మూతవేశారు. ఇప్పటికైనా వైస్ ఛాన్సలర్‌ను నియమించి ఆ తగాదాను పరిష్కరించి, యూనివర్శిటీని ఓపన్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : దీనిని జీరో అవర్‌గా కన్సర్డ్ చేయకండి. రెగ్యులర్‌గా 15 నిముషాలు సమయం దీనికే తీసుకుంటే వేరే ఎజెండా ఎట్లా కంప్లీట్ అవుతుంది.

శ్రీ మహమ్మద్ రజబ్‌అలీ (సుజాతనగర్) : నల్లగొండ జిల్లాలో మూడు మర్డర్స్ జరిగాయి. భయోత్పాతమైన వాతావరణం అక్కడ జిల్లా కేంద్రములో ఉంది.

శ్రీ కె. బాపిరాజు : యూనివర్శిటీ క్లోజ్ అయింది. మంత్రిగారు దాని గురించి చెప్పడానికి సిద్ధముగా ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ : నా పర్మిషన్ లేనిదే చెప్పడానికి వీలులేదు.

Please Co-operative with me.

చెప్పేవరకు వెయిట్ చేయాలి. తొందరపడితే ఎట్లాగ ?

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ : నల్లగొండ జిల్లాలో మూడు నాలుగు మర్డర్స్ అయినాయి. భయోత్పాతమైన వాతావరణం ఆ జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ఉంది. శాంతి భద్రతలు కంప్లీట్‌గా పాడయిపోయాయి. డి. జి. పి. గారు పోయినా హోమ్ మినిస్టర్ గారు పోయినా పరిస్థితి అదుపులో ఉన్నట్లుగాలేదు. దీనిపైన టెన్‌టటీవ్‌గా ఒక స్టేట్ మెంట్ ఇచ్చి శాంతిభద్రతలను ఏరకంగా చక్కపరుస్తున్నారన్న విషయం చెప్పాలి. మేమందరం 304 క్రింద ఇచ్చాము. దాని గురించి చర్చ వేరే. ఈ రోజు అక్కడ ఉన్న పరిస్థితి గురించి స్టేట్‌మెంట్ ఇప్పించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : దానిగురించి స్టేట్‌మెంట్ ఈరోజు ఇవ్వమని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ సి. ఇంద్రారెడ్డి : నాగార్జున విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుల నియామకం విషయములో వారు ఇప్పుడే అడిగారు. దానికి సంబంధించిన ప్రాసెస్ — సెర్చ్ కమిటీ పేనల్ ఆఫ్ నేమ్స్ పంపించడం జరిగింది. ఒకవారం రోజులలో వైస్‌ఛాన్సలర్ నియామకం జరుగుతుందని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. కాకపోతే అక్కడ విద్యార్థులకు బోధనా తరగతి సిబ్బంది తగాదాలవల్ల విశ్వవిద్యాలయం బందయి పోయింది కాని ఈ వైస్‌ఛాన్సలర్ నియామకానికి దానికి సంబంధంలేదు. ఆ తగాదా విషయంలో కూడా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

(ఇంటరప్షన్)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి : చైయిర్‌తో కోపరేట్ చేయాలని మా ఉద్దేశం కోపరేట్ చేస్తున్నాం కూడా. మేము చాలా ఇంపార్టెంట్ ఇష్యూస్ మీద ఇచ్చాము. సభలో చర్చకు వచ్చి అస్యూరెన్సెస్ ఇచ్చినా రిజెక్ట్ అవుతున్నప్పుడు మేము ఏమి చేయాలి ? ఉదాహరణకు చౌదరిగారు అడ్‌జరన్‌మెంటు మోషన్ ఇచ్చారు. అడ్‌జరన్ మెంటు మోషన్ డిజెలౌ చేశారు. 304 గా ఇచ్చాము. ఎలక్టెడ్ పబ్లిక్ రిప్రజెంటేటివ్స్—మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులను ఒక పార్టీ సిద్ధాంతముగా సస్పెండ్ చేసినప్పుడు ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగకరమైన విషయం.

ఉ॥ 10-40

అదే విధంగా మైత్రి సదస్సుల విషయంలో, సభలో గొడవ జరిగినప్పుడు అరగంట డిస్కషన్‌కు ఎలా చేస్తారు. నోటీస్‌యివ్వండి అని అంటే, నోటీస్ యిచ్చాను. నోటీస్ యిచ్చాక డిజ్‌ఎలో చేసినట్లు చెబితే ఎలా ?

మిస్టర్ స్పీకర్ : రికార్డు తెప్పిస్తాను. ఎస్యూరెన్స్ యిచ్చి వుంటే పాటించే బాధ్యత నాది. హౌస్‌లో ఎస్యూరెన్సు యిస్తున్నాను. రికార్డు చెప్పింది. నేనలా అని వుంటే తప్పక పర్మిషన్ యిస్తాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి : అధ్యక్షా, మండల ప్రెసిడెంట్స్ సమస్య విషయం చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : ఆ విషయంలో 304 క్రింద నోటీస్ విషయం ఆలోచిస్తాను. దయచేసి అందరూ కూర్చోండి.

## రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు

### (1) శ్రీమతి శ్రీదేవి మృతి గురించి :-

శ్రీమతి రజనా రమణి :- అధ్యక్షా, నేడు సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్నట్టి అత్యాచారాల విషయంలో నా యొక్క ఆవేదనను. బాదను సభాముఖంగా వ్యక్తపరుస్తున్నాను. 1988 జులై 25 వ తేదీన బిహెచ్‌యియల్ హాస్పిటల్‌లో జరిగిన శ్రీమతి శ్రీదేవి మృతిగురించి చెప్పాలంటే, అది సహజమైన మరణం కాదు. ఆమె హత్య గావించబడినట్లుగా పత్రికాముఖంగా కూడా వచ్చింది. నేటి సమాజంలో స్త్రీల యొక్క పరిస్థితిని చూస్తే పురాణకాలం నుండి నేటి వరకు కూడా ఏమి మార్పు లేదనే విషయం మీకు మనవి చేస్తున్నాను. దానికి కారణాలు అనేకం. ఏది ఏమయినప్పటికి, స్త్రీ తన వ్యక్తిత్వాన్ని కాపాడుకొంటూ స్వతంత్రంగా, స్వేచ్ఛగా ఈ సమాజంలో మనగలగాలనుకుంటే, అది చాలా కష్టసాధ్యం. అయితే కొంతమంది మహిళలు మాత్రం స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నారు. వారు నిజంగా అదృష్టవంతులు. కానీ ఈ అదృష్టవంతుల శాతం చాలా తక్కువగా వున్నదనే విషయం మనవి చేస్తున్నాను. నేడు సమాజంలో స్త్రీకి ఆర్థిక సమానత్వం యిచ్చారు. రాజకీయ సమానత్వాన్నికూడా వారు సముపార్జించారు. కానీ యివన్నీ కూడా తెల్లకాగితాలపై నల్ల అక్షరాలుగా మాత్రమే వుంటున్నాయనే విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ప్రతిరోజూ కూడా మనం పత్రికల్లో చూస్తూ

వున్నాము. " బ్రైడ్ బర్నింగ్, ఫిమేల్ సూసైడ్, డౌరీ డెత్స్, వైఫ్‌బీటింగ్, గ్యాంగ్ రేప్, సతి, చైల్డ్ ప్రాసిట్యూషన్ " వగైరాలు రోజూ పత్రికల్లో చూస్తూనే వున్నాము. అధ్యక్షా, సమాజంలో నేడు మహిళల పరిస్థితి యిది. కేవలం ఆంధ్ర రాష్ట్రానికే కాదు. దేశ వ్యాప్తంగా వున్నటువంటి బర్నింగ్ యిస్యూ యిది. ఇటువంటి పరిస్థితుల్లో సమాజంలో స్త్రీకి మనం యిస్తున్నటువంటి, ప్రత్యేకంగా ఆమె మనుగడ సాగించడానికి కావల్సిన భద్రత అనేది ఏది ? భద్రత లోపించింది. రాష్ట్ర ప్రభుత్వం అన్న నందమూరి తారక రామారావు న్యాయకత్వంలో మహిళల కొరకు ప్రత్యేకంగా 30 శాతం రిజర్వేషన్లు ప్రత్యేకమైనటువంటి మహిళా కళాశాల, ప్రాపర్టీస్‌లో సమానత్వపు హక్కు ప్రవేశ పెట్టడం అనేది గణనీయమైన విషయం. వారిని అభినందిస్తున్నాను. కానీ నేను ముందే చెప్పాను. ఈ యొక్క చట్టంలో అనేక లోపాలు వున్నాయి అని. ముఖ్యంగా పురుషుడు తన భార్యను హింసించడం, కొట్టడం, తన జన్మ హక్కుగా పరిగణిస్తున్నాడు. అటువంటి పరిస్థితులలో తనంతట తానుగా ఈ యొక్క హింసించడం మంచిది కాదు అనే సద్బుద్ధి కలిగేంతవరకు, ఈ యొక్క భార్యా భర్తల తగాదాలలో ప్రభుత్వం కలుగ జేసుకోవలసిన పరిస్థితి ఎంతయినా వుందనే విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. అంతేకాదు అధ్యక్షా, ఈ యొక్క సమాజంలో స్త్రీకి రక్షణ వుండాలనుకుంటే మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళా రక్షణ విభాగానికి విస్తృత ప్రచారం అవసరం. ఈ యొక్క రక్షణ విభాగం గణనీయమైన కృషిచేస్తున్నది. కానీ ఎంతమంది మహిళలకు ఇటువంటి రక్షణ విభాగం వున్నట్లు, దాని ద్వారా వారికి రక్షణ, సహాయం లభిస్తుంది అనే విషయం తెలుసు ? మన పొరుగు రాష్ట్రమైన బెంగుళూరులో గత రెండు సంవత్సరాల క్రితం కోకిల అనే 20 సంవత్సరాల మహిళ చనిపోయినప్పుడు ఆమె హత్య గావింపబడినట్లుగా పోలీసువారి దృష్టికి తెస్తే వారు ఆ కేసును రిజిష్టర్ చేయలేదు. దాన్ని సి.ఐ.డి కి రిఫర్ చేయగా, రెండు సంవత్సరాల తరువాత కోకిల తల్లి అడ్వకేట్ జనరల్‌ను సంప్రదించినపుడు ఆయన చెప్పిన సమాధానం మీకు చెబుతున్నాను.

" Do not bother me. For you it may be a life. But for us it has become a file. I sincerely advise you to forget the matter and save your expenses.''

ఇదే అధ్యక్షా, ఒక ఉన్నత స్థానంలో వున్న అడ్వకేట్ జనరల్ యిచ్చిన సమాధానం.

రూలు—304 క్రింద ప్రభుత్వము దృష్టికి 
తీసుకువచ్చిన విషయములు
(1) శ్రీమతి శ్రీదేవి గురించి

మన రాష్ట్రప్రభుత్వం వారికి ఒక విషయం మనవి చేస్తున్నాను. అటువంటి మహిళలపై అత్యాచారాలు జరిగినప్పుడు వారికి రక్షించడానికి ప్రత్యేకమైన శరణాలయాలను ఏర్పాటుచేసి తాత్కాలికంగా శరణు వేడుకున్న వారికి శరణు కల్పించవలసిందిగాను మహిళా రక్షణ విభాగాల ద్వారా వాటిని నిర్వహించవలసిందిగా మనవిచేస్తూ. ఇటువంటి అత్యాచారాలు యికముందు జరుగకుండా చేయవలసిందిగా కోరుతున్నాను. క్రొత్త చట్టంలో కొన్ని తప్పులున్నందున సవరించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:— ఈ విషయంలో 2 గంటల చర్చకోసం యిదివరకే అనుకున్నాము. అందులో స్త్రీలపై అత్యాచారాల విషయం సమగ్రంగా చర్చించవచ్చు, తదుపరి డేట్ ఎనౌన్స్ చేస్తాము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, శ్రీదేవి మరణం విషయంలో మంత్రిగారు ఆన్సరు చేయవచ్చు కదా.

మిస్టర్ స్పీకర్:— రెండు గంటల డిస్కషన్ రోజు క్షుణ్ణంగా చర్చించవచ్చు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:— సమాధానం రాకపోతే గౌరవసభ్యురాలు అడిగిన ప్రత్యేక సంఘటనకు అన్యాయం జరిగినట్లవుతుంది.

శ్రీమతి రజనా రమణి అధ్యక్షా, ఈ విషయంలో జరిగింది మంత్రిగారిని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:— హోం మినిస్టర్‌గారూ, సమాధానం చెప్పండి.

హోంశాఖామంత్రి:— డాక్టర్. కె. శివప్రసాదరావు, అధ్యక్షా, గౌరవసభ్యులు లేవనెత్తిన ఈ అంశాన్ని తమద్వారా మనవిచేస్తాను. 24 సంవత్సరాల శ్రీమతి ఎస్. శ్రీదేవి వివాహం 1988 మే 25 వ తారీకు యస్. లక్ష్మణాచారితో జరిగింది లక్ష్మణాచారి బి.హెచ్.యియల్‌లో టర్నర్‌గా పని చేస్తున్నారు. వివాహం జరిగినప్పటినుండి కట్నం గురించి భర్త వేధిస్తున్నాడు. ఆయన మరో వివాహం చేసుకోవాలనికూడా అనుకున్నారు. వారికి రెండున్నర సంవత్సరాల కుమార్తె వుంది.

ఈ దంపతులు లక్ష్మణాచారి బావమరిది అయిన నరసింహాచారి ఇంట్లో ఒక శుభకార్యానికి హాజరుకావడంకోసం 13-7—1988 నాడు గుమ్మడిదల గ్రామానికి వెళ్లారు. 25—7—88 నాటి తెల్లవారుజామున నరసింహాచారి ఇంటి ఆవరణలోగల మంచినీటి బావిలో శ్రీదేవి పడిపోయింది. శ్రీదేవి పడిపోయినప్పుడు అరచిన అరపులు విని చుట్టు

ప్రక్కల జనం అక్కడికి చేరి ఆమెను బావి నుండి పైకి తీశారు. తీవ్రంగా గాయపడినందున ఆమెను వెంటనే రామచంద్రపురంలోని బి.హెచ్.యియల్ హాస్పటల్‌కు తరలించగా ఆమె మరణించినట్లుగా అక్కడ ప్రకటించడం జరిగింది. తన కుమార్తెను ఆమె భర్తే చంపాడని ఆమె తండ్రి శ్రీ పాండురంగారావు రామచంద్రాపురం పోలీస్‌స్టేషనులో యిచ్చిన ఫిర్యాదును పురస్కరించుకొని ఐపిసి 103 క్రింద 244/88 కేస్‌ను రిజిష్టర్ చేయడం జరిగింది. ఈనేరం గుమ్మడిదల గ్రామంలో జరిగినందున, ఆగ్రామం మెదక్‌జిల్లా జిన్నారం పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుంది కనుక, ఈకేస్‌ను ఆ పోలీస్ స్టేషన్‌కు బదిలీచేయడం జరిగింది. ఇంతవరకు దర్యాప్తు జరిగిన ఫలితంగా శ్రీదేవిని ఆమె భర్త కట్నం గురించి వేధించినట్లు, ఆమె రెండవ వివాహం చేసుకోవాలనే వుద్దేశంతో వున్నట్లు తెలసింది. నిందితుడు అయన లక్ష్మణాచారిని 30-7-88 నాడు అరెస్టు చేసి జ్యుడిషియల్ కస్టడికి పంపించడం జరిగింది. నిందితుడిమీద తగు చర్యలు తీసుకోవడానికిగాను బి.హెచ్.యి.యల్ అధికారవర్గానికి ఒక నివేదికనుకూడా పంపడం జరిగింది.

## (2) ఏలేరు సొరంగం కూలిపోవుట గురించి

1-50 శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోవూరు):- అధ్యక్షా. నీటిపారుదలశాఖ మంత్రి కృష్ణమూర్తిగారు 4 వ తేది నాడు ఆ టన్నెలు కూలిపోతే, ఏలేరు కాలువ నిర్మాణంలో ఉన్నటువంటి టన్నెలు ఆరవ తేది దాకా తమకు తెలియలేదు అన్నారు. అంటే సుమారు 48 గంటలకు పైన కూడా స్టేటు గవర్నమెంటులో అక్కడ ఉన్నటువంటి లోకల్ ఇంజనీర్సు ఏలేరు ప్రాజెక్టుకి సంబంధించిన ఇంజనీర్సు తెలపలేదు అంటే రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతగా నేను భావిస్తున్నాను. ఎందుకు చూస్తూ ఊరుకున్నారో నాకు అర్థము కాలేదు. ఒక టన్నెలు కూలి వైజాగు స్టీలు ప్లాంటుకి నీరు ఇచ్చేదానికి నిర్మాణంలో ఉన్నటువంటి ఈ ఏలేరు కాలువ టన్నెలు కూలిపోతే, 4 వ తేది మధ్యాహ్నం కూలిపోతే ఆరవ తేది వరకు నాకు తెలియదు అని కృష్ణమూర్తిగారు నోటిగుండానే ఈ సభలోనే ప్రకటించాడు అంటే స్టేటు గవర్నమెంటు యొక్క అసమర్థత ఎందుకు తెల్పలేదో కనీసం లోకల్ ఇంజనీర్సుని అడిగారా అని నేను అడుగుతూ ఉన్నాను. కేంద్రప్రభుత్వం గత సంవత్సరం 70 కోట్ల రూపాయలు ఫైనాన్షియల్ అసిస్టెన్సు ఇచ్చింది ఈ ఏలేరు కాలువకి సంబంధించి ఏలేరు రిజర్వాయరు ప్రోజెక్టుకి. ఇది కాకుండా గత సంవత్సరం 60 కోట్ల రూపాయలు స్టేటు గవర్నమెంటు బడ్జెట్‌లో ప్రొవైడు చేశారు. అంటే 1987-88 కి 130 కోట్ల రూపాయలు వున్నది. ముందు స్టేటు గవర్నమెంటు బడ్జెట్‌లో ఇచ్చినటువంటి 60 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి, తరువాత గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చినటువంటి 70 కోట్ల రూపాయలు ఫైనాన్షియల్ ఏసిస్టెన్సు బై వే ఆఫ్ లోను అది ఖర్చుపెట్టవలసి వున్నది. రెండూ ఖర్చుపెట్టలేదు. ముందు మన బడ్జెట్‌లో ప్రొవైడు చేసింది ఖర్చుపెట్టలేదు.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఇచ్చింది ఖర్చుపెట్టలేము. గవర్నమెంటాఫ్ ఇండియా ఇచ్చిన రు. 70 కోట్లు కూడా ఫర్ సమ్ అదర్ పర్పసెస్ డైవర్టు చేశారు అని నేను ఆరోపిస్తున్నాను. మరి కృష్ణమూర్తిగారు అన్నారు. మేలోనే సాంకేతిక నిపుణులు ఇది ప్రమాదం, ఇది లూజు సాయిలు కట్టవద్దు అని చెప్పారు. అయినాకూడా రిస్కు చేసి కట్టాము అనికూడా కృష్ణమూర్తి గారు నోటిగుండా చెబితే ఏమి అనాలో అర్థము గాని పరిస్థితి. రాజకీయ నిర్ణయంచేశారా? అంటే స్టీలు ప్లాంటుకి తొందరగా నీరు ఇవ్వాలి అనే ఉద్దేశంతో రిస్కు చేశాము అని చెప్పారు. కృష్ణమూర్తిగారు ఎందుకు రిస్కు చేయాలి? అప్పుడే ఈ డీప్ కట్ పని ఎందుకు మొదలుపెట్టి ఉండకూడదు? ఆ విధంగా కాకుండా సాంకేతిక నిపుణులు ఇచ్చినటువంటి సలహాలనుకూడా త్రోసి పుచ్చి వారు కేవలం పొలిటికల్ డెసిషన్ తీసుకున్నారు అనేది స్పష్టం అవుతూ ఉందని నేను మనవి చేస్తున్నాను. ఆ నాటి రారాజులు ఎడారిలో కట్టమంటే సాంకేతిక నిపుణులు నీరు లేకపోయినా ప్రాజెక్టులు ఎడారిలో కట్టాలి. అదే విధంగా ఈ ప్రభుత్వం రాజకీయ నిర్ణయం తీసుకుని సాంకేతిక నిపుణులు ఇచ్చినటువంటి సలహాలుకూడా త్రోసి పుచ్చి లూజు సోయిల్‌లో టన్నెల్ కట్టించినందుకు అది కూలిపోతే బాధ్యత ప్రభుత్వానిదే అని ఈనాడు నేను మనవి చేస్తున్నాను. ఇది కేవలం తొందరగా వైజాగు స్టీలు ప్లాంటుకి నీళ్లు ఇవ్వాలని చేశామని ఎక్స్‌క్యూజు చెప్పడం, మేము ఆ లూజు సోయిల్‌లోనే టనెల్ కట్టాము అని చెబితే ప్రజలు క్షమించరు అని నేను మనవి చేస్తున్నాను. కేవలం ఏదో తొందరగా నీళ్లు ఇవ్వాలిఅని ప్రభుత్వము రాంగు డెసిషన్ తీసుకున్నది. ఈబాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేను. దీనివల్ల రాష్ట్రప్రభుత్వానికి ఎంత నష్టము వచ్చింది? ఎవరికి నష్టము వచ్చింది కంట్రాక్టర్లకు నష్టమా లేక రాష్ట్ర ప్రభుత్వం ఈ నష్టాన్ని భరిస్తున్నదా? చెప్పి తీరాల్సినటువంటి పరిస్థితి.

మిస్టర్ స్పీకర్:- ఇక చాలు కూర్చోండి. (బెల్):

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఇది అత్యవసరమైనటువంటి విషయము మీరు ఇదివరకు కొందరికి 304 మీద 90 నిమిషాలు కూడా ఇచ్చి ఉన్నారు. బెల్ కొట్ట బోకండి. నేను 15 సంవత్సరాలనుంచి ఎం. ఎల్. ఎ.గా ఉన్నాను. పాయింటు తప్ప ఏమీ చెప్పడంలేదు. నేను పాయింటు చెబితే మీరు బెల్ కొడితే ఎట్లా? మీరు నన్ను పక్షపాతంగా చూస్తున్నారు అని ఆరోపిస్తున్నాను. చెబుతుంటే మీరు బెల్ కొట్టకండి. నన్ను పాయింటు చెప్పవద్దు అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ : మీరు రిక్వెస్టు చేయండి కాని డిక్టేట్ చేస్తున్నారు. ఇక నేను రెండు నిమిషాలకంటే ఎక్కువ ఇవ్వను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి : ఇది ఈ డీప్‌కట్‌కి మొదట ఎందుకు నిర్ణయించలేదు ? ఈ సంబంధిత ఇంజనీర్లు ఎవరు ? ఇప్పుడు నేను ఒకటే అడుగుతున్నాను. రాష్ట్రప్రభుత్వానిది ఈ బాధ్యత. ముద్దాయి రాష్ట్రప్రభుత్వం. నేను సెంట్రల్ వాటర్ కమిషన్ ఛైర్మన్ సిద్దాలేకి వ్రాస్తే అక్కడ నుంచి ఎక్స్‌పర్టు కమిటీ వచ్చి ఇలెదిక్కల తప్పు ఎవరిది బాధ్యత నిర్ణయించాలి అన్నారు. రాష్ట్రప్రభుత్వం ముద్దాయి కాబట్టి వారు నిర్ణయించడానికి వీలులేదు. అది సగము టన్నెలు సగము డీప్‌కట్ అవుతూఉంది. ఈ సిమెంటు మిక్చరు సరిగా జరిగిందో లేదో క్వాలిటీ కంట్రోలువారు చూశారోలేదో, సబ్‌స్టాండర్డ్‌గా ఏదైనా ఉందా ? ఇందులో లిప్టు అండ్ గ్రావిటి ఫ్లోరు కూడా కలిపి ఉందా, లోయస్టు టెండరుకి ఇచ్చారా లేదా ? ఏ ఇంజనీర్లు దీనిని సజెస్టు చేశారు ? ఇప్పుడు డీప్‌కట్ 160 అడుగులు లోతు పోతు ఉంది. ఏవరేజి మీద. కొన్నిచోట్ల హెచ్చుఅవుతూ ఉంది, కొన్నిచోట్ల తక్కువ అవుతూ ఉంది. దానికి మళ్లీ లైనింగు ఇవ్వాలి. మార్చి ఆఖరు లోపల చేస్తాము అంటున్నారు కృష్ణమూర్తిగారు. అది సాధ్యం అయ్యే పని కాదని నేను మనవి చేస్తున్నాను. 160 అడుగులు సరాసరి లోతుకి త్రవ్వాలి. ఇది డీప్ కట్. ఏవరేజిని చెబుతున్నాను. ఇది మార్చి ఆఖరుకి అవుతుందా ? ఏలేరు రిజర్వాయరు డాము పూర్తికాలేదు ఇంతవరకు, ఏలేరు రిజర్వాయరు టెన్నెలు ఇప్పటికి పూర్తి కాలేదు—

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, 4 వ తారీకు నాడు ఈ సొరంగం కూలిపోవడం దాని తరువాత 6 వ తారీకు దాకా మంత్రిగారికి తెలియకపోవడం అని చెప్పి—

(ఇంటరప్షను)

మిస్టర్ స్పీకర్ ; శ్రీనివాసులరెడ్డిగారూ మిమ్మల్ని నేమ్ చేయాల్సి వస్తుంది. ఇది సాంప్రదాయం కాదు. మీరు కూర్చోవాలి. లేకపోతే మిమ్మల్ని బయటకు పంపవలసి వస్తుంది ..

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : శ్రీనివాసులురెడ్డిగారు పదేపదే ఇట్లా చేయడం బాగాలేదు. సీనియర్ మెంబరు అయిఉండి స్పీకర్ పక్షపాతం అనడం స్పీకర్‌మీద దాడిచేయడం బాగాలేదు. ఇదివరకే శాసనసభ సాంప్రదాయాలు తెలిసినవారు—

(ఇంటరప్షను)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ఏలేరు సొరంగం కూలిపోయిన విషయం రెండు రోజుల వరకూ మంత్రిగారికి తెలియదని చెప్పారు. ఆ విషయం తెలిసిన తరువాత వెళ్లి చూసివచ్చాను అన్నారు. మేము హౌస్‌లో రెయిజ్ చేసేంతవరకూ ఈసభ దృష్టికి ఈవిషయాన్ని తీసుకురాకపోవడం చాలా విచారకరం. ఏలేరు సొరంగం యొక్క కాలువ – ఆ కాలువ యొక్క ముఖ్య ఉద్దేశ్యం మనకున్న ఏకైక స్టీల్ ప్లాంట్‌కు నీళ్లు సరఫరా చేయడం. స్టీల్ ప్లాంట్ ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. కనీసం డిసెంబర్‌లో

అయినా దానికి నీళ్లు ఇస్తామని ప్రామిస్ చేసారు. ఆ రకంగా జరగకుండా ఈమధ్య కాలంలో సొరంగం కూలిపోవడం జరిగింది. సొరంగం లూజ్ సాయిల్‌లో ఉంది. మధ్యలో కేవ్స్ వచ్చాయి, కాబట్టి సొరంగం సక్రమంగా ఉండలేదని మార్చిలోనే ఇంజనీర్లు చెప్పారని, మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ముందుగానే ఇంజనీర్లు రిపోర్టు ఇచ్చినప్పుడు దాని విషయంలో మంత్రిగారు వెంటనే చర్యలు ఎందుకు తీసుకోలేదు? కూలిపోయిన తరువాత ఇప్పుడు సొరంగం లాభంలేదు డీప్‌కట్ చేస్తామని, దానికి ఒక కోటో, రెండు కోట్ల రూపాయలో ఎక్కువ ఖర్చు అవుతుందని అయినా చేస్తామని, 5, 6 నెలలో పూర్తిచేస్తామని అంటున్నారు. ఇప్పటినుంచి మొదలుపెట్టి 5, 6 నెలలో పూర్తిచేసే బదులు గతంలోనే ఈ కార్యక్రమం ఎందుకు చేపట్టలేదు. దీనికి బాధ్యులెవరు? కంట్రాక్టర్ల విషయంలో కుంభకోణాలున్నాయని అన్నారు. ఎంతవరకూ ఉన్నాయి? కంట్రాక్టర్లకు ఇచ్చింది ఎవరు? వారి నియామకంలో పార్టిసిపేట్ చేసింది ఎవరు? క్వాలిఫైడ్ వాళ్లకు, లీస్ట్ టెండర్ పెట్టిన వాళ్లకు ఇచ్చారా? నామినేషన్ మీద తీసుకొన్నారా? లేక హైదరాబాదు నుంచి ప్రెషరైజ్ చేసిన వాళ్లకు ఇచ్చారా? టనెల్ కన్‌స్ట్రక్షన్ టెక్నికల్‌గా ఎప్పటికప్పుడు సొరంగం తవ్వుతుంటే ఆ త్రవ్విన దానిని కూలిపోకుండా సరయిన డిజైన్స్ వేసి మూతవేసి వెళతారు. అది 5000 మీటర్ల సొరంగం. దానిలో 1500 మీటర్లు కన్‌స్ట్రక్షన్ అయింది. ఇంకా 200 మీటర్లు మిగిలింది అని మంత్రిగారు చెప్పారు. సొరంగం కన్‌స్ట్రక్షన్ జరిగేటప్పుడు సైమల్టేనియస్‌గా ఫాల్స్ రూఫింగ్ వేస్తూ పోతారు. ఆ రకంగా చేయలేదా? ఎందుకు చేయలేదు? టెక్నికల్ రిపోర్టు వచ్చాక ప్రికాషనరీ మెజర్స్ తీసుకోకపోవడంలో బాధ్యులెవరు? ఏలేరు కాలువ ద్వారా స్టీల్ ప్లాంట్‌కు డిసెంబర్‌లోగా ఖచ్చితకంగా నీళ్లు ఇవ్వాలనేది ప్రోగ్రాం. డిసెంబరుకాదు, మార్చినాటికి పూర్తి చేసి ఇస్తామంటున్నారు. టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టి చేస్తారా? ఇంత డబ్బు ఖర్చుచేస్తామనే ఖచ్చితమయిన హామీని ఈ సభలో ఇవ్వాలని, ఆ రకమయిన కార్యక్రమాలు తీసుకోవాలని కోరుతున్నాను. దీనికి బాధ్యులైన వారిని వెంటనే శిక్షించాలని కోరుతున్నాను.

శ్రీ వి. రాం భూపాల్‌చౌదరి:_ అధ్యక్షా, ఏలేరు రిజర్వాయర్ నుంచి వైజాగ్ స్టీల్ ప్లాంటుకు నీళ్లు సరఫరా చేసే టనెల్ పడిపోయింది. టనెల్ చేసేటప్పుడు సమగ్రమైన సర్వే చేయవలసి ఉంది. టెక్నికల్ ఒపీనియన్ తీసుకోవలసి ఉంది అన్నీ చేసినా టనెల్ కొలాప్స్ అయిందీ అంటే _

actually Government should take firm action against the concerned Engineers. The Government should sack the concerned Engineers immediately.

ముఖ్యంగా లూజ్ సాయిల్ వల్లనయితేనేమి. ఇంకేమయినప్పటికీ-మాడరన్ టెక్నాలజీ ప్రకారం లూజ్ సాయిల్ అయినప్పటికీ కూడా - టెక్నాలజీ ఎంతో అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లో ఉన్నప్పుడు - ఇంత నేషనల్ ఇంపార్టెన్స్ ఉన్నటువంటి స్టీల్ ప్లాంట్‌కు వాటర్ కోసం టనెల్ టేకప్ చేసింది పడిపోయిందంటే ప్రభుత్వం ఎంత నిర్లక్ష్య వైఖరితో ఉందో తెలుస్తుంది. ఇంజనీరింగ్ డిపార్టుమెంటును ఓవరాల్ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. మంత్రిగారు నిన్న చెప్పారు, డిసెంబర్‌లో ఫస్ట్ స్టేజ్‌లో కమెన్స్ కావడం లేదని. పోతేదార్ గారు ప్రెస్ స్టేట్‌మెంటు కూడా ఇచ్చారు మార్చి 1989 నాటికి కంప్లీట్ అవుతుందని వారు అన్నారు కనుక ఇప్పుడేమంత త్వరపడవలసిన అవసరం లేదు.

I request the Hon. Minister to explain to this House whether he had a talk with the concerned Minister or is he depending upon his statement.

ఫ్యూచర్‌లో ఇలాంటివి జరుగకుండా ఒక సమగ్రమైన దర్యాప్తు టెక్నికల్‌గా-

What are the reason ? What are responsible ? If the contractors are involved, they must be kept in black list-

ఇవన్నీ కూడా ప్రభుత్వం ఎంక్వయిరీ చేసి క్షుణ్ణంగా పరిశీలించవలసిన అవసరం ఉంది.

for the future safety of the project.

శ్రీ నాయని నరసింహారెడ్డి :- అధ్యక్షా, ఈ ఏలేరు సొరంగం ఏదయితే కూలిపోయిందో దాని వల్ల............

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్ ఇవ్వాలి. సభ్యులందరూ టనెల్ పడిపోయిందని చెప్పి అపవాదు వేస్తున్నారు. టనెల్ అనేది ఇన్‌టాక్టీగా ఉంది. ఏదయితే త్రవ్వాలనుకొన్నామో మట్టి పడిపోయింది. టనెల్ ఏజిటీస్‌గా ఉంది. ఇంకా చేయవలసిన కార్యక్రమానికి ఆటంకం ఏర్పడింది.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి :- త్రవ్వవలసిన అవసరం లేకుండా దానంత అదే కూలిపోయింది. ఎక్కువ మట్టిమాత్రమే ఎత్తివేయాలనే అభిప్రాయంతో ఉన్నారు.

శ్రీ. కె. ఇ.కృష్ణమూర్తి :- మట్టితో పూడిపోయింది.

శ్రీ నాయని నరసింహారెడ్డి :- టనెల్ పడిపోయిందని సభ్యులంటున్నారు. పడలేదని మంత్రిగారు చెబుతున్నారు. ఏది ఏమయినా వైజాగ్ స్టీలు ప్లాంట్‌కు నీళ్ల సప్లయి చేసే కార్యక్రమం మాత్రం ఆగిపోయింది. దానికి మాత్రం అంతరాయం జరిగింది. స్టీల్

ప్లాంట్ చాల ప్రాముఖ్యమైన ఇండస్ట్రీ. దేశంలోనే ఆటోమాటిక్ ఇండస్ట్రీ. దానికి నీళ్ళు సరయిన సమయానికి సప్లయి చేయలేకపోతే దేశానికి చాల నష్టం జరుగుతుంది. లూజ్ సాయిల్ ఉందని మార్చిలో ఇంజినీర్లు కనుగొన్నారు. కనుగొన్నప్పటికీ కూడా అదే విధంగా ప్రొసీడ్ అయికట్టారు. ఆవకతవకలు జరిగిన విషయం మంత్రిగారు విచారించి సమగ్రంగా దర్యాప్తు జరిపించాలి. కంట్రాక్టరెవరు? ఎవరయితే పనిచేస్తున్నారో వారు క్వాలిఫైడ్ అవునా? కాదా? ఏవిధంగా చేసారో మంత్రిగారు దయచేసి వివరంగా తెలియజేయాలి.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— అధ్యక్షా, ఏలేరు ప్రాజెక్టు తాలుకు కొంత భాగం అక్కడ జియాలజిస్టుల రిపోర్ట్సు డ్యూటు చిమ్నీ ఫార్మేషన్ అని ఇచ్చారు. ఏదయితేనేమి టనెల్ త్రవ్వకానికి అటంకం జరిగింది ఎందుకు జరిగింది? మొత్తం 2000 మీటర్ల పొడవుగల టనెల్‌లో 1500 మీటర్లు పూర్తి అయింది. ఇంకా 500 మీటర్లు పూర్తి కావలసి ఉందని పత్రికలలో మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయితే 1500 మీటర్ల త్రవ్వకం పని బాగానే జరిగింది.

15 వందల మీటర్ల టన్నల్ త్రవ్వకం చాల భాగం జరిగిన తరువాత ఈ కొద్ది ఉ॥
భాగంలో భూగర్భ శాస్త్ర వేత్తల రిపోర్టు ప్రకారం చిమ్నీ అంటారు. ఎందుకు అక్కడ 10-00
లూజ్ సాయిల్ ఫార్మేషన్ అయిపనికి అంతరాయం కలిగిందో తెలియజేయాలి. డిసెంబర్ నాటికి విశాఖ కర్మాగారానికి నీరు యిస్తామన్నారు. అసలు ఉక్కు కర్మాగారానికి ఎంత నీరు అవసరం వున్నది? అటంకమయిన ఈ టన్నల్ త్రవ్వకానికి డీప్‌కట్ ద్వారా డిసెంబర్‌కు కాని లేక మార్చి నెలాఖరుకు కాని నీరు యివ్వడానికి ఈ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది? డీప్‌కట్‌కు టెండర్స్‌ను ప్రభుత్వం పిలిచిందా? టెండర్స్‌ను పిలిస్తే ఎన్ని మాసాలలో ఆ డీప్‌కట్ పూర్తి కావాలి? రేపు ఫర్దర్‌గా మనం టన్నల్‌ను ఎగ్జావేషన్ చేసినట్లయితేమరల ఇలాంటి చిమ్నీ ఫార్మేషన్ జరిగి ఉక్కు కర్మాగారానికి నీరు యివ్వడానికి ఆటంకం కలుగుతుంది కాబట్టి ఫర్దర్‌గా ఈ టన్నల్ త్రవ్వకం మానివేసి ఒకవేళ డబ్బులు ఎక్కువయినా సరే డీప్‌కట్ ద్వారా మార్చి నాటికి నీరు సరఫరా చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఒక సామెత వున్నది. పిలువుడి అంటే భయపడి అంటారు. ఆ విధంగా అసలు అక్కడ ఏమీ జరగందే ఏదో జరిగినట్లు సభ్యులు చెబుతున్నారు. నాకు నిజంగా ఆశ్చర్యం వేస్తున్నది. గౌరవనీయ శాసన సభ్యులు శ్రీనివాసుల రెడ్డిగారు ఇరిగేషన్ శాఖమాత్యులుగా కూడా వున్నారు. వారికి తెలుసు. టన్నల్ పడిపోలేదు. కేవలం సొరంగం త్రవ్వవలసిన నానిలో చిమ్నీ ఫారమ్ అయి టన్నల్ త్రవ్వకం అటెంప్టు చేయడంలో ఆలస్యం అయిన మాట వాస్తవం. రెండు వేల మీటర్ల వున్న టన్నల్ ప్రోగ్రామునకు దాదాపు టెండర్స్‌ను పిలిచే కార్యక్రమంలో హిందూస్థాన్

కన్‌స్ట్రక్షన్ కంపెనీ. ప్రభాకర్ అండ్ కంపెనీ,ప్రసాద్ అండ్ కంపెనీ, రాధాకృష్ణరెడ్డి కంపెనీ, స్టాండర్డ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ, హైదరాబాద్, రామచంద్రారెడ్డి, హైదరాబాద్ వీరు యివ్వడం జరిగింది. వీటిలో లోయస్ట్ కొటేషన్ ప్రభాకర్ అం కంపెనీది మైనస్ 4.67 శాతం. మెసర్స్ హిందూస్థాన్ స్టాండర్డ్ కంపెనీది ప్లస్ 21.67 శాతం. వివిధ రకాలుగా ఈ టెండర్స్ వున్నాయి. ఈ టెండర్స్‌లో ఎక్స్‌పీరియన్స్ ఎవరికి వున్నదనేది ఎగ్జామిన్ చేయడానికి వుయ్ ఇష్యూడ్ ఏ. జి. ఓ. ఫార్మింగ్ ఏ కమిటీ. ఈ కమిటీలో ఛీఫ్ ఇంజనీర్, టెక్నికల్, శ్రీశైలం ప్రాజెక్టు ఛీఫ్ ఇంజనీరుగారు, ఫైనాన్షియల్ డిప్యూటీ అడ్వయిజర్ ఒకరు వున్నాడు. ముగ్గురు ఈ ఏడు మంది టెండర్స్‌ను బాగా క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత వీరు టెండర్స్ రీకాల్ చేయమని రెండువేల మీటర్ల పనిని ఒకరికే అప్పగించే బదులు రెండు స్టేజీలుగా చేసి వెయ్యి మీటర్ల పనిని ఒకరికి, ఇంకొక వెయ్యి మీటర్ల పనిని ఇంకొకరికి ఇస్తే పని త్వరగా జరిగే అవకాశముందనే ఆ విధంగా చేయమని సజషన్ యివ్వడం జరిగింది. వారి సజషన్ ప్రకారము మరల ప్రీ క్వాలిఫై టెండర్స్‌ను పిలవడం జరిగింది. దానిలో మరల ప్రభాకరరావు లోయస్ట్ కొటేషన్, గానన్ అండ్ డన్‌కర్లీ కంపెనీ ఇంకొక లోయస్టు కొటేషన్ ఇస్తే 1987 వ సంవత్సరంలో చేరి ఒక పేజ్ అప్పజెప్పడం జరిగింది. మామూలు అన్ని ప్రొసీజర్స్ ఫాలో ఆయిన తరువాతనే ఈ టెండర్స్‌ను డిఫైడ్ చేయడం జరిగింది 15 వందల మీటర్ల టన్నెల్ కార్యక్రమం ఇప్పుడే పూర్తి అయింది దానిలో 11 వందల మీటర్ల లోపల అన్ని వైపులా కార్యక్రమం పూర్తి అయింది 4 వందల మీటర్ల పనిలో కొద్దిగా అక్కడక్కడ గ్రౌంటింగ్ వున్నది. అందులో కష్ట మేమి లేదు. 15 వందల మీటర్ల టన్నెల్ పూర్తిగా తయారయింది. మిగతా 500 మీటర్ల సొరంగం త్రవ్వడానికి మొదట భూగర్భశాస్త్రవేత్తల రిపోర్ట్‌మాత్రం తీసుకోవడం జరిగింది. దె డిడ్ నాట్ ఎక్స్‌పెక్టు ఎనీ అదర్ ఫాల్ట్‌లు అక్కర్ ఇన్ దిస్ అలైన్ మెంటు అని చెప్పడం జరిగింది. ప్రతి నెల చీఫ్ ఇంజనీర్‌గారి ఒపీనియన్ తీసుకోవడం జరిగింది. నిన్న నేను మార్చి నెల అని అనలేదు. మే నెల అని అన్నాను. మే నెలలో ఇక్కడ 500 మీటర్లలో లూజ్‌సాయిల్ రావచ్చని మరల చెప్పడం జరిగింది. అప్పటికే ఈ కాంట్రాక్టు అంతా టెండర్స్‌కు ఫైనలైజ్ చేయడం జరుగుతుంది కాబట్టి ఇంద్రసేనా సేనారెడ్డిగారు చెప్పినట్లు టన్నెల్ విషయంలో డిజైన్, మిగతా అన్ని జాగ్రత్తలు తీసు కోవడం తదుపరి కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. కాని ఒకటి, రెండు చోట్ల ఈ 500 మీటర్ల పనిలోనే ట్రెయల్‌చేసి రెండు చోట్ల పని ఆపడం జరిగింది. అదే గాకుండా —

This chimney formation which has become a stumbling block to further execution of channel is due to freak occurence of geological fault and nobody can be blamed for this. Due care and caution was taken by the Engineering experts at the commencement of excavation such as providing permanent steel supports and other protective works like roubling, packing in the gaps. However, this magnitude of geological fault could not be anticipated by anyone including the geologists. However, there is no loss to the government by this occurrence as the tunnel is already completed and is in tact then the formation of chimney is in the balance of 500 meters which was noticed only on fourth early morning.

5 వ తేదిన నా డిమాండ్ వున్నధి కాబట్టి అది మూవ్ చేయాలనే వుద్దేశంతో ఇక్కడ వుండిపోవడం జరిగింది. ఇమీడియట్‌గా 6 వ తేది అక్కడకు వెళ్లి 7 వ తేదిన విజిట్‌చేయడం జరిగింది. ఇక్కడ ఎవరి ఫాల్ట్‌లేదు. డిసెంబర్ నాటికి వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు నీరు యివ్వాలని కమిట్‌మెంట్ చేశాము. ఆ ఉక్కు కర్మాగారానికి 16 మిలియన్ గ్యాలన్ల నీటిని రైవాడా నుంచికూడా సప్లయి చేయడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా వున్నది. కంటీ రిజర్వాయర్ నుంచి కేవలం 0.5 టి. ఎం. సి. లు వున్న దానిని ఫిలప్ చేయవద్దు. నిలిపి వేయమని చెప్పి ఉక్కు కర్మాగారము వాళ్లు వ్రాసిన లెటర్ మాదగ్గర వున్నది. ఆకంజంక్షన్ 9 మిలియన్ గ్యాలన్లు. ఎప్పుడు ఫస్ట్ ఫేజ్ తయారు అయితే అప్పుడు 40 మిలియన్ గ్యాలన్ల నీటిని యివ్వడానికి సిద్ధంగా వున్నాము.

శ్రీ కె. బాపిరాజు:- ఈవాళ జరిగిన ఈ ఆవేశన చర్చ విషయంలో మంత్రిగారు సమాదానం చాలా ప్రశాంతంగా ఏ ప్రాబ్లమ్‌దలేని చెప్పారు. అది మాకు ఆశ్చర్యం కలిగించింది. ప్రత్యేకంగా మంత్రిగారు ఫార్మర్ మంత్రిఅయిన శ్రీనివాసులరెడ్డిగారిని గురించి ఎందుకు చెప్పవలసి వచ్చిందో, ఆయన అటు వున్నప్పుడు ఏ రకమైన తప్పును అయిన హుందాగా ఒప్పుగా మాట్లాడే అలవాటు వుండేది. మరి వారు వీరిని గురించి ఎందుకు చెప్పవలసి వచ్చిందో అర్థం కాలేదు. కేవలం అక్కడ కొంత మాత్రం 500 మీటర్లకు జరిగిన నష్టం పెద్ద నష్టం ఏమీ ప్రభుత్వానికి కావన్నారు. అది నిపుణుల ద్వారా ఇచ్చే జవాబా, లేక మంత్రిగారు అక్కడ చూసింవా. మంత్రిగారు చూసిందంటే ప్రమాదమే. గతంలోకూడా పూర్వం ఇచ్చిన ఎస్టిమేట్స్‌కానీ, టెండర్స్‌ను కానీ రివైజ్ చేసి వెయ్యి మీటర్లు ఒకరికి, ఇంకొక వెయ్యి మీటర్లు ఇంకొకరికి ఇవ్వడం వలన ఇంకా బెటర్‌గా పని అవుతుందని ఇంజనీర్లు. టెక్నీషియన్స్ సలహావల్ల తిరిగి లోయస్ట్ టెండర్స్‌కు ఇచ్చారు. ఇది సంతోషమే. ఈ కొద్దిపాటి నష్టం నష్టం లేదనే విషయం అది టెక్నికల్ ఆన్సరా, లేక కేవలం మినిష్టర్ గారికి తోచినదా అనేది నాకు క్లారిఫై కావాలి. దీని విషయంలో కేంద్రంతో కానీ లేక ప్రత్యేకమైన నిపుణులతో సంప్రతించేది

ఏమయినా వుందా? సంప్రదించవలసిన అవసరం వుందనేది గనుక మంత్రిగారు మాకు చెప్పగలిగితే వినడానికి, సభకు చాలా గౌరవంగా వుంటుందని కోరుకొంటున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ:— అధ్యక్షా. ఇది కూలిపోలేదు. నష్టం జరగలేదు. ప్రకృతి సిద్ధంగా ఏర్పడ్డ అడ్డంకి తప్ప కన్‌స్ట్రక్షన్స్ లోపంవల్ల, టెక్నికల్ లోపంవల్ల ఇది జరగలేదని మంత్రిగారు తెల్పారు. ఇందులో కంట్రాక్టర్ల లోపమో, సూపర్ వైజర్ల లోపమో వుందనే అనుమానం వుంది కనుక ఆ అనుమానం తీర్చటానికి ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేసి విచారణ జరిపిస్తారా?

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల):— నిన్న మంత్రిగారు చెప్పిన సమాధానంలో ఆందోళనకరంగా వుందని, ఈరోజు ప్రశాంతంగా వున్నట్లుగా తెలిపారు. మేజర్ వర్క్స్

ఉ॥ చివరి నిముషం వరకూ ప్రారంభించకుండా వుండటంవల్ల రిస్క్ తీసుకున్నట్లు అవు

11-20 తుంది. స్టీల్ ప్లాంట్ పని ఒక్కరోజు ఆగినా చాలా నష్టం వస్తుంది. కనుక వీటిని వెంటనే పూర్తిచేయడానికి అన్ని చర్యలు తీసుకుంటారా?

శ్రీ సి. నర్సిరెడ్డి:— నేచురల్‌గా టన్నెల్ త్రవ్వబోయే దారిలో కూలిపోయిందని మంత్రిగారు చెప్పారు. డిసెంబరులోగా స్టీల్‌ప్లాంట్‌కు నీరు అందించాలన్న కార్యక్రమానికి ఇది అంతరాయం కలిగిస్తుందా? దినివల్ల టనెల్ త్రవ్వటానికి మీరు వేసుకున్న అంచనా పెరిగే అవకాశం వున్నదా?

Sri K. E. Krishnamurthi : The matter has been referred to a Technical Committee for advise.

టెక్నికల్ కమిటి మొన్న ఏడవ తేదిననే ఫారమ్ చేయడం జరిగింది.

The following is the coustitution of the Committee :

1. Sri D. Rajendra Kumar, Engineer-in-Chief, Irrigation Department
2. Sri R. V. Chalapathi Rao, Duputy Director General, Geological Survey of India.
3. Sri D. N. Rao. Deputy General Manager. Visakhapatnam Steel Plant.
4. M. N. Rao. Deputy General Managei. OM & Q. Visakha-patnam Steel Plant, and
5. Sri P. Madan Gopal, Chief Engineer, Godavari Delta System Dowlaiswaram. The report is awaited.

నేచురల్‌గా, తప్పనిసరిగా డిలే అవుతుంది. డిలే సేవ్ చేయటానికి, కాస్ట్ తగ్గించటానికి టన్నెల్ అనుకున్నాము. కాని అక్కడ సాయిల్ లూజ్‌గా వుంది. నేను

వెళ్లి స్వయంగా చూశాను. కనుక చెన్నెల్ కాక రీసెక్షన్ చేయాలి. కాబట్టి డిలేకావచ్చు. కాస్టుకూడా ఎక్కువ కావచ్చు. దాదాపు 2 కోట్ల రూపాయలు ఎక్కువ అవుతుందని అంచనావేయడం జరిగింది. ఈరోజు విశాఖ స్టీల్ ప్లాంటుకు 9 ఎమ్. జి. డి. వాటర్ కావలసివుంటే మేము 16 ఎమ్. జి. డి. సప్లయిచేసే పొజిషన్‌లో వున్నాము 16 ఎమ్. జి. డి. వాటర్‌ను వాడుకునే కెపాసిటీలో స్టీల్ ప్లాంట్‌లేదు. వారు వచ్చే మార్చి నెలకు 40 ఎమ్. జి. డి. వాడుకోదలిస్తే అంతలోపుగా ఈ కార్యక్రమాన్ని పూర్తిచేస్తామనే ధీమా మనకు వుంది. అలోపు తప్పక పూర్తిచేస్తాము. సొరంగం కూలిపోలేదు. సొరంగం త్రవ్వవలసిన ప్రదేశంలో బొక్కలుపడ్డాయి అని మనవిచేశాను. రీసెక్షన్ కాబట్టి రు. 2.60 కోట్ల వరకూ ఖర్చు అవుతుంది అది ప్రభుత్వం భరిస్తుంది.

మిస్టర్ స్పీకర్:— ఈ రోజు కావలసిన కాల్ ఎటెన్షన్స్ రేపు రూల్ 304 క్రింద తీసుకునే వాటికంటే ముందుగా తీసుకుంటాను. టీ విరామం కొరకు సభను కొద్దిసేపు వాయిదా వేస్తున్నాను.

(సభ ఉదయం గం. 11-26 నిమిషాలకు టీ విరామం కొరకు వాయిదా పడినది.)

సభ తిరిగి ఉదయం 11-40 గంటలను సమావేశమైనది

(ఉప సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## సభా సమక్షమునందు వుంచిన పత్రములు

Mr. Deputy Speaker : All the papers to be laid on the Table are deemed to have been laid on the Table of the House.

Andhra Pradesh Government Lands and Buildings (Termination of leases) Rules, 1986 and amendments to those rules issued in G. O. Ms. No. 384, TR&B dt. 18-8-1986 etc.

1. Copies of the Andhra Pradesh Government Lands and Buildings (Termination of leases) Rules, 1936 and amendments to those rules issued in G.O Ms. No. 384, TR & B, dt, 18-8-1986 and G. O. Ms. No. 480. TR & B dt, 11-11-1986 as required under section 12 of the Andhra Pradesh Government Lands and Buildings (Termination of Leases) Act, 1986.

Annual Accounts and Audit Report of the Andhra Pradesh Agricultural University for the year 1983-84

2. A copy of the Annual Accounts and Audit Report of the Andhra Pradesh Agricultural University for the year 1983-84. as required under section 37 (2) of the Andhra Pradesh Agricultura University Act, 1963.

27th Annual Report of Tungabhadra Steel Products Limited for the year 1986 87.

3. A copy of the 27th Annual Report of Thungabhadra Steel Products Limited for the year 1986-87 together with the Auditors Report thereon, as required under section 619-A (2) of the Indian Companies Act, 1956.

50th Annual Report on the working and affairs of the Nizam Sugar Factory Limited for the year ended 30th September. 1987.

4. A copy of the 50th Annual Report on the working and affairs of the Nizam Sugur Factory Limited for the year ended 30th September. 1987 and the Audit Report with the comments of the Comptrollers and Auditor General of India, in compliance with section 619 (A) of the Indian Companies Act, 1956.

1988 -89 సం. నకు వార్షిక ఆదాయవ్యయ పట్టిక (బడ్జెటు)

1988 - 89 సం. నకు గ్రాంట్ల కొరకు అభ్యర్థన.

XLVIII – పౌరసరఫరాల పరిపాలన

XXXI - వ్యవసాయం

XXXV – సహకారం

XXXIV - అడవులు

XXXII - పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి

XXXIII - మత్స్య పరిశ్రమ.

Mr. Deputy Speaker: I now request the hon'ble Chief Minister to move the Demand.

The Deputy Minister for Civil Supplies (Sri M. Gopala Krishna):-

Sir, on behalf of the Chief Minister I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 563.94,26,700 under Demand No. XLVIII-Civil Supplies Administration.

The Minister for Agriculture and Legislative Affairs (Sri V. Nageswara Rao):-

Sir I beg to move :

, That the Government be granted a sum not exceeding Rs. 94,75,64,000 under Demand No. XXXI -Agriculture."

The Minister for Co-operation (Sri N. Yethiraja Rao) :

"That the Government be granted a sum not exceeding Rs. 68,49,40,000 under Demand No. XXXV - Co-operation."

The Minister for Forests (Sri G. Muddukrishnama Naidu) :

"That the Government be granted a sum not exceeding Rs. 45.78,96,000 under Demand No. XXXIV - Forests."

The Minister for Annual Husbandry and Fishnries (Sri Reddy Satyanarayana) :

"That the Government be granted a sum not exceeding Rs. 49,92,59,000 under Demand No. XXXII - Animal Ausbandry and Dairy Development."

"That the Government be granted a sum not exceeding Rs. 14,66.53,600 under Demand No. XXXIII - Fisheries."

Mr. Deputy Speaker : Demands moved. Now the members may move their cut motions.

Demand No. XXXI Agricuture Rs. 94 75.64,000/-

Sri A. Dharma Rao

Sir I beg to move

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

Government's failure to help the cotton growers of Prakasam and Guntur Districts, who suffered grave losses and resorted even to suicides

Sri Ch. Vidyasagar Rao

Sir I beg to move

To reduce the allotment of Rs. 94 75.64,000/- for Agricuiture by Rs. 100/-

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ రైతులకు మేలురకం విత్తనాలు సరఫరా చేయడంలో విఫలమైనందుకు నిరసనగా

Sri R. Changa Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs 94,75,64.000/- for Agricultere by Rs. 100/-

Government's failure to control the adulteration in Pesticides, Fertilisers and Seeds sold to the ryots.

Sri R. Chenga Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

Imposition of the Karshaka Parishad to moddle with the agriculture.

Sri N. Indrasena Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

గ్రౌండునెట్ ఆయిల్ మిల్లర్స్ పైన అధిక ధరలకు విధించిన ప్రభుత్వ నిబంధనకు నిరసనగా

Sri C. Vittal Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

వ్యవసాయశాఖకు కేటాయించిన అత్యధిక నిధులు రాష్ట్ర కర్షక పరిషత్తు ఇచ్చినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rr. 100/-

మెదక్ జిల్లా కోలన్‌చెర్వు మండల కేంద్రములో రసాయనిక ఎరువుల లైసెన్సు దారుడు 20,20 పాస్పేట్ మరియు యూరియా నిర్ణయించిన రేట్‌కన్నా అదనంగా రు. 30 నుండి రు. 40 లు వరకు విక్రయించినప్పటికన్నా వ్యవసాయశాఖాధికారులు సకాలములో అరికట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

రాష్ట్రములో వ్యవసాయశాఖ పరిపాలన అధికారములు రాష్ట్ర కృషిక పరిషత్తుకు దక్కులు పరిచినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 94.75,64,000/- for Agriculture by Rs. 100/-

మెదక్ జిల్లాలో పొల్తాబాద.హాతిమూర్, నర్సాపూర్, శివంపేట, జిన్నారము మొదలగు గ్రామాదులలో రసాయన ఎరువులు 20.20 పాసుపేట్ మరియు యూరియా విపరీతమైన ధరలుపెంచి రసాయన ఎరువులు లైసెన్సు దారులు రైతులకు విక్రయించుతూ వుంటే వ్యవసాయశాఖ అధికారులు అరికట్టుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 94,75,64,000l- for Agriculture by Rs. 100/-

రైతులకు విత్తనాలు సప్లయి చేయటంలో సంపూర్ణంగా విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 94.75,64,000 - for Agriculture by Rs. 100/-

మెదక్ జిల్లాలో రసాయన ఎరువులు విక్రయించే వ్యాపారులు రసాయన ఎరువులు నిర్ణయించిన ధరలకన్న విపరీతంగా ధరలు పెంచి బహిరంగంగా విక్రయించుతు ఉంటే అధికారులు సకాలములో అరికట్టనందున నిరసనగా

To reduce the allotment of Rs. 94,75,64 000/- for Agriculture by 100/-

రాష్ట్రములో రసాయన ఎరువులు విత్తనాలు క్రిమి నిరోధక చర్యలు అరికట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

రైతుల ఉత్పత్తి చేసే నిత్యవసర వస్తువులకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించుటములో విఫలమైనందులకు నిరసనగా

To reducc the allotment of Rs. 94.75,64,000/- for Agriculture by Rs. 100/-

పత్తి రైతులకు అనుగుణంగా గిట్టుబాటు ధర కల్పించుటంలో విఫలమైనందుకు నిరసనగా.

Sri N. Indrasena Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

సరియైనటువంటి చెరకు, పత్తికి సరియైన ధర కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

రైతులకు ఋణ విముక్తులను చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculrure by Rs. 100/-

రైతులు ఋణాలు కట్టలేదని చిత్తూరు జిల్లాలో జైలుకు పంపినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

రాష్ట్రంలోని కల్తీ మందులను నిరోధించి, బాధ్యులను శిక్షించలేనందుకు నిరసనగా.

Dr. R. Ravindranath Reddy

Sir I beg to move

To reduce the allorment of Rs. 94,75,64, 000/- for Agriculture by Rs. 100/-

అలంపూర్ నియోజకవర్గములో 1987-88 రబీ పంట నాశనమైన కూడా క్రాప్ ఇన్స్యూరెన్సు చెల్లించనందువల్ల నిరసనగా.

To reduce the allotment of Rs. 94,75,64.000/- for Agriculture by Rs. 100/-

అలంపూర్ X రోడ్‌లో మార్కెట్ యార్డ్ నిర్మాణము చేయనందుకు నిరసనగా.

Sri D Chinna Mallaiah

Sir I beg to move

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agricuiture by Rs. 100/-

కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలు సరఫరా చేసినవారిపై తగుచర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

రైతుమిత్ర ప్రోగ్రాము పేరుతో కొన్ని మండలాలను వెనుకబడిన వాటికి నిస్సహాకారం చేసినందుకు నిరసనగా.

Demand No. XXXII Animal Husbandry & Dairy Development Rs. 49,92,59,000/-

Sri M V. Mysoora Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 49,92,59,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

For increasing the sale price of the milk by the Dairies.

Sri A. Narendra

Sir I beg to move

To reduce the allotment of Rs. 49,92,59,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

డైరి డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌లో కోట్లకొలది రూ. 11 నష్టం వస్తున్నా ప్రభుత్వం ఏ రకమైనటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 49,92,59,000/- for Aaimal Husbandry and Dairy Development by Rs. 100/-

ఎపిడిడిసిలో జరుగుతున్న అవినీతిని, లంచగొండితనాన్ని వెలికి తీయలేనందులకు నిరసనగా.

Sri D. China Mallaiah

To reduce the allotment of Rs. 49,92,59,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఆర్. ఎల్, యూసబ్ సెంటర్ ఏర్పడి 12 సంవత్సరములు గడిచినా సెమన్ నిల్వచేయలేకపోవుచున్నందుకు అదే విధంగా అప్‌గ్రేడ్ చేయలేనందుకు నిరసనగా.

Sri D. Chinna Mollaiah

Sir I beg to move

To reduce the allotment of 'Rs. 49,92,59,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

నవాబుపేట, రేకొండ, జంగపల్లి, బస్మాపురం, రామవరం, అక్షన్నపేట గ్రామాలలో వెటర్నరీ సబ్ సెంటర్సు ఏర్పాటు చేయలేందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 49,92,59,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

పాలధర పెంచి పాలలో ఫ్యాట్ తగ్గించినందుకు నిరసనగా.

Demand No, XXXIII Fisheries Rs. 14,66,53,600/-

Sri M. V. Mysoora Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 14,66,53.600/- for Fisheries by Rs. 100/-

Failure to provide fishing and security facilities.

Dr. R. Ravindranath Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 14,66.53,600/- for Fisheries by Rs. 100/-

అలంపూర్ X రోడ్స్ ఫిష్ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri D. China Mallaiah

Sir I beg to move

To reduce the allotment of Rs. 14,66,53,600/- for Fisheries by Rs 100/-

చిన్నకారు సన్నకారు హరిజన గిరిజన రైతులకు చేపల పెంపకముపై కేటాయించి అభివృద్ధి చేయలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 14,66,53,600/- Fisheries by Rs. 100/-

చేపల చెరువులను ఆ వృత్తిదారుల సొసైటీల ద్వారా యివ్వక పెద్ద చెరువులను వేలమువేసే పద్ధతికి నిరసనగా.

To reduee the allotment of Rs. 14,66,53,600/- for Fisheries by Rs. 100/-

చేపల వృత్తిదారుల పిల్లలకు తెలంగాణా ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలలు నిర్మించబడనందుకు నిరసనగా.

Demand No. XXXIV Forests Rs. 45,78,96,000/-

Dr. Y. S. Rajasekhar Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 45,78,96,000/- for Forests by Rs. 100/-

Failure to stop smuggling at Giddalur Tackwood, Sandle Wood, Gum.

Sri A. Narendra

Sir I beg to move.

To reduce the allotment of Rs. 45,78,96,000/- for Forests by Rs: 100/-

మహానాడులో ఫారెస్టు డిపార్టుమెంటు యంత్రాంగం పూర్తిగా దుర్వినియోగము చేయడమే కాకుండా మహానాడులో మిని జులాజికల్ పార్క్‌ను పెట్టినందుకు నిరసనగా.

Sri D. Chinna Mallaiah

Sir I beg to move

To reduce the allotment of Rs. 45,78,96.000/- for Forests by Rs. 100/-

అదిలాబాదు అడవులలో జిన్నారం ప్రాంతంలో అడవిని నరికి దొంగకల్ప రవాణా విపరీతముగా జరుగుతున్న దానిని అరికట్టలేనందుకు ఆదేవిధముగా అనేక వందల చెట్లు నరికి వేయబడి, పడిపోయి చీలిపోవుచున్నా వాటిని ఉపయోగములోకి తేనందుకు నిరసనగా.

Demand No. XXXV Co-operation Rs. 68,49,40,000/-

Sri M. Baga Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

Appointment of MDs of Co-operative Sugar Factories on contract basis with caste- based motives by the Government.

Sri R. Chenga Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

Government's failure to curb large-scale enrolment of bogus member-ship in the Primary Agricultural Co-operative Credit Societies in the State.

Sri G. Pratap Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 68.49,40,000/- for Co-operation by Rs. 100/-

Failure to conduct Elections of Single Window of Bestavaripeta, Galjeragulla. Ardhaveedu of Prakasam Disttict.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

Misuse of Kurnool District Co-operative Central Bank Vehicles and Funds on Binami at Bachopalli, R. Krishnapuram Single Window by Chairman Central Bank.

Sri A. Dharma Rao

Sir I beg to move

To reduce the allotment of Rs, 68,49,40,000/- for Co-operal tion by Rs. 100-/

Discriminatory treatment of ryots and Societies on political considerations,

Sri C Vittal Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా సిరిపురము సహకార సంఘ మాజీ అధ్యక్షులు సొసైటీ డబ్బులు అన్యాక్రాంత పరపతి పొంది వేల డబ్బు కాజేసినప్పటికిని ఇంతవరకు అపహరించిన డబ్బులు రాబట్టుటానికి క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా హతినూర్ సహకార సంఘ అధ్యక్షుడు ఇతరుల పేర్లతో రు. 50 వేం అపహరించినప్పటికిని విచారణ జరిగినప్పటికిని ఇంతవరకు కఠినమైన క్రిమినల్ కేసెస్ పెట్టి అరెస్టు చేయటములో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా బోడపట సహకార సంఘ మాజీ అధ్యక్షులు విపరీతమైన అవకతవకలు సొసైటీ డబ్బులు కాజేసినప్పటికి ఇంతవరకు కఠినమైన చర్యలు తీసుకొనుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

రాష్ట్రంలో సహకార సంఘముల ద్వారా న్యూ మెంబరులకు సరిపడు పరపతి కేటాయింపటములో అందింపటములో సంపూర్ణముగా విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

ప్రకాశం మరియు ఇతర పరిసర జిల్లాలలో ఆత్మహత్య గురియైన ప్రత్తి రైతుల కుటుంబాలకు సహకార సంఘముల ఇతర ఆర్థిక సంస్థల ద్వారా పొందిన పరపతి మాఫీ చేయడములో సంపూర్ణముగా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49.40,000/- for Co-opetion by Rs. 100/-

రాష్ట్రములో పెద్దఎత్తున అవసరమైన సహకార సంఘములకు పరపతి కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వము విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68.49,40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా దౌల్తాబాదు సహకార సంఘము మాజీ అధ్యక్షులు అన్యాక్రాంత పరపతి అపహరించినప్పటికిని చర్యలు తీసుకొనుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా సోమక్కపేట సహకారసంఘ మాజీ అధ్యక్షులు అవినీతి అపహరణ జరిగిన సందర్భంలో విచారణలో అపహరించిన డబ్బులు రాబట్టుకోడానికి జాప్యము జరుగుతున్నందు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా సోమక్కపేట సహకారసంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, అవినీతి పక్షపాతము, అన్యాక్రాంత పరపతి పొందుతూ అధికార దుర్వినియోగము చేయుచున్నప్పటికినీ ఇంతవరకు విచారణ జరగరపోవుటవల్ల చర్యలు తీసుకొననందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40.000/- for Co-opration by Rs. 100/-

మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రము, సహకార సంఘము మాజీ అధ్యక్షులు రైతులవద్ద పరపతి బాదితుని డబ్బులు తీసుకొని రశీదులు యిచ్చి తీసుకున్న డబ్బులు బ్యాంకులో చెల్లించనందుకు వెంటనే చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49.40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా శివంపేట మండల సహకార సంఘములో రైతులు చెల్లించినడబ్బులు కిర్దికి జమా చేయకుండా వేల డబ్బులు కాజేసినప్పటికిని అధికారులు మౌనం వహించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా కౌడిపల్లి రెవెన్యూమండల కేంద్రము సహకార సంఘము (మహమ్మద్ నగరము) కు ఎన్నికలు జరిపించడంలో తీవ్రమైన జాప్యము జరుగుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. ,68,49, 40,000/- for Co-operation by 100/-

రాష్ట్రములో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల లక్ష్యము, ధ్యేయము విధానమును అతిక్రమించి బోగస్ సభ్యత్వము ప్రోత్సహించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

రాష్ట్రములో సింగింల్ విండో ప్రాథమిక వ్యవసాయము సహకారసంఘ ఎన్నికల నిర్వహణలో అవినీతి అధికార దుర్వినియోగము ఉపయోగించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operasion by Rs. 100/-

రాష్ట్రములో సహకార సంఘములు రైతులకు అవసరమైన విత్తనములు అదించడములో సంపూర్ణముగా విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49.40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా చినచింతకుంట సహకార సంఘములో తీవ్రమైన అవినీతి అవకతవకలు పరిపాలన దుర్వినియోగమునకు గురిఅవుతున్న వాటిని అరికట్టుటలో సంపూర్ణముగా విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వము జిల్లా మార్కెటింగ్ సొసైటీస్ అవినీతి దుర్వినియోగము అపహరణము, అధికార దుర్వినియోగము పాలుపడిన మాజీ అధ్యక్షులు, అధికారులు, అనధికారులు వేసిన హౌస్ కమిటీ నిర్ణాయకాలమైన రాష్ట్ర ప్రభుత్వము ఇంతవరకు ఏమి చర్యలు తీసుకొననందుకు తీవ్రమైన నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40, 000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లాలో జిన్నారము మండల పరిధిలో వావిలాల, గుమ్మడదల, సోలక్కిపల్లి సహకార సంఘములు సింగిల్‌విండో పునర్‌నిర్మాణము చేయుటలో, ఎన్నికలు జరిపించుటలో తీవ్రమైన జాప్యము జరిగినందుకు నిరసనగా.

Sri A. Narendra

Sir I beg to move

To reduce the allotment of Rs. 68,49,40.000/- for Coperation by Rs. 100/-

సింగిల్‌విండో క్రింద ఫార్మర్స్‌కు సహాయం చేస్తున్నట్లుగా నాన్ అగ్రికల్చరిస్ట్‌కు కూడా సహాయం అందచేయనందులకు.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

ప్రాథమిక సహకార పరపతి సంఘాల ఎన్నికలు జరపాలనే నిశ్చయం కాగానే బూటకపు సభ్యత్వాన్ని అరికట్టనందులకు.

Sri N. Indrasena Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-opetion by Rs. 100/-

కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జరుగుతున్న అవకతవకలకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-opetion by Rs. 100/-

ప్రభుత్వ సహకార రంగంలోని చక్కెర ఫ్యాక్టరీలను చిన్నచూపుచూస్తూ, ప్రయివేటు ఫ్యాక్టరీలను ప్రభుత్వం ప్రోత్సహిస్తునందుకు నిరసనగా.

Sri D. Chinna Mallaiah

Sir I beg to move

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

గండిపల్లి, అక్కన్నపేట, రామవరం, బస్యాపురం గ్రామాలలోని లంబాడీల రైతులు తీసుకోబడిన కో ఆపరేటివ్ అప్పుల వడ్డీకి, వడ్డీలను రద్దు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

శ్రీ వెంకటేశ్వర హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ జూబిలీ హిల్స్, హైదరాబాదులో క్లియరెన్స్ వుండి ఇండ్లు నిర్మించుకున్నవారికి అర్బన్‌సీలింగ్ ఛార్టీ పర్మిషన్ యివ్వకుండా ఆపి లోన్‌కు పోయిన వారిని లోన్ దొరకకుండా ఆపినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

సింగిల్‌విండో ఏర్పరచేటప్పుడు భూమిలేని వారికికూడా అప్పులు దొరుకగలవని ప్రకటించి, సభ్యులు చేరిన తర్వాత భూమి లేని వారికి, క్రొత్తవారికి అప్పులు యిప్పించనందుకు నిరసనగా.

Demand No, XLVIII Civil Supplies Administrarion Rs. 563,94,26,700/-

Sri M. Baga Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Administration by Rs. 100/-

Rice prices have been increased from Rs. 2-65 to Rs. 3-50 per K. G. on Yellow Cards in the Corporation Areas of Hyderabad, Visakhapatnam and Vijayawada.

Sri A. Dharma Rao

Sir I beg to move

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Administration by Rs. 100/-

Resenting the change of Rules made for enrolling partisan appointment of Fair Price Shops dealers.

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Admiaistration by Rs. 100/-

Abnormal rice in prices of all food materials.

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Administration by Rs. 100/-

Failure to supply rice in Cities on Yellow Cards.

Sri N. Indrasena Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Administration by Rs. 100/-

రెండు రూపాయలకు కిలో బియ్యం కోటా తగ్గించి సగానికి సగం మాత్రమే సప్లై చేయటానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 563,94.26,700,- for Civil Supplies Administration by Rs. 100/-

ఫెయిర్‌ప్రైస్ షాప్ డీలర్స్‌ని అపాయింట్ చేయుటంలో గత్తాదిపత్యాన్ని చేతిలో పెట్టుకోవటానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 563,94.26,700/- for Civil Supplies Administration by Rs. 100/-

పసుపు పచ్చ కార్డుపై బియ్యం కిలో రూ. 2-65 నుండి రూ. 3-50 కి పెంచినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Administration by Rs. 100/-

ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల ద్వారా అనేక రైసు మిల్లులు మూతపడినందుకు నిరసనగా.

Sri A. Narendra

Sir Ibeg to move.

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Administration by Rs: 100/-

పచ్చకార్డులు దగ్గిస్తున్నందులకు యివ్వవలసిన వాండ్లకు యింక యివ్వడంలో విఫలమైనందులకు.

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Sapplies Administration by Rs. 100/-

ఫెయిర్ ప్రైస్‌షాప్ డీలర్స్ అక్రమంగా బ్లాక్‌మార్కెట్ చేస్తున్నా అరికట్టడంలో విఫలమైనందులకు.

Sri Baddan Bal Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civi. Supplies Administration by Rs. 100/-

పసుపు పచ్చ కార్డులపైన కిలో బియ్యం రూ. 2-65 ల నుండి రూ. 3-50 లకు కిలో బియ్యం ధర పెంచిన సందర్భములో నిరసన తెల్పుచున్నాము.

Sri D. China Mallaiah

Sir I beg to move

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Administration by Rs. 100/-

పౌర సరఫరాలో జరుగుతున్న అవినీతిని అరికట్టలేనందుకు అదేవిధంగా పరిపాలనా భాగములో మంత్రులు జిల్లా కలెక్టర్ల నిర్ణయాలకు విరుద్ధముగా స్టే యిచ్చే అధికారము కల్గించినందుకు నిరసనగా.

Mr. Deputy Speaker : Cut motions are moved.

Mr. Dcputy Speaker : Now the Minister for Power will make a Statement.

# విద్యుచ్ఛక్తి శాఖామంత్రి చేసిన ప్రకటన :
## —రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి గురించి

శ్రీ ఎన్. రాజిరెడ్డి :- రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితిని గురించి గౌరవ ముఖ్యమంత్రిగారు 29-7-1988వ తేదీన ఈసభలో వివరణ యిచ్చారు. కృష్ణానదీ పరివాహిక ప్రాంతంలోకి నీరుబాగా వచ్చినందువల్ల రాష్ట్రంలో విద్యుచ్ఛక్తిని మామూలుగా సరఫరా చేసేందుకు చర్య తీసుకోవలసిందని ఆనాటి వివరణలో గౌ॥ ముఖ్యమంత్రిగారు రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి సూచించిన విషయం సభ్యులకు విదితమే. తదనుసారం, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలి, పారిశ్రామిక వేత్తలతో సంప్రదించి, 29-7-1988 తేదీ నుండి విద్యుత్ కోతను చాలా వరకు సవరించింది. అంటే ఒక మెగావోల్టు ఆంపియర్ అంతకు పైబడి గరిష్ట డిమాండ్‌కు ఒప్పందం గల హెచ్. టి. వినియోగదారుల విషయంలో డిమాండు మీద 15 శాతం, విద్యుచ్ఛక్తి మీద 25 శాతం కోతను, ఒక మెగావోల్టు ఆంపియర్ కంటే తక్కువ డిమాండుకు ఒప్పందం గల వినియోగదారుల విషయంలో డిమాండు మీద కోత లేకుండా విద్యుచ్ఛక్తి రిజర్వాయర్లలోకి పుష్కలంగా నీరు వచ్చి ఈ రెండు రిజర్వాయర్లు పూర్తి స్థాయి మేరకు నిండుతున్నాయని గౌరవ సభ్యులకు తెలియచేయడానికి ఎంతగానో సంతోషిస్తున్నాను.వివిధ రిజర్వాయర్ల నీటి మట్టాలు ఈ రోజు ఇలా ఉన్నాయి.

| రిజర్వాయరు | పూర్తి మట్టం | ఈనాటి మట్టం | 29-7-88 తేదీనాటి నీటి మట్టం |
|---|---|---|---|
| శ్రీశైలం | 885 | 880.6 (3.8 లక్షల క్యూసెక్కుల మిగుల నీరు ప్రవహిస్తున్నది) | 867.4 |
| నాగార్జున సాగరు | 590 | 574.7 (75 వేల క్యూసెక్కుల మిగుల నీరు ప్రవహిస్తున్నది) | 524.9 |
| తుంగభద్ర ఆనకట్ట | 1633 | 1631.7 | 1619.0 |
| పోచంపాడు | 1091 | 1085.00 | 1085.00 |
| బలిమెల | 1516 | 1453.5 | 1439.8 |
| జాలాపుట్ | 2750 | 2710.5 | 2698.2 |

శ్రీశైలంలోని మొత్తం 7 జనరేటర్లను పూర్తి సామర్థ్యం మేరకు పనిచేయించడం ద్వారా అక్కడ విద్యుదుత్పాదన రోజుకు సుమారు 17 మిలియను యూనిట్లకు పెరిగింది. నాగార్జునసాగరు విద్యుత్ ఉత్పాదక కేంద్రంలో (పవర్ హౌస్‌లో) మొత్తం 810 మెగా వాట్లు సామర్థ్యం గల 8 యూనిట్లను, నాగార్జన సాగరు కుడి కాలువ విద్యుత్ ఉత్పాదక కేంద్రంలో ఒక్కొక్కటి 30 మెగావాట్ల సామర్థ్యంగల రెండు యూనిట్లను వాటి పూర్తి సామర్థ్యం మేరకు పని చేయించడం జరుగుతున్నది.

పై పరిస్థితుల దృష్ట్యా, రాష్ట్రంలో అన్ని కేటగిరీలకు చెందిన వినియోగదారులపై విద్యుత్ కోతను వెంటనే ఎత్తి వేయవలసిందిగా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మండలికి సూచిస్తున్నది. అంతేకాక, 1988 అక్టోబరు ఆఖరున విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితిని మరొకసారి సమీక్షించి రాష్ట్రంలోని అన్ని కేటగిరీలకు చెందిన వినియోగదారు లందరికి విద్యుచ్ఛక్తిని సంతృప్తికరంగా సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలను తీసుకొనవలసిందిగా ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలికి సూచించడమైనది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి స్టేట్‌మెంటులో మిగులు నీరు
ఉ॥ అని అన్నారు అంటే ప్రాజెక్టు డామ్స్ పూర్తిగా నిండిన తరువాత ఎక్కువై క్రిందకు
11-50 పోతే మిగులు నీరు క్రింద మేము ఊహించుకున్నాము. ఇప్పుడు లెవెల్సు ఇంకా పూర్తి కాలేదు. మిగులు నీరు అని చెబుతున్నారు. దాని అర్థం ఏమిటి ?

శ్రీ ఎన్. రాజిరెడ్డి : శ్రీశైలం నీటిమట్టం 880.6 వరకు ఉంచాము. 5 అడుగులు ఎప్పుడైనా అనుకోకుండా ఫ్లడ్సు వస్తే ఆపడానికి సాధ్యం కాదని ఆ విధంగా చేసాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : సముద్రములోకి వదలివేస్తున్నారా ?

శ్రీ ఎన్, రాజిరెడ్డి : అక్కడనుంచి నాగార్జునసాగర్‌కు వదులుతున్నాము.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : శ్రీశైలంనుంచి నాగార్జునసాగర్‌లో కూడా దాదాపు నీటిమట్టం పూర్తికావస్తున్నది. ఫ్లడ్సు వస్తే ఏమైనా ప్రమాదం వస్తుందని అక్కడినుంచి ఈవేళటినుంచి వదలడం జరుగుతుంది.

It will go to Prakasam barriage and from there it will enter the sea.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఎప్పుడైనా ఎలక్ట్రిసిటీ విషయం వచ్చినప్పుడు మెగావాట్సులో ఇమ్మని ఇంతకుముందు కూడా చెప్పాము. ఒకటి మెగావాట్సులో ఇచ్చారు. ఇంకొకటి యూనిట్సులో ఇచ్చారు. ఇకముందు అయినా ఆ రకంగా కాకుండా మెగావాట్లలో ఇస్తే మాకు అర్థం అవుతుంది. దాని కెపాసిటీ మెగావాట్లలో చెప్పారు. జనరేషను యూనిట్సులో చెప్పారు. ఇకముందు ఆ రకంగా కాకుండా చూడండి.

# 1988-89 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)

1988 – 89 సం.నకు గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ.

*XLV* – శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన పరిసరాలు.
*XXXVII* – నీటి పారుదల.
*XXXVIII* – చిన్ననీటి పారుదల.
*XXXIX* – విద్యుచ్ఛక్తి అభివృద్ధి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:– అధ్యక్షా, ఇరిగేషను, పవర్‌కు సంబంధించినటువంటి డిమాండ్సు ఈ సభలో ఉంచారు. ప్రభుత్వం జీరో బేస్డు బడ్జెటు చెబుతున్నారు. ఈహౌసులో సమర్పించినటువంటి ఈ బడ్జెటు డిమాండ్సు కాకుండా మేము ఎప్పటి కప్పుడు దీనిని రెవ్యూచేసి మాకు ఇష్టం వచ్చినటువంటి ప్లేస్‌లో ఇష్టం వచ్చినటువంటి ప్రాజెక్టుకు ఈడబ్బు డైవర్టుచేసి ఖర్చు పెట్టుకునేటటువంటి పద్ధతిని జీరో బేస్డు బడ్జెటు అని ఈ ప్రభుత్వంవారు చెబుతున్నారు. ఈ ప్రభుత్వంవారు ఈరోజున ఇక్కడ సబ్‌మిట్‌చేసిన ఈ బడ్జెట్‌కు ఒక పవిత్రత అంటూ లేదు. ఈ బడ్జెటును, ఈ బడ్జెటు డిమాండ్సును ఈ ప్రభుత్వం జీరో బేస్డు బడ్జెటు అనే పేరుమీద అపవిత్రం చేస్తున్నారని, ఈ డాక్యుమెంటుకుకూడా ఒక అపవిత్రత తీసుకొని వస్తున్నారని మనవి చేస్తున్నాను. ప్రాజెక్టు కేటాయింపులు చూస్తే చాలా బ్రహ్మాండంగా కనిపిస్తునాయి. చివరకు ఖర్చుపెట్టింది ఎంతఅంటే చాలా తక్కువగా ఉంటున్నది. చాలా స్థలాలలో సున్న క్రిందనో లేకపోతే చాలా మీగర్ అమౌంట్స్ ఖర్చుపెట్టి మేజర్ అమౌంట్సు డైవర్టు చేస్తున్నారు. అంటే అంచనాలు ఆకాశంలో, నిధులు పాతాళంలో ఉన్నాయి. ఆరకంగా చేస్తే ఈరాష్ట్ర ప్రగతిముందుకు జరగదని తమద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఈ ప్రాజెక్టు విషయంలో మనం ప్రతిసారీ కేంద్రప్రభుత్వాన్ని నిందిస్తున్నాము. అలాగే కేంద్ర ప్రభుత్వంవారుకూడా ఈ రాష్ట్రం విషయంలో సవితితల్లి ప్రేమ చూపిస్తున్నారని అనడంలో ఎటువంటి సందేహంలేదు. కేంద్రప్రభుత్వం మనకు క్లియర్ చేయవలసిన ప్రాజెక్టును ఏ మాత్రం క్లియర్ చేయగుండా యేవో చిన్న చిన్న క్వెరీలుచేసి వాపస్ పంపించడం తప్ప వారుఏమీచేయడంలేదు. మనం పంపించినటువంటి విధంగానే మిగిలిన రాష్ట్రాలు పంపిస్తే వారికి క్లియరెన్సు ఇస్తున్నారు. మనకు మాత్రం ఇవ్వడం లేదు. ఉదాహరణకు విదేశీ ద్రవ్యం విషయంలో మనోలి ప్రాజెక్టుకు 85 లక్షలు విడుదల చేసినటువంటి కేంద్రప్రభుత్వం మన శ్రీశైలం లెఫ్టుకెనాలుకు 45 లక్షలు విడుదల చేయాలని అంటే దానికి అబ్జక్షను చేసింది. కేవలం ఈరకమైన వివక్షణ ఎందుకని చేసిందని అడుగుతున్నాను. ఇక్కడ ప్రతిపక్షం అధికారంలో ఉంది కనుక ఈ రకంగా సతాయిస్తాము. ఇబ్బందులపాలు చేస్తామనే యాటిట్యూడ్ కేంద్రప్రభుత్వం చూపిస్తున్నదో అది సరైన పద్ధతికాదని నేను మనవి చేస్తున్నాను. ఫారెస్టు క్లియరెన్సు అడిగితే వారికి

అవసరం ఉన్నటువంటి ప్లేసెస్‌లో ఇస్తున్నారు కాని మనకు అవసరమైన ప్లేసెస్‌లో ఫారెస్టు అనే నెపంతో చెట్లు మొలవని ప్లేస్‌లోకూడా క్లియరెన్సు ఇవ్వడంలేదు. ఆ విధంగా కాలువలు త్రవ్వకుండా ఆపడంవల్ల ఈనాడు కొన్ని లక్షల ఏకరాలు సాగులోకి రాకుండా పోతున్నదని మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ మిత్రులు ఇక్కడ ఉన్నారు. వారు ఈ రాష్ట్రం కోసం కొద్దిగా అయినా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, ఇది దురదృష్టకరమైన వాతావరణం. ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ కేంద్రం ఏమీ ఇవ్వడంలేదు, సవతితల్లి ప్రేమ చూపిస్తున్నదని చెబుతున్నారు. మేము స్పోర్టివ్‌గా నవ్వుకొంటూ కూర్చున్నాము. వారు ఆవిధంగా మాట్లాడడం బాగుండలేదు. ఈ బడ్జెటు బాపిరాజుది లేక శ్రీ బాగారెడ్డిగారిది అని భావించవచ్చు.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి:- వారు ఆ స్పిరిట్‌తో తీసుకున్నందుకు సంతోషం. వారుకూడా వారి లీడర్సును కన్విన్సుచేసి రాష్ట్రాభివృద్ధికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వంమీద వేయకుండా కేంద్రప్రభుత్వానికి కావలసిన టెక్నికల్ డాటా అంతా ఇచ్చి సమన్వయంతో మనకు రావలసిన ప్రోజెక్టులు తీసుకొని రావాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మనప్రక్కనఉన్న తమిళనాడు రాష్ట్రంలో- కేంద్రప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వం కలిసి ఎన్నికలలో పోటిచేసినా రెండు ప్రభుత్వాలు ఒక్కటిగాఉన్నా అక్కడున్నటువంటి. ఇబ్బందుల విషయంలో సబ్సిడీ రైస్ విషయంలో ఇబ్బంది వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ యం. జి. రామచంద్రన్‌గారు ఈ బియ్యం సప్లయిచేస్తారా లేదా అని హంగర్ స్ట్రయిక్‌చేసి వారి కోటాను సంపాదించుకున్నారు. కేంద్ర ప్రభుత్వం మనకు రావలసిన ప్రోజెక్టులకు అడ్డు పడుతున్నది కనుక వాటికి అవసరమైతే మీరు హంగర్ స్ట్రయికు చేసి అయినా సంపాదించాలని, మీతో మేము అందరంకూడా ఉంటామని. ఈ రాష్ట్ర ప్రగతికోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో బ్రిటిష్‌వారి కాలంలో చిన్నచెరువులు, కుంటలు క్రింద 35 లక్షల ఎకరాల సాగుఉండేది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గత 40 సంవత్సరాలలో మనం ఇరిగేషనులోకి తీసుకొని వచ్చిన ల్యాండు 10 లక్షల ఎకరాలు మాత్రమే. పెద్ద స్కీమ్సు తీసుకోవాలి, మేజర్ ప్రాజెక్ట్సు తీసుకోవాలని రష్యాను ఇమిటెట్ చేసాము. ఈనాడు రష్యాలో ఫుడ్ ప్రోబ్లెం సాల్వు కాలేదు. అక్కడ ప్రతీదానికి క్యూలు ఉన్నాయని మనం తెలుసుకోవాలి. మేజర్ ప్రోజెక్ట్సు అనేవి మనకు రిజల్ట్సు సరైన టైములో ఇవ్వవు కనుక చిన్న చిన్న చెరువులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఇకముందు ఆ రకంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను, ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ చెరువులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇరిగేషన్‌కు మనం కేటాయిస్తున్న డబ్బు చూస్తే అన్నింటికన్నా చెరువులకు, కుంటలకు

ఎక్కువ కేటాయిస్తున్నారని మనవిచేస్తున్నాను. ఈరోజున మన రాష్ట్రంలో కుంటలు. చెరువులు చిన్నచిన్నవి ఎక్కువగా కనస్ట్రక్షను చేస్తే ఇంకా 11 లక్షల ఎకరాలు సాగులోకి తేవడానికి వీలుంది. 7వ పంచవర్ష ప్రణాళికలో మనం పెట్టుకున్న టార్గెట్ లక్ష 51 వేల ఎకరాలు అని మనవిచేస్తున్నాను. గత సంవత్సరంకన్నా ఈసంవత్సరం చిన్ననీటి పనులకు డబ్బు తగ్గించారని మనవి చేస్తున్నాను. చిన్ననీటి పనుల మంత్రి "500 కోట్ల రూపాయలు కావాలని ముఖ్యమంత్రిగారికి లెటరు వ్రాసాను. ముఖ్యమంత్రిగారికి చెప్పాను" అని చెబుతున్నారు.

ఈ బడ్జెట్‌లో చూసినట్లయితే వారు చెప్పినట్లుగా 500 కోట్ల రూపాయలు కాదు మ॥ 12–00
కదా ఏ మూలకు సరిపోనటువంటి డబ్బు కేటాయించారు. ఈ ప్రభుత్వం చిన్న చిన్న పనుల మీద ఖర్చు పెట్టినట్లయితే పోజిటివ్ రిజల్ట్సు వస్తాయి. పెద్ద పెద్ద ప్రాజెక్టుల నిర్మాణము చేపట్టి 20 సంవత్సరాలు, 30 సంవత్సరాలు వెయిట్ చేసే బదులు రెండు మూడు సంవత్సరాలలో రిజల్ట్సు వస్తాయి కాబట్టి చిన్న పనుల మీద ఎక్కువ ఖర్చు పెట్టాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. మైనరు ఇరిగేషను విషయంలో ఎక్కడెక్కడ ప్రాజెక్టులు అవసరం ఉందో దాని గురించి పరిశీలించేందుకు సపరేట్ ఇన్వెస్టిగేషను డిపార్టుమెంటు ఉంది. ముందు ఒక ప్రాజెక్టు గురించి సర్వే చేసిన తరువాత ఏ రెండు మూడు సంవత్సరాలలో దానిని టేక్ ఆఫ్ చేయాలంటే ఫీజబులిటీ లేదు, కాస్టు ఎక్కువ అయినదని అంటూ ఆ ప్రపోజలును కన్‌స్ట్రక్షను వారు చెత్తబుట్టలో పడవేస్తున్నారు. అట్లా గాకుండా ఇన్వెస్టిగేషను, కన్‌స్ట్రక్షను కలిపి వేసి ఏ ప్రాజెక్టు కడితే బెనిఫిటో, ఏది కాస్టు తక్కువో అని ఆలోచించకుండా కరువు ప్రాంతాలలో చిన్న చిన్న చెరువులను తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. చిన్న చిన్న చెరువుల గురించి యూరోపియన్ ఎకనమిక్ కమిటీ డబ్బులు యిస్తున్నారు. వారు యిచ్చినటువంటి డబ్బు మన ప్రభుత్వము వారు ప్రపోర్సనేట్‌గా ఖర్చు పెట్టకపోవడం వలన వారు యిచ్చినటువంటి డబ్బు మురిగి పోతున్నది. మీరు మేము యిచ్చినటువంటి డబ్బు సకాలంలో ఖర్చు పెట్టక పోయినట్లయితే ఆ సొమ్మును తమిళనాడుకు ట్రాన్సుఫరు చేస్తామని కూడా యూరోపియన్ ఎకనమిక్ కమిటీ వారు లెటరు వ్రాసారు. కాబట్టి వారు యిచ్చిన డబ్బును యుటిలైజు చేసుకోవడానికి సత్వరంగా డబ్బు కేటాయించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చెక్‌డామ్సు పెద్దవి ఏదోరకంగా నిర్మాణము చేస్తే గ్రౌండు వాటరు లెవెలు పెరుగుతుంది. సప్లిమెంటరీ స్కీమ్సు వలన నీరు వేస్టు అవుతున్నది. కేంద్ర ప్రభుత్వము 50 పర్సెంటు భరిస్తుంది ఖర్చులో మిగతా 50 పర్సెంటు రాష్ట్ర ప్రభుత్వము భరించాలి. కాబట్టి వాటి విషయంలో ఎక్కువగా సెంట్రల్ గవర్నమెంటు డబ్బు టేప్ చేయడానికి ఆలోచన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. స్కీమ్సు టేక్ ఆఫ్ చేసినప్పుడు ఎగ్జిక్యూషను విషయంలో చాలా ప్రాబ్లెమ్సు వస్తున్నాయి. కంట్రాక్టర్సుకు పనులు యిస్తున్నారు. అందులో చాలా గోల్‌మాల్ జరుగుతున్నది. కంట్రాక్టర్సుకు సరిగా పేమెంట్ చేయడం లేదు. అందువలన ఎక్కువ కష్టము జరుగు

తున్నది. బడ్జెట్‌లో ఎమౌంట్ వాస్తవంగా ఖర్చు పెట్టడం లేదు. డబ్బు రిలీజ్ చేయించు కోవడానికి ఇంజనీర్లు.కంట్రాక్టర్లు సెక్రటేరియట్‌కువచ్చి కొంతడబ్బు ముట్టజెప్పి డబ్బు రిలీజ్ చేసే పరిస్థితిని అరికట్టాలని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. మీ ప్రభుత్వానికి కంట్రాక్టర్ల మీద నమ్మకం లేకపోతే ఉన్నటువంటి సిస్టము ఎత్తివేయండి. డబ్బు యివ్వకుండా వారు ఏదో చేస్తున్నారని చెప్పి వారిని యిబ్బంది పెట్టడం అనే పద్ధతి మంచిది కాదని. సరియైనది కాదని మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

కాలువల మెయిన్‌టెనెన్సుకు గ్రాంట్స్ లేవు ఫూడికలు ఉన్నాయి. వాటి వలన కాలువల చివరి భూములకు నీరు అందక ఆ చివర ఉన్నటువంటి రైతులు యిబ్బంది పడు తున్నారు. కాలువల మెయిన్‌టెనెన్సుకు డబ్బు కేటాయించాలని మీ ద్వారా మనవిచేస్తు న్నాను. నీటి విషయం డిస్కస్ చేశారు. గోదవరి నీరు గురించి, కృష్ణ నీరు గురించి డిస్కస్ చేసినాము. నీటిని ఏ ప్రాంతానికి ఎంత అందించాలనే విషయంలో అన్ని రాజకీయ పక్షాలతో కూర్చుని చర్చించి దీనిమీద రాజకీయ నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది లేకపోతే రాష్ట్ర సమైక్యత దెబ్బతింటుంది. మాకు ఎక్కువ కేటాయించ లేదనే ఆర్గ్యుమెంట్లు రాకుండా ప్రతిపక్ష రాజకీయ నాయకులందరిని కూర్చోబెట్టి రాజకీయ నిర్ణయము చేసి దానిని వెంటనే ఇంప్లిమెంటు అయ్యేటట్లు చూడాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. నాగార్జునసాగరు ప్రాజెక్టు కన్‌స్ట్రక్షను ప్రారంభించి 40 సంవత్సరాలైంది. కన్‌స్ట్రక్షను పూర్తిఅయి 30సంవత్సరాలైంది. 20సంవత్సరాలైనా నల్లగొండ, ఖమ్మం, జిల్లాల ఏరియాలలో 14 లక్షల ఎకరాల భూమి సాగు అవుతుందని ప్లాను వేస్తే 7 లక్షల ఎకరాలు మాత్రమే సాగులోనికి వచ్చినది మిగతా నాలుగు లక్షల ఎకరాలు సాగులోనికి రాకపోవడం వలన ఎంత నష్టమైందో కాల్‌క్యులేట్ చేస్తే మీకే అర్థ మవుతుంది. కాబట్టి మిగతా నాలుగు లక్షల ఎకరాలు సాగులోనికి తీసుకొని రావడానికి కాలువల ఏర్పాటు విషయంలో వీటికి సరిపోయే డబ్బు కేటాయించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. కృష్ణానది మీద నాగార్జునసాగరు, శ్రీశైలం ప్రాజెక్టులు కట్టానారు. గోదావరి నది మీద ప్రాజెక్టులు ఏమీ లేవు. దీని కారణంగా వరదలు తరచు వస్తున్నవి. ఈతెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మూడుసార్లు వరదలు వచ్చినవి. ఈ వరదలు కంట్రోలు చేయాలంటే పోలవరం ప్రాజెక్టు ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి. దీని వలన ప్రత్యేకంగా రాయలసీమ ప్రాంతానికి నీళ్లు మళ్లించడానికి వీలు అవుతుంది. రెండవ విషయం తరచు వరదలు రాకుండా ఆదుకోవడానికి వీలుఅవుతుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మధ్యలో యింకో ప్రాజెక్టు యల్లంపల్లి దగ్గర చిన్న బారేజ్ కట్టి యన్‌టిపిసికి నాలుగు టి. యం సి.లవాటరు యివ్వవలసి ఉండె. నీటి విషయం గురించి యన్.టి పి సి కన్‌స్ట్రక్షన్ విషయంలో షేర్ చేస్తామని చెప్పింది. వారు నిధులు యిస్తారుకాబట్టి ఆ నిధులను వాడు కోవలసిందిగా కోరుతున్నాను. ఇచ్చంపల్లి విషయంలో నల్లగొండ, ఖమ్మం 3జిలా ఏరియాలలో 15 వేల ఎకరాలభూమి సాగులోనికి వస్తుందని తెలుసు కాని

దీనికి టెక్నికల్ ఎన్విరాన్‌మెంట్ ఉందని బాబాఆమ్టే చెబుతూ వస్తుఆన్నారు, ఈ ప్రభుత్వము బాబా ఆమ్టేతో మాట్లాడి అడవికి బదులు రెండింతలు స్థలాన్ని యిస్తామని ఒప్పించి ఆ ప్రాజెక్టు టేక్ అప్ చేసినట్లయితే వెనుకబడ్డ ప్రాంతాలకు దీని వలన ఎలక్ట్రిసిటీ వస్తుంది. మూడు రాష్ట్రాలకు సంబంధించి సెంట్రల్ బోర్డు ఏర్పాటు చేస్తామని మంత్రిగారు చెప్పారు.

మూడు రాష్ట్రాలను కలిపి ఒక సెంట్రల్ బోర్డునొకదానిని ఏర్పాటు చేయాలి. అప్పుడే ఈ ప్రాజెక్టు కార్యక్రమాలను ముందుకు తీసికొని పోవడానికి వీలవుతుంది. అదే పెద్దంగా శ్రీశైలం ప్రాజెక్టు విషయం చూస్తే, ఈ ప్రాజెక్టును కట్టి సంవత్సరాలు గడచి పోయినా, అ ప్రాజెక్టులో మునిగిపోయిన గ్రామాలలోని పూర్ పీపుల్‌కు కాంపెన్‌సేషన్ ఇప్పటికీ యివ్వలేదు. కాంపెన్‌సేషన్ యిచ్చే పద్ధతిలో ప్రభుత్వముదగ్గర కొన్ని నారమ్స్ పద్ధతులు లేవు. బలం వున్నవారికి డబ్బులు ముట్టుతున్నాయి. మహబూబ్‌నగర్ కర్నూలు జిల్లాల వారికి ఇది బాగా తెలుసు. కేవలం పచ్చ చొక్కా వేసుకున్నంత మాత్రాని వాళ్లకు డబ్బులు ఇస్తే మిగతావారు ఏమికావాలి ? 1984-85, 1985-86, లో యిచ్చిన ఎవార్డ్స్‌కు ఈ రోజు వరకు కూడా డబ్బులు యివ్వలేదు. 1987 లో యిచ్చిన అర్డర్సుకు డబ్బులు చెల్లించడం జరిగింది. ఈ రకంగా విచక్షణారహితంగా కాంపెన్‌సేషన్ ఇవ్వడం జరుగుచున్నది. వెంటనే సీనియారిటి లేదా గైడ్‌లైన్స్ పెట్టి ఈ అవకతవకలను సరిచేయవలసిన అవసరం ఎంతయినా వుంది శ్రీశైలం ప్రాజెక్టులో భూములు మునిగిపోయిన వారికి వెంటనే భూములు కేటాయించాలి. మ॥ 12-10

శ్రీశైలం ఎడమ కాలువ విషయం చూస్తే, అక్కడ నుండి ఇర్రిగేషన్‌కు వాటర్ ఇవ్వడం టన్నెల్ ద్వారానా లేక లిఫ్టు ద్వారానా అనేది ఇంత వరకు ప్రభుత్వం నిర్ణయించలేదు. ఈ విషయంపై ముఖ్యమంత్రిగారు వెంటనే సభకు తెలియజేసి, పనులు టేకప్ చేయాలని కోరుతున్నాను. కృష్ణా వాటర్ మీద కర్నాటక ముఖ్యమంత్రి అడ్డు పెడుతున్నారని పత్రికలలో చూస్తూన్నాము. ఇపుడు పత్రికలలో చూస్తున్నాము. ఇపుడు ప్రతిపక్షాల వాళ్లందరు కలిసి ఫ్రంటు ఏర్పడింది కాబట్టి, ప్రజలలోవున్న అనుమానాలను తొలగించడానికి మన ముఖ్యమంత్రిగారు కర్నాటక ముఖ్యమంత్రిగారితో కలిసి మాట్లాడి ఒక నిర్ణయాన్ని వెంటనే ప్రకటించి ప్రజల భయాందోళనలను దూరం చేయాలి.

కృష్ణానది మీదున్న జూరాల ప్రాజెక్టుకు గత సంవత్సరంలో 20 కోట్లు బడ్జెటులో పెట్టి, ముఖ్యమంత్రిగారు వెళ్లినప్పుడు ఇంకా రు. 20కోట్లు అదనంగా ఇస్తున్నామన్నారు. మంత్రి గారు వెళ్లినప్పుడు యింకో రు. 20కోట్లు ఇస్తామని అన్నారు. కాని అసెంబ్లీలో అదేమీ లేదు. అంతా రు. 20 కోట్లేనని అన్నారు. చివరకు రు. 11 కోట్లు మాత్రమే శాంక్షన్ చేయడం ఖర్చు చేయడం జరిగింది. జూరాల ప్రాజెక్టుకు సంబంధించి ఎలాట్‌మెంట్ 17.84 టి. యం. సి. కెపాసిటీ అయితే, 10.5 టి. యం.సి. నీరు మాత్రమే

వుంది. అలాంటప్పుడు ఇక్కడున్న ప్రాంతాలవారికి అన్యాయం జరగదా ? ప్రభుత్వము ఎందుకు ఈ రకమైన నిర్ణయం తీసుకొంది? జూరాల మీద మా ప్రాంతం రైతులకు 17 టి. యం. సి. నీరు వెంటనే ప్రొవయిడ్ చేస్తారా లేదా తెలపాలి. డ్యాం కన్‌స్ట్రక్షన్ పెంచి మావాటర్ మాకు ఎలాట్ చేయాలని కోరుతున్నాను.

జూరాల ప్రాజెక్టుమీద 300 మెగావాట్స్ ఎలక్ట్రిసిటి వస్తుంది. అంతటి జనరేషన్ కెపాసిటీ వుందని అన్నారు. కర్నాటక ప్రభుత్వము ఖర్చును భరిస్తుందని అన్నారు. దాని విషయంలో ఇంతవరకు ఏమి చర్యలు లేవు. కర్ణాటక నుండి రావలసిన డబ్బును కూడా తీసుకొనవలెనని కోరుకున్నాను

భీమా ప్రాజెక్టు అప్పర్ కృష్ణామీద వుంది. దీన్ని నిజాం కాలంలో సర్వే చేశారు. 7.00 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని అంచనావేస్తే దాన్ని తుంటలు తుంటలుగా చేసి లేటెస్టు సర్వే చేసి తగ్గించారు. ఆ తగ్గించిన సర్వే రిపోర్టు ఈ ప్రభుత్వము దగ్గర మూల పడింది. దాన్ని శాంక్షన్‌చేసి, డబ్బు కేటాయిస్తామనే మాట ఈ ప్రభుత్వము ద్వారా ఒకటి కూడా రాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వము వెనుకబడిన ప్రాంతాలలోని ప్రజలు రెచ్చిపోకముందే భీమా ప్రాజెక్టు టేకప్ చేయాలని కోరుతున్నాను.

జూరాల రిజర్వాయర్ – అప్పర్ స్ట్రీమ్ నిట్టంపాడు లిఫ్టు ఇర్రిగేషన్ స్కీము ఏర్పాటు చేయడం జరిగింది. 2 లక్షల ఎకరాలకు సాగు నీరు వస్తుంది. వచ్చే బడ్జెలోనైనా డబ్బు కేటాయిస్తానని మంత్రి గారు ప్రత్యేకంగా హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఆర్. డి. ఎస్. స్కీము ద్వారా ఆలంపూర్ తాలుకాలో 80 వేల ఎకరాలకు సాగు నీరు రావలసి వుండగా, 50 వేల ఎకరాలకు మాత్రమే నీరు వస్తున్నది. మిగతా 30 వేల ఎకరాలకు త్వరలో నీరు యివ్వాలని కోరుతున్నాను. కెనాల్ మెయింటెనెన్స్ క్రింద 50 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నాను. ఆరు లిఫ్టు ఇర్రిగేషన్ స్కీములు మంజూరు చేశారు. ఇంతవరకు డబ్బు యివ్వలేదు. మంత్రిగారు దీనికి త్వరలో డబ్బులు కేటా యించాలని కోరుతున్నాను.

సింగూరు ప్రాజెక్టు 1988 లో పూర్తి చేస్తామని అన్నారు. డబ్బు మాత్రం సరిపో యేటంత యివ్వలేదు. అలాంటప్పుడు ఏరకంగా పూర్తి చేస్తారు ? ఏ రకంగా హైదరాబాదు సిటి ప్రాబ్లం సాల్వు అవుతుంది ? సిటీ త్రాగునీటి ప్రాబ్లం సాల్వు కావాలంటే వెంటనే ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలి.

టెండర్ల విషయంలో బెదిరించే పద్ధతులు చాలా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎక్కడ చూచినా బెదరింపు బలం వున్నవారు టెండర్లను తీసుకొని పోవడం కంట్రాక్టర్ల దగ్గర కూడా టెండర్లను లాక్కొనిపోవడం జరుగుతున్నది. బలవంతునిదే రాజ్యం

అన్నట్లుగా కనిపిస్తున్నది. ఈ టెండరుసిస్టమును కంప్యూటరైజేషన్ చేసి ఒక సెంట్రలైజ్డ్ స్టాటిస్టికల్ సిస్టాన్ని డూప్లికేషన్ లేకుండా ఏర్పాటుచేసి, వెంటనే ఈఅవకతవకలను నిర్మూలించాలని కోరుతున్నాను.

ఇక్కడున్న చిన్న కాలువలలో, పెద్దకాలువలలో, చెరువులలో ఎక్కడెక్కడ ఎంతెంత నీరు వుంటున్నది తెలుసుకొనుటకు కంప్యూటరైజేషన్ చేయాలి. చెరువుల మీద కుంటలమీద గండ్లు పడినచో సంవత్సరాల తరబడి వాటిని పూర్తిచేయక పెండింగులో వుంటున్నాయి. ఒక సెంట్రలైజ్డ్ స్టాటిస్టికల్ సిస్టాన్ని, డూప్లికేషన్ లేకుండా చేయాలని కోరుతున్నాను.

మా రంగారెడ్డి జిల్లాలో రెడ్ హాండెడ్‌గా - పనులు చేయకుండానే పనులు చేసినట్లుగా డబ్బులు వసూలు చేసిన ఇంజనీర్ల విషయం గురించిగత శాసన సభలో ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. చూస్తామని చెప్పారు. అక్కడ బ్రహ్మాండంగా ఇలాంటి పనులు సాగిపోతున్నాయి. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, ఎ. పి. ఐ. డి. సి. డి. కియివ్వడం జరిగింది. వీళ్లకు టార్గెట్స్ ఫిక్స్ చేశారా? చిత్తూరు, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలలో ఎ. పి. ఐ. డి. సి. కి నిధులు ఎక్కువగా కేటాయించారు. ప్రాజెక్టులు లేవు. అండర్‌గ్రవుండ్ వాటరును ఎక్కువగా టాప్‌చేసి, మైనరు ఇరిగేషను డెవలెప్ చేయాలి.

**Power indicates growth of the country.**

ఏ దేశంలోనైనా పవర్‌ను బట్టి అభివృద్ధిని క్యాలిక్యులేట్ చేస్తుంటారు. మనం వెనక్కు వెళ్లి చేస్తున్నాము. పవర్ జనరేషన్ విషయంలో ఏ రకమైన చర్యలు తీసుకోలేదని చెప్పడానికి చింతిస్తున్నాము.

విద్యుచ్ఛక్తి విషయంలో సి. యం గారే ఒప్పుకున్నారు. జూలై నెలలో ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు విఫలం అయ్యామని. 1983 నుండి జరిగిన ప్రతి అసెంబ్లీ సమావేశంలో, మీరు తప్పు చేస్తున్నారు, తప్పు చేస్తున్నారు అని చెబుతున్నా వినకుండా పూర్తిగా పరిస్థితి పైకి వచ్చిన తరువాత అప్పుడు ఒప్పుకున్నారు. ఇప్పటికయినా ఆ రకంగా చేయకుండా హైడ్రోథర్మల్ జనరేషన్ ప్రపోర్షనేటుగా కేటాయించాలని కోరుతున్నాను. సోలార్ ఎనర్జీ, టైడల్‌వేవ్ ఎనర్జీ - ట్యాప్ చేసి స్టోర్ చేయాలని కోరుతున్నాను. నాచురల్ రిసోర్సెస్‌ని కూడా టాప్‌చేస్తే ఎనర్జీ ప్రాబ్లం సాల్వు అవుతుందని తెలియజేస్తున్నాను.

ఏడు సంవత్సరాల నుండి వ్యవసాయదారులకు విద్యుచ్ఛక్తి కనెక్షన్స్ యివ్వడం లేదు. చాలా అప్లికేషన్స్ పెండింగులో వున్నాయి. విద్యుచ్ఛక్తి లేదు. చాలామంది దొంగతనంగా విద్యుచ్ఛక్తి కనెక్షన్స్ తీసుకొని ఇండ్లకు, బావులకు వుపయోగిస్తున్నారు. ఎవరిని అడిగినా విద్యుచ్ఛక్తి కనెక్షన్స్‌ను తీసివేయాలని కోరుతున్నాను.

ప్రయివేటు వ్యక్తులకు పవర్ జనరేటర్స్‌ను పెట్టుకొంటామంటే పర్మిషన్ తీసుకోవలెనని అంటున్నారు. వాళ్ల డబ్బులు పెట్టుకొన్నప్పుడు ఇదేమిటండి ?

పవరుజనరేషనులో ఇండస్ట్రీవారు మేము ప్రయివేటుగా పవరు జనరేటర్ పెట్టుకుంటాము అని అంటే దానికికూడా పర్మిషన్ తీసుకోమంటారు. దానికికూడా
మ॥ 12_20 పర్మిషన్‌కి అప్లయిచేయాలి అంటారు. మా డబ్బుతో మేము పెట్టుకుంటాము అన్న దాని కొరకు వారు అప్లికేషను పెట్టుకున్న తరువాతకూడా నెలల తరబడి ఎలక్ట్రిసిటీబోర్డు వారు శాన్‌క్షన్‌చేయడం లేదు. కాబట్టి అటువంటివారికి ఒకవారము పదిరోజులలో వెంటనే శాన్‌క్షన్‌ఇవ్వాలి. అదే రకంగా హర్యానాలో గతనెలలో ప్రయివేటు జనరేటింగు సిస్టమ్ డెవలప్ చేశారు. వంద మెగావాట్లకు సంబంధించినటువంటి ఒక కార్పొరేషన్. వారు ఓపెన్ చేసుకుని ప్రయివేటుగా స్టార్టు చేసుకున్నారు. ఒక ఏర్పాటు చేసుకున్నారు. ఆ రకంగా మనదగ్గరకూడా ప్రయివేటు పార్టీలు జనరేటుచేసి ఇండస్ట్రీస్‌కి సప్లయిచేసే సిస్టమ్ ఇక్కడకూడా తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

అదే రకంగా మనదగ్గర నేచురల్ గాస్ అక్కడ ప్రయివేటు కంపెనీలకు ఇచ్చినట్లయితే, వాళ్లే లోన్సు తెచ్చుకుని ఈ గాస్‌ద్వారా పవరు జనరేషన్ తేవడానికి వీలు ఉంది కాబట్టి ఆ రకంగా మన ప్రభుత్వం వెంటనే వర్క్‌వుట్ చేయాలని వారికి పర్మిషన్ ఇవ్వాలని చెప్పి కోరుతున్నాను. అదే రకంగా చిన్న చిన్న ఆటో ఎలక్ట్రికల్ ప్రోజెక్ట్సుకి చాల అవకాశం ఉంది. కాని కేంద్రప్రభుత్వం పర్మిషన్ ఇవ్వడంలేదు అంటున్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి వెంటనే శాన్‌క్షన్ తెప్పించాలి. ఒక ఆఫీసరుని ప్రత్యేకంగా దీనికి డిప్యూటు చేసి పంపాలి. ఎక్కడెక్కడైతే ఈ హైడ్రో ఎలక్ట్రికల్సు చిన్న చిన్న పవరు స్టేషన్సుకి వీలుఉందో అక్కడ వెంటనే శాన్‌క్షన్ చేయాలి. అదే రకముగా మణుగూరు పవర్‌ప్లాంటు వెంటనే టేకప్ చేయాలి పవర్‌లో ఉండే డిస్ట్రిబ్యూషన్ లాసెస్‌ని మినిమైజ్‌చేయాలి. ఇప్పుడు మనకు ఉన్నటువంటి డిస్ట్రిబ్యూషన్ లాసెస్ మిగతా రాష్ట్రాలతో పోల్చిచూస్తే ఎక్కువ ఉందని చెబుతున్నారు. కాబట్టి మనదగ్గర వాటిని తగ్గించినట్లయితే బాగుంటుంది. ఆ రకముగా తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. అదే విధంగా ఎ. పి. ఎస్. ఇ. బి. లో ఉద్యోగస్థులలో జనరేషన్‌సైడు ఉన్నవారు జీవితాంతము జనరేషనులోనే ఉంటారు. అదే రకంగా ఆఫీసులో ఉన్నవారు మొత్తం ఆఫీసులోనే ఉంటారు. ఫీల్డులోఉన్నవారు మొత్తం ఫీల్డు లోనే ఉంటారు. వీరిలో ఒక అవగాహన లేకుండా ఒకరిమధ్య ఒకరికి స్పర్ధలు ఉన్నాయి కాబట్టి వారికి ప్రమోషన్‌లు ఇచ్చేప్పుడు ఒక్కొక్క యింజనీరు అన్ని ఫీల్డ్సులో పని చేసేటట్లు ఉద్యోగస్తులలో ప్రోబ్లెమ్సు లేకుండా ఒక అవగాహనకి వచ్చి అందరికి అనుకూలంగా ఉండేటట్లు చూడాలని అదేరకంగా సబ్ కాంట్రాక్టుపద్ధతి ఎత్తివేయాలని మనవిచేస్తున్నాను. పెద్ద పెద్ద కంట్రాక్టర్లు కాంట్రాక్టు తీసుకుని మేము పని చేయలేక పోతున్నాము అని చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఇస్తున్నారు. అంటే వారి పెర్సెంటేజి వారు తీసుకుని వారి లాభాన్ని వారు పొంది మళ్లీ చిన్న కాంట్రాక్టర్సుకి ఇస్తున్నారు. ఆరకంగా కాకుండా డైరెక్టు కాంట్రాక్టు ఇచ్చే పద్ధతిని ప్రభుత్వం తీసుకోవాలని దాని

వలన మధ్య దళారీలను మనం తీసివేసిన వారము అవుతామని చెబుతూ ఈ అవకాశం ఇచ్చినటువంటి డిప్యూటీ స్పీకరుగారికి ధన్యవాదాలు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, ఈ ఇర్రిగేషన్. పవర్ విషయానికి వచ్చినప్పుడు మనిషికి వెన్నెముక ఎంత ముఖ్యమో రాష్ట్రానికి ప్రభుత్వానికికూడా ఈ ఇరిగేషన్ అండ్ పవర్, రాష్ట్రం ఆర్థికంగా బాగుపడాలి ప్రజలు బాగుపడాలి అంటే అంత ముఖ్యమైనటువంటి విషయం అని ప్రభుత్వం గుర్తించాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. మీకు తెలుసు ఈ ఇర్రిగేషన్‌కి సంబంధించి వచ్చినప్పుడు మనం 35 సంవత్సరాల పరిపాలనలో ఎన్నికలద్వారా వచ్చిన తరువాత ఒక 30 సంవత్సరాలు పైబడి కాంగ్రెస్ వారు అధికారంలో ఉన్నారు. ఆ తరువాత ఐదు సంవత్సరాలు తెలుగుదేశంవారుకూడా పూర్తిచేసినారు, కాని దురదృష్టము ఏమిటంటే ఈ ఆంధ్ర రాష్ట్రములో నేటివరకుకూడా మనం ప్రారంభించినటువంటి ఏ ఒక్క ప్రోజెక్టు పూర్తిచేసుకుని అనుకున్న మేరకు అనుకున్న ఏరియాకి నీరు అందించలేకపోవడం చాల విచారకరమైనటువంటి విషయం అని మనవి చేస్తున్నాను. దీనికి కారణం ఏమిటి అని ఒకసారి ఆలోచించినట్లయితే మనకు గాని లేకపోతే గతములో పాలించినటువంటి పాలకులకుగాని ఎవరికైనాగాని ఈ ప్రయారిటీస్ ఫిక్సు చేయడంలో. ప్రాధాన్యతలు ఇవ్వడంలో ఈ పవరుకి ఇర్రిగేషనుకి ఏ ప్రాధాన్యత అయితే ఇవ్వాలో ఏ ప్రయారిటీ ఇవ్వాలో అది ఇవ్వకుండా దానిని ప్రక్కనపెట్టి ఇతరత్రా మరి ఈ రాష్ట్రానికి ఉపయోగ పడనటువంటి విషయాలు, నాన్ డెవలప్‌మెంటల్ ఏక్టివిటీస్ పైన హెచ్చుమోతాదులో డబ్బు ఖర్చుపెట్టి ఈ కార్యక్రమాలకు డబ్బు కేటాయించకపోవడం వల్లనే ఈ కార్యక్రమం దిన దినానికి వెనుకబడుతూ ఉందని చెప్పడంలో అతిశయోక్తి ఏమీ లేదు. ఏది ఏమైనప్పటికి ఈరోజు మన ఆంధ్ర రాష్ట్రాన్ని భారతదేశంలో ఇర్రిగేషన్ మాప్‌లో చూసినట్లయితే మనం ఎక్కడ నిలిచాము మన స్థానం ఎక్కడ ఉంది అని ఒకసారి కనుక చూసినట్లయితే ఈ ఆంధ్ర రాష్ట్రంలో గోదావరి కృష్ణాలాంటి పెద్ద పెద్ద జీవ నదులు ప్రవహిస్తున్నాయి. నీటికి కరువు లేదు. మనకు ఏ నీరు అయితే సెంట్రల్ వాటర్ కమీషన్‌వారు ఎలాట్ చేసినారో ఆనీటినికూడా పూర్తిగా ఉపయోగించుకోలేకపోయినాము అంటే వాస్తవంగా మనంఎంత ప్రాధాన్యత దీనికి ఇస్తున్నాము. ఎందుకు మనకు వనరులు ఉన్నప్పటికికూడా అభివృద్ధి చేసుకోలేక పోయినాము, వనరులను ఉపయోగించుకోలేకపోయినాము? మరి ఈనీటి పారుదల అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించి వ్యవసాయాన్ని బాగుచేసుకుని ఆర్థిక స్తోమతును పెంచుకోలేకపోయినాము. అది ఇప్పుడుకూడ చేయలేకపోయినాము అంటే అది దురదృష్టమా లేకపోతే నిర్లక్ష్యం చేస్తున్నామా అనే అనుమానం నాకు కలుగుతూఉందని మనవి చేస్తున్నాను. మీకు తెలుసు అధ్యక్షా. నాగార్జునసాగరు ప్రాజెక్టుఅయితేనేమి శ్రీశైలముప్రాజెక్టు అయితేనేమి, శ్రీరామసాగరు ప్రాజెక్టుఅయితేనేమి ఇవి అన్నీకూడా ఎప్పుడో మనం మొదలు పెట్టినాము. ఇవి అన్నీకూడా పెద్ద పెద్ద ప్రాజెక్టులు. వీటిని

ఈరోజువరకుకూడా పూర్తిచేసుకోలేకపోయినాము. మరి దీనికి కావలసినటువంటి డబ్బులు కూడా మనం సమకూర్చుకోలేకపోయినాము అని చెబితే అది తప్పుకాదని మనవి చేస్తున్నాను. ఈరోజు భారతదేశంలో కేంద్రప్రభుత్వం వారు అటు భాక్రానంగాల్ ప్రాజెక్టు అయితేనేమి ఇటు దామోదరవేలీ అయితేనేమి ఇంకా ఇతరత్ర ఎన్నో ప్రాజెక్టులు వారు చేపట్టి అక్కడ నార్థరన్ ఇండియాలో ఈ ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఎంతో పెంచి దానిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేసినారు. కాని దక్షిణానికి వస్తే కేంద్రప్రభుత్వము గాని ఈ రాష్ట్రాలుగాని ఈ ప్రోజెక్టులను చేపట్టక ఇక్కడ ఉండేటటువంటి వనరులను సక్రమంగా ఉపయోగించేటటువంటి మార్గాలను అవలంబించక ఈ ప్రాంతాన్ని వెనుకకు నెట్టేటటువంటి ప్రయత్నాలు సెంట్రల్ గవర్నమెంటువారు చేస్తున్నారనే అనుమానం కూడా అప్పుడప్పుడు కలుగుతూ ఉందని మనవి చేస్తున్నాను, ఆ అనుమానం పోవాలి అంటే కేంద్రప్రభుత్వం వారు ఏడబ్బు అయితే ఈ ప్రాంతంనుంచి వసూలు చేస్తున్నారో, ఇన్‌కంటాక్సుద్వారా, ఇతరత్రా రకరకాలుగా వసూలు చేస్తున్నారో ఆ డబ్బులో రావలసినటువంటి. సక్రమమైనటువంటి వాటా మనంకూడా తీసుకోవాలి. ఇప్పుడైనాగాని ఇంకా ఏమీ మించిపోలేదు. మనం, ఇక్కడ ఉండే రాజకీయ పార్టీలు అన్నీ కలిసి కాంగ్రెస్‌పార్టీ వారితో సహా అందరు కలిసి ఆందోళన లేవదీసి మరి కేంద్రప్రభుత్వంయొక్క దృష్టిని ఇటు మళ్లిస్తే తప్ప మనకు న్యాయం చేకూరే అవకాశంలేదని తమరిద్వారా మనవిచేస్తున్నాను. దీనికోసం ఎల్లప్పుడు మేము మాపార్టీ, అందరముకూడా సిద్ధముగా ఉన్నాము. ఏలాంటి కార్యక్రమం చేపట్టినా సరే సెంట్రల్ గవర్నమెంటు దృష్టిని ఇటు మళ్లించి మన వాటాను సంపాదించుకోడానికి. మనకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని దూరముచేయడానికి ఏ కార్యక్రమం చేపట్టినప్పటికి కూడా మేము అంతా ఎప్పటికి సంసిద్ధముగా ఉన్నాము అని మనవి చేస్తున్నాను.

ఇకపోతే ఇంతవరకు చాలమంది ఈ సంబంధంలో మాట్లాడినవారు చాల విషయాల మాట్లాడినారు. అందులో చాలవిషయాలు మళ్లీ మళ్లీ చెప్పడంలో రుచించదు కాబట్టి నేను ఆవిషయాలు వదిలిపెట్టి కేవలము కొన్ని మాటలు మాత్రము మనకు సంబంధించినటువంటివి ఈ ఆంధ్రరాష్ట్రానికి సంబంధించినటువంటివి సత్వరము చేయవలసిన కార్యక్రమాలుమాత్రము మీద్వారా ఈ ప్రభుత్వము దృష్టికి తీసుకురావలచుకున్నాను. ముఖ్యంగా ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఈ ఇరిగేషన్ మేజర్‌లో చూసినట్లయితే మహబూబ్ నగర్‌జిల్లాకి తీరని అన్యాయం జరిగింది అనే విషయం అందరికి తెలిసినటువంటి విషయం దీనిని నేను ప్రత్యేకంగా చెప్పవలసినటువంటి అవసరంలేదు. రీ ఆర్గనైషనుకి ముందు అంటే 1956 కి ముందు ఈ మహబూబ్‌నగర్ జిల్లాని ఒకసారి మాప్‌ని మనం చూసినట్లయితే ఆ రోజులలో అటు కర్నాటక ప్రాంతంలో నిర్మించబడినటువంటి తుంగభద్ర ప్రాజెక్టుయొక్క నీరు మహబూబ్‌నగర్‌జిల్లాలో ఉండేటటువంటి గద్వాల అలంపూరు రెండు తాలూకాలకు సమృద్ధిగా అందించే పథకము ఒకటి ఉంది. కాని దురదృష్టవశాత్తు

ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఏర్పడిన తరువాత హైదరాబాదు విడిపోయి అటు రా యచూరు జిల్లా కర్ణాటకలోజేరిపోవడంవల్ల ఆ తుంగభద్ర ప్రోజెక్టుయొక్క నీరు ఏదైతే మహబూబ్‌నగర్‌లో ఉండేటటువంటి గద్వాల ఆలంపూరుకి రావలసిఉండేదో అది అక్కడకు రాకుండా అకాలువని ఆపివేయడం అనేది జరిగింది అధ్యక్షా, ఈరోజు.

ఈ ఆంధ్రప్రదేశ్‌ను రీ ఆర్గనైజ్ చేసినందువల్ల యీ మహబూబ్‌నగర్ జిల్లాలో నీరు అందాల్సి ఉన్నది అందకుండా నష్టం వచ్చింది. ఆ విషయం అంతకుముందు ఉన్న ప్రభుత్వం గమనించకపోయినా యీ తెలుగుదేశం ప్రభుత్వమైనా గమనించిందా? ఇపుడు అప్పర్ కృష్ణా ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. కర్ణాటక జిల్లాలో ఉన్న రాయచూరు, మ॥
గుల్బర్గా జిల్లాలు యిదివరకూ హైదరాబాదు రాష్ట్రంలో ఉన్న జిల్లాలు. అప్పర్ కృష్ణా 12–30
ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయింది. భీమా ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణం తరువాత ఆ ప్రాజెక్టుల ద్వారా వచ్చే నీరు మహబూబ్‌నగర్, మక్తల్, ఆత్మకూరు, నాగర్‌కర్నూలు, కొల్‌హాపూర్ వరకు పోయి మొత్తం 7 లక్షల ఎకరాలకు నీరు రావాలి. దురదృష్టవశాత్తు కేవలం ఆంధ్రప్రదేశ్ రావడంవల్లనే యీ విధంగా నీరురాకుండానష్టంజరిగింది. ఈఅన్యాయం ఎట్లాగు జరిగింది. ఇపుడు ఆర్.డి.యస్ ఉంది అంటే దానిద్వారా40,000 ఎకరాలుగాని, 50.000 ఎకరాలు మాత్రమే నీరు నష్టయిచేస్తున్నది. అందువల్ల మెట్టప్రాంతాలలో నిరులేకుండా భూమినిష్ఫారం అవుతున్నది.మహబూబ్‌నగర్‌జిల్లారైతులు బీదవారు. ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత యీభీమా ప్రాజెక్టునైనా కంప్లీట్‌చేస్తారని చూసాము. అక్కడ సర్వేడివిజన్లువేసారు. సంతోషమే సర్వే డివిజన్లు వేసినంత మాత్రాన పని జరగదు. సర్వేచేసి గవర్నమెంటుకు ఎస్టిమేట్లు పంపి 2 సంవత్సరాలు అయింది. అయినా ప్రాజెక్టు నిర్మాణానికి డబ్బు మంజూరు జరగడంలేదు. పోనీ భీమా ప్రాజెక్టులో అంతర్భాగమైన ఉజలీ ప్రాజెక్టు ఉండేది. అ చిన్న ప్రాజెక్టుకు రిజర్వాయరు జూరాల ప్రాజెక్టునుంచి వచ్చే నీరునిల్వకు సంగంబండ దగ్గర ఉండేది. అక్కడ ఇదివరకే కర్ణాటకనుంచి ఒక వాగువచ్చి కృష్ణాలో కలుస్తున్నది. దానిపైన ప్రాజెక్టు నిర్మించాలనే పథకం ఆంధ్రప్రదేశ్‌కు ఏర్పడే ముందు ఉండేది. అదే ఉజలీ ప్రాజెక్టు పథకం. దానిని భీమా ప్రాజెక్టుగా మార్చి రిజర్వాయరుగా కడితే అందులోకి నిరు వస్తే ఆ గ్రావిటీ ఫ్లో ద్వారా కనీసం 20 లేక 24 వేల ఎకరాలకు నీరు వచ్చే అవకాశం ఉంది. సంగంబండ ప్రాజెక్టుపనికోసం సర్వేచేసారు. దానిని గవర్నమెంటుకుపంపారు.దానిఎస్టిమేటెడ్‌కాస్టు 92కోట్ల రూపాయలుమాత్రమే. కర్ణాటకప్రాంతం నుంచి వచ్చే వాగుపైన రిజర్వాయరుకడుతున్నారు. లిఫ్టు కాకపోయినా ఒకసారివచ్చిననీరు యీవాగులోపడి దాదాపు 24.000 ఎకరాలకు నీరుఅందుతుంది. పిటిసి లిఫ్టువేస్తే యిపుడు ప్రభుత్వం ముందు ఉన్న పథకం ప్రకారం ఇంకా ఎన్నో ప్రాంతాలకు నీరు అందించే అవకాశం ఉంది. నీరు లిఫ్టుచేస్తే అక్కడ 3, 4 లక్షల ఎకరాల వరకూ కూడా సాగు అయ్యే అవకాశం ఉంది. అందువల్ల యీ సంగంబండ రిజర్వాయరు కడితే కొంతైనా

రైతులకు లాభం కలిగే అవకాశం ఉంది కాబట్టి మంత్రిగారు ఆ విషయం పరిగణన లోనికి తీసుకోవాలని కోరుతున్నాను. ఇపుడు జూరాం ప్రాజెక్టుకు డబ్బు కేటాయించ వలసిందిగా నేను మరల చెప్పవలసిన అవసరంలేదు. ఎందుకంటే ఆ ప్రాంతం వెనుక బడిన ప్రాజెక్టు. ఇపుడు కేటాయింపు చేసిన డబ్బు కూడా ప్రభుత్వం ఖర్చు చేయడం లేదు. అట్లా కాకుండా జూరాం ప్రాజెక్టుకు స్టాఫ్‌ను పెంచి. ఎక్కువ డబ్బు కేటాయించి సమయానికి సక్రమంగా, సకాలంలో పని పూర్తిచేయవలసిన బాధ్యత యీ ప్రభుత్వం పైన ఎంతైనా ఉంది. లేకపోతే వచ్చిన చిన్న ప్రాజెక్టు వెనుకబడే అవకాశం ఉంది. అక్కడ వెనుకబడే ప్రాంతంగా ఉండిపోయే అవకాశం ఉంది.

ఇక శ్రీశైలం ఎడమ కాలువ విషయంలో మెట్ట ప్రాంతాలకు నీరు అందించే ఆ కాలువ పనిని ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పూర్తిచేయాలి. ఈ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టేటపుడు ఏ ప్రాంతం వెనుకబడినదో కూడా చూసుకొని నిర్మాణం చేయవలసిన అవసరం ఉంది. ఇక యీ మైనర్ ఇరిగేషన్ విషయంలో రాష్ట్రంలో ఎన్నో చిన్నచిన్న చెరువులు, గుంటలు ప్రతి జిల్లాలో ఉంటున్నపుడు వాటి మైన్‌టెనెన్సుకు సరైనా శ్రద్ధ తీసుకోవడంలేదు. దానికొరకు డబ్బు కేటాయించినది సక్రమంగా విడుదల చేయక పోవడం వల్ల రిపైర్స్‌లేక ఆ చెరువుల గట్టు తెగి వర్షాలు వచ్చేసరికి ఆ నీరు అందులో నిలువ ఉండడం లేదు. కాబట్టి ఆ చెరువులు, గుంటలు బాగు చేయడానికి పంచాయితీరాజ్ ఇంజనీర్సుకు, మైనర్ ఇరిగేషన్ ఇంజనీర్సుకు సక్రమంగా డబ్బు కేటాయించాలని కోరు తున్నాను. ఆ విధంగా గ్రామాలలో ఉన్న చిన్న చెరువులు, కుంటలు తెగిన గట్లు రిపైర్ చేసి త్రాగడానికి వ్యవసాయానికి నీరు అందించే ఏర్పాటు చేసి బీద ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను. చిన్న చెరువులు, కుంటలు రిపైర్‌చేస్తే లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్సు చేపట్టే అవకాశం చాలాఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో యీ లిఫ్టు ఇరిగేషన్ స్కీములు చేపట్టే అవకాశం చాలా ఉంది. ఈ లిఫ్టు ఇరిగేషన్ స్కీముల కొరకు ఎస్టిమేట్లు వేసి సర్వే చేసి ప్రభుత్వానికిపంపినవి మహబూబ్ నగర్ జిల్లాలో చాలా ఉన్నాయి. ముఖ్యంగా ముడుమాల అనే స్కీము లిఫ్టు ఇరిగేషన్ కొరకు పంపిన వాటిలో ఉంది. దాని క్రింద దాదాపు 5 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– ఇక్కడసభలో మంత్రులు సపరేట్‌గా సమావేశము పెట్టుకున్నట్లు ఉంది. సభ్యులు చేసే ప్రసంగాలు వారు వినడం లేదు.

శ్రీ పి. శక్కిరెడ్డి :– అయితే కృష్ణా నదిపైన ముడుమాల లిఫ్ట్ ఇరిగేషన్‌కు
మ. 12–40 1 కోటి 84 లక్షల రూపాయలు మంజూరుచేయడం జరిగింది. ఆ లిఫ్ట్ ఇరిగేషనువల్ల 5వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉంది. ఎకరాకు ఖర్చయ్యే డబ్బు – అంటే పర్ ఏకర్ కాస్ట్ కూడా ఈనాడు నిర్మిస్తున్న ప్రాజెక్టులతో పోల్చిచూస్తే చాలా తక్కువ. అందువల్ల అలాంటి పథకాలను వెనుకబడిన ప్రాంతాలలో మంజూరు చేసినట్లయితే

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధించే అవకాశం ఉంది. అట్లాగే నెట్టంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక లిఫ్ట్ ఇరిగేషను స్కీమ్స్ వున్నాయి. వాటిని సత్వరంగా చేపట్టి రైతాంగానికి ప్రయోజనం కల్పించాలని కోరుతున్నాను. ఇక పవర్ విషయానికి వస్తే ప్రతి సంవత్సరం కనీసం లక్ష వ్యవసాయ పంప్‌సెట్స్‌కు కరెంట్ కనెక్షన్స్ ఇవ్వాలని టార్జెట్ ఫిక్స్ చేస్తున్నాంకాని ప్రత్యేకంగా వెనుకబడిన జిల్లాలలో పవర్ లేక, మెటీరియల్ లేక, పనిచేసే వారులేక టార్గెట్‌లో కనీసం 50 శాతం అయినా సాధించలేకపోతున్నాం. ఎలక్ట్రిసిటీ బోర్డువారు తగిన మెటీరియల్ లేకనో, డబ్బు లేకనో పనిచేయలేక పోతున్నారు. విద్యుచ్ఛక్తి సౌకర్యంలేక వ్యవసాయ రంగంలో తగిన అభివృద్ధిని సాధించలేక పోతున్నాం. ఇదిచాలా విచారకరం. ఇప్పటినుంచి అయినా ఇలా జరుగకుండా ఫిక్స్‌చేసిన టార్గెట్‌ను సాధించేట్టు చూడాలి. ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో 12 లక్షల వ్యవసాయ బావులుఉంటే విద్యుచ్ఛక్తి కనెక్షన్లు పొందినవి 6 లక్షలు కూడాలేవు. ఇలాంటి పరిస్థితిలో ఎన్నడు అన్నిబావులకు విద్యుచ్ఛక్తి కనెక్షన్లు వస్తాయో, ఎన్నడు వ్యవసాయరంగం అభివృద్ధికి విద్యుచ్ఛక్తి తోడ్పడుతుందో అనేది ఆలోచిస్తే అలాంటి పరిస్థితి కనుచూపు మేరలో లేనట్టు అనిపిస్తున్నది. ఈనాడు గ్రామాలలోని పరిస్థితి ఏమిటి అంటె ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే, ఫెయిల్ అయితే రెండు, మూడు నెలలు అయినా వాటిని బాగుచేసేవారు ఉండరు. నెలలకొద్దీ విద్యుచ్ఛక్తి లేకుండా వుండవలసివస్తోంది. ఆ విషయం అధికారుల దృష్టికి తెస్తే అప్పుడుగాని వారు అటువైపు తమ దృష్టి మరల్చి బాగుచేయడానికి ప్రయత్నం చేయరని మనవి చేస్తున్నాను. గ్రామాలలో స్టాఫ్ ఉంది, సెక్షన్ ఆఫీసర్స్ ఉన్నారు, సూపర్‌వైజర్స్ ఉన్నారు, డి.ఇ.లు ఉన్నారు — కాని వారుఅంతా ఎక్కడ వుంటారో, ఏమి చేస్తున్నారో తెలియదు. ఈనాడు ఏ గ్రామంలో చూచినా బంపర్ వైర్ పోయిందని చిన్న కంప్లైయింట్ ఇచ్చినా వైర్‌ను మార్చేవాడు లేడు, 8 రోజులు పవర్‌లేకుండా వుండవలసివస్తోంది. బావులలో పంపులు పనిచేయక పొలాలు ఎండిపోయే పరిస్థితి వస్తున్నది. ఇక కొత్తకనెక్షన్లు విషయం తీసుకొంటే అందులోకూడా అన్యాయం జరుగుతోంది. ఎవరికి కరెంటు కనెక్షన్లు ఇస్తున్నారో, ఏ ప్రాతి పదికపై ఇస్తున్నారో తెలియడంలేదు. ఈనాడు ప్రతినియోజకవర్గంలో కమిటీని వేసి దానికి చైర్మెన్‌గా యం. ఎల్. ఏ. ను చేశారు. కాని ఒక్క కమిటీకూడా మీట్ కావడం లేదు. మీట్ అయితే అందులో తీసుకున్న నిర్ణయాలు అమలు జరపడం లేదు అవి నామమాత్రంగానే వుంటున్నాయి. అలాకాకుండా ఒకసారి కమిటీ సమావేశంలో నిర్ణయాలు తీసుకొన్న తరువాత వాటిపై బోర్డు తీసుకొన్ని చర్యలేమిటో తరువాత సమావేశంలో రెవ్యూచేసి తెలియజేయవలసిన అవసరం ఉంది. అలా జరిగితే కమిటీలవల్ల ప్రయోజనం వుంటుంది లేకపోతే ప్రయోజనం వుండదని మనవి చేస్తున్నాను.

ఇక ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రికల్ పోల్స్, తీగలు లేని ప్రాంతం లేదు. ఇదివరలో ప్రీమాన్‌సూన్ చెకప్ అని వర్షాకాలం ప్రారంభమయ్యేముందు పోల్స్ తీగలు సక్రమంగా వున్నాయా లేక పడిపోయే ప్రమాదస్థితి ఉందా అని చెకింగ్ చేసేవారు. కాని ఈనాడు దానిని పూర్తిగా మరచిపోయారు. వర్షాలకూ, గాలికీ ఎన్నో తీగలు తెగిపడి పోవడం, ఎన్నో స్థంబాలు పడి పోవడం, ఎన్నో చోట్ల ఎందరో చనిపోవడం సర్వ సాధారణమైపోయింది. అలా చనిపోయిన వారి కుటుంబాలకు ఏ సహాయం అందజేయక పోవడం కూడా చాలా విచారకరమైన విషయం. కాబట్టి ఎలక్ట్రిసిటీ బోర్డువారు నిర్లక్ష్యం చేయకుండా రెగ్యులర్‌గా చెకింగ్ చేయాలని కోరుతున్నాను. ఇకపోతే మనం ఉత్పత్తి చేసే విద్యుచ్ఛక్తిలో 20 నుంచి 23శాతందాకా లైన్ లాసెస్‌లో పోతున్నది. అందుకు కారణం ఏమిటి ? మనకు ఎఫిషియన్సీ లేకనా లేక కొందరు దొంగతనంగా విద్యుచ్ఛక్తి వాడుకొని డబ్బు చెల్లించకుండా పోవడం వల్లనా ? 23 పర్సెంటు విద్యుచ్ఛక్తి ఎందుకు వృధాగా పోతున్నదో ప్రభుత్వం ఆలోచించి దీనిపై సరైన సమాధానం చెప్పడమే కాకుండా ఇక ముందు ఇదిజరక్కుండా అరికట్టాలని మనవిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ బోర్డులో విజిలెన్స్ సెల్ ఉంది కాని అది సక్రమంగా పనిచేయడంలేదు. ఎవరు కంప్లయింట్స్ పంపినా వాటిని బుట్టదాఖలుచేస్తున్నారు. కరెంటు దొంగతనం జరుగుతున్నది, దానిని అరికట్టడానికి విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌వారు విజిలెంట్‌గా లేరని తమ దృష్టికి తెస్తున్నాను. ఈనాడు గ్రామాలలో ప్రజలు కరెంట్ బిల్స్ కట్టడానికి సిద్ధంగా వుంటే డబ్బులు తీసుకొనడానికి ఎవరూ సిద్ధంగా లేరు. వాడకం దారు మహబూబ్‌నగర్‌కో ఏ పట్టణానికో వచ్చి అక్కడి ఆఫీసర్‌ని కలిసి డబ్బు కట్టవలసివస్తుంది. ఈనాడు విద్యుచ్ఛక్తి వాడకందారు వద్దకు వెళ్లి డబ్బు కట్టమంటేనే కట్టరు, అలాంటిది వారంతట వారు వచ్చి డబ్బు కట్టమంటే ఎవరు కడతారు ? బిల్లు కలెక్ట్‌చేసేవారు లేకపోవడంవల్ల ఈనాడు విద్యుచ్ఛక్తి బోర్డుకు కోట్లాది రూపాయలు బకాయిలు పెరిగిపోయి స్టాఫ్‌కి జీతాలు ఇవ్వలేని పరిస్థితి కూడా రావచ్చు. కాబట్టి దీని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఇక ఈనాడు మన రాష్ట్రంలో జనరేషన్ కెపాసిటీ బాగా పెరిగింది, మన పరిస్థితి బాగుందని అనుకొంటున్నాం. కాని పర్‌కేపిటా కన్‌జంప్షన్ యూనిట్లలో చూస్తే ఆంధ్ర రాష్ట్రంలో 105.71 యూనిట్లు వుంటే పంజాబులో 314 యూనిట్లు, మహారాష్ట్రలో 279 యూనిట్లు, గుజరాత్‌లో 245 యూనిట్లు, హర్యానాలో 212 యూనిట్లు, తమిళనాడులో 190 యూనిట్లు ఉంది. అంటే పవర్ జనరేషన్‌లో, పర్‌కేపిటా కన్‌జంప్షన్‌లో తొమ్మిది రాష్ట్రాలు మనకంటే ముందు ఉన్నాయి. అట్లాగే ఇతర రాష్ట్రాలు ఏ రేటుకు పవర్ సప్లయ్ చేస్తున్నాయో మన రాష్ట్రంలోని రేట్లతో పోల్చిచూద్దాం. హెచ్.టి. లైన్స్ ద్వారా ఇండస్ట్రీస్‌కు యూనిట్‌కు 57.54 పైసల చొప్పున మనం వసూలుచేస్తున్నాం. కొన్ని రాష్ట్రాలు మనకంటే తక్కువ రేటుకు సప్లయి చేస్తున్నాయి. కేరళలో 31.32 పైసలకు సప్లయిచేస్తున్నారు. పంజాబులో 57 పైసలకు సప్లయి చేస్తున్నారు. అస్సాంలో 57

పైసలకు సప్లయి చేస్తున్నారు. అదేవిధంగా డొమెస్టిక్ పర్పస్‌కు మనం యూనిట్‌కు 45 పైసలు ఛార్జ్ చేస్తే, మహారాష్ట్రలో 37 పైసలు, ఒరిస్సాలో 28 పైసలు మాత్రం ఛార్జ్ చేస్తున్నారు. అంటే రాష్ట్రంలోకంటే చాలా తక్కువ రేటుకు సప్లయిచేస్తున్నారు. ఇక నాన్-డొమిస్టిక్ పర్పస్‌కు సప్లయిచేసే రేటు ఆంధ్రప్రదేశ్‌లో యూనిట్‌కు 95 పైసలు వుంటే కేరళలో 66 పైసలుమాత్రం ఉంది. అట్లాగే మహారాష్ట్రలో 82 పైసలు హిమాచల్ ప్రదేశ్‌లో 70పైసలు. అస్సాంలో 75పైసలు ఉంది. అంటే మనరాష్ట్రంలో తక్కువ రేటుకి అక్కడి ప్రజలు విద్యుచ్ఛక్తిని ఉపయోగించుకొని సుఖపడే అవకాశం ఉంది. అందువల్ల మనం అభివృద్ధి చెందాం, మనకు సరిపోయేటంత విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసుకుంటున్నాం అనుకొంటే పొరపాటు. మనంఎక్కువ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసి తక్కువ ధరలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేసినట్లయితే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందడానికి అవకాశంవుంటుందని తమద్వారా మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

Dr. Vizaiat Rasool Khan (Asifnagar) : Mr. Speaker, Sir, with regard to drinking water for twin cities, it was stated that 2 TMC water we are receiving from Singure Project, and another 2 tmc will be available in due course. It is not clear what is the budget allocation for this purpose. మ. 12-50

In the ayacut of tail-end area of Nagarjunasar several schemes are pending. These schemes should be taken up in right earnest to benefit the farmers and grow more food for the country. Under Left Canal also number of schemes are pending. There is necessity to expedite and complete all the 128 schemes.

For Nizamsagar the Centre allocated Rs. 410 crores, but upto now the proposed work has not been completed. De-silting work will also have to be taken up immediately to have more area for water.

Again in Nagarjuna Sagar Left Canal only 72 schemes had been completed and another 128 schemes are to be taken up. It is reported that the Centre has given Rs. 111 crores, but the schemes have not been taken up in the last three years. The Minister may please state as to what is the latest position of these schemes.

Flood Control Schemes in Andhra Pradesh are very important and crucial. But, in the last two decades nothing much has been done in this direction.

Power : The State depends mostly on hydro-electric power, and the Minister stated the other day that only short term programmes were taken up and long term are yet to be completed. For hydro-electric power one has to depend on flood and copious water. Krishna hardly gets flooded, whereas Godavari gets more flooded during monsoon. Therefore, much of the hydel energy has to be tapped from Godavari. The State Government must draw up schemes to connect Godavari and Krishna and tap power from both the sources. When the monsoons fail, the industries are starved of power. The Minister must make advance assessment of power required for industries and make alternative arrangements. In this connection they may think of atomic energy plants, wind power and solar energy. So that the hydel power goes to industries without power-cuts, and power from other sources goes for domestic consumption.

There have been several complaints about power losses due to pilferage from big industries and others. If the Department is vigilant it may be able to save more than one crore which we lose on account of pilferages.

Coming to 'slab system' introduced by the A. P. S E. B. I receive number of complaints and representations every day. This system is beneficial neither to the consumer nor to the Goverment. It puts to loss to both - the consumer and the Government.

First I will show how the consumer is put to loss. The slabs have arbitrarily fixed at Rs. 10/-, 20/- 40/-, 60/- etc. The consumer pays every month whatever is fixed for him as slab. But the meter reader comes only once in a year or even once in 14-16 months. Then he takes out the arrears and put it that the consumer has to pay. say Rs. 300/- or 400/- more, and immediately disconnects the power to the consumer. This is inspite of the fact that the consumer had been paying regularly his slab amount,

Next, how the Government is put to loss. As the meter reade . goes to the consumers once in a year or two years, many a time i is found that the meters have stopped either on their own or having been manipulated by someone. And it will not be possible to know

howmuch was actually consumed. This being the case the Government is put to loss as the real figure could not be arrived at. Therefore. to avoid malpractice and loss to Government and also hardship to the consumer it is better that the Board reverts to the old system of billing every month and give a grace period of three months to pay that amount.

Many a time I receive complaints from the residents in my constituency about current failure, and when approached to the D E. or higher officer. they say there is paucity of staff. For a big area one D.E. will be there and under him there will be only one J.E. or A.E. This one officer will be incharge, of,both, operation and maintenance. This will be too much for one person to look after. Therefore. my suggestion is that there must be two seperate officers: one to look after the 'operation' side and another one the 'maintenance' side. There is also need to increase the strength of lower staff under him.

There havn also been several complaints that even though the consumer pay their energy bill regularly, the power is disconnected in their houses, for no fault of theirs, This happens because of poor maintenance of accounts, The Accounts Section of the APSEB has to be strengthenad by vigilant and efficient staff, as they do not enter the payments :n the ledger either because of lethergy, overwork or indifference. As a result of this the consummers suffer. Therefore, there is need to install latest calculators and computers and bring the accounts up-to date to avoid any inconvenience to public.

A pro-tata system has been introdueed which is causing much inconveniance to public. but whereas the Government is earing lakhs.

I request the Honourable Minister to take all these points into consideration, and make proper improvements. He is also requested to give replies on the points raised by me here.

Thank you.

శ్రీ ఎమ్. ఓంకార్:— అధ్యక్షా, రు. 895,55.59,300 ఈ నాలుగు పద్దులు కలిపి ఈరోజు వీటిని మనము ఆమోదించబోతున్నాము. పెద్ద తరహా. మధ్య తరహా. చిన్న
మ॥ 1-00 తరహా నీటిపారుదల. శాస్త్ర, సాంకేతిక. విజ్ఞాన పరిసరాలకు సంబంధించిన ఈ డిమాండ్స్ ఈ రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి. రాష్ట్రాన్ని కరువుల నుంచి. వరదల నుంచి విముక్తిచేయడానికి ప్రధానమైనటువంటి డిమాండ్స్, కాని, దురదృష్టం ఏమిటంటే ఈ అవసరాలు తీర్చే విధంగా ఈ డిమాండ్స్‌కి కేటాయించిన డబ్బు ఏవిధంగాను సరిపోదు. వాస్తవం చెప్పాలంటే నీరు, విద్యుచ్ఛక్తి ఈ రెండే రెండు మనలను కరువుల బారినుంచి. వరదల బారి నుంచి కాపాడేటటువంటివి. శాస్త్ర సాంకేతిక విజ్ఞాన పరిసరాలయొక్క పరిరక్షణ ఇవన్ని ఉంటాయి. మేము మొట్టమొదటి నుంచి చెపుతూ ఉన్నాము. అయ్యా, మీరు చెపుతున్నటువంటివి మన కాగితాల మీద బాగానే ఉంటాయి. నిర్మాణములో శ్రీశైలం ప్రాజెక్టు ఎడమతట్టు కాలువ. తెలుగు గంగ ప్రాజెక్టు, నాగార్జునసాగర్ కుడి. ఎడమ కాలువలు, శ్రీరామసాగర్ రెండవ, మూడవ దశలు అట్లాగే జూరాల. వంశధార, ఏలేరు అదేవిధంగా కొత్త ప్రాజక్టులకి వస్తే ఇచ్చంపల్లి. పోలవరం, పులిచింతల — ఇవికాక మధ్యతరహా, చిన్నతరహా. ఎత్తిపోతల పథకాలు, ఇవన్ని చెపుతున్నారు. ఇవే కాకుండా బొలెస్పింగ్ రిజర్వాయర్స్ ఉన్నాయని అంటున్నారు. కాని వీటికి అన్నిటికి ఎంత ఖర్చవుతుందన్నది ఈప్రభుత్వం దగ్గర అంచనా ఏమాత్రమూలేదు. పైగా ఎలక్ట్రిసిటీ విషయములో చాలామంది చెప్పారు. గత ప్రభుత్వాలు జలవిద్యుత్‌మీద ఆధారపడి ఒక పొరపాటు చేశాయని ఈ ప్రభుత్వం అంటోంది. ఈ అవగాహనతప్పు. థర్మల్ విద్యుత్ పెంచుకోవలసిందే. అదే సమయంలో జల విద్యుత్ ఎంత మేరకు ఉత్పత్తిచేయడానికి వీలవుతుందో అంత మేరకు పెంచడానికి అవకాశం ఉంటే శాయశక్తులా ఉపయోగించాలి, ఈ రెండు అభివృద్ధి చేసుకోవాలి. జలవిద్యుత్ తప్పనే బావం చాలా పొరపాటు అవుతుంది. అటువంటప్పుడు వీటన్నిటికి ఎంతఅవుతుందిఅని కొంతమంది నిపుణులలో సంప్రదించినప్పుడు వారుఇచ్చిన సలహా యేమిటంటే ఈరోజున మన ప్రభుత్వ ఆలోచనలో ఉన్నటువంటిది, పైగా ముఖ్యమంత్రిగారు. మన ఇరిగేషన్‌శాఖామాత్యులు శాసనసభలో చెపుతున్నారు— ఒక నీరు చుక్కకూడా వృధాకాకుండా చూడడం మాధర్మం అంటున్నారు. ఆపని చేయాలంటే పెద్దతరహా. మధ్యతరహా, చిన్నతరహా— అన్నిరకాల నీటివనరులు, డ్రెయినేజ్‌స్కీములలో సహా అన్ని చేపట్టాలంటే సుమారు రు. 12 వేల కోట్లు వీటికి అవుతుంది. విద్యుచ్ఛక్తికోసం సుమారుగా రు. 8 వేల కోట్లు — జలవిద్యుత్‌కాని. థర్మల్ విద్యుత్‌కాని మొత్తం రెండు కలిపి— అంటే వీటికి సుమారుగా రు. 20 వేల కోట్లు అవుతుంది. ఈ రు. 20 వేల కోట్లు మీరు ఎక్కడి నుంచి సంపాదించుకు వస్తారు అనే విషయములో నేను ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసేది యేమిటంటే మీరు రెండు కమిటీలు వేయండి. ఒకకమిటి చేయవలసిన పని ఏమిటంటే మనము చేపట్టవలసినది. నిర్మాణములో ఉన్నవి ఒక్క నీటి చుక్కకూడా వృధాపోకుండా ఉండడానికి బాకీ, మధ్య, చిన్నతరహా ప్రోజక్టులు, ఎత్తి

పోతల పథకాలు, డ్రెయినేజి స్కీములు అవి ఎన్ని ఉన్నాయో వాటికి ఎంత డబ్బు ఖర్చవుతుందన్నది అంచనా వేయాలి. అలాగే జల విద్యుత్, థర్మల్ విద్యుత్‌కు ఉన్న అవకాశాలు. వాటికిఅయ్యేఖర్చు. ఈరెండు పనులు చేయడానికి ఒక కమిటీని వేయండి ఇక రెండవ కమిటీ చేయవలసింది వీటికి అయ్యే ఖర్చు రు. 20 వేల కోట్లు అవుతుందనే నమ్మకంమీద రు. 20 వేలకోట్లు సంపాదించే మార్గాలు ఏమిటీ అన్నది చూడాలి. ఇది ఒక సంవత్సరములో సాధ్యంకాదు. వీటికోసం మార్గాలను అన్వేషించడానికి కమిటీకి చెప్పండి. ఇందులో మొదటి నుంచి మేము ఒకసూచనచేస్తూ వచ్చాము. రు. 5 లక్షలు అంతకన్నా అస్తి ఉన్నవారిమీద ప్రకృతి విపత్తు పన్ను అవి ఒక పన్ను వేయండని చెప్పాము. సంవత్సరాలని రు. 1000 కోట్లు. రు. 1500 కోట్లు వచ్చేలా ఒడ గ్రేడెడ్ సిష్టం మీద దీనిని రూపొందించండి. ఆ వచ్చే డబ్బును ఇంకొక దానికి ఖర్చుపెట్టకుండా 20 సంవత్సరాలలో ఒక ప్రణాళిక వేసుకొని దానిని కేవలం ఈ నీటిపనరులు. విద్యుచ్ఛక్తికి ఉపయోగించండని చెపుతూ వస్తున్నాము. దీనితోపాటు. ఇతరదేశాల సహాయం ఎంత వస్తున్నది. కేంద్రప్రభుత్వం ఏమి ఇస్తున్నది అంటే ఆ వచ్చే సహాయం తీసుకుంటే నేను వద్దనను కాని ఇతర దేశాల సహాయం, కేంద్రంయొక్క సహాయంఅంటూ చూసుకుంటూ పోతే ఇది సాధ్యంకాదు. మన రాష్ట్రం స్వయంగా తన వనరులను సంపాదించుకోవాలని నేను ఇక్కడ్కకోరుతున్నాను. ఈ సందర్భంలోనే నాగార్జునసాగర్ వద్ద అణు విద్యుత్ కేంద్రం నెలకొల్పడానికి ఈ ప్రభుత్వం గట్టిగా కృషిచేయాలి. కొంత మంది తెలిసో తెలియకో మూఢవిశ్వాసాలమీద ఆధారపడో. మరొక రకంగానో కొన్ని ఉనుమానాలు రేగ్గొడుతూ ఉద్యమం తెస్తున్నారు. ఇదివరకే మనకు రావలసిన అణు విద్యుత్ కేంద్రం టమిళనాడులోని కల్పాకంకు పోయింది. మన చేతకానితనంవల్ల అది పోయింది. దయచేసి ఇప్పుడుకూడా ఈ ఆందోళన ఇదే రకంగా సాగితే నాగార్జున సాగర్ దగ్గర అణు విద్యుత్ కేంద్రంకూడా మనకు దక్కకుండా పోతుంది కాబట్టి దీని కోసం మన ప్రభుత్వం కృషిచేయాలి. ఈ సందర్భములో శాస్త్రి సాంకేతిక అభివృద్ధి మనకు ఎంతయినా అవసరం. ఈ మధ్యనే ఫారెస్ట్ మినిష్టర్‌గారు హైదరాబాదులో కృత్రిమ వర్షాలు కురిపిస్తామని చెప్పి ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటన ఎటుపోయిందో తెలియదు. పత్రికలలో వచ్చిన వార్తల ప్రకారం ఫైనాన్స్ డిపార్టుమెంట్‌వారు అడ్డం పెట్టారు. కాబట్టి దీనిని తీసుకురాలేక పోయాము అన్నారు. ఏదైనా అలాంటి అవకాశాలు ఉన్నప్పుడు మనము తప్పనిసరిగా ఉపయోగించుకోవాలి. దీనికి సంబంధించిన శాస్త్రి సాంకేతిక అభివృద్ధిని తప్పకుండా వృద్ధిపరచవలసిన అవసరం ఉంది.

అట్లాగే సాగర్‌నీరు హైదరాబాదుకు తీసుకురావడం ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకాన్ని తప్పకుండా అమలుపరచాలి. నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. మొత్తం స్కీములన్నీ సమగ్రంగా అమలుచేసినప్పుడు. గోదావరి నీటిని కృష్ణకు మళ్లించి కరువు ప్రాంతాలకు సప్లయిచేసేదానికి అవకాశాలు ఉంటాయి. ఆ దృష్టితో

మనం చూడాలి. కాని ఒక చుక్క నీరుకూడా వాడుకోవడం చేతకావడం లేదు. ఉన్న నీరు సముద్రంలోకి పోతూఉంటే నోరు వెళ్లబెట్టి చూస్తున్నాము. అలాంటి పరిస్థితి కాకుండా తీసుకొని రావాలంటే మీరు ఏస్టిమేట్ అయితే తయారుచేశారు. రు. 200 కోట్లు అవుతుంది అన్నారు. కాని రు. 20 కూడా ఈ బడ్జెట్‌లో కేటాయించలేదు. మీవగ్గర వనరులుకూడా లేవు. అలాంటి పరిస్థితిలో మీరు ప్రకటనలుచేసి నిరాశ చెందేటట్లుగా చేయవద్దని నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎందుకు అడుగుతున్నది అనేదానికి నాకు బలమైన అనుమానం ఉంది. అయితే సాక్ష్యాలు. అధారాలుమాత్రం నాదగ్గరలేవు. కేంద్రప్రభుత్వములో వున్నటువంటి ఈవాటర్ కంట్రోలు కమీషన్‌కు ఒక దురభిప్రాయం కల్పించబడింది. శ్రీశైలం లెఫ్టు బేంక్ కెనాల్ ఒక పొలిటికల్ స్లోగన్ అని అది నిజముగా అవసరమైనది కాదని మీరు కలిగించి ఉన్నారు.

మ॥ దానికి ఎవరు బాధ్యులు, ఏమిటి అనేది వేరే విషయం. అ దృష్టితో రాజకీయ
1-10 కారణాలతో రావలసిన మంజూరు కావడం లేదని ఉంది. అదొకటి.

రెండవది. మాటమాటకు కర్ణాటక ప్రభుత్వాన్ని గురించి ప్రస్తావన వస్తున్నది. బచావత్ కమిషన్ తీర్పుకు విరుద్ధంగా కర్ణాటక ప్రభుత్వానికి పైన ప్రాజెక్టులను కట్టుకోడానికి, మధ్యతరహా ప్రాజెక్టులను నియమించడానికి అఫిషియల్‌గా అనుమతిఇచ్చారని తెలిసింది. నిజమా? అనధికారికంగా కట్టుకుంటున్న విషయం వదిలేయండి. అఫిషియల్‌గా కేంద్రప్రభుత్వం, సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతి ఇవ్వడం పట్ల మన ఇంజనీర్లు ఆక్షేపణ తెలిపారాలేదా? తరువాత అడవుల సమస్యను అడ్డం పెట్టుకొని కొన్ని ప్రాజెక్టులను ఆటంకపరచే కేంద్రచర్యలను మనం ఖండించవలసిన అవసరంఉంది. అడవులు స్టేట్ సబ్జెక్ట్‌గా ఉన్నదానిని, కన్‌కరెంట్ సబ్జెక్టుగా పెట్టడంతో ఈ గతి వచ్చింది. అడవులు స్టేట్ సబ్జెక్టు కావాలే కానీ కన్‌కరెంట్ సబ్జెక్టు కారాదు. మునిగిపోయిన భూములకు, ప్రత్యామ్నాయంగా భూమిమాత్రమే చూపాలి కానీ కాంపెన్‌సేషన్ కాదు అనే సిద్ధాంతం తప్పు. దీనిని మనం ఖండించవలసిన అవసరంఉంది. ఒకసారి నదీజలాలవివాదం ముగిసిన తరువాత, ఏరకమైన ప్రాజెక్టులు కట్టుకోవాలి అనేది రాష్ట్రప్రభుత్వానికిఉండాలి కానీకేంద్రప్రభుత్వానికి కాదు. సరైన వైఖరిని ఈ విషయంలో తీసుకోవాలి. రాష్ట్రప్రభుత్వం ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసుగా దిగజార్చబడింది. ప్రతి ప్రాజెక్టుకీ వారికి వ్రాయాలి. వారు వేసే ప్రశ్నలకు మనం సమాధానం చెప్పాలి. ఒక ఇ. ఇ. ఎస్, ఇ. కి రిపోర్టు ఇవ్వడంలో ఎట్లా కాలం గడుస్తుందో ఒక రాష్ట్ర ప్రభుత్వం విషయంలో కూడా అదే రకంగా నాదీజలాల మీద ప్రాజెక్టులు నిర్మించుకొనే విషయంలో దిగజారడమైంది. ఇది క్షమించరానిది.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయానికి వస్తే, భారం ఎదుర్కోవలసి ఉంటుంది. 30, 40 సంవత్సరాలకు ఈ ప్రాజెక్టు, ప్రాజెక్టుగా ఉండదు. అయిపోతుంది. బురద పేరు

కుంటుంది. సిల్ట్ బాగా పెరుగుతుంది. దానికిగాను ఇప్పటినుంచే ప్రత్యామ్నాయంగా స్కీములను రూపొందించుకోవాలి. మొత్తం ఆయకట్టుని కాపాడుకోవడానికి చర్య తీసుకోవాలి. దానిక్రింద ముఖ్యమైన స్కీములను చాలా చేపట్టాలి. వీటి విషయంలో సమగ్ర మైన దర్యాప్తు జరిపి, వెంట వెంటనే చేపట్టాలి. లేకపోతే లాభంఉండదు. శ్రీరాంసాగర్ మెయిన్ రిజర్వాయర్ నుంచి సిద్దిపేట, జనగాం, సూర్యాపేటలకు — కీర్తిశేషురాలు శ్రీమతి ఇందిరాగాంధీ గారు బహిరంగంగా ప్రకటించారు ప్రొటెక్టెడ్ వాటర్ స్కీం పెడతామని అన్నారు. దాని గురించి ఒక్క స్కీము కూడా తయారు చేయలేదు. డబ్బు ఉందా లేదా అనే విషయం తరువాత. మరొకటి, దాంతో పాటు ఇంజనీర్లు తయారు చేశారు. లోయర్ మానేరు డ్యాం రిజర్వాయరు నుంచి లేదా మరొక చోటనుంచి నీరు తీసుకొని జనగాం ప్రాంతమే కాకుండా భువనగిరి, హైదరాబాదుకు తీసికొనిరావడానికి, రంగారెడ్డి జిల్లాలో కొంత భాగంలో ప్రవహించడానికి, వరంగల్‌లో మెట్టప్రాతంలో గల గణపురం వగైరా ప్రాంతాలకు నీరు పోవడానిని స్కీము చేసారు. అది ఏమైంది. వాటిని వెంటనే చూసుకోవాలి. ఈ మధ్య గౌరవనీయులైన పెద్దతరహా శాఖా మంత్రిగారు మమ్మల్ని అందరినీ. ఇంజనీర్లను సమావేశపరచి, చర్చించారు. చాలా విషయాలు చర్చించాము. ఇంజనీర్లు చక్కగా నోట్‌చేసుకున్నారు సంతానం గారు కూడా చక్కగా సంక్లిప్తం చేశారు. అంతా బాగానే ఉంది. కాగితాల మీద పెట్టుకొని మురిసిపోవడమేనా ? ఏమైనా చర్య తీసుకునేది ఉందా ? లోకలైజేషన్ విషయాలను, మెయిన్ కాలువలు కానీ బ్రాంచీలు కానీ తవ్వేటప్పుడు దాని చుట్టుపక్కల గల చెరువులకు, కుంటలకు అవసర మైన కాలంలో నీరు అందించడానికి వీలుగా ఎక్కడికక్కడ తూములు ఉంచండి. ఆ తరువాత ఆలోచిస్తే లాభం ఉండదు: అని చెప్పాము. నా నియోజక వర్గంలో ముఖ్యంగా మేరుపంచబ్రాంచి నుంచి పాకాల వరకు 30 వేల ఎకరాల త్రోవలో గల చెరువులకు, కుంటలకు ఆధారాన్ని కల్పిస్తూ, ఆ పాకాల చెరువువెనుకగల 7 వేల ఎకరాల పల్లపు కాలువ క్రింద నీరు అవ్వడానికి, సుమారు 30 వేల ఎకరాలకు నీరు తీసుకుపోయే కెపాసిటీ పెడుతూ నిర్మించవలసిన అవసరం ఉంది.

బ్రిడ్జిల విషయంలో మూడు కిలోమీటర్లకు ఒకటి అనే పేరు అవసరం లేదు. అదే విధంగా డైవర్షన్ రోడ్‌కి ఎక్కువ ఖర్చు అవుతుందా, బ్రిడ్జికి ఎక్కువ ఖర్చు అవుతుందా అనేది చూడాలి. డైవర్షన్‌కి ఎక్కువ ఖర్చు అయ్యేట్లయితే బ్రిడ్జి కడితేనే బాగుంటుంది. అవసరమైన చోట్ల కట్టడానికి చర్యలు తీసుకోవాలి. నా నియోజక వర్గంలో పాకాల చెరువు గురించి పదే పదే మనవిచేశాను. బందిపంకులవాగుకి నీరు వచ్చేట్లు చూడండి. శాశ్వతంగా సమస్య పరిష్కారం అవుతుంది అన్నాము. వినలేదు. నా నియోజక వర్గంలో వందల మీడియం, మైనర్ ఇరిగేషన్ స్కీములు ఉన్నాయి. వాటిని తీసుకోవడం లేదు. డబ్బు లేని కారణం ఉంది. దయచేసి వెంటనే వాటిని అమలుచేయాలి. అట్లాగే మెయిన్‌టెనెన్స్ గ్రాంట్స్ లేక ఎక్కడా సరిగ్గా రిపేర్స్ కావడం లేదు. మొన్నటి వరదలకు నా నియోజక వర్గంలోని ములుగు, నర్సంపేటలలో గత సంవత్సరం ఎక్కడ గండ్లు పడ్డాయో తిరిగి

అక్కడే గండ్లు పడినాయి. రిపేర్స్ ఎంత సమర్ధవంతగా ఉన్నాయో చూడండి. డబ్బులు మింగడం, లంచగొండితనం, కమీషన్స్ పెరిగిపోతున్నాయి. పని నాణ్యత తగ్గిపోతున్నది.

ఎలక్ట్రిసిటీ విషయానికి వస్తే, నా నియోజకవర్గంలో అడవి ప్రాంతాలలో కొన్ని గ్రామాలలో సోలార్ సిస్టం అని పెట్టారు. అది దరిడగమారిది. పనికిరాదు. ఆ సిస్టంను డెవలప్ చేయవలసిందే కాదనడం లేదు. కానీ నా నియోజకవర్గంలో పెట్టినవి వృధా. డబ్బు దండగ. అవి వద్దు. అట్లాగే గ్రామీణ విద్యుదీకరణ విషయం. లైన్ ఛార్జీలు ప్రభుత్వమే భరించాలి అని చెప్పాము. ముఖ్యమంత్రిగారు కూడా గత మార్చిలో ఓట్ ఆన్ ఎకౌంట్ సందర్భంలో వాగ్దానం చేశారు. నిన్న కూడా చేశారు. కానీ బాధతో చెప్ప వలసివస్తోంది. విద్యుత్ శాఖ మంత్రిగారు రాజారెడ్డిగారు నా సహచరులు. డబ్బు ఎట్లా అనే ప్రశ్న వేశారు. ఆయనగారు చేసేట్లు కనిపించడం లేదు. మరి ముఖ్యమంత్రి గారి హామీకి విలువ ఇస్తారా? శాసన సభ్యుల సలహాలకు విలువ ఇస్తారా? పరిస్థితి తెలియదు. ఇచ్చిన మాట నిలబెట్టుకోండి. వసూలు చేసే పద్ధతిలో చేయమనండి లైన్‌చార్జీల పేరుతో గ్రామీణ విద్యుద్ధీకరణ కార్యక్రమం ఆపకండి. బాధాకరమైన విషయం ఏమంటే, ఈ శాఖలో పెరిగిన లంచగొండితనం మహమ్మారిగా, భరింపరానిదిగా తయారయింది. లంచం లేనిదే ఒక్కపని కాదు. ఎం. ఎల్. ఎ లను ఖాతరు చేయరు. అయితే కొంతమంది నిజాయితీపరులున్నారు. అటువంటి వారికి నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపు తున్నాను. వారు నిజాయితీగా పనిచేస్తారు. పైసాకి ఆశించరు. జనానికి సౌకర్యాలు చేస్తారు కానీ అటువంటి వారి సంఖ్య చాలా తక్కువ. వారందరినీ నేను ఒకే గాటిన కట్టడం లేదు. కానీ జనరల్ ఫీచర్ లంచగొండితనం. దాంతో సామాన్య ప్రజలు నష్టపోతు న్నారు.లంచాలు తీసుకుంటున్నారని చెప్పే వారం ఉన్నాము కానీవానికి శిక్షవేసే వారులేరు. దాని వల్ల ఏమవుతుంది? చెప్పే వారి మీద పరోక్షంగా చర్యలు తీసుకొని పాతాళానికి అణచేస్తారు. ఇది దృష్టిలో పెట్టుకొని అవసరమైన కట్టుదిట్టాలు చేసుకోవాలి.

రామగుండం థర్మల్ స్టేషన్ నుంచి వరంగల్‌కి కరీంనగర్ నుంచి 220 కె. వి. లైన్ ఇస్తామని చెప్పారు. ఇది చెప్పి దాదాపు ఇప్పటికి 10 ఏళ్లు అయింది. ఈ నాటికీ అమలు కాలేదు. ఎప్పటికి అవుతుంది? 10 సంవత్సరాలలోనా, 20 సంవత్సరాలలోనా చెప్పండి. చెప్పకపోతే లాభం లేదు. కరీంనగర్, వరంగల్ జిల్లాలను గ్రిడ్‌లో చేర్పించండి. అప్పుడే రక్షణ ఉంటుంది. లేకపోతే లేదు. విద్యుచ్ఛక్తిలో నాలుగువేల మంది కాజువల్ లేబరును 1981 వ సంవత్సరం నుంచి పని చేస్తున్న వారిని తగ్గించారు. 2,500 మంది ఆంధ్రప్రాంతం వారు, 1500 మంది తెలంగాణా ప్రాంతం వారు ఉన్నారు. ఆంధ్రప్రాంతం వారిలో ఎందరిని తీసుకున్నారో తెలియదు కానీ తెలంగాణాలో 1500 మందిలో 500 మందిని మాత్రం తీసుకున్నారు. ఇంకా 1000 మంది ఉన్నారు. కనుక వారందరినీ తీసుకోవాలి. ఇంద్రసేనారెడ్డి గారు రష్యా గురించి సందర్భ శుద్ధి

లేకుండా చెప్పారు. దానికి జవాబు చెప్పక తప్పదు. రష్యాలో కూటికి చావడం లేదు. మన వంటి పేద దేశాలను పది ఆయినా సాకగల స్థితిలో వారున్నారు. ఇంకా ఉత్పత్తి అభివృద్ధి చేయడానికి, సాపేక్షికంగా ఉన్న లోపాలేమిటి, అధనంగా ఉత్పత్తి ఏ రకంగా సాధించవచ్చును అనేది ఆలోచిస్తున్నారు. భారీ ప్రాజెక్టులకు, చిన్న ప్రాజెక్టులకును ఒక దాని కొకటి సంఘర్షణ లేకుండా చూసుకుంటున్నారు. ఇబ్బందులు పరిష్కరించుకోడానికి ముందుకు పోవడానికి ఆలోచిస్తున్నారు. వారిని చూసి మనం భారీ పరిశ్రమలు పెట్టు కున్నాము కనుక నష్టం వచ్చిందని అంచనా వేయడం తప్పు. సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన భారీ ప్రాజెక్టులు ఉండడం వల్లనే కృష్ణా గోదావరి జిల్లాలు ఇట్లా ఉన్నాయి. లేకపోతే మనం ఎక్కడ ఉండేవారమో ? రష్యాని కించపరచి మాట్లాడితే బాగుండదు,

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- రష్యాకి ఒకసారి వెడితే తెలుస్తుంది.

శ్రీ ఎం. ఓంకార్ :- వెళ్ళివచ్చాను. వెళ్ళంధి వారే.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- ఇప్పుడు పునర్నిర్మాణం అన్న దాని గురించి కాదు. ఫుడ్ ప్రాబ్లమ్ పోవాలని వాళ్ల స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. ఫుడ్ ప్రాబ్లమ్ లేదని వీరు చెబుతున్నారు.

శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు:- శాసనసభలో రష్యా గురించిన తగువు అక్కర లేదు. మిత్రులు ఇంద్రసేనారెడ్డిగారు ఒక్కసారి తప్పకుండా రష్యా వెళ్ళి చూసిరావాలని అంటున్నాము. వారు వెళ్తానంటే మేము కూడా తోడ్పడతాము. 25 కోట్ల జనాభాగల రష్యా 24 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను పండిస్తున్నది. 80 కోట్ల ప్రజలు గల భారత దేశంలో 15 కోట్ల టన్నుల కొరకు ప్రయత్నం చేస్తున్నాము. కాబట్టి వారికి, మనకూ పోలిక ఎక్కడా లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అయినా ఇంపోర్టు చేసుకొంటున్నారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- పశువులకు, అన్నిటికి ధాన్యంపెట్టి వాళ్ల మాంసం తింటు న్నారు. అందుకే ఇంకొకటి చేసుకొంటున్నారు. మనం 15 కోట్లు తినలేక 3 కోట్లు మురగ పెట్టుకొని ఇప్పుడు 13.50 కోట్లు వచ్చేదానికి చూస్తున్నాము.

శ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ):- సోవియట్ యూనియన్‌ను భూతలస్వర్గం అన్నారు.

శ్రీ కె. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇరిగేషన్ ఏలక్ట్రిసిటీకి 1988-89 సంవత్స రానికి ప్రవేశపెట్టబడిన డిమాండ్స్‌ను నేను బలపరుస్తున్నాను: కొన్ని సూచనలను చేయ దలచుకొన్నాను. ముఖ్యంగా ఈ బడ్జెటునందు ఇరిగేషన్‌కు ఎలక్ట్రిసిటీకి టాప్ ప్రయా రిటీ ఇచ్చి బడ్జెటు ఎలొకేషన్స్ చేసినందుకు ప్రభుత్వానికి నా ధన్యవాదాలు తెలియజేసు

కొంటున్నాను. ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ 5 సంవత్సరాలలో ఏ ఏ కార్యక్రమం ఎలక్ట్రిసిటీలోగాని, ఇరిగేషన్‌లోగాని తీసుకొందో మన అందరికీ తెలిసిన విషయమే. కానీ కొంతమంది మిత్రులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఇరిగేషన్‌కుగాని. ఎలక్ట్రిసిగాటిని సరయిన కేటాయింపులు చేయలేదని చెప్పడం జరిగింది. ముఖ్యంగా వారి దృష్టికి నేను కొన్ని విషయాలు తీసుకురాదలచు కొన్నాను. ఈరోజు ఒకే ఇరిగేషన్ ప్రాజెక్టుకు రు. 150 లు ఖర్చుపెట్టి ఫౌండేషన్ స్టోన్‌వేసినంతమాత్రాన ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తికావడం ఎంతకష్టమో ఆలోచించ వలసిన అవసరం ఉంది. ఎప్పుడో నాగార్జునసాగర్ శంకుస్థాపన చేసుకొన్న తరువాత కూడా లెఫ్ట్‌కెనాల్, రైట్‌కెనాల్, టేలెండ్ ప్రాంతాలకు ఇంకా కొన్ని పనులు చేస్తూనే ఉన్నాము, అలాగే అనేక ప్రోజెక్టులు ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత చిత్తశుద్ధితో పేద ప్రజలను కాపాడాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు తీసు కొన్నాము, అది ప్రజలకు తెలుసు ఈరోజు అపోజిషన్ పార్టీతో కూర్చున్నంతమాత్రన తెలుగుదేశంపార్టీని విమర్శించినట, పరిపాటి అయితేని ఇది ప్రజలక్కు తెలియని విషయం కాదు. ఈ 5 సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత అదనంగా ఎంత అభివృద్ధి చేసిందో వారిదృష్టికి తీసుకురావలసిన అవసరం ఉందని సభా ముఖ్యంగా తెలియజేస్తున్నాను. 1982 – 83 సంవత్సరం వరకు ఉన్న పొటెన్షియాలిటీ అఫ్ అగ్రి కల్చర్ లాక్స్ అఫ్ ఏకర్స్‌లో చూసుకుంటే 13.09 ఉంటే ఈ 5 సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 4.34 లక్షల ఎకరాలు ఇరిగేషన్ ప్రొడక్షన్ కల్పించింది. అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ 1982 – 83 లో 63 మాత్రం 35 సంవత్సరాల కాలంలో కాంగ్రెసు గవర్నమెంటు ఇస్తే. తెలుగుదేశం వచ్చాక ఈ 5 సంవత్సరాలలో 44 లిఫ్ట్ ఇరిగేషన్ ఇచ్చిన విషయం ఒక్కసారి గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. బోర్‌వెల్స్. ఎ. పి. ఎస్. ఇ.. ఎస్. ఐ. డి. సి., 1982 – 83 వరకూ 2592 ఉంటే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 7585 ఈ 5 సంవత్సరాలలో చేసుకొన్న విషయం వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పటికి మొత్తం 19.177 బోర్‌వెల్స్ వేసాము. అలాగే చెక్‌డామ్స్‌గానీ, లేక సర్క్యులేషన్ ట్యాంక్సుగాని 1982 – 85 సం॥ రాల వరకూ మనరాష్ట్రంలో ఎక్కడాకూడా ఏమీ చేయని విషయం వారి దృష్టికి తీసుకు వస్తున్నాను. టి. డి. డి. వచ్చిన దగ్గర నుంచీ 26.149 చెక్‌డామ్స్‌గాని. సర్క్యులేషన్ ట్యాంక్స్‌గానీ కట్టడం జరిగింది. పంప్‌సెట్స్‌గురించి ఆలోచిస్తే నర్సిరెడ్డిగారు మాట్లా డుతూ టి. డి. పి. వచ్చిన తరువాత మొత్తం అంతా కలసినా 6 లక్షల అగ్రికల్చర్ పంప్‌సెట్స్‌కూడా ఇవ్వలేదని చెప్పారు. అది కరక్టుకాదు. అప్పటి కాంగ్రెసు ప్రభుత్వం 53,86,000 పంప్‌సెట్స్ ఇస్తే. ఈ 5 సంవత్సరాలలో టి. డి. పి. వచ్చిన తరువాత 4.09 లక్షల పంప్‌సెట్స్ అగ్రికల్చర్‌కు ఇవ్వడం జరిగింది. అంతేగాక టి. డి. పి. వచ్చిన తరువాత చిత్తశుద్ధితో ఇరిగేషన్ డెవలప్‌చేయాలని తెలుగు గంగ ప్రాజెక్టు తీసు కొంటే, ఆరోజున ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీగారు ఉన్నప్పుడు ముడు

వెళ్ళి స్వయంగా చూశాను. కనుక ఔన్నెల్ కాక డీప్‌కట్‌చేయాలి. కాబట్టి డిలేకావచ్చు. కాస్ట్‌కూడా ఎక్కువ కావచ్చు. దాదాపు 2 కోట్ల రూపాయలు ఎక్కువ అవుతుందని అంచనావేయడం జరిగింది. ఈరోజు విశాఖ స్టీల్ ప్లాంటుకు 9 ఎమ్. జి. డి. వాటర్ కావలసివుంటే మేము 16 ఎమ్. టి. డి. సప్లయిచేసే పొజిషన్‌లో వున్నాము 16 ఎమ్. జి. డి. వాటర్‌ను వాడుకునే కెపాసిటిలో స్టీల్ ప్లాంట్‌లేదు. వారు వచ్చే మార్చి నెలకు 40 ఎమ్. జి. డి. వాడుకోదలిస్తే అంతలోపుగా ఈ కార్యక్రమాన్ని పూర్తిచేస్తామనే ధీమా మనకు వుంది. అలోపు తప్పక పూర్తిచేస్తాము. సొరంగం కూలిపోలేదు. సొరంగం త్రవ్వవలసిన ప్రదేశంలో బొక్కలుపడ్డాయి అని మనవిచేశాను. డీప్‌కట్ కాబట్టి రు. 2.60 కోట్ల వరకూ ఖర్చు అవుతుంది అది ప్రభుత్వం భరిస్తుంది.

మిస్టర్ స్పీకర్:— ఈ రోజు కావలసివ కాల్ఎటెన్షన్స్ రేపు రూల్ 304 క్రింద తీసుకునే వాటికంటే ముందుగా తీసుకుంటాను. టీ విరామం కొరకు సభను కొద్దిసేపు వాయిదా వేస్తున్నాను.

(సభ ఉదయం గం. 11-26 నిమిషాలకు టీ విరామం కొరకు వాయిదా పడినది.)

సభ తిరిగి ఉదయం 11-40 గంటలను సమావేశమైనది

(ఉప సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## సభా సమక్షమునందు వుంచిన పత్రములు

Mr. Deputy Speaker : All the papers to be laid on the Table are deemed to have been laid on the Table of the House.

Andhra Pradesh Government Lands and Buildings (Termination of leases) Rules, 1986 and amendments to those rules issued in G. O. Ms. No. 384, TR&B dt. 18-8-1986 etc.

1. Copies of the Andhra Pradesh Government Lands and Buildings (Termination of leases) Rules, 1986 and amendments to those rules issued in G.O Ms. No. 384, TR & B, dt, 18-8-1986 and G. O. Ms. No. 480. TR & B dt, 11-11-1986 as required under section 12 of the Andhra Pradesh Government Lands and Buildings (Termination of Leases) Act, 1986.

Annual Accounts and Audit Report of the Andhra Pradesh Agricultural University for the year 1983-84

2. A copy of the Annual Accounts and Audit Report of the Andhra Pradesh Agricultural University for the year 1983-84. as required under section 37 (2) of the Andhra Pradesh Agricultural University Act, 1963.

27th Annual Report of Tungabhadra Steel Products Limited for the year 1986-87.

3. A copy of the 27th Annual Report of Thungabhadra Steel Products Limited for the year 1986-87 together with the Auditors Report thereon, as required under section 619-A (2) of the Indian Companies Act, 1956.

50th Annual Report on the working and affairs of the Nizam Sugar Factory Limited for the year ended 30th September. 1987.

4. A copy of the 50th Annual Report on the working and affairs of the Nizam Sugur Factory Limited for the year ended 30th September. 1987 and the Audit Report with the comments of the Comptrollers and Auditor General of India, in compliance with section 619 (A) of the Indian Companies Act, 1956.

1988-89 సం. నకు వార్షిక ఆదాయవ్యయ పట్టిక (బడ్జెటు)

1988 - 89 సం. నకు గ్రాంట్ల కొరకు అభ్యర్థన.

XLVIII – పౌరసరఫరాల పరిపాలన

XXXI – వ్యవసాయం

XXXV – సహకారం

XXXIV – అడవులు

XXXII – పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి

XXXIII – మత్స్య పరిశ్రమ.

Mr. Deputy Speaker: I now request the hon'ble Chief Minister to move the Demand.

The Deputy Minister for Civil Supplies (Sri M. Gopala Krishna):-

Sir, on behalf of the Chief Minister I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 563.94,26,700 under Demand No. XLVIII-Civil Supplies Administration.

The Minister for Agriculture and Legislative Affairs (Sri V. Nageswara Rao) :-

Sir I beg to move :

,That the Government be granted a sum not exceeding Rs. 94,75,64,000 under Demand No. XXXI -Agriculture."

The Minister for Co-operation (Sri N. Yethiraja Rao) :

"That the Government be granted a sum not exceeding Rs. 68,49,40,000 under Demand No. XXXV - Co-operation."

The Minister for Forests (Sri G. Muddukrishnama Naidu) :

"That the Government be granted a sum not exceeding Rs. 45.78,96,000 under Demand No. XXXIV - Forests."

The Minister for Annual Husbandry and Fishnries (Sri Reddy Satyanarayana) :

"That the Government be granted a sum not exceeding Rs. 49,92,59,000 under Demand No. XXXII - Animal Ausbandry and Dairy Development."

"That the Government be granted a sum not exceeding Rs. 14,66.53,600 under Demand No. XXXIII - Fisheries."

Mr. Deputy Speaker : Demands moved. Now the members may move their cut motions.

Demand No. XXXI Agricuture Rs. 94.75.64,000/-

Sri A. Dharma Rao

Sir I beg to move

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

Government's failure to help the cotton growers of Prakasam and Guntur Districts, who suffered grave losses and resorted even to suicides

Sri Ch. Vidyasagar Rao

Sir I beg to move

To reduce the allotment of Rs. 94 75.64,000/- for Agricuiture by Rs. 100/-

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ రైతులకు మేలురకం విత్తనాలు సరఫరా చేయడంలో విఫలమైనందుకు నిరసనగా

Sri R. Changa Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 94,75,64.000/- for Agricultere by Rs. 100/-

Government's failure to control the adulteration in Pesticides, Fertilisers and Seeds sold to the ryots.

Sri R. Chenga Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

Imposition of the Karshaka Parishad to moddle with the agriculture.

Sri N. Indrasena Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agricultture by Rs. 100/-

గ్రౌండునెట్ ఆయిల్ మిల్లర్స్ పైన అధిక ధరలకు విధించిన ప్రభుత్వ నిభందనకు నిరసనగా

Sri C. Vittal Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

వ్యవసాయశాఖకు కేటాయించిన అత్యధిక నిధులు రాష్ట్ర కర్షక పరిషత్తు ఇచ్చినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rr. 100/-

మెదక్ జిల్లా కోలన్‌చెర్వు మండల కేంద్రములో రసాయనిక ఎరువుల లైసెన్సు దారుడు 20,20 పాస్పేట్ మరియు యూరియా నిర్ణయించిన రేట్‌కన్నా అదనంగా రు. 30 నుండి రు. 40 లు వరకు విక్రయించినప్పటికన్నా వ్యవసాయశాఖాధికారులు సకాలములో అరికట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

రాష్ట్రములో వ్యవసాయశాఖ పరిపాలన అధికారములు రాష్ట్ర కర్షక పరిషత్తుకు దక్కలు పరిచినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 94.75,64,000/- for Agriculture by Rs. 100/-

మెదక్ జిల్లాలో దౌల్తాబాదు.హతిమార్, నర్సాపూర్, శివంపేట, జిన్నారము మొదలగు గ్రామాదులలో రసాయన ఎరువులు 20.20 పాసుపేట్ మరియు యూరియా విపరీతమైన ధరలుపెంచి రసాయన ఎరువులు లైసెన్స్ దారులు రైతులకు విక్రయించుతూ వుంటే వ్యవసాయశాఖ అధికారులు అరికట్టుటలో విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 94,75,64,000l- for Agriculture by Rs. 100/-

రైతులకు విత్తనాలు సప్లయి చేయటంలో సంపూర్ణంగా విఫలమైనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 94.75,64,000/- for Agriculture by Rs. 100/-

మెదక్ జిల్లాలో రసాయన ఎరువులు విక్రయించే వ్యాపారులు రసాయన ఎరువులు నిర్ణయించిన ధరలకన్న విపరీతంగా ధరలు పెంచి బహిరంగంగా విక్రయించుతు ఉంటే అధికారులు సకాలములో అరికట్టనందున నిరసనగా

To reduce the allotment of Rs. 94,75,64 000/- for Agriculture by 100/-

రాష్ట్రములో రసాయన ఎరువులు విత్తనాలు కల్తీ నిరోధక చర్యలు అరికట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

రైతుల ఉత్పత్తి చేసే నిత్యవసర వస్తువులకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించుటములో విఫలమైనందులకు నిరసనగా

To reducc the allotment of Rs. 94.75,64,000/- for Agriculture by Rs. 100/-

పత్తి రైతులకు అనుగుణంగా గిట్టుబాటు ధర కల్పించుటంలో విఫలమైనందుకు నిరసనగా.

Sri N. Indrasena Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

సరియైనటువంటి చెరకు, ప్రత్తికి సరియైన ధర కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

రైతులకు ఋణ విముక్తులను చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agricurure by Rs. 100/-

రైతులు ఋణాలు కట్టలేదని చిత్తూరు జిల్లాలో జైలుకు పంపినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

రాష్ట్రంలోని కల్తీ మందులను నిరోధించి, బాధ్యులను శిక్షించలేనందుకు నిరసనగా.

Dr. R. Ravindranath Reddy

Sir I beg to move

To reduce the allorment of Rs. 94,75,64, 000/- for Agriculture by Rs. 100/-

అలంపూర్ నియోజకవర్గములో 1987_88 రబీ పంట నాశనమైన కూడా క్రాప్ ఇన్స్యూరెన్సు చెల్లించనందువల్ల నిరసనగా.

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

అలంపూర్ X రోడ్‌లో మార్కెట్ యార్డ్ నిర్మాణము చేయనందుకు నిరసనగా.

Sri D Chinna Mallaiah

Sir I beg to move

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agricuiture by Rs. 100/-

కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలు సరఫరా చేసినవారిపై తగుచర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 94,75,64,000/- for Agriculture by Rs. 100/-

రైతు నేస్తం ప్రోగ్రాము పేరుతో కొన్నిమండలాలను వెనుకబడిన వాటికి నిస్పృహ కారం చేసినందుకు నిరసనగా.

Demand No. XXXII Animal Husbandry & Dairy Development Rs. 49,92,59,000/-

Sri M V. Mysoora Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 49,92,59,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

For increasing the sale price of the milk by the Dairies.

Sri A. Narendra

Sir I beg to move

To reduce the allotment of Rs. 49,92,59,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

డైరి డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో కోట్లకొలది రూ. 11 నష్టం వస్తున్నా ప్రభుత్వం ఏ రకమైనటువంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 49,92,59,000/- for Aaimal Husbandry and Dairy Development by Rs. 100/-

ఎపిడిడిసిలో జరుగుతున్న అవినీతిని, లంచగొండితనాన్ని వెలికి తీయలేనందులకు నిరసనగా.

Sri D. China Mallaiah

To reduce the allotment of Rs. 49,92,59,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఆర్. ఎల్, యూనిట్ సెంటర్ ఏర్పడి 12 సంవత్సరములు గడిచినా సెమన్ నిల్వచేయలేకపోవుచున్నందుకు అదే విధంగా అప్‌గ్రేడ్ చేయలేనందుకు నిరసనగా.

Sri D. Chinna Mollaiah

Sir I beg to move

To reduce the allotment of 'Rs. 49,92,59,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

నవాబుపేట, రేకొండ, జంగపల్లి, బస్మాపురం, రామవరం, అక్షన్నపేట గ్రామాలలో వెటర్నరీ సబ్ సెంటర్సు ఏర్పాటు చేయలేందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 49,92,59,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

పాలధర పెంచి పాలలో ఫ్యాట్ తగ్గించినందుకు నిరసనగా.

Demand No, XXXIII Fisheries Rs. 14,66,53,600/-

Sri M. V. Mysoora Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 14,66,53.600/- for Fisheries by Rs. 100/-

Failure to provide fishing and security facilities.

Dr. R. Ravindranath Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 14,66.53,600/- for Fisheries by Rs. 100/-

అలంపూర్ X రోడ్స్ ఫిష్ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri D. China Mallaiah

Sir I beg to move

To reduce the allotment of Rs. 14,66,53,600/- for Fisheries by Rs 100/-

చిన్నకారు సన్నకారు హరిజన గిరిజన రైతులకు చేపల పెంపకముపై కేటాయించి అభివృద్ధి చేయలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 14,66,53,600/- Fisheries by Rs. 100/-

చేపల చెరువులను ఆ వృత్తిదారుల సొసైటీల ద్వారా యివ్వక పెద్ద చెరువులను వేలముపేసే పద్ధతికి నిరసనగా.

To reduee the allotment of Rs. 14,66,53,600/- for Fisheries by Rs. 100/-

చేపల వృత్తిదారుల పిల్లలకు తెలంగాణా ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలలు నిర్మించబడనందుకు నిరసనగా.

Demand No. XXXIV	Forests	Rs. 45,78,96,000/-

Dr. Y. S. Rajasekhar Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 45,78,96,000/- for Forests by Rs. 100/-

Failure to stop smuggling at Giddalur Tackwood, Sandle Wood, Gum.

Sri A. Narendra

Sir I beg to move.

To reduce the allotment of Rs. 45,78,96,000/- for Forests by Rs: 100/-

మహానాడులో ఫారెస్టు డిపార్టుమెంటు యంత్రాంగం పూర్తిగా దుర్వినియోగము చేయడమే కాకుండా మహానాడులో మిని జులాజికల్ పార్క్‌ను పెట్టినందుకు నిరసనగా.

Sri D. Chinna Mallaiah

Sir I beg to move

To reduce the allotment of Rs. 45,78,96.000/- for Forests by Rs. 100/-

అదిలాబాదు అడవులలో జిన్నారం ప్రాంతంలో అడవిని నరికి దొంగకల్ప రవాణా విపరీతముగా జరుగుతున్న దానిని అరికట్టలేనందుకు ఆదేవిధముగా అనేక వందల చెట్లు నరికి వేయబడి, పడిపోయి చీలిపోవుచున్నా వాటిని ఉపయోగములోకి తేనందుకు నిరసనగా.

Demand No, XXXV	Co-operation	Rs. 68,49,40,000/-

Sri M. Baga Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

Appointment of MDs of Co-operative Sugar Factories on contract basis with caste- based motives by the Government.

Sri R. Chenga Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

Government's failure to curb large-scale enrolment of bogus member-ship in the Primary Agricultural Co-operative Credit Societies in the State.

Sri G. Pratap Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 68.49,40,000/- for Co-operation by Rs. 100/-

Failure to conduct Elections of Single Window of Bestavaripeta, Galjeragulla. Ardhaveedu of Prakasam Disttict.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

Misuse of Kurnool District Co-operative Central Bank Vehicles and Funds on Binami at Bachopalli, R. Krishnapuram Single Window by Chairman Central Bank.

Sri A. Dharma Rao

Sir I beg to move

To reduce the allotment of Rs, 68,49,40,000/- for Co-operal tion by Rs. 100-/

Discriminatory treatment of ryots and Societies on political considerations,

Sri C Vittal Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా సిరిపురము సహకార సంఘ మాజీ అధ్యక్షులు సొసైటీ డబ్బులు అన్యాక్రాంత పరపతి పొంది వేల డబ్బు కాజేసినప్పటికిని ఇంతవరకు అపహరించిన డబ్బులు రాబట్టటానికి క్రిమినల్ కేసులు పెట్టి అరెస్టు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా హతినూర్ సహకార సంఘ అధ్యక్షుడు ఇతరుల పేర్లతో రు. 50 వేల అపహరించినప్పటికిని విచారణ జరిగినప్పటికిని ఇంతవరకు కఠినమైన క్రిమినల్ కేసెస్ పెట్టి అరెస్టు చేయటములో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs- 100/-

మెదక్ జిల్లా బోడపట సహకార సంఘ మాజీ అధ్యక్షులు విపరీతమైన అవకతవకలు సొసైటీ డబ్బులు కాజేసినప్పటికి ఇంతవరకు కఠినమైన చర్యలు తీసుకొనుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

రాష్ట్రంలో సహకార సంఘముల ద్వారా న్యూ మెంబరులకు సరిపడు పరపతి కేటాయించటములో అందించటములో సంపూర్ణముగా విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

ప్రకాశం మరియు ఇతర పరిసర జిల్లాలలో ఆత్మహత్య గురియైన ప్రత్తి రైతుల కుటుంబాలకు సహకార సంఘముల ఇతర ఆర్థిక సంస్థల ద్వారా పొందిన పరపతి మాఫీ చేయడములో సంపూర్ణముగా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49.40,000/- for Co-ope. tion by Rs. 100/-

రాష్ట్రములో పెద్దఎత్తున అవసరమైన సహకార సంఘములకు పరపతి కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వము విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68.49,40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా దౌల్తాబాదు సహకార సంఘము మాజీ అధ్యక్షులు అన్యాక్రాంత పరపతి అపహరించినప్పటికిని చర్యలు తీసుకొనుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా సోమక్కపేట సహకారసంఘ మాజీ అధ్యక్షులు అవినీతి అపహరణ జరిగిన సందర్భంలో విచారణలో అపహరించిన డబ్బులు రాబట్టుకోడానికి జాప్యము జరుగుతున్నందు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా సోమక్కపేట సహకారసంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, అవినీతి పక్షపాతము, అన్యాక్రాంత పరపతి పొందుతూ అధికార దుర్వినియోగము చేయుచున్నప్పటికినీ ఇంతవరకు విచారణ జరగరపోవుటవల్ల చర్యలు తీసుకొననందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40.000/- for Co-opration by Rs. 100/-

మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రము, సహకార సంఘము మాజీ అధ్యక్షులు రైతులవద్ద పరపతి బాదితుని డబ్బులు తీసుకొని రశీదులు యిచ్చి తీసుకున్న డబ్బులు బ్యాంకులో చెల్లించనందుకు వెంటనే చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49.40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్‌జిల్లా శివంపేట మండల సహకార సంఘములో రైతులు చెల్లించినడబ్బులు క్రెడిట్ జమా చేయకుండా వేల డబ్బులు కాజేసినప్పటికిని అధికారులు మౌనం వహించి నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా కౌడిపల్లి రెవెన్యూమండల కేంద్రము సహకార సంఘము (మహమ్మద్ నగరము) కు ఎన్నికలు జరిపించడంలో తీవ్రమైన జాప్యము జరుగు తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. ,68,49, 40,000/- for Co-operation by 100/-

రాష్ట్రములో ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘముల లక్ష్యము, ధ్యేయము విధానమును అతిక్రమించి బోగస్ సభ్యత్వము ప్రోత్సహించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

రాష్ట్రములో సింగింల్‌విండో ప్రాధమిక వ్యవసాయము సహకారసంఘ ఎన్నికల నిర్వహణలో అవినీతి అధికార దుర్వినియోగము ఉపయోగించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operasion by Rs. 100/-

రాష్ట్రములో సహకార సంఘములు రైతులకు అవసరమైన విత్తనములు అదించ డములో సంపూర్ణముగా విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49.40,000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లా చినచింతకుంట సహకార సంఘములో తీవ్రమైన అవినీతి అవకతవకలు పరిపాలన దుర్వినియోగముకు గురిఅవుతున్న వాటిని అరికట్టుటలో సంపూర్ణముగా విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వము జిల్లా మార్కెటింగ్ సొసైటీస్ అవినీతి దుర్వినియోగము అపహరణము, అధికార దుర్వినియోగము పాలుపడిన మాజీ అధ్యక్షులు, అధికారులు, అనధికారులు వేసిన హౌస్ కమిటీ నిర్ణాయకూలమైన రాష్ట్ర ప్రభుత్వము ఇంతవరకు ఏమి చర్యలు తీసుకొననందుకు తీవ్రమైన నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40, 000/- for Co-operation by Rs. 100/-

మెదక్ జిల్లాలో జిన్నారము మండల పరిధితో వాపిలాల, గుమ్మడదలా, సోలక్ పల్లి సహకార సంఘములు సింగిల్‌విండో పునర్‌నిర్మాణము చేయుటలో, ఎన్నికలు జరిపించుటలో తీవ్రమైన జాప్యము జరిగినందుకు నిరసనగా.

Sri A. Narendra

Sir I beg to move

To reduce the allotment of Rs. 68,49,40.000/- for Coperation by Rs. 100/-

సింగిల్‌విండో క్రింద ఫార్మర్స్‌కు సహాయం చేస్తున్నట్లుగా నాన్ అగ్రికల్చరిస్ట్‌కు కూడా సహాయం అందచేయనందులకు.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

ప్రాథమిక సహకార పరపతి సంఘాల ఎన్నికలు జరపాలనే నిశ్చయం కాగానే బూటకపు సభ్యత్వాన్ని అరికట్టనందులకు.

Sri N. Indrasena Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-opetion by Rs. 100/-

కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జరుగుతున్న అవకతవకలకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-opetion by Rs. 100/-

ప్రభుత్వ సహకార రంగంలోని చక్కెర ఫ్యాక్టరీలను చిన్నచూపుచూస్తూ, ప్రయివేటు ఫ్యాక్టరీలను ప్రభుత్వం ప్రోత్సహిస్తునందుకు నిరసనగా.

Sri D. Chinna Mallaiah

Sir I beg to move

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

గండిపల్లి, అక్కన్నపేట, రామవరం, బస్వాపురం గ్రామాలలోని లంబాడీల రైతులు తీసుకోబడిన కో ఆపరేటివ్ అప్పుల వడ్డీకి, వడ్డీలను రద్దు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

శ్రీ వెంకటేశ్వర హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ జూబిలీ హిల్స్, హైదరాబాదులో క్లియరెన్స్ వుండి ఇండ్లు నిర్మించుకున్నవారికి అర్బన్‌సీలింగ్ ఖార్టీ పర్మిషన్ యివ్వకుండా ఆపి లోన్‌కు పోయిన వారిని లోన్ దొరకకుండా ఆపినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 68,49,40,000/- for Co-operation by Rs. 100/-

పింగింల్‌విండో ఏర్పరచేటప్పుడు భూమిలేని వారికికూడా అప్పులు దొరుకగలవని ప్రకటించి, సభ్యులు చేరిన తర్వాత భూమి లేని వారికి, క్రొత్తవారికి అప్పులు యిప్పించనందుకు నిరసనగా.

Demand No, XLVIII Civil Supplies Administrarion Rs. 563,94,26,700/-

Sri M. Baga Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Administration by Rs. 100/-

Rice prices have been increased from Rs. 2-65 to Rs. 3-50 per K. G. on Yellow Cards in the Corporation Areas of Hyderabad, Visakhapatnam and Vijayawada.

Sri A. Dharma Rao

Sir I beg to move

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Administration by Rs. 100/-

Resenting the change of Rules made for enrolling partisan appointment of Fair Price Shops dealers.

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Admiaistration by Rs. 100/-

Abnormal rice in prices of all food materials.

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Administration by Rs. 100/-

Failure to supply rice in Cities on Yellow Cards.

Sri N. Indrasena Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Administration by Rs. 100/-

రెండు రూపాయలకు కిలో బియ్యం కోటా తగ్గించి సగానికి సగం మాత్రమే సప్లై చేయటానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 563,94.26,700,- for Civil Supplies Administration by Rs. 100/-

ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్స్‌ని అపాయింట్ చేయుటంలో గత్తాదిపత్యాన్ని చేతిలో పెట్టుకోవటానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 563,94.26,700/- for Civil Supplies Administration by Rs. 100/-

పసుపు పచ్చ కార్డుపై బియ్యం కిలో రూ. 2-65 నుండి రూ. 3-50 కి పెంచినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Administration by Rs. 100/-

ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల ద్వారా అనేక రైసు మిల్లులు మూతపడినందుకు నిరసనగా.

Sri A. Narendra

Sir Ibeg to move.

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Administration by Rs: 100/-

పచ్చకార్డులు తగ్గిస్తున్నందులకు యివ్వవలసిన వాండ్లకు యింక యివ్వడంలో విఫలమైనందులకు.

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Sapplies Administration by Rs. 100/-

ఫెయిర్ ప్రైస్‌షాప్ డీలర్స్ అక్రమంగా బ్లాక్‌మార్కెట్ చేస్తున్నా అరికట్టడంలో విఫలమైనందులకు.

Sri Baddan Bal Reddy

Sir I beg to move

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civi. Supplies Administration by Rs. 100/-

పసుపు పచ్చ కార్డులపైన కిలో బియ్యం రూ. 2-65 ల నుండి రూ. 3-50 లకు కిలో బియ్యం ధర పెంచిన సందర్భములో నిరసన తెల్పుచున్నాము.

Sri D. China Mallaiah

Sir I beg to move

To reduce the allotment of Rs. 563,94,26,700/- for Civil Supplies Administration by Rs. 100/-

పౌర సరఫరాలో జరుగుతున్న అవినీతిని అరికట్టలేనందుకు అదేవిధంగా పరిపాలనా భాగములో మంత్రులు జిల్లా కలెక్టర్ల నిర్ణయాలకు విరుద్ధముగా స్టే యిచ్చే అధికారము కల్గించినందుకు నిరసనగా.

Mr. Deputy Speaker : Cut motions are moved.

Mr. Deputy Speaker : Now the Minister for Power will make a Statement.

# విద్యుచ్ఛక్తి శాఖామంత్రి చేసిన ప్రకటన :

## —రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి గురించి

శ్రీ ఎన్. రాజిరెడ్డి :— రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితిని గురించి గౌరవ ముఖ్య మంత్రిగారు 29—7—1988వ తేదీన ఈసభలో వివరణ యిచ్చారు. కృష్ణానదీ పరివాహిక ప్రాంతంలోకి నీరుబాగా వచ్చినందువల్ల రాష్ట్రంలో విద్యుచ్ఛక్తిని మామూలుగా సరఫరా చేసేందుకు చర్య తీసుకోవలసిందని ఆనాటి వివరణలో గౌ॥ ముఖ్యమంత్రిగారు రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి సూచించిన విషయం సభ్యులకు విదితమే. తదనుసారం, ఆంధ్ర ప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలి, పారిశ్రామిక వేత్తలతో సంప్రదించి, 29_7_1988 తేదీ నుండి విద్యుత్ కోతను చాలా వరకు సవరించింది. అంటే ఒక మెగావోల్టు ఆంపియర్ అంతకు పైబడి గరిష్ట డిమాండ్‌కు ఒప్పందం గల హెచ్. టి. వినియోగదారుల విషయంలో డిమాండు మీద 15 శాతం, విద్యుచ్ఛక్తి మీద 25 శాతం కోతను, ఒక మెగావోల్టు ఆంపియర్ కంటే తక్కువ డిమాండుకు ఒప్పందం గల వినియోగదారుల విషయంలో డిమాండు మీద కోత లేకుండా విద్యుచ్ఛక్తి రిజర్వాయర్లలోకి పుష్కలంగా నీరు వచ్చి ఈ రెండు రిజర్వాయర్లు పూర్తి స్థాయి మేరకు నిండుతున్నాయని గౌరవ సభ్యులకు తెలియచేయడానికి ఎంతగానో సంతోషిస్తున్నాను.వివిధ రిజర్వాయర్ల నీటి మట్టాలు ఈ రోజు ఇలా ఉన్నాయి.

| రిజర్వాయరు | పూర్తిమట్టం | ఈనాటి మట్టం | 29_7_88 తేదీనాటి నీటి మట్టం |
|---|---|---|---|
| శ్రీశైలం | 885 | 880.6 (3.8 లక్షల క్యూసెక్కుల మిగుల నీరు ప్రవహిస్తున్నది) | 867.4 |
| నాగార్జున సాగరు | 590 | 574.7 (75 వేల క్యూసెక్కుల మిగుల నీరు ప్రవహిస్తున్నది) | 524.9 |
| తుంగభద్ర ఆనకట్ట | 1633 | 1631.7 | 1619.0 |
| పోచంపాడు | 1091 | 1085.00 | 1085.00 |
| బలిమెల | 1516 | 1453.5 | 1439.8 |
| జాలాపుట్ | 2750 | 2710.5 | 2698.2 |

శ్రీశైలంలోని మొత్తం 7 జనరేటర్లను పూర్తి సామర్థ్యం మేరకు పనిచేయించడం ద్వారా అక్కడ విద్యుదుత్పాదన రోజుకు సుమారు 17 మిలియను యూనిట్లకు పెరిగింది. నాగార్జునసాగరు విద్యుత్ ఉత్పాదక కేంద్రంలో (పవర్ హౌస్‌లో) మొత్తం 810 మెగా వాట్లు సామర్థ్యం గల 8 యూనిట్లను, నాగార్జున సాగరు కుడి కాలువ విద్యుత్ ఉత్పాదక కేంద్రంలో ఒక్కొక్కటి 30 మెగావాట్ల సామర్థ్యంగల రెండు యూనిట్లను వాటి పూర్తి సామర్థ్యం మేరకు పని చేయించడం జరుగుతున్నది.

పై పరిస్థితుల దృష్ట్యా, రాష్ట్రంలో అన్ని కేటగిరీలకు చెందిన వినియోగదారులపై విద్యుత్ కోతను వెంటనే ఎత్తి వేయవలసిందిగా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మండలికి సూచిస్తున్నది. అంతేకాక, 1988 అక్టోబరు ఆఖరున విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితిని మరొకసారి సమీక్షించి రాష్ట్రంలోని అన్ని కేటగిరీలకు చెందిన వినియోగదారు లందరికి విద్యుచ్ఛక్తిని సంతృప్తికరంగా సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలను తీసుకొనవలసిందిగా ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలికి సూచించడమైనది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి స్టేట్‌మెంటులో మిగులు నీరు
ఉ॥ అని అన్నారు అంటే ప్రాజెక్టు డామ్స్ పూర్తిగా నిండిన తరువాత ఎక్కువై క్రిందకు
11-50 పోతే మిగులు నీరు క్రింద మేము ఊహించుకున్నాము. ఇప్పుడు లెవెల్సు ఇంకా పూర్తి కాలేదు. మిగులు నీరు అని చెబుతున్నారు. దాని అర్థం ఏమిటి ?

శ్రీ ఎన్. రాజిరెడ్డి : శ్రీశైలం నీటిమట్టం 880.6 వరకు ఉంచాము. 5 అడుగులు ఎప్పుడైనా అనుకోకుండా ఫ్లడ్సు వస్తే ఆపడానికి సాధ్యం కాదని ఆ విధంగా చేసాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : సముద్రములోకి వదలివేస్తున్నారా ?

శ్రీ ఎన్, రాజిరెడ్డి : అక్కడనుంచి నాగార్జునసాగర్‌కు వదులుతున్నాము.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : శ్రీశైలంనుంచి నాగార్జునసాగర్‌లో కూడా దాదాపు నీటిమట్టం పూర్తికావస్తున్నది. ఫ్లడ్సు వస్తే ఏమైనా ప్రమాదం వస్తుందని అక్కడినుంచి ఈవేళటినుంచి వదలడం జరుగుతుంది.

It will go to Prakasam barriage and from there it will enter the sea.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఎప్పుడైనా ఎలక్ట్రిసిటీ విషయం వచ్చినప్పుడు మెగావాట్సులో ఇమ్మని ఇంతకుముందు కూడా చెప్పాము. ఒకటి మెగావాట్సులో ఇచ్చారు. ఇంకొకటి యూనిట్సులో ఇచ్చారు. ఇకముందు అయినా ఆ రకంగా కాకుండా మెగావాట్లలో ఇస్తే మాకు అర్థం అవుతుంది. దాని కెపాసిటీ మెగావాట్లలో చెప్పారు. జనరేషను యూనిట్సులో చెప్పారు. ఇకముందు ఆ రకంగా కాకుండా చూడండి.

# 1988–89 సం.నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)

1988 – 99 సం.నకు గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ.

XLV – శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన పరిసరాలు.
XXXVII – నీటి పారుదల.
XXXVIII – చిన్ననీటి పారుదల.
XXXIX – విద్యుచ్ఛక్తి అభివృద్ధి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:– అధ్యక్షా, ఇరిగేషను. పవర్‌కు సంబంధించినటువంటి డిమాండ్సు ఈ సభలో ఉంచారు. ప్రభుత్వం జీరో బేస్డు బడ్జెటు చెబుతున్నారు. ఈహౌసులో సమర్పించినటువంటి ఈ బడ్జెటు డిమాండ్సు కాకుండా మేము ఎప్పటికప్పుడు దీనిని రెప్యూచేసి మాకు ఇష్టం వచ్చినటువంటి ప్లేస్‌లో ఇష్టం వచ్చినటువంటి ప్రోజెక్టుకు ఈడబ్బు డైవర్టుచేసి ఖర్చు పెట్టుకునేటటువంటి పద్ధతిని జీరో బేస్డు బడ్జెటు అని ఈ ప్రభుత్వంవారు చెబుతున్నారు. ఈ ప్రభుత్వంవారు ఈరోజున ఇక్కడ సబ్‌మిట్‌చేసిన ఈ బడ్జెట్‌కు ఒక పవిత్రత అంటూ లేదు. ఈ బడ్జెటును, ఈ బడ్జెటు డిమాండ్సును ఈ ప్రభుత్వం జీరో బేస్డు బడ్జెటు అనే పేరుమీద అపవిత్రం చేస్తున్నారని, ఈ డాక్యుమెంటుకుకూడా ఒక అపవిత్రత తీసుకొని వస్తున్నారని మనవి చేస్తున్నాను. ప్రోజెక్టు కేటాయింపులు చూస్తే చాలా బ్రహ్మాండంగా కనిపిస్తునాయి. చివరకు ఖర్చుపెట్టింది ఎంతఅంటే చాలా తక్కువగా ఉంటున్నది. చాలా స్థలాలలో సున్న క్రిందనో లేకపోతే చాలా మీగర్ అమౌంట్స్ ఖర్చుపెట్టి మేజర్ అమౌంట్సు డైవర్టు చేస్తున్నారు. అంటే అంచనాలు ఆకాశంలో, నిధులు పాతాళంలో ఉన్నాయి. ఆరకంగా చేస్తే ఈరాష్ట్ర ప్రగతిముందుకు జరగదని తమద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఈ ప్రాజెక్టు విషయంలో మనం ప్రతిసారీ కేంద్రప్రభుత్వాన్ని నిందిస్తున్నాము. అలాగే కేంద్ర ప్రభుత్వంవారుకూడా ఈ రాష్ట్రం విషయంలో సవితితల్లి ప్రేమ చూపిస్తున్నాన్నారని అనడంలో ఎటువంటి సందేహంలేదు. కేంద్రప్రభుత్వం మనకు క్లియర్ చేయవలసిన ప్రోజెక్టును ఏ మాత్రం క్లియర్ చేయకుండా యేవో చిన్న చిన్న క్వరీలుచేసి వాపస్ పంపించడం తప్పు వారుఏమీచేయడంలేదు. మనం పంపించినటువలటి విధంగానే మిగిలిన రాష్ట్రాలు పంపిస్తే వారికి క్లియరెన్సు ఇస్తున్నారు. మనకు మాత్రం ఇవ్వడం లేదు. ఉదాహరణకు విదేశీ ద్రవ్యం విషయంలో మనోలి ప్రోజెక్టుకు 85 లక్షలు విడుదల చేసినటువంటి కేంద్రప్రభుత్వం మన శ్రీశైలం లెఫ్ట్‌కెనాలుకు 45 లక్షలు విడుదల చేయాలని అంటే దానికి అబ్జక్షను చేసింది. కేవలం ఈరకమైన వివక్షణ ఎందుకని చేసిందని అడుగుతున్నాను. ఇక్కడ ప్రతిపక్షం అధికారంలో ఉంది కనుక ఈ రకంగా పతాయిస్తాము. ఇబ్బందుపాలు చేస్తామనే యాటిట్యూడ్ కేంద్రప్రభుత్వం చూపిస్తున్నదో అది సరైన పద్ధతికాదని నేను మనవి చేస్తున్నాను. ఫారెస్టు క్లియరెన్సు అడిగితే వారికి

అవసరం ఉన్నటువంటి ప్లేసెస్‌లో ఇస్తున్నారు కాని మనకు అవసరమైన ప్లేసెస్‌లో ఫారెస్టు అనే నెపంతో చెట్టు మొలవని ప్లేస్‌లోకూడా క్లియరెన్సు ఇవ్వడంలేదు. ఆ విధంగా కాలువలు త్రవ్వకుండా ఆపడంవల్ల ఈనాడు కొన్ని లక్షల ఏకరాలు సాగులోకి రాకుండా పోతున్నదని మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ మిత్రులు ఇక్కడ ఉన్నారు. వారు ఈ రాష్ట్రం కోసం కొద్దిగా అయినా ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, ఇది దురదృష్టకరమైన వాతావరణం. ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ కేంద్రం ఏమీ ఇవ్వడంలేదు, సవతితల్లి ప్రేమ చూపిస్తున్నదని చెబుతున్నారు. మేము స్పోర్టివ్‌గా నవ్వుకొంటూ కూర్చున్నాము. వారు అవిధంగా మాట్లాడడం బాగుండలేదు. ఈ బడ్జెటు బాపిరాజుది లేక శ్రీ బాగారెడ్డిగారిది అని భావించవచ్చు.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి:- వారు అ స్పిరిట్‌తో తీసుకున్నందుకు సంతోషం. వారుకూడా వారి లీడర్సును కన్విన్సుచేసి రాష్ట్రాభివృద్ధికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వంమీద వేయకుండా కేంద్రప్రభుత్వానికి కావలసిన టెక్నికల్ డాటా అంతా ఇచ్చి సమన్వయంతో మనకు రావలసిన ప్రాజెక్టులు తీసుకొని రావాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మనప్రక్కనఉన్న తమిళనాడు రాష్ట్రంలో— కేంద్రప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వం కలిసి ఎన్నికలలో పోటిచేసినా రెండు ప్రభుత్వాలు ఒక్కటిగాఉన్నా అక్కడున్నటువంటి ఇబ్బందుల విషయంలో సబ్సిడీ రైస్ విషయంలో ఇబ్బంది వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ యం. జి. రామచంద్రన్‌గారు ఈ బియ్యం సప్లయిచేస్తారా లేదా అని హంగర్ స్ట్రయిక్‌చేస్సి వారి కోటాను సంపాదించుకున్నారు. కేంద్ర ప్రభుత్వం మనకు రావలసిన ప్రాజెక్టులకు అడ్డుపడుతున్నది కనుక వాటికి అవసరమైతే మీరు హంగర్ స్ట్రయిక చేసి అయినా సంపాదించాలని, మీతో మేము అందరంకూడా ఉంటామని. ఈ రాష్ట్ర ప్రగతికోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో బ్రిటిష్‌వారి కాలంలో చిన్నచెరువులు, కుంటలు క్రింద 35 లక్షల ఎకరాల సాగుఉండేది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గత 40 సంవత్సరాలలో మనం ఇరిగేషనులోకి తీసుకొని వచ్చిన ల్యాండు 10 లక్షల ఎకరాలు మాత్రమే. పెద్ద స్కీమ్సు తీసుకోవాలి, మేజర్ ప్రాజెక్టుసు తీసుకోవాలని రష్యాను ఇమిటెట్ చేసాము. ఈనాడు రష్యాలో ఫుడ్ ప్రాబ్లెం సాల్వు కాలేదు. అక్కడ ప్రతీదానికి క్యూలు ఉన్నాయని మనం తెలుసుకోవాలి. మేజర్ ప్రాజెక్టుసు అనేవి మనకు రిజల్ట్సు సరైన టైములో ఇవ్వవు కనుక చిన్న చిన్న చెరువులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఇకముందు అ రకంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను, ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ చెరువులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇరిగేషన్‌కు మనం కేటాయిస్తున్న డబ్బు చూస్తే అన్నింటికన్నా చెరువులకు, కుంటలకు

తక్కువ కేటాయిస్తున్నామని మనవిచేస్తున్నాను. ఈరోజున మన రాష్ట్రంలో కుంటలు. చెరువులు చిన్నచిన్నవి ఎక్కువగా కనస్ట్రక్షనుచేస్తే ఇంకా 11 లక్షల ఎకరాలు సాగు లోకి తేవడానికి వీలుంది. 7వ పంచవర్ష ప్రణాళికలో మనం పెట్టుకున్న టార్గెట్ లక్ష 50 వేల ఏకరాలు అని మనవిచేస్తున్నాను. గత సంవత్సరంకన్నా ఈసంవత్సరం చిన్న నీటి వనరులకు డబ్బు తగ్గించారని మనవి చేస్తున్నాను. చిన్ననీటి వనరుల మంత్రి "500 కోట్ల రూపాయలు కావాలని ముఖ్యమంత్రిగారికి లెటరు వ్రాసాను. ముఖ్యమంత్రి గారికి చెప్పాను" అని చెబుతున్నారు.

ఈ బడ్జెట్‌లో చూసినట్లయితే వారు చెప్పినట్లుగా 500 కోట్ల రూపాయలు కాదు కదా ఏ మూలకు సరిపోనటువంటి డబ్బు కేటాయించారు. ఈ ప్రభుత్వం చిన్న చిన్న వనర్లు మీద ఖర్చు పెట్టినట్లయితే పోజిటివ్ రిజల్ట్సు వస్తాయి. పెద్ద పెద్ద ప్రాజెక్టుల నిర్మాణము చేపట్టి 20 సంవత్సరాలు, 30 సంవత్సరాలు వెయిట్ చేసే బదులు రెండు మూడు సంవత్సరాలలో రిజల్ట్సు వస్తాయి కాబట్టి చిన్న వనర్లు మీద ఎక్కువ ఖర్చు పెట్టాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. మైనరు ఇరిగేషను విషయంలో ఎక్కడెక్కడ ప్రాజెక్టులు అవసరం ఉందో దాని గురించి పరిశీలించేందుకు సపరేట్ ఇన్వెస్టిగేషను డిపార్టుమెంటు ఉంది. ముందు ఒక ప్రాజెక్టు గురించి సర్వే చేసిన తరువాత ఏ రెండు మూడు సంవత్సరాలలో దానిని టేక్ ఆఫ్ చేయాలంటే ఫీజబులిటీ లేదు, కాస్ట్ ఎక్కువ అయినదని అంటూ ఆ ప్రపోజలును కన్‌స్ట్రక్షను వారు చెత్తబుట్టలో పడవేస్తున్నారు. అట్లా గాకుండా ఇన్వెస్టిగేషను, కన్‌స్ట్రక్షను కలిపి వేసి ఏ ప్రాజెక్టు కడితె బెనిఫిటో, ఏది కాస్ట్ తక్కువో అని ఆలోచించకుండా కరువు ప్రాంతాలలో చిన్న చిన్న చెరువులను తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. చిన్న చిన్న చెరువుల గురించి యూరోపియన్ ఎకనమిక్ కమిటీ డబ్బులు యిస్తున్నారు. వారు యిచ్చి నటువంటి డబ్బు మన ప్రభుత్వము వారు ప్రపోర్సనేట్‌గా ఖర్చు పెట్టకపోవడం వలన వారు యిచ్చినటువంటి డబ్బు మురిగి పోతున్నది. మీరు మేము యిచ్చినటువంటి డబ్బు సకాలంలో ఖర్చు పెట్టక పోయినట్లయితే ఆ సొమ్మును తమిళనాడుకు ట్రాన్సుఫరు చేస్తామని కూడా యూరోపియన్ ఎకనమిక్ కమిటీ వారు లెటరు వ్రాసారు. కాబట్టి వారు యిచ్చిన డబ్బును యుటిలైజు చేసుకోవడానికి సత్వరంగా డబ్బు కేటాయించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చెక్‌డామ్సు పెద్దవి ఏదోరకంగా నిర్మాణము చేస్తే గ్రౌండు వాటరు లెవెలు పెరుగుతుంది. సప్లిమెంటరీ స్కీమ్సు వలన నీరు వేస్ట్ అవుతున్నది. కేంద్ర ప్రభుత్వము 50 పర్సెంటు భరిస్తుంది ఖర్చులో మిగతా 50 పర్సెంటు రాష్ట్ర ప్రభుత్వను భరించాలి. కాబట్టి వాటి విషయంలో ఎక్కువగా సెంట్రల్ గవర్నమెంటు డబ్బు టేప్ చేయడానికి అలోచన చేయలని మంత్రిగారిని కోరుతున్నాను. స్కీమ్సు టేక్ ఆఫ్ చేసినప్పుడు ఎగ్జిక్యూషను విషయంలో చాలా ప్రాబ్లెమ్స్ వస్తున్నాయి. కంట్రాక్టర్సుకు వర్క్సు యిస్తున్నారు. అందులో చాలా గోల్‌మాల్ జరుగుతున్నవి. కంట్రాక్టర్సుకు సరిగా పేమెంట్ చేయడం లేదు. అందువలన ఎక్కువ కరప్షను జరుగు

మ॥ 12–00

తున్నది. బడ్జెట్‌లో ఎమౌంట్ వాస్తవంగా ఖర్చు పెట్టడం లేదు. డబ్బు రిలీజ్ చేయించు కోవడానికి ఇంజనీర్లు,కంట్రాక్టర్లు సెక్రటేరియట్‌కువచ్చి కొంతడబ్బు ముట్టజెప్పి డబ్బు రిలీజ్ చేసే పరిస్థితిని అరికట్టాలని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. మీ ప్రభుత్వానికి కంట్రాక్టర్లు మీద నమ్మకం లేకపోతే ఉన్నటువంటి సిస్టము ఎత్తివేయండి. డబ్బు యివ్వకుండా వారు ఏదో దోచేస్తున్నారని చెప్పి వారిని యిబ్బంది పెట్టడం అనే పద్ధతి మంచిది కాదని, సరియైనది కాదని మీ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

కాలువల మెయిన్‌టెనెన్సుకు గ్రాంట్స్ లేవు పూడికలు ఉన్నాయి. వాటి వలన కాలువల చివరి భూములకు నీరు అందక ఆ చివర ఉన్నటువంటి రైతులు యిబ్బంది పడు తున్నారు. కాలువల మెయిన్‌టెనెన్సుకు డబ్బు కేటాయించాలని మీ ద్వారా మనవి చేస్తు న్నాను. నీటి విషయం డిస్కస్ చేశారు. గోదావరి నీరు గురించి, కృష్ణ నీరు గురించి డిస్కస్ చేసినాము. నీటిని ఏ ప్రాంతానికి ఎంత అందించాలనే విషయంలో అన్ని రాజకీయ పక్షాలతో కూర్చుని చర్చించి దీనిమీద రాజకీయ నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది లేకపోతే రాష్ట్ర సమైక్యత దెబ్బతింటుంది. మాకు ఎక్కువ కేటాయించ లేదనే ఆర్గ్యుమెంట్సు రాకుండా ప్రతిపక్ష రాజకీయ నాయకులందరిని కూర్చోబెట్టి రాజకీయ నిర్ణయము చేసి దానిని వెంటనే ఇంప్లిమెంటు అయ్యేటట్లు చూడాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. నాగార్జునసాగరు ప్రాజెక్టు కన్‌స్ట్రక్షను ప్రారంభించి 40 సంవత్సరాలైంది. కన్‌స్ట్రక్షను పూర్తిఅయి 30సంవత్సరాలైంది. 20సంవత్సరాలైనా నల్లగొండ, ఖమ్మం, జిల్లాల ఏరియాలలో 14 లక్షల ఎకరాల భూమి సాగు అవుతుందని ప్లాను వేస్తే 7 లక్షల ఎకరాలు మాత్రమే సాగులోనికి వచ్చినది మిగతా నాలుగు లక్షల ఎకరాలు సాగులోనికి రాకపోవడం వలన ఎంత నష్టమైందో కాల్క్యులేట్ చేస్తే మీకే అర్థ మవుతుంది. కాబట్టి మిగతా నాలుగు లక్షల ఎకరాలు సాగులోనికి తీసుకొని రావడానికి కాలువల ఏర్పాటు విషయంలో వీటికి సరిపోయే డబ్బు కేటాయించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. కృష్ణానది మీద నాగార్జునసాగరు, శ్రీశైలం ప్రాజెక్టులు కట్టారు. గోదావరి నది మీద ప్రాజెక్టులు ఏమీ లేవు. దీని కారణంగా వరదలు తరచు వస్తున్నవి. ఈతెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మూడుసార్లు వరదలు వచ్చినవి. ఈ వరదలు కంట్రోలు చేయాలంటే పోలవరం ప్రాజెక్టు ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి. దీని వలన ప్రత్యేకంగా రాయలసీమ ప్రాంతానికి నీళ్లు మళ్లించడానికి వీలు అవుతుంది. రెండవ విషయం తరచు వరదలు రాకుండా అడుకోవడానికి వీలుఅవుతుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు మధ్యలో యింకో ప్రాజెక్టు యల్లంపల్లి దగ్గర చిన్న బారేజ్ కట్టి యన్‌టిపిసికి నాలుగు టి. యం సి.లవాటరు యివ్వవలసి ఉండె. నీటి విషయం గురించి యన్.టి పి సి కన్‌స్ట్రక్షన్ విషయంలో షేర్ చేస్తామని చెప్పింది. వారు నిధులు యిస్తారుకాబట్టి ఆ నిధులను వాడు కోవలసిందిగా కోరుతున్నాను. ఇచ్చంపల్లి విషయంలో నల్లగొండ, ఖమ్మం 3జిలా ఏరియాలలో 15 వేల ఎకరాలభూమి సాగులోనికి వస్తుందని తెలుసు కాని

దీనికి టెక్నికల్ ఎన్విరాన్‌మెంట్స్ ఉందని బాబాఆమ్టే చెబుతూ వస్తున్నారు, ఈ ప్రభుత్వము బాబా ఆమ్టేతో మాట్లాడి అడవికి బదులు రెండింతలు స్థలాన్ని యిస్తామనీ ఒప్పించి ఆ ప్రాజెక్టు టేక్ ఆఫ్ చేసినట్లయితే వెనుకబడ్డ ప్రాంతాలకు దీని వలన ఎలక్ట్రిసిటీ వస్తుంది. మూడు రాష్ట్రాలకు సంబంధించి సెంట్రల్ బోర్డు ఏర్పాటు చేస్తామని మంత్రిగారు చెప్పారు.

మూడు రాష్ట్రాలను కలిపి ఒక సెంట్రల్ బోర్డునొకదానిని ఏర్పాటు చేయాలి. అప్పుడే ఈ ప్రాజెక్టు కార్యక్రమాలను ముందుకు తీసికొని పోవడానికి వీలవుతుంది. అదే పెద్దగా శ్రీశైలం ప్రాజెక్టు విషయం చూస్తే, ఈ ప్రాజెక్టును కట్టి సంవత్సరాలు గడచి పోయినా, ఆ ప్రాజెక్టులో మునిగిపోయిన గ్రామాలలోని పూర్ పీపుల్‌కు కాంపెన్‌సేషన్ ఇప్పటికీ యివ్వలేదు. కాంపెన్‌సేషన్ యిచ్చే పద్ధతిలో ప్రభుత్వముదగ్గర కొన్ని నారమ్స్ పద్ధతులు లేవు. బలం వున్నవారికి డబ్బులు ముట్టుతున్నాయి. మహబూబ్‌నగర్ కర్నూలు జిల్లాల వారికి ఇది బాగా తెలుసు. కేవలం పచ్చ చొక్కా వేసుకున్నంత మాత్రాని వాళ్లకు డబ్బులు ఇస్తే మిగతావారు ఏమికావాలి ? 1984-85, 1985-86, లో యిచ్చిన ఎవార్డ్సుకు ఈ రోజు వరకు కూడా డబ్బులు యివ్వలేదు. 1987 లో యిచ్చిన ఆర్డర్సుకు డబ్బులు చెల్లించడం జరిగింది. ఈ రకంగా విచక్షణారహితంగా కాంపెన్‌సేషన్ ఇవ్వడం జరుగు చున్నది. వెంటనే సీనియారిటి లేదా గైడ్‌లైన్స్ పెట్టి ఈ అవకతవకలను సరిచేయవలసిన అవసరం ఎంతయినా వుంది శ్రీశైలం ప్రాజెక్టులో భూములు మునిగిపోయిన వారికి వెంటనే భూములు కేటాయించాలి. మ॥ 12-10

శ్రీశైలం ఎడమ కాలువ విషయం చూస్తే, అక్కడ నుండి ఇరిగేషన్‌కు వాటర్ ఇవ్వడం టన్నెల్ ద్వారానా లేక లిఫ్టు ద్వారానా అనేది ఇంత వరకు ప్రభుత్వం నిర్ణయించలేదు. ఈ విషయంపై ముఖ్యమంత్రిగారు వెంటనే సభకు తెలియజేసి, పనులు టేకప్ చేయాలని కోరుతున్నాను. కృష్ణా వాటర్ మీద కర్నాటక ముఖ్యమంత్రి అడ్డు పెడుతున్నారని పత్రికలలో చూస్తున్నాము. ఇపుడు పత్రికలలో చూస్తున్నాము. ఇపుడు ప్రతిపక్షాల వాళ్లందరు కలిపి ఫ్రంటు ఏర్పడింది కాబట్టి, ప్రజలలోవున్న అనుమానాలను తొలగించడానికి మన ముఖ్యమంత్రిగారు కర్నాటక ముఖ్యమంత్రిగారితో కలిసి మాట్లాడి ఒక నిర్ణయాన్ని వెంటనే ప్రకటించి ప్రజల భయాందోళనలను దూరం చేయాలి.

కృష్ణానది మీదున్న జూరాల ప్రాజెక్టుకు గత సంవత్సరంలో 20 కోట్లు బడ్జెటులో పెట్టి, ముఖ్యమంత్రిగారు వెళ్లినప్పుడు ఇంకా రు. 20కోట్లు అదనంగా ఇస్తున్నామన్నారు. మంత్రి గారు వెళ్లినప్పుడు యింకో రు. 20కోట్లు ఇస్తామని అన్నారు. కాని అసెంబ్లీలో అదేమీ లేదు. అంతా రు. 20 కోట్లేనని అన్నారు. చివరకు రు. 11 కోట్లు మాత్రమే శాంక్షన్ చేయడం ఖర్చు చేయడం జరిగింది. జూరాల ప్రాజెక్టుకు సంబంధించి ఎలాట్‌మెంట్ 17.84 టి. యం. సి. కెపాసిటీ అయితే, 10.5 టి. యం.సి. నీరు మాత్రమే

వుంది. అలాంటప్పుడు ఇక్కడున్న ప్రాంతాలవారికి అన్యాయం జరగదా? ప్రభుత్వము ఎందుకు ఈ రకమైన నిర్ణయం తీసుకొంది? జూరాల మీద మా ప్రాంతం రైతులకు 17 టి. యం. సి. నీరు వెంటనే ప్రొవయిడ్ చేస్తారా లేదా తెలపాలి. డ్యాం కన్‌స్ట్రక్షన్ పెంచి మావాటర్ మాకు ఎలాట్ చేయాలని కోరుతున్నాను.

జూరాల ప్రాజెక్టుమీద 300 మెగావాట్స్ ఎలక్ట్రిసిటి వస్తుంది. అంతటి జనరేషన్ కెపాసిటీ వుందని అన్నారు. కర్నాటక ప్రభుత్వము ఖర్చును భరిస్తుందని అన్నారు. దాని విషయంలో ఇంతవరకు ఏమి చర్యలు లేవు. కర్ణాటక నుండి రావలసిన డబ్బును కూడా తీసుకొనవలెనని కోరుకున్నాను

భీమా ప్రాజెక్టు అప్పర్ కృష్ణామీద వుంది. దీన్ని నిజాం కాలంలో సర్వే చేశారు. 7.00 లక్షల ఎకరాలు సాగులోకి వస్తుందని అంచనావేస్తే దాన్ని తుంటలు తుంటలుగా చేసి లేటెస్టు సర్వే చేసి తగ్గించారు. ఆ తగ్గించిన 'సర్వే రిపోర్టు ఈ ప్రభుత్వము దగ్గర మూల పడింది. దాన్ని శాంక్షన్‌చేసి, డబ్బు కేటాయిస్తామనే మాట ఈ ప్రభుత్వము ద్వారా ఒకటి కూడా రాలేదు. ఇప్పటికైనా ప్రభుత్వము వెనుకబడిన ప్రాంతాలలోని ప్రజలు రెచ్చిపోకముందే భీమా ప్రాజెక్టు టేకప్ చేయాలని కోరుతున్నాను.

జూరాల రిజర్వాయర్ _ అప్పర్ స్ట్రీమ్ నిట్టంపాడు లిఫ్టు ఇర్రిగేషన్ స్కీము ఏర్పాటు చేయడం జరిగింది. 2 లక్షల ఎకరాలకు సాగు నీరు వస్తుంది. వచ్చే బడ్జెలోనైనా డబ్బు కేటాయిస్తానని మంత్రి గారు ప్రత్యేకంగా హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఆర్. డి. ఎస్. స్కీము ద్వారా ఆలంపూర్ తాలుకాలో 80 వేల ఎకరాలకు సాగు నీరు రావలసి వుండగా, 50 వేల ఎకరాలకు మాత్రమే నీరు వస్తున్నది. మిగతా 30 వేల ఎకరాలకు త్వరలో నీరు యివ్వాలని కోరుతున్నాను. కెనాల్ మెయింటెనెన్స్ క్రింద 50 వేల రూపాయలు ఇవ్వాలని కోరుతున్నాను. ఆరు లిఫ్టు ఇర్రిగేషన్ స్కీములు మంజూరు చేశారు. ఇంతవరకు డబ్బు యివ్వలేదు. మంత్రిగారు దీనికి త్వరలో డబ్బులు కేటాయించాలని కోరుతున్నాను.

సింగూరు ప్రాజెక్టు 1988 లో పూర్తి చేస్తామని అన్నారు. డబ్బు మాత్రం సరిపోయేటంత యివ్వలేదు. అలాంటప్పుడు ఏరకంగా పూర్తి చేస్తారు? ఏ రకంగా హైదరాబాదు సిటి ప్రాబ్లం సాల్వ్ అవుతుంది? సిటీ త్రాగునీటి ప్రాబ్లం సాల్వ్ కావాలంటే వెంటనే ఈప్రాజెక్టును పూర్తి చేయాలి.

టెండర్సు విషయంలో బెదిరించే పద్ధతులు చాలా ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఎక్కడ చూచినా బెవరింధి బలం వున్నవారు టెండర్లను తీసుకొని పోవడం కంట్రాక్టర్ల దగ్గర కూడా టెండర్లను లాక్కొనిపోవడం జరుగుచున్నది. బలవంతునిదే రాజ్యం

అన్నట్లుగా కనిపిస్తున్నది. ఈ కెుండరుపిస్టమును కంప్యూటరైజేషన్ చేపి ఒక సెంట్రలైజ్డ్ స్టాటిస్టికల్ సిస్టాన్ని డూప్లికేషన్ లేకుండా ఏర్పాటుచేసి, వెంటనే ఈఅవకతవకలను నిర్మూలించాలని కోరుతున్నాను.

ఇక్కడున్న చిన్న కాలువలలో, పెద్దకాలువలలో, చెరువులలో ఎక్కడెక్కడ ఎంతెంత నీరు వుంటున్నది తెలుసుకొనుటకు కంప్యూటరైజేషన్ చేయాలి. చెరువుల మీద కుంటలమీద గండ్లు పడినచో సంవత్సరాల తరబడి వాటిని పూర్తిచేయక పెండింగులో వుంటున్నాయి. ఒక సెంట్రలైజ్డ్ స్టాటిస్టికల్ సిస్టాన్ని, డూప్లికేషన్ లేకుండా చేయాలని కోరుతున్నాను.

మా రంగారెడ్డి జిల్లాలో రెడ్‌హాండెడ్‌గా - పనులు చేయకుండానే పనులు చేసినట్లుగా డబ్బులు వసూలు చేసిన ఇంజనీర్ల విషయం గురించిగత శాసన సభలో ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. చూస్తామని చెప్పారు. అక్కడ బ్రహ్మాండంగా ఇలాంటి పనులు సాగిపోతున్నాయి. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్, ఎ. పి. ఐ. డి. పి. డి. కియ్యవ్వడం జరిగింది. వీళ్లకు టార్గెట్స్ ఫిక్స్ చేశారా? చిత్తూరు, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలలో ఎ. పి. ఐ. డి. పి. కి నిధులు ఎక్కువగా కేటాయించారు. ప్రాజెక్టులు లేవు. అండర్‌గ్రవుండ్ వాటరును ఎక్కువగా టాప్‌చేసి, మైనరు ఇర్రిగేషను డెవలెప్ చేయాలి.

**Power indicates growth of the country.**

ఏ దేశంలోనైనా పవర్‌ను బట్టి అభివృద్ధిని క్యాలిక్యులేట్ చేస్తుంటారు. మనం వెనక్కు వెళ్లి చేస్తున్నాము. పవర్ జనరేషన్ విషయంలో ఏ రకమైన చర్యలు తీసుకోలేదని చెప్పడానికి చింతిస్తున్నాము.

విద్యుచ్ఛక్తి విషయంలో సి. యం. గారే ఒప్పుకున్నారు. జూలై నెలలో ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు విఫలం అయ్యామని. 1983 నుండి జరిగిన ప్రతి అసెంబ్లీ సమావేశంలో, మీరు తప్పు చేస్తున్నారు, తప్పు చేస్తున్నారు అని చెబుతున్నా వినకుండా పూర్తిగా పరిస్థితి పైకి వచ్చిన తరువాత అప్పుడు ఒప్పుకున్నారు. ఇప్పటికయినా ఆ రకంగా చేయకుండా హైడ్రోథర్మల్ జనరేషన్ ప్రపోర్షనేటుగా కేటాయించాలని కోరుతున్నాను. సోలార్ ఎనర్జీ, టైడల్‌వేవ్ ఎనర్జీ ట్యాప్ చేసి స్టోర్ చేయాలని కోరుతున్నాను. నాచురల్ రిసోర్సెస్‌ని కూడా టాప్‌చేస్తే ఎనర్జీ ప్రాబ్లెం సాల్వ్ అవుతుందని తెలియజేస్తున్నాను.

ఏడు సంవత్సరాల నుండి వ్యవసాయదారులకు విద్యుచ్ఛక్తి కనెక్షన్స్ యివ్వడం లేదు. చాలా అప్లికేషన్స్ పెండింగులో వున్నాయి. విద్యుచ్ఛక్తి లేదు. చాలామంది దొంగతనంగా విద్యుచ్ఛక్తి కనెక్షన్స్ తీసుకొని ఇండ్లకు, బావులకు వుపయోగిస్తున్నారు. ఎవరిని అడిగినా విద్యుచ్ఛక్తి కనెక్షన్స్‌ను తీసివేయాలని కోరుతున్నాను.

ప్రయివేటు వ్యక్తులకు పవర్ జనరేటర్స్‌ను పెట్టుకొంటామంటే పర్మిషన్ తీసుకోవలెనని అంటున్నారు. వాళ్ల డబ్బులు పెట్టుకొన్నప్పుడు ఇదేమిటండి?

పవరుజనరేషనులో ఇండస్ట్రీవారు మేము ప్రయివేటుగా పవరు జనరేజర్ పెట్టుకుంటాము అని అంటే దానికికూడా పర్మిషన్ తీసుకోమంటారు. దానికికూడా
మ॥ 12_20 పర్మిషన్‌కి అప్లయిచేయాలి అంటారు. మా డబ్బుతో మేము పెట్టుకుంటాము అన్న దాని కొరకు వారు అప్లికేషను పెట్టుకున్న తరువాతకూడా నెలల తరబడి ఎలక్ట్రిసిటీబోర్డు వారు శాన్‌క్షన్‌చేయడం లేదు. కాబట్టి అటువంటివారికి ఒకవారము పదిరోజులలో వెంటనే శాన్‌క్షన్‌ఇవ్వాలి. అదే రకంగా హర్యానాలో గతనెలలో ప్రయివేటు జనరేటింగు సిస్టమ్ డెవలప్ చేశారు. వంద మెగావాట్లకు సంబంధించినటువంటి ఒక కార్పొరేషన్. వారు ఓపెన్ చేసుకుని ప్రయివేటుగా స్టార్టు చేసుకున్నారు. ఒక ఏర్పాటు చేసుకున్నారు. ఆ రకంగా మనదగ్గరకూడా ప్రయివేటు పార్టీలు జనరేటుచేసి ఇండస్ట్రీస్‌కి సప్లయిచేసే సిస్టమ్ ఇక్కడకూడా తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

అదే రకంగా మనదగ్గర నేచురల్ గాస్ అక్కడ ప్రయివేటు కంపెనీలకు ఇచ్చినట్లయితే, వాళ్లే లోన్సు తెచ్చుకుని ఈ గాస్‌ద్వారా పవరు జనరేషన్ తేవడానికి వీలు ఉంది కాబట్టి ఆ రకంగా మన ప్రభుత్వం వెంటనే వర్కవుట్ చేయాలని వారికి పర్మిషన్ ఇవ్వాలని చెప్పి కోరుతున్నాను. అదే రకంగా చిన్న చిన్న ఆటో ఎలక్ట్రికల్ ప్రోజెక్టుకి చాల అవకాశం ఉంది. కాని కేంద్రప్రభుత్వం పర్మిషన్ ఇవ్వడంలేదు అంటున్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి వెంటనే శాన్‌క్షన్ తెప్పించాలి. ఒక ఆఫీసరుని ప్రత్యేకంగా దీనికి డిప్యూటు చేసి పంపాలి. ఎక్కడెక్కడైతే ఈ హైడ్రో ఎలక్ట్రికల్స్ చిన్న చిన్న పవరు స్టేషన్సుకి వీలుఉందో అక్కడ వెంటనే శాన్‌క్షన్ చేయాలి. అదే రకముగా మణుగూరు పవర్‌ప్లాంటు వెంటనే టేకప్ చేయాలి పవర్‌లో ఉండే డిస్ట్రిబ్యూషన్ లాసెస్‌ని మినిమైజ్‌చేయాలి. ఇప్పుడు మనకు ఉన్నటువంటి డిస్ట్రిబ్యూషన్ లాసెస్ మిగతా రాష్ట్రాలతో పోల్చిచూస్తే ఎక్కువ ఉందని చెబుతున్నారు. కాబట్టి మనదగ్గర వాటిని తగ్గించినట్లయితే బాగుంటుంది. ఆ రకముగా తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. అదే విధంగా ఎ. పి. ఎస్. ఇ. బి. లో ఉద్యోగస్థులలో జనరేషన్‌సైడు ఉన్నవారు జీవితాంతము జనరేషనులోనే ఉంటారు. అదే రకంగా ఆఫీసులో ఉన్నవారు మొత్తం ఆఫీసులోనే ఉంటారు. ఫీల్డులోఉన్నవారు మొత్తం ఫీల్డులోనే ఉంటారు. వీరిలో ఒక అవగాహన లేకుండా ఒకరిమధ్య ఒకరికి స్పర్ధలు ఉన్నాయి కాబట్టి వారికి ప్రమోషన్‌లు ఇచ్చేప్పుడు ఒక్కొక్క యింజనీరు అన్ని ఫీల్డుసులో పని చేసేటట్లు ఉద్యోగస్తులలో ప్రోబ్లెమ్సు లేకుండా ఒక అవగాహనకి వచ్చి అందరికి అనుకూలంగా ఉండేటట్లు చూడాలని అదేరకంగా సబ్ కాంట్రాక్టుపద్ధతి ఎత్తివేయాలని మనవిచేస్తున్నాను. పెద్ద పెద్ద కంట్రాక్టర్లు కాంట్రాక్టు తీసుకుని మేము పని చేయలేకపోతున్నాము అని చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఇస్తున్నారు. అంటే వారి పెర్సంటేజి వారు తీసుకుని వారి లాభాన్ని వారు పొంది మళ్లీ చిన్న కాంట్రాక్టర్సుకి ఇస్తున్నారు. అరకంగా కాకుండా డైరెక్టు కాంట్రాక్టు ఇచ్చే పద్ధతిని ప్రభుత్వం తీసుకోవాలని దాని

వలన మధ్య దళారీలను మనం తీసివేసిన వారము అవుతామని చెబుతూ ఈ అవకాశం ఇచ్చినటువంటి డిప్యూటీ స్పీకరుగారికి ధన్యవాదాలు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:— అధ్యక్షా, ఈ ఇర్రిగేషన్. పవర్ విషయానికి వచ్చినప్పుడు మనిషికి వెన్నెముక ఎంత ముఖ్యమో రాష్ట్రానికి ప్రభుత్వానికికూడా ఈ ఇరిగేషన్ అండ్ పవర్, రాష్ట్రం ఆర్థికంగా బాగుపడాలి ప్రజలు బాగుపడాలి అంటే అంత ముఖ్యమైనటువంటి విషయం అని ప్రభుత్వం గుర్తించాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. మీకు తెలుసు ఈ ఇర్రిగేషన్‌కి సంబంధించి వచ్చినప్పుడు మనం 35 సంవత్సరాల పరిపాలనలో ఎన్నికలద్వారా వచ్చిన తరువాత ఒక 30 సంవత్సరాలు పైబడి కాంగ్రెస్ వారు అధికారంలో ఉన్నారు. ఆ తరువాత ఐదు సంవత్సరాలు తెలుగుదేశంవారుకూడా పూర్తిచేసినారు, కాని దురదృష్టము ఏమిటంటే ఈ ఆంధ్ర రాష్ట్రములో నేటివరకుకూడా మనం ప్రారంభించినటువంటి ఏ ఒక్క ప్రోజెక్టు పూర్తిచేసుకుని అనుకున్న మేరకు అనుకున్న ఏరియాకి నీరు అందించలేకపోవడం చాల విచారకరమైనటువంటి విషయం అని మనవి చేస్తున్నాను. దీనికి కారణం ఏమిటి అని ఒకసారి ఆలోచించినట్లయితే మనకు గాని లేకపోతే గతములో పాలించినటువంటి పాలకులకుగాని ఎవరికైనాగాని ఈ ప్రయారిటీస్ ఫిక్సు చేయడంలో. ప్రాధాన్యతలు ఇవ్వడంలో ఈ పవరుకి ఇర్రిగేషనుకి ఏ ప్రాధాన్యత అయితే ఇవ్వాలో ఏ ప్రయారిటీ ఇవ్వాలో అది ఇవ్వకుండా దానిని ప్రక్కనపెట్టి ఇతరత్రా మరి ఈ రాష్ట్రానికి ఉపయోగపడనటువంటి విషయాలు, నాన్ డెవలప్‌మెంటల్ ఏక్టివిటీస్ పైన హెచ్చుమోతాదులో డబ్బు ఖర్చుపెట్టి ఈ కార్యక్రమాలకు డబ్బు కేటాయించకపోవడం వల్లనే ఈ కార్యక్రమం దిన దినానికి వెనుకబడుతూ ఉందని చెప్పడంలో అతిశయోక్తి ఏమీ లేదు. ఏది ఏమైనప్పటికి ఈరోజు మన ఆంధ్ర రాష్ట్రాన్ని భారతదేశంలో ఇర్రిగేషన్ మాప్‌లో చూసినట్లయితే మనం ఎక్కడ నిలిచాము మన స్థానం ఎక్కడ ఉంది అని ఒకసారి కనుక చూసినట్లయితే ఈ ఆంధ్ర రాష్ట్రంలో గోదావరి కృష్ణాలాంటి పెద్ద పెద్ద జీవ నదులు ప్రవహిస్తున్నాయి. నీటికి కరువు లేదు. మనకు ఏ నీరు అయితే సెంట్రల్ వాటర్ కమీషన్‌వారు ఎలాట్ చేసినారో ఆనీటినికూడా పూర్తిగా ఉపయోగించుకోలేకపోయినాము అంటే వాస్తవంగా మనంఎంత ప్రాధాన్యత దీనికి ఇస్తున్నాము. ఎందుకు మనకు వనరులు ఉన్నప్పటికికూడా అభివృద్ధి చేసుకోలేక పోయినాము, వనరులను ఉపయోగించుకోలేకపోయినాము? మరి ఈనీటి పారుదల అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించి వ్యవసాయాన్ని బాగుచేసుకుని ఆర్థిక స్తోమతును పెంచుకోలేకపోయినాము. అది ఇప్పుడుకూడ చేయలేకపోయినాము అంటే అది దురదృష్టమా లేకపోతే నిర్లక్ష్యం చేస్తున్నామా అనే అనుమానం నాకు కలుగుతూఉందని మనవి చేస్తున్నాను. మీకు తెలుసు అధ్యక్షా. నాగార్జునసాగరు ప్రాజెక్టుఅయితేనేమి శ్రీశైలముప్రాజెక్టు అయితేనేమి, శ్రీరామసాగరు ప్రాజెక్టుఅయితేనేమి ఇవి అన్నీకూడా ఎప్పుడో మనం మొదలు పెట్టినాము. ఇవి అన్నీకూడా పెద్ద పెద్ద ప్రాజెక్టులు. వీటిని

ఈరోజువరకుకూడా పూర్తి చేసుకోలేకపోయినాము. మరి దీనికి కావలసినటువంటి డబ్బులు కూడా మనం సమకూర్చుకోలేకపోయినాము అని చెబితే అది తప్పుకాదని మనవి చేస్తున్నాను. ఈరోజు భారతదేశంలో కేంద్రప్రభుత్వం వారు అటు భాక్రానంగాల్ ప్రాజెక్టు అయితేనేమి ఇటు దామోదరవేలీ అయితేనేమి ఇంకా ఇతరత్ర ఎన్నో ప్రాజెక్టులు వారు చేపట్టి అక్కడ నార్ధరన్ ఇండియాలో ఈ ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఎంతో పెంచి దానిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేసినారు. కాని దక్షిణానికి వస్తే కేంద్రప్రభుత్వము గాని ఈ రాష్ట్రాలుగాని ఈ ప్రాజెక్టులను చేపట్టక ఇక్కడ ఉండేటటువంటి వనరులను సక్రమంగా ఉపయోగించేటటువంటి మార్గాలను అవలంబించక ఈ ప్రాంతాన్ని వెనుకకు నెట్టేటటువంటి ప్రయత్నాలు సెంట్రల్ గవర్నమెంటువారు చేస్తున్నారనే అనుమానం కూడా అప్పుడప్పుడు కలుగుతూ ఉందని మనవి చేస్తున్నాను, ఆ అనుమానం పోవాలి అంటే కేంద్రప్రభుత్వం వారు ఏడబ్బు అయితే ఈ ప్రాంతంనుంచి వసూలు చేస్తున్నారో, ఇన్‌కంటాక్సుద్వారా, ఇతరత్రా రకరకాలుగా వసూలు చేస్తున్నారో ఆ డబ్బులో రావలసినటువంటి. సక్రమమైనటువంటి వాటా మనంకూడా తీసుకోవాలి. ఇప్పుడైనాగాని ఇంకా ఏమీ మించిపోలేదు. మనం, ఇక్కడ ఉండే రాజకీయ పార్టీలు అన్నీ కలిసి కాంగ్రెస్‌పార్టీ వారితో సహా అందరు కలిసి ఆందోళన లేవదీసి మరి కేంద్రప్రభుత్వంయొక్క దృష్టిని ఇటు మళ్ళిస్తే తప్ప మనకు న్యాయం చేకూరే అవకాశంలేదని తమరిద్వారా మనవిచేస్తున్నాను. దీనికోసం ఎల్లప్పుడు మేము మాపార్టీ, అందరముకూడా సిద్ధముగా ఉన్నాము. ఏలాంటి కార్యక్రమం చేపట్టినా సరే సెంట్రల్ గవర్నమెంటు దృష్టిని ఇటు మళ్లించి మన వాటాను సంపాదించుకోడానికి. మనకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని దూరముచేయడానికి ఏ కార్యక్రమం చేపట్టినప్పటికి కూడా మేము అంతా ఎప్పటికి సంసిద్ధముగా ఉన్నాము అని మనవి చేస్తున్నాను.

ఇకపోతే ఇంతవరకు చాలమంది ఈ సంబంధంలో మాట్లాడినవారు చాల విషయాల మాట్లాడినారు. అందులో చాలవిషయాలు మళ్లీ మళ్లీ చెప్పడంలో రుచించదు కాబట్టి నేను ఆవిషయాలు వదిలిపెట్టి కేవలము కొన్ని మాటలు మాత్రము మనకు సంబంధించినటువంటివి ఈ ఆంధ్రరాష్ట్రానికి సంబంధించినటువంటివి సత్వరము చేయవలసిన కార్యక్రమాలుమాత్రము మీద్వారా ఈ ప్రభుత్వము దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ముఖ్యంగా ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఈ ఇరిగేషన్ మేజర్‌లో చూసినట్లయితే మహబూబ్‌నగర్‌జిల్లాకి తీరని అన్యాయం జరిగింది అనే విషయం అందరికి తెలిసినటువంటి విషయం దీనిని నేను ప్రత్యేకంగా చెప్పవలసినటువంటి అవసరంలేదు. రీ ఆర్గనైజేషనుకి ముందు అంటే 1956 కి ముందు ఈ మహబూబ్‌నగర్ జిల్లాని ఒకసారి మ్యాప్‌ని మనం చూసినట్లయితే ఆ రోజులలో అటు కర్నాటక ప్రాంతంలో నిర్మించబడినటువంటి తుంగభద్ర ప్రాజెక్టుయొక్క నీరు మహబూబ్‌నగర్‌జిల్లాలో ఉండేటటువంటి గద్వాల అలంపూరు రెండు తాలూకాలకు సమృద్ధిగా అందించే పథకము ఒకటి ఉంది. కాని దురదృష్టవశాత్తు

ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము ఏర్పడిన తరువాత హైదరాబాదు విడిపోయి అటు రాయచూరు జిల్లా కర్ణాటకలో జేరిపోవడంవల్ల ఆ తుంగభద్ర ప్రాజెక్టుయొక్క నీరు ఏదైతే మహబూబ్‌నగర్‌లో ఉండేటటువంటి గద్వాల ఆలంపూరుకి రావలసిఉండేదో అది అక్కడకు రాకుండా అకాలువని ఆపివేయడం అనేది జరిగింది అధ్యక్షా, ఈరోజు.

ఈ ఆంధ్రప్రదేశ్‌ను రీ ఆర్గనైజ్ చేసినందువల్ల యీ మహబూబ్‌నగర్ జిల్లాలో నీరు అందాల్సి ఉన్నది అందకుండా నష్టం వచ్చింది. ఆ విషయం అంతకుముందు ఉన్న ప్రభుత్వం గమనించకపోయినా యీ తెలుగుదేశం ప్రభుత్వమైనా గమనించిందా? ఇపుడు అప్పర్ కృష్ణా ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. కర్ణాటక జిల్లాలో ఉన్న రాయచూరు, గుల్బర్గా జిల్లాలు యిదివరకూ హైదరాబాదు రాష్ట్రంలో ఉన్న జిల్లాలు. అప్పర్ కృష్ణా ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయింది. భీమా ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణం తరువాత ఆ ప్రాజెక్టుల ద్వారా వచ్చే నీరు మహబూబ్‌నగర్, మక్తల్, ఆత్మకూరు, నాగర్‌కర్నూలు, కొల్‌హాపూర్ వరకు పోయి మొత్తం 7 లక్షల ఎకరాలకు నీరు రావాలి. దురదృష్టవశాత్తు కేవలం ఆంధ్రప్రదేశ్ రావడంవల్లనే యీ విధంగా నీరురాకుండానష్టంజరిగింది. ఈఅన్యాయం ఎట్లాగు జరిగింది. ఇపుడు ఆర్.డి.యస్ ఉంది అంటే దానిద్వారా40,000 ఎకరాలుగాని, 50.000 ఎకరాలు మాత్రమే నీరు నష్టయి చేస్తున్నది. అందువల్ల మెట్టప్రాంతాలలో నీరులేకుండా భూమినిస్సారం అవుతున్నది.మహబూబ్‌నగర్‌జిల్లారైతులు బీదవారు. ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత యీభీమా ప్రాజెక్టునైనా కంప్లీట్‌చేస్తారని చూసాము. అక్కడ సర్వేడివిజన్లువేసారు. సంతోషమే సర్వే డివిజన్లు వేసినంత మాత్రాన పని జరగదు. సర్వేచేసి గవర్నమెంటుకు ఎస్టిమేట్లు పంపి 2 సంవత్సరాలు అయింది. అయినా ప్రాజెక్టు నిర్మాణానికి డబ్బు మంజూరు జరగడంలేదు. పోనీ భీమా ప్రాజెక్టులో అంతర్భాగమైన ఉజలీ ప్రాజెక్టు ఉండేది. ఆ చిన్న ప్రాజెక్టుకు రిజర్వాయరు జూరాల ప్రాజెక్టునుంచి వచ్చే నీరునిల్వకు సంగంబండ దగ్గర ఉండేది. అక్కడ ఇదివరకే కర్ణాటకనుంచి ఒక వాగువచ్చి కృష్ణాలో కలుస్తున్నది. దానిపైన ప్రాజెక్టు నిర్మించాలనే పథకం ఆంధ్రప్రదేశ్‌కు ఏర్పడే ముందు ఉండేది. అదే ఉజలీ ప్రాజెక్టు పథకం. దానిని భీమా ప్రాజెక్టుగా మార్చి రిజర్వాయరుగా కడితే అందులోకి నీరు వస్తే ఆ గ్రావిటీ ఫ్లో ద్వారా కనీసం 20 లేక 24 వేల ఎకరాలకు నీరు వచ్చే అవకాశం ఉంది. సంగంబండ ప్రాజెక్టుపనికోసం సర్వేచేసారు. దానిని గవర్నమెంటుకుపంపారు.దానిఎస్టిమేటెడ్‌కాస్టు 92కోట్ల రూపాయలుమాత్రమే. కర్ణాటకప్రాంతం నుంచి వచ్చే వాగుపైన రిజర్వాయరుకడుతున్నారు. లిఫ్టు కాకపోయినా ఒకసారివచ్చిననీరు యీవాగులోపడి దాదాపు 24,000 ఎకరాలకు నీరుఅందుతుంది. పిటిసి లిఫ్టువేస్తే యిపుడు ప్రభుత్వం ముందు ఉన్న పథకం ప్రకారం ఇంకా ఎన్నో ప్రాంతాలకు నీరు అందించే అవకాశం ఉంది. నీరు లిఫ్టుచేస్తే అక్కడ 3, 4 లక్షల ఎకరాల వరకూ కూడా సాగు అయ్యే అవకాశం ఉంది. అందువల్ల యీ సంగంబండ రిజర్వాయరు కడితే కొంతైనా

మ॥ 12_30

రైతులకు లాభం కలిగే అవకాశం ఉంది కాబట్టి మంత్రిగారు ఆ విషయం పరిగణన లోనికి తీసుకోవాలని కోరుతున్నాను. ఇపుడు జూరాం ప్రాజెక్టుకు డబ్బు కేటాయించ వలసిందిగా నేను మరల చెప్పవలసిన అవసరంలేదు. ఎందుకంటే ఆ ప్రాంతం వెనుక బడిన ప్రాజెక్టు. ఇపుడు కేటాయింపు చేసిన డబ్బు కూడా ప్రభుత్వం ఖర్చు చేయడం లేదు. అట్లా కాకుండా జూరాం ప్రాజెక్టుకు స్టాప్‌ను పెంచి, ఎక్కువ డబ్బు కేటాయించి సమయానికి సక్రమంగా, సకాలంలో పని పూర్తిచేయవలసిన బాధ్యత యీ ప్రభుత్వం పైన ఎంతైనా ఉంది. లేకపోతే వచ్చిన చిన్న ప్రాజెక్టు వెనుకబడే అవకాశం ఉంది. అక్కడ వెనుకబడే ప్రాంతంగా ఉండిపోయే అవకాశం ఉంది.

ఇక శ్రీశైలం ఎడమ కాలువ విషయంలో మెట్ట ప్రాంతాలకు నీరు అందించే ఆ కాలువ పనిని ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలి. ఈ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టినపుడు ఏ ప్రాంతం వెనుకబడినదో కూడా చూసుకొని నిర్మాణం చేయవలసిన అవసరం ఉంది. ఇక యీ మైనర్ ఇరిగేషన్ విషయంలో రాష్ట్రంలో ఎన్నో చిన్నచిన్న చెరువులు, గుంటలు ప్రతి జిల్లాలో ఉంటున్నపుడు వాటి మైన్‌టెనెన్సుకు సరైనా శ్రద్ధ తీసుకోవడంలేదు. దానికొరకు డబ్బు కేటాయించినది సక్రమంగా విడుదల చేయక పోవడం వల్ల రిపేర్స్‌లేక ఆ చెరువుల గట్టు తెగి వర్షాలు వచ్చేసరికి ఆ నీరు అందులో నిలువ ఉండడం లేదు. కాబట్టి ఆ చెరువులు, గుంటలు బాగు చేయడానికి పంచాయితీరాజ్ ఇంజనీర్సుకు, మైనర్ ఇరిగేషన్ ఇంజనీర్సుకు సక్రమంగా డబ్బు కేటాయించాలని కోరు తున్నాను. ఆ విధంగా గ్రామాలలో ఉన్న చిన్న చెరువులు, కుంటలు తెగిన గట్లు రిపైర్ చేసి త్రాగడానికి వ్యవసాయానికి నీరు అందించే ఏర్పాటు చేసి బీద ప్రజలను ఆదుకోవాలని కోరుతున్నాను. చిన్న చెరువులు, కుంటలు రిపేర్‌చేస్తే లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్సు చేపట్టే అవకాశం చాలాఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో యీ లిఫ్టు ఇరిగేషన్ స్కీములు చేపట్టే అవకాశం చాలా ఉంది. ఈ లిఫ్టు ఇరిగేషన్ స్కీముల కొరకు ఎస్టిమేట్లు వేసి సర్వే చేసి ప్రభుత్వానికిపంపినవి మహబూబ్ నగర్ జిల్లాలో చాలా ఉన్నాయి. ముఖ్యంగా ముడుమాల అనే స్కీము లిఫ్టు ఇరిగేషన్ కొరకు పంపిన వాటిలో ఉంది. దాని క్రింద దాదాపు 5 వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఇక్కడసభలో మంత్రులు సపరేట్‌గా సమావేశము పెట్టుకున్నట్లు ఉంది. సభ్యులు చేసే ప్రసంగాలు వారు వినడం లేదు.

శ్రీ పి. నర్సిరెడ్డి :— అయితే కృష్ణా నది పైన ముడుమాల లిఫ్ట్ ఇరిగేషన్‌కు

మ. 12–40 1 కోటి 84 లక్షల రూపాయలు మంజూరుచేయడం జరిగింది. ఆ లిఫ్ట్ ఇరిగేషనువల్ల 5వేల ఎకరాలకు నీరు అందించే అవకాశం ఉంది. ఎకరాకు ఖర్చయ్యే డబ్బు — అంటే పర్ ఏకర్ కాస్ట్ కూడా ఈనాడు నిర్మిస్తున్న ప్రాజెక్టులతో పోల్చిచూస్తే చాలా తక్కువ. అందువల్ల అలాంటి పథకాలను వెనుకబడిన ప్రాంతాలలో మంజూరు చేసినట్లయితే

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు సాధించే అవకాశంఉంది. అట్లాగే నెట్టంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక లిఫ్ట్ ఇరిగేషను స్కీమ్స్ వున్నాయి. వాటిని సత్వరంగా చేపట్టి రైతాంగానికి ప్రయోజనం కల్పించాలని కోరుతున్నాను. ఇక పవర్ విషయానికి వస్తే ప్రతి సంవత్సరం కనీసం లక్ష వ్యవసాయ పంప్‌సెట్స్‌కు కరెంట్ కనెక్షన్స్ ఇవ్వాలని టార్గెట్ ఫిక్స్ చేస్తున్నాంకాని ప్రత్యేకంగా వెనుకబడిన జిల్లాలలో పవర్ లేక, మెటీరియల్ లేక, పనిచేసే వారులేక టార్గెట్‌లో కనీసం 50 శాతం అయినా సాధించలేకపోతున్నాం. ఎలక్ట్రిసిటీ బోర్డువారు తగిన మెటీరియల్ లేకనో, డబ్బు లేకనో పనిచేయలేక పోతున్నారు. విద్యుచ్ఛక్తి సౌకర్యంలేక వ్యవసాయ రంగంలో తగిన అభివృద్ధిని సాధించలేక పోతున్నాం. ఇదిచాలా విచారకరం. ఇప్పటినుంచి అయినా ఇలా జరుగకుండా ఫిక్స్‌చేసిన టార్గెట్‌ను సాధించేట్టు చూడాలి. ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో 12 లక్షల వ్యవసాయ బావులుఉంటే విద్యుచ్ఛక్తి కనెక్షన్లు పొందినవి 6 లక్షలు కూడాలేవు. ఇలాంటి పరిస్థితిలో ఎన్నడు అన్నిబావులకు విద్యుచ్ఛక్తి కనెక్షన్లు వస్తాయో, ఎన్నడు వ్యవసాయరంగం అభివృద్ధికి విద్యుచ్ఛక్తి తోడ్పడుతుందో అనేది ఆలోచిస్తే అలాంటి పరిస్థితి కనుచూపు మేరలో లేనట్టు అనిపిస్తున్నది. ఈనాడు గ్రామాలలోని పరిస్థితి ఏమిటి అంటే ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతే, ఫెయిల్ అయితే రెండు, మూడు నెలలు అయినా వాటిని బాగుచేసేవారు ఉండరు. నెలలకొద్దీ విద్యుచ్ఛక్తి లేకుండా వుండవలసివస్తోంది. ఆ విషయం అధికారుల దృష్టికి తెస్తే అప్పుడుగాని వారు అటువైపు తమ దృష్టి మరల్చి బాగుచేయడానికి ప్రయత్నం చేయరని మనవి చేస్తున్నాను. గ్రామాలలో స్టాఫ్ ఉంది, సెక్షన్ ఆఫీసర్స్ ఉన్నారు, సూపర్‌వైజర్స్ ఉన్నారు, డి.ఇ.లు ఉన్నారు — కాని వారుఅంతా ఎక్కడ వుంటారో, ఏమి చేస్తున్నారో తెలియదు. ఈనాడు ఏ గ్రామంలో చూచినా బంపర్ వైర్ పోయిందని చిన్న కంప్లెయింట్ ఇచ్చినా వైర్‌ను మార్చేవాడు లేడు, 8 రోజులు పవర్‌లేకుండా వుండవలసివస్తోంది. బావులలో పంపులు పనిచేయక పొలాలు ఎండిపోయే పరిస్థితి వస్తున్నది. ఇక కొత్తకనెక్షన్లు విషయం తీసుకొంటే అందులోకూడా అన్యాయం జరుగుతోంది. ఎవరికి కరెంటు కనెక్షన్లు ఇస్తున్నారో, ఏ ప్రాతి పదికపై ఇస్తున్నారో తెలియడంలేదు. ఈనాడు ప్రతినియోజకవర్గంలో కమిటీని వేసి దానికి చైర్మెన్‌గా యం. ఎల్. ఏ. ను చేశారు. కాని ఒక్క కమిటీకూడా మీట్ కావడం లేదు. మీట్ అయితే అందులో తీసుకున్న నిర్ణయాలు అమలు జరపడం లేదు. అవి నామమాత్రంగానే వుంటున్నాయి. అలాకాకుండా ఒకసారి కమిటీ సమావేశంలో నిర్ణయాలు తీసుకొన్న తరువాత వాటిపై బోర్డు తీసుకొన్న చర్యలేమిటో తరువాత సమావేశంలో రెవ్యూచేసి తెలియజేయవలసిన అవసరం ఉంది. అలా జరిగితే కమిటీలవల్ల ప్రయోజనం వుంటుంది లేకపోతే ప్రయోజనం వుండదని మనవి చేస్తున్నాను.

ఇక ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రికల్ పోల్స్, తీగలు లేని ప్రాంతం లేదు. ఇదివరలో ప్రీమాన్‌సూన్ చెకప్ అని వర్షాకాలం ప్రారంభమయ్యేముందు పోల్స్ తీగలు సక్రమంగా వున్నాయా లేక పడిపోయే ప్రమాదస్థితి ఉందా అని చెకింగ్ చేసేవారు. కాని ఈనాడు దానిని పూర్తిగా మరచిపోయారు. వర్షాలకూ, గాలికీ ఎన్నో తీగలు తెగిపడి పోవడం, ఎన్నో స్థంబాలు పడి పోవడం, ఎన్నో చోట్ల ఎందరో చనిపోవడం సర్వ సాధారణమైపోయింది. అలా చనిపోయిన వారి కుటుంబాలకు ఏ సహాయం అందజేయక పోవడం కూడా చాలా విచారకరమైన విషయం. కాబట్టి ఎలక్ట్రిసిటీ బోర్డువారు నిర్లక్ష్యం చేయకుండా రెగ్యులర్‌గా చెకింగ్ చేయాలని కోరుతున్నాను. ఇకపోతే మనం ఉత్పత్తి చేసే విద్యుచ్ఛక్తిలో20 నుంచి 23శాతందాకా లైన్ లాసెస్‌లో పోతున్నది. అందుకు కారణం ఏమిటి ? మనకు ఎఫిషియన్సీ లేకనా లేక కొందరు దొంగతనంగా విద్యుచ్ఛక్తి వాడుకొని డబ్బు చెల్లించకుండా పోవడం వల్లనా ? 23 పర్సెంటు విద్యుచ్ఛక్తి ఎందుకు వృధాగా పోతున్నదో ప్రభుత్వం ఆలోచించి దీనిపై సరైన సమాధానం చెప్పడమే కాకుండా ఇక ముందు ఇదిజరక్కుండా అరికట్టాలని మనవిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ బోర్డులో విజిలెన్స్ సెల్ ఉంది కాని అది సక్రమంగా పనిచేయడంలేదు. ఎవరు కంప్లయింట్స్ పంపినా వాటిని బుట్టదాఖలుచేస్తున్నారు. కరెంటు దొంగతనం జరుగుతున్నది, దానిని అరికట్టడానికి విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌వారు విజిలెంట్‌గా లేరని తమ దృష్టికి తెస్తున్నాను. ఈనాడు గ్రామాలలో ప్రజలు కరెంట్ బిల్స్ కట్టడానికి సిద్ధంగా వుంటే డబ్బులు తీసుకొనడానికి ఎవరూ సిద్ధంగా లేరు. వాడకం దారు మహబూబ్‌నగర్‌కో ఏ పట్టణానికో వచ్చి అక్కడి ఆఫీసర్‌ని కలిసి డబ్బు కట్టవలసివస్తుంది. ఈనాడు విద్యుచ్ఛక్తి వాడకందారు వద్దకు వెళ్లి డబ్బు కట్టమంటేనే కట్టరు, అలాంటిది వారంతట వారు వచ్చి డబ్బు కట్టమంటే ఎవరు కడతారు ? బిల్లు కలెక్ట్‌చేసేవారు లేకపోవడంవల్ల ఈనాడు విద్యుచ్ఛక్తి బోర్డుకు కోట్లాది రూపాయలు బకాయిలు పెరిగిపోయి స్టాఫ్‌కి జీతాలు ఇవ్వలేని పరిస్థితి కూడా రావచ్చు. కాబట్టి దీని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఇక ఈనాడు మన రాష్ట్రంలో జనరేషన్ కెపాసిటీ బాగా పెరిగింది, మన పరిస్థితి బాగుందని అనుకొంటున్నాం. కాని పర్‌కేపిటా కన్‌జంప్షన్ యూనిట్లలో చూస్తే ఆంధ్ర రాష్ట్రంలో 105.71 యూనిట్లు వుంటే పంజాబులో 314 యూనిట్లు, మహారాష్ట్రలో 279 యూనిట్లు, గుజరాత్‌లో 245 యూనిట్లు, హర్యానాలో 212 యూనిట్లు, తమిళనాడులో 190 యూనిట్లు ఉంది. అంటే పవర్ జనరేషన్‌లో, పర్‌కేపిటా కన్‌జంప్షన్‌లో తొమ్మిది రాష్ట్రాలు మనకంటే ముందు ఉన్నాయి. అట్లాగే ఇతర రాష్ట్రాలు ఏ రేటుకు పవర్ సప్లయ్ చేస్తున్నాయో మన రాష్ట్రంలోని రేట్లతో పోల్చిచూద్దాం. హెచ్.టి. లైన్స్ ద్వారా ఇండస్ట్రీస్‌కు యూనిట్‌కు 57.54 పైసల చొప్పున మనం వసూలుచేస్తున్నాం. కొన్ని రాష్ట్రాలు మనకంటే తక్కువ రేటుకు సప్లయి చేస్తున్నాయి. కేరళలో 31.32 పైసలకు సప్లయిచేస్తున్నారు. పంజాబులో 57 పైసలకు సప్లయి చేస్తున్నారు. అస్సాంలో 57

పైసలకు సప్లయి చేస్తున్నారు. అదేవిధంగా డొమెస్టిక్ పర్పస్‌కు మనం యూనిట్‌కు 45 పైసలు ఛార్జ్ చేస్తే, మహారాష్ట్రలో 37 పైసలు, ఒరిస్సాలో 28 పైసలు మాత్రం ఛార్జ్ చేస్తున్నారు. అంటే రాష్ట్రంలోకంటే చాలా తక్కువ రేటుకు సప్లయిచేస్తున్నారు. ఇక నాన్-డొమిస్టిక్ పర్పస్‌కు సప్లయిచేసే రేటు ఆంధ్రప్రదేశ్‌లో యూనిట్‌కు 95 పైసలు వుంటే కేరళలో 66 పైసలుమాత్రం ఉంది. అట్లాగే మహారాష్ట్రలో 82 పైసలు హిమాచల్ ప్రదేశ్‌లో 70పైసలు. అస్సాంలో 75పైసలు ఉంది. అంటే మనరాష్ట్రంలో తక్కువ రేటుకి అక్కడి ప్రజలు విద్యుచ్ఛక్తిని ఉపయోగించుకొని సుఖపడే అవకాశం ఉంది. అందువల్ల మనం అభివృద్ధి చెందాం, మనకు సరిపోయేటంత విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసుకుంటున్నాం అనుకొంటే పొరపాటు. మనంఎక్కువ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేసి తక్కువ ధరలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేసినట్లయితే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందడానికి అవకాశంవుంటుందని తమద్వారా మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

Dr. Vizarat Rasool Khan (Asifnagar) : Mr. Speaker, Sir, with regard to drinking water for twin cities, it was stated that 2 TMC water we are receiving from Singure Project, and another 2 tmc will be available in due course. It is not clear what is the budget allocation for this purpose. మ. 12-50

In the ayacut of tail-end area of Nagarjunasar several schemes are pending. These schemes should be taken up in right earnest to benefit the farmers and grow more food for the country. Under Left Canal also number of schemes are pending. There is necessity to expedite and complete all the 128 schemes.

For Nizamsagar the Centre allocated Rs. 410 crores, but upto now the proposed work has not been completed. De-silting work will also have to be taken up immediately to have more area for water.

Again in Nagarjuna Sagar Left Canal only 72 schemes had been completed and another 128 schemes are to be taken up. It is reported that the Centre has given Rs. 111 crores, but the schemes have not been taken up in the last three years. The Minister may please state as to what is the latest position of these schemes.

Flood Control Schemes in Andhra Pradesh are very important and crucial. But, in the last two decades nothing much has been done in this direction.

Power : The State depends mostly on hydro-electric power, and the Minister stated the other day that only short term programmes were taken up and long term are yet to be completed. For hydro-electric power one has to depend on flood and copious water. Krishna hardly gets flooded, whereas Godavari gets more flooded during monsoon. Therefore, much of the hydel energy has to be tapped from Godavari. The State Government must draw up schemes to connect Godavari and Krishna and tap power from both the sources. When the monsoons fail, the industries are starved of power. The Minister must make advance assessment of power required for industries and make alternative arrangements. In this connection they may think of atomic energy plants, wind power and solar energy. So that the hydel power goes to industries without power-cuts, and power from other sources goes for domestic consumption.

There have been several complaints about power losses due to pilferage from big industries and others. If the Department is vigilant it may be able to save more than one crore which we lose on account of pilferages.

Coming to 'slab system' introduced by the A. P. S E. B. I receive number of complaints and representations every day. This system is beneficial neither to the consumer nor to the Goverment. It puts to loss to both - the consumer and the Government.

First I will show how the consumer is put to loss. The slabs have arbitrarily fixed at Rs. 10/-, 20/- 40/-, 60/- etc. The consumer pays every month whatever is fixed for him as slab. But the meter reader comes only once in a year or even once in 14-16 months. Then he takes out the arrears and put it that the consumer has to pay. say Rs. 300/- or 400/- more, and immediately disconnects the power to the consumer. This is inspite of the fact that the consumer had been paying regularly his slab amount,

Next, how the Government is put to loss. As the meter reade goes to the consumers once in a year or two years, many a time i is found that the meters have stopped either on their own or having been manipulated by someone. And it will not be possible to know

howmuch was actually consumed. This being the case the Government is put to loss as the real figure could not be arrived at. Therefore. to avoid malpractice and loss to Government and also hardship to the consumer it is better that the Board reverts to the old system of billing every month and give a grace period of three months to pay that amount.

Many a time I receive complaints from the residents in my constituency about current failure, and when approached to the D E. or higher officer. they say there is paucity of staff. For a big area one D.E. will be there and under him there will be only one J.E. or A.E. This one officer will be incharge, of,both, operation and maintenance. This will be too much for one person to look after. Therefore. my suggestion is that there must be two seperate officers: one to look after the 'operation' side and another one the 'maintenance' side. There is also need to increase the strength of lower staff under him.

There havn also been several complaints that even though the consumer pay their energy bill regularly, the power is disconnected in their houses, for no fault of theirs, This happens because of poor maintenance of accounts, The Accounts Section of the APSEB has to be strengthenad by vigilant and efficient staff, as they do not enter the payments :n the ledger either because of lethergy, overwork or indifference. As a result of this the consummers suffer. Therefore, there is need to install latest calculators and computers and bring the accounts up-to date to avoid any inconvenience to public.

A pro-tata system has been introdueed which is causing much inconveniance to public. but whereas the Government is earing lakhs.

I request the Honourable Minister to take all these points into consideration, and make proper improvements. He is also requested to give replies on the points raised by me here.

Thank you.

శ్రీ ఎమ్. ఓంకార్:- అధ్యక్ష, రు. 895,55.59,300 ఈ నాలుగు పద్దులు కలిపి ఈరోజు వీటిని మనము ఆయోదించబోతున్నాము. పెద్ద తరహా, మధ్య తరహా, చిన్న
మ॥ 1-00 తరహా నీటిపారుదల, శాస్త్ర, సాంకేతిక, విజ్ఞాన పరిసరాలకు సంబంధించిన ఈ డిమాండ్స్ ఈ రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి, రాష్ట్రాన్ని కరువుల నుంచి, వరదల నుంచి విముక్తిచేయడానికి ప్రధానమైనటువంటి డిమాండ్స్, కాని, దురదృష్టం ఏమిటంటే ఈ అవసరాలు తీర్చే విధంగా ఈ డిమాండ్స్‌కి కేటాయించిన డబ్బు ఏవిధంగాను సరిపోదు. వాస్తవం చెప్పాలంటే నీరు, విద్యుచ్ఛక్తి ఈ రెండే రెండు మనలను కరువుల బారినుంచి, వరదల బారి నుంచి కాపాడేటటువంటివి. శాస్త్ర సాంకేతిక విజ్ఞాన పరిసరాలయొక్క పరిరక్షణ ఇవన్నీ ఉంటాయి. మేము మొట్టమొదటి నుంచి చెపుతూ ఉన్నాము. అయ్యా, మీరు చెపుతున్నటువంటివి మన కాగితాల మీద బాగానే ఉంటాయి. నిర్మాణములో శ్రీశైలం ప్రాజెక్టు ఎడమతట్టు కాలువ, తెలుగు గంగ ప్రాజెక్టు, నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువలు, శ్రీరామసాగర్ రెండవ, మూడవ దశలు అట్లాగే జూరాల, వంశధార, ఏలేరు అదేవిధంగా కొత్త ప్రాజక్టులకి వస్తే ఇచ్చంపల్లి, పోలవరం, పులిచింతల — ఇవికాక మధ్యతరహా, చిన్నతరహా, ఎత్తిపోతల పథకాలు, ఇవన్నీ చెపుతున్నారు. ఇవే కాకుండా బొలెస్పింగ్ రిజర్వాయర్స్ ఉన్నాయని అంటున్నారు. కాని వీటికి అన్నిటికి ఎంత ఖర్చవుతుందన్నది ఈప్రభుత్వం దగ్గర అంచనా ఏమాత్రమూలేదు. పైగా ఎలక్ట్రిసిటీ విషయములో చాలామంది చెప్పారు. గత ప్రభుత్వాలు జలవిద్యుత్‌మీద ఆధారపడి ఒక పొరపాటు చేశాయని ఈ ప్రభుత్వం అంటోంది. ఈ అవగాహనతప్పు. థర్మల్ విద్యుత్ పెంచుకోవలసిందే. అదే సమయంలో జల విద్యుత్ ఎంత మేరకు ఉత్పత్తిచేయడానికి వీలవుతుందో అంత మేరకు పెంచడానికి అవకాశం ఉంటే శాయశక్తులా ఉపయోగించాలి, ఈ రెండు అభివృద్ధి చేసుకోవాలి. జలవిద్యుత్ తప్పనే భావం చాలా పొరపాటు అవుతుంది. అటువంటప్పుడు వీటన్నిటికి ఎంతఅవుతుందిఅని కొంతమంది నిపుణులలో సంప్రదించినప్పుడు వారుఇచ్చిన సలహా యేమిటంటే ఈరోజున మన ప్రభుత్వ ఆలోచనలో ఉన్నటువంటిది, పైగా ముఖ్యమంత్రిగారు, మన ఇరిగేషన్‌శాఖామాత్యులు శాసనసభలో చెపుతున్నారు- ఒక నీరు చుక్కకూడా వృధాకాకుండా చూడడం మాధర్మం అంటున్నారు. ఆపని చేయాలంటే పెద్దతరహా, మధ్యతరహా, చిన్నతరహా- అన్నిరకాల నీటివనరులు, డ్రెయినేజ్‌స్కీములలో సహా అన్ని చేపట్టాలంటే సుమారు రు. 12 వేల కోట్లు వీటికి అవుతుంది. విద్యుచ్ఛక్తికోసం సుమారుగా రు. 8 వేల కోట్లు - జలవిద్యుత్‌కాని, థర్మల్ విద్యుత్‌కాని మొత్తం రెండు కలిపి- అంటే వీటికి సుమారుగా రు. 20 వేల కోట్లు అవుతుంది. ఈ రు. 20 వేల కోట్లు మీరు ఎక్కడి నుంచి సంపాదించుకు వస్తారు అనే విషయములో నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది యేమిటంటె మీరు రెండు కమిటీలు వేయండి. ఒకకమిటీ చేయవలసిన పని ఏమిటంటె మనము చేపట్టవలసినది, నిర్మాణములో ఉన్నవి ఒక్క నీటి చుక్కకూడా వృధాపోకుండా ఉండడానికి భారీ, మధ్య, చిన్నతరహా ప్రాజక్టులు, ఎత్తి

పోతల పథకాలు, డ్రెయినేజి స్కీములు అవి ఎన్ని ఉన్నాయో వాటికి ఎంత డబ్బు ఖర్చవుతుందన్నది అంచనా వేయాలి. అలాగే జల విద్యుత్, థర్మల్ విద్యుత్‌కు ఉన్న అవకాశాలు. వాటికిఅయ్యేఖర్చు. ఈరెండు పనులు చేయడానికి ఒక కమిటీని వేయండి ఇక రెండవ కమిటీ చేయవలసింది వీటికి అయ్యే ఖర్చు రు. 20 వేల కోట్లు అవుతుందనే నమ్మకంమీద రు. 20 వేలకోట్లు సంపాదించే మార్గాలు ఏమిటీ అన్నది చూడాలి. ఇది ఒక సంవత్సరములో సాధ్యంకాదు. వీటికోసం మార్గాలను అన్వేషించడానికి కమిటీకి చెప్పండి. ఇందులో మొదటి నుంచి మేము ఒకసూచనచేస్తూ వచ్చాము. రు. 5 లక్షలు అంతకన్నా ఆస్తి ఉన్నవారిమీద ప్రకృతి విపత్తు పన్ను అవి ఒక పన్ను వేయండని చెప్పాము. సంవత్సరాలని రు. 1000 కోట్లు. రు. 1500 కోట్లు వచ్చేలా ఒడ గ్రేడెడ్ సిష్టం మీద దీనిని రూపొందించండి. ఆ వచ్చే డబ్బును ఇంకొక దానికి ఖర్చుపెట్టకుండా 20 సంవత్సరాలలో ఒక ప్రణాళిక వేసుకొని దానిని కేవలం ఈ నీటిపనరులు. విద్యుచ్ఛక్తికి ఉపయోగించండని చెపుతూ వస్తున్నాము. దీనితోపాటు. ఇతరదేశాల సహాయం ఎంత వస్తున్నది. కేంద్రప్రభుత్వం ఏమి ఇస్తున్నది అంటే ఆ వచ్చే సహాయం తీసుకుంటే నేను వద్దనను కాని ఇతర దేశాల సహాయం, కేంద్రంయొక్క సహాయంఅంటూ చూసుకుంటూ పోతే ఇది సాధ్యంకాదు. మన రాష్ట్రం స్వయంగా తన వనరులను సంపాదించుకోవాలని నేను ఇక్కడక్కోరుతున్నాను. ఈ సందర్భంలోనే నాగార్జునసాగర్ వద్ద అణు విద్యుత్ కేంద్రం నెలకొల్పడానికి ఈ ప్రభుత్వం గట్టిగా కృషిచేయాలి. కొంత మంది తెలిసో తెలియకో మూఢవిశ్వాసాలమీద ఆధారపడో. మరొక రకంగానో కొన్ని ఒనుమానాలు రేగ్గొడుతూ ఉద్యమం తెస్తున్నారు. ఇదివరకే మనకు రావలసిన అణు విద్యుత్ కేంద్రం ఒమిళనాడులోని కల్పాకంకు పోయింది. మన చేతకానితనంవల్ల అది పోయింది. దయచేసి ఇప్పుడుకూడా ఈ ఆందోళన ఇదే రకంగా సాగితే నాగార్జున సాగర్ దగ్గర అణు విద్యుత్ కేంద్రంకూడా మనకు దక్కకుండా పోతుంది కాబట్టి దీని కోసం మన ప్రభుత్వం కృషిచేయాలి. ఈ సందర్భములో శాస్త్రి సాంకేతిక అభివృద్ధి మనకు ఎంతయినా అవసరం. ఈ మధ్యనే ఫారెస్ట్ మినిష్టర్‌గారు హైదరాబాదులో కృత్రిమ వర్షాలు కురిపిస్తామని చెప్పి ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటన ఎటుపోయిందో తెలియదు. పత్రికలలో వచ్చిన వార్తల ప్రకారం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌వారు అడ్డం పెట్టారు. కాబట్టి దీనిని తీసుకురాలేక పోయాము అన్నారు. ఏదైనా అలాంటి అవకాశాలు ఉన్నప్పుడు మనము తప్పనిసరిగా ఉపయోగించుకోవాలి. దీనికి సంబంధించిన శాస్త్రి సాంకేతిక అభివృద్ధిని తప్పకుండా వృద్ధిపరచవలసిన అవసరం ఉంది.

అట్లాగే సాగర్‌నీరు హైదరాబాదుకు తీసుకురావడం ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకాన్ని తప్పకుండా అమలుపరచాలి. నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. మొత్తం స్కీములన్నీ సమగ్రంగా అమలుచేసినప్పుడు. గోదావరి నీటిని కృష్ణకు మళ్లించి కరువు ప్రాంతాలకు సప్లయిచేసేదానికి అవకాశాలు ఉంటాయి. ఆ దృష్టితో

మనం చూడాలి. కాని ఒక చుక్క నీరుకూడా వాడుకోవడం చేతకావడం లేదు. ఉన్న నీరు సముద్రంలోకి పోతూఉంటే నోరు వెళ్లబెట్టి చూస్తున్నాము. అలాంటి పరిస్థితి కాకుండా తీసుకొని రావాలంటే మీరు ఏస్టిమేట్ అయితే తయారుచేశారు. రు. 200 కోట్లు అవుతుంది అన్నారు. కాని రు. 20 కూడా ఈ బడ్జెట్‌లో కేటాయించలేదు. మీవగ్గర వనరులుకూడా లేవు. అలాంటి పరిస్థితిలో మీరు ప్రకటనలుచేసి నిరాశ చెందేటట్లుగా చేయవద్దని నేను మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీశైలం ఎడమగట్టు కాలువ ఎందుకు అడుగుతున్నది అనేదానికి నాకు బలమైన అనుమానం ఉంధి. ఆయితే సాక్ష్యాలు. అధారాలుమాత్రం నాదగ్గరలేవు. కేంద్రప్రభుత్వములో వున్నటువంటి ఈవాటర్ కంట్రోలు కమీషన్‌కు ఒక దురభిప్రాయం కల్పించబడింది. శ్రీశైలం లెఫ్టు బేంక్ కెనాల్ ఒక పోలిటికల్ స్లోగన్ అని అది నిజముగా అవసరమైనది కాదని మీరు కలిగించి ఉన్నారు.

మ॥ దానికి ఎవరు బాధ్యులు, ఏమిటి అనేది వేరే విషయం. అ దృష్టితో రాజకీయ
1—10 కారణాలతో రావలసిన మంజూరు కావడం లేదని ఉంది. అదొకటి.

రెండవది. మాటమాటకు కర్ణాటక ప్రభుత్వాన్ని గురించి ప్రస్తావన వస్తున్నది. బచావత్ కమిషన్ తీర్పుకు విరుద్ధంగా కర్ణాటక ప్రభుత్వానికి పైన ప్రాజెక్టులను కట్టుకోడానికి, మధ్యతరహా ప్రాజెక్టులను నియమించడానికి అఫిషియల్‌గా అనుమతిఇచ్చారని తెలిపింది. నిజమా? అనధికారికంగా కట్టుకుంటున్న విషయం వదిలేయండి. అఫిషియల్‌గా కేంద్రప్రభుత్వం, సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతి ఇవ్వడం పట్ల మన ఇంజనీర్లు ఆక్షేపణ తెలిపారాలేదా? తరువాత అడవుల సమస్యను అడ్డం పెట్టుకొని కొన్ని ప్రాజెక్టులను ఆటంకపరచే కేంద్రచర్యలను మనం ఖండించవలసిన అవసరంఉంది. అడవులు స్టేట్ సబ్జెక్ట్‌గా ఉన్నదానిని, కన్‌కరెంట్ సబ్జెక్టుగా పెట్టడంతో ఈ గతి వచ్చింది. అడవులు స్టేట్ సబ్జెక్టు కావాలే కానీ కన్‌కరెంట్ సబ్జెక్టు కారాదు. మునిగిపోయిన భూములకు, ప్రత్యామ్నాయంగా భూమిమాత్రమే చూపాలి కానీ కాంపెన్‌సేషన్ కాదు అనే సిద్ధాంతం తప్పు. దీనిని మనం ఖండించవలసిన అవసరంఉంది. ఒకసారి నదీజలాలవివాదం ముగిసిన తరువాత, ఏరకమైన ప్రాజెక్టులు కట్టుకోవాలి అనేది రాష్ట్రప్రభుత్వానికిఉండాలి కానీకేంద్ర ప్రభుత్వానికి కాదు. సరైన పై ఖరిని ఈ విషయంలో తీసుకోవాలి. రాష్ట్రప్రభుత్వం ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసుగా దిగజార్చబడింది. ప్రతి ప్రాజెక్టుకీ వారికి వ్రాయాలి. వారు వేసే ప్రశ్నలకు మనం సమాధానం చెప్పాలి. ఒక ఇ. ఇ. ఎస్. ఇ. కి రిపోర్టు ఇవ్వడంలో ఎట్లా కాలం గడుస్తుందో ఒక రాష్ట్ర ప్రభుత్వం విషయంలో కూడా అదే రకంగా నదీజలాల మీద ప్రాజెక్టులు నిర్మించుకొనే విషయంలో దిగజార్చడమైంది. ఇది క్షమించరానిది.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు విషయానికి వస్తే, భారం ఎదుర్కోవలసి ఉంటుంది. 30, 40 సంవత్సరాలకు ఈ ప్రాజెక్టు, ప్రాజెక్టుగా ఉండదు. అయిపోతుంది. బురద పేరు

కుంటుంది. సిల్ట్ బాగా పెరుగుతుంది. దానికిగాను ఇప్పటినుంచే ప్రత్యామ్నాయంగా స్కీములను రూపొందించుకోవాలి. మొత్తం ఆయకట్టుని కాపాడుకోవడానికి చర్య తీసుకోవాలి. దానిక్రింద ముఖ్యమైన స్కీములను చాలా చేపట్టాలి. వీటి విషయంలో సమగ్రమైన దర్యాప్తు జరిపి, వెంట వెంటనే చేపట్టాలి. లేకపోతే లాభంఉండదు. శ్రీరాంసాగర్ మెయిన్ రిజర్వాయర్ నుంచి సిద్ధిపేట, జనగాం, సూర్యాపేటలకు — కీర్తిశేషురాలు శ్రీమతి ఇందిరాగాంధీ గారు బహిరంగంగా ప్రకటించారు ప్రొటెక్టెడ్ వాటర్ స్కీం పెడతామని అన్నారు. దాని గురించి ఒక్క స్కీము కూడా తయారు చేయలేదు. డబ్బు ఉందా లేదా అనే విషయం తరువాత. మరొకటి, దాంతో పాటు ఇంజనీర్లు తయారు చేశారు. లోయర్ మానేరు డ్యాం రిజర్వాయరు నుంచి లేదా మరొక చోటనుంచి నీరు తీసుకొని జనగాం ప్రాంతమే కాకుండా భువనగిరి, హైదరాబాదుకు తీసికొనిరావడానికి, రంగారెడ్డి జిల్లాలో కొంత భాగంలో ప్రవహించడానికి, వరంగల్‌లో మెట్టప్రాంతంలో గల గణపురం వగైరా ప్రాంతాలకు నీరు పోవడానిని స్కీము చేసారు. అది ఏమైంది. వాటిని వెంటనే చూసుకోవాలి. ఈ మధ్య గౌరవనీయులైన పెద్దతరహా శాఖా మంత్రిగారు మమ్మలిని అందరినీ. ఇంజనీర్లను సమావేశపరచి, చర్చించారు. చాలా విషయాలు చర్చించాము. ఇంజనీర్లు చక్కగా నోట్‌చేసుకున్నారు సంతానం గారు కూడా చక్కగా సంక్లిష్టం చేశారు. అంతా బాగానే ఉంది. కాగితాల మీద పెట్టుకొని మురిసిపోవడమేనా ? ఏమైనా చర్య తీసుకునేది ఉందా ? లోకలైజేషన్ విషయాలను, మెయిన్ కాలువలు కానీ బ్రాంచీలు కాని తవ్వేటప్పుడు దాని చుట్టుపక్కల గల చెరువులకు, కుంటలకు అవసరమైన కాలంలో నీరు అందించడానికి వీలుగా ఎక్కడికక్కడ తూములు ఉంచండి. ఆ తరువాత ఆలోచిస్తే లాభం ఉండదు: అని చెప్పాము. నా నియోజక వర్గంలో ముఖ్యంగా మేరుపంచబ్రాంచి నుంచి పాకాల వరకు 30 వేల ఎకరాల త్రోవలో గల చెరువులకు, కుంటలకు ఆధారాన్ని కల్పిస్తూ, ఆ పాకాల చెరువువెనుకగల 7 వేల ఎకరాల పల్లపు కాలువ క్రింద నీరు ఆవ్వడానికి, సుమారు 30 వేల ఎకరాలకు నీరు తీసుకుపోయే కెపాసిటీ పెడుతూ నిర్మించవలసిన అవసరం ఉంది.

బ్రిడ్జిల విషయంలో మూడు కిలోమీటర్లకు ఒకటి అనే పేరు అవసరం లేదు. అదే విధంగా డైవర్షన్ రోడ్‌కి ఎక్కువ ఖర్చు అవుతుందా, బ్రిడ్జికి ఎక్కువ ఖర్చు అవుతుందా అనేది చూడాలి. డైవర్షన్‌కి ఎక్కువ ఖర్చు అయ్యేట్లయితే బ్రిడ్జి కడితేనే బాగుంటుంది. అవసరమైన చోట్ల కట్టడానికి చర్యలు తీసుకోవాలి. నా నియోజక వర్గంలో పాకాల చెరువు గురించి పదే పదే మనవిచేశాను. బందిపంకులవాగుకి నీరు వచ్చేట్లు చూడండి. శాశ్వతంగా సమస్య పరిష్కారం అవుతుంది అన్నాము. వినలేదు. నా నియోజక వర్గంలో వందల మీడియం, మైనర్ ఇర్రిగేషన్ స్కీములు ఉన్నాయి. వాటిని తీసుకోవడం లేదు. డబ్బు లేని కారణం ఉంది. దయచేసి వెంటనే వాటిని అమలుచేయాలి. అట్లాగే మెయిన్‌టెనెన్స్ గ్రాంట్స్ లేక ఎక్కడా సరిగ్గా రిపేర్స్ కావడం లేదు. మొన్నటి వరదలకు నా నియోజక వర్గంలోని ములుగు, నర్సంపేటలలో గత సంవత్సరం ఎక్కడ గండ్లు పడ్డాయో తిరిగి

అక్కడే గండ్లు పడినాయి. రిపేర్స్ ఎంత సమర్థవంతగా ఉన్నాయో చూడండి. డబ్బులు మింగడం, లంచగొండితనం, కమీషన్స్ పెరిగిపోతున్నాయి. పని నాణ్యత తగ్గిపోచున్నది.

ఎలక్ట్రిసిటీ విషయానికి వస్తే, నా నియోజకవర్గంలో అడవి ప్రాంతాలలో కొన్ని గ్రామాలలో సోలార్ సిస్టం అని పెట్టారు. అది దరిదగమారిది. పనికిరాదు. ఆ సిస్టంను డెవలప్ చేయవలసిందే కాదనడం లేదు. కానీ నా నియోజకవర్గంలో పెట్టినవి వృధా. డబ్బు దండగ. అవి వద్దు. అట్లాగే గ్రామీణ విద్యుదీకరణ విషయం. లైన్ ఛార్జీలు ప్రభుత్వమే భరించాలి అని చెప్పాము. ముఖ్యమంత్రిగారు కూడా గత మార్చిలో ఓట్ ఆన్ ఎకౌంట్ సందర్భంలో వాగ్దానం చేశారు. నిన్న కూడా చేశారు. కానీ బాధతో చెప్ప వలసివస్తోంది. విద్యుత్ శాఖ మంత్రిగారు రాజారెడ్డిగారు నా సహచరులు. డబ్బు ఎట్లా ఆనే ప్రశ్న వేశారు. ఆయనగారు చేసేట్లు కనిపించడం లేదు. మరి ముఖ్యమంత్రి గారి హామీకి విలువ ఇస్తారా? శాసన సభ్యుల సలహాలకు విలువ ఇస్తారా? పరిస్థితి తెలియదు. ఇచ్చిన మాట నిలబెట్టుకోండి. వసూలు చేసే పద్ధతిలో చేయమనండి లైన్‌చార్జీల పేరుతో గ్రామీణ విద్యుద్దీకరణ కార్యక్రమం ఆపకండి. బాధాకరమైన విషయం ఏమంటే, ఈ శాఖలో పెరిగిన లంచగొండితనం మహమ్మారిగా, భరింపరానిదిగా తయారయింది. లంచం లేనిదే ఒక్కపని కాదు. ఎం. ఎల్. ఎ లను ఖాతరు చేయరు. అయితే కొంతమంది నిజాయితీపరులున్నారు. అటువంటి వారికి నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపు తున్నాను. వారు నిజాయితీగా పనిచేస్తారు. పైసాకి ఆశించరు. జనానికి సౌకర్యాలు చేస్తారు కానీ అటువంటి వారి సంఖ్య చాలా తక్కువ. వారందరినీ నేను ఒకే గాటిన కట్టడం లేదు. కానీ జనరల్ ఫీచర్ లంచగొండితనం. దాంతో సామాన్య ప్రజలు నష్టపోతు న్నారు.లంచాలు తీసుకుంటున్నారని చెప్పే వారం ఉన్నాము కానీవానికి శిక్షవేసే వారులేరు. దాని వల్ల ఏమవుతుంది? చెప్పే వారి మీద పరోక్షంగా చర్యలు తీసుకొని పాతాళానికి అణచేస్తారు. ఇది దృష్టిలో పెట్టుకొని అవసరమైన కట్టుదిట్టాలు చేసుకోవాలి.

రామగుండం థర్మల్ స్టేషన్ నుంచి వరంగల్‌కి కరీంనగర్ నుంచి 220 కె. వి. లైన్ ఇస్తామని చెప్పారు. ఇది చెప్పి దాదాపు ఇప్పటికి 10 ఏళ్ళు అయింది. ఈ నాటికీ అమలు కాలేదు. ఎప్పటికి అవుతుంది? 10 సంవత్సరాలలోనా, 20 సంవత్సరాలలోనా చెప్పండి. చెప్పకపోతే లాభం లేదు. కరీంనగర్, వరంగల్ జిల్లాలను గ్రిడ్‌లో చేర్పించండి. అప్పుడే రక్షణ ఉంటుంది. లేకపోతే లేదు. విద్యుచ్ఛక్తిలో నాలుగువేల మంది కాజువల్ లేబరును 1981 వ సంవత్సరం నుంచి పని చేస్తున్న వారిని తగ్గించారు. 2,500 మంది ఆంధ్రప్రాంతం వారు, 1500 మంది తెలంగాణా ప్రాంతం వారు ఉన్నారు. ఆంధ్రప్రాంతం వారిలో ఎందరిని తీసుకున్నారో తెలియదు కానీ తెలంగాణాలో 1500 మందిలో 500 మందిని మాత్రం తీసుకున్నారు. ఇంకా 1000 మంది ఉన్నారు. కనుక వారందరినీ తీసుకోవాలి. ఇంద్రసేనారెడ్డి గారు రష్యా గురించి సందర్భ శుద్ధి

లేకుండా చెప్పారు. దానికి జవాబు చెప్పక తప్పదు. రష్యాలో కూటికి చావడం లేదు. మన వంటి పేద దేశాలను పది ఆయినా సాకగల స్థితిలో వారున్నారు. ఇంకా ఉత్పత్తి అభివృద్ధి చేయడానికి, సాపేక్షికంగా ఉన్న లోపాలేమిటి, అధనంగా ఉత్పత్తి ఏ రకంగా సాధించవచ్చును అనేది ఆలోచిస్తున్నారు. భారీ ప్రాజెక్టులకు, చిన్న ప్రాజెక్టులకును ఒక దాని కొకటి సంఘర్షణ లేకుండా చూసుకుంటున్నారు. ఇబ్బందులు పరిష్కరించుకోడానికి ముందుకు పోవడానికి ఆలోచిస్తున్నారు. వారిని చూసి మనం భారీ పరిశ్రమలు పెట్టు కున్నాము కనుక నష్టం వచ్చిందని అంచనా వేయడం తప్పు. సర్ అర్థర్ కాటన్ నిర్మించిన భారీ ప్రాజెక్టులు ఉండడం వల్లనే కృష్ణా గోదావరి జిల్లాలు ఇట్లా ఉన్నాయి. లేకపోతే మనం ఎక్కడ ఉండేవారమో ? రష్యాని కించపరచి మాట్లాడితే బాగుండదు,

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- రష్యాకి ఒకసారి వెడితే తెలుస్తుంది.

శ్రీ ఎం. ఒంకార్ :- వెళ్లివచ్చాను. వెళ్లంధి వారే.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- ఇప్పుడు పునర్నిర్మాణం అన్న దాని గురించి కాదు. ఫుడ్ ప్రాబ్లమ్ పోవాలని వాళ్లు స్టేట్‌మెంట్ ఇస్తున్నారు. ఫుడ్ ప్రాబ్లమ్ లేదని వీరు చెబుతున్నారు.

శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు:- శాసనసభలో రష్యా గురించిన తగువు అక్కర లేదు. మిత్రులు ఇంద్రసేనారెడ్డిగారు ఒక్కసారి తప్పకుండా రష్యా వెళ్లి చూసిరావాలని అంటున్నాము. వారు వెళ్తానంటే మేము కూడా తోడ్పడతాము. 25 కోట్ల జనాభాగల రష్యా 24 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను పండిస్తున్నది. 80 కోట్ల ప్రజలు గల భారత దేశంలో 15 కోట్ల టన్నుల కొరకు ప్రయత్నం చేస్తున్నాము. కాబట్టి వారికి, మనకూ పోలిక ఎక్కడా లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అయినా ఇంపోర్టు చేసుకొంటున్నారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- పశువులకు, అన్నిటికి ధాన్యంపెట్టి వాళ్లు మాంసం తింటు న్నారు. అందుకే ఇంకొకటి చేసుకొంటున్నారు. మనం 15 కోట్లు తినలేక 3 కోట్లు మురగ పెట్టుకొని ఇప్పుడు 13.50 కోట్లు వచ్చేదానికి చూస్తున్నాము.

శ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ):- సోవియట్ యూనియన్‌ను భూతలస్వర్గం అన్నారు.

శ్రీ కె. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇరిగేషన్ ఏలక్ట్రిసిటీకి 1988-89 సంవత్స రానికి ప్రవేశపెట్టబడిన డిమాండ్స్‌ను నేను బలపరుస్తున్నాను: కొన్ని సూచనలను చేయ దలచుకొన్నాను. ముఖ్యంగా ఈ బడ్జెటునందు ఇరిగేషన్‌కు ఎలక్ట్రిసిటీకి టాప్ ప్రయా రిటీ ఇచ్చి బడ్జెటు ఎలొకేషన్స్ చేసినందుకు ప్రభుత్వానికి నా ధన్యవాదాలు తెలియజేసు

కొంటున్నాను. ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ 5 సంవత్సరాలలో ఏ ఏ కార్యక్రమం ఎలక్ట్రిసిటీలోగాని, ఇరిగేషన్‌లోగాని తీసుకొందో మన అందరికీ తెలిసిన విషయమే. కానీ కొంతమంది మిత్రులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఇరిగేషన్‌కుగాని. ఎలక్ట్రిసిగాటిని సరయిన కేటాయింపులు చేయలేదని చెప్పడం జరిగింది. ముఖ్యంగా వారి దృష్టికి నేను కొన్ని విషయాలు తీసుకురాదలచు కొన్నాను. ఈరోజు ఒక ఇరిగేషన్ ప్రాజెక్టుకు రు. 150 లు ఖర్చుపెట్టి ఫౌండేషన్ స్టోన్‌వేసినంతమాత్రాన ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తికావడం ఎంతకష్టమో ఆలోచించ వలసిన అవసరం ఉంది. ఎప్పుడో నాగార్జునసాగర్ శంకుస్థాపన చేసుకొన్న తరువాత కూడా లెఫ్ట్‌కెనాల్, రైట్‌కెనాల్, డెలెండ్ ప్రాంతాలకు ఇంకా కొన్ని పనులు చేస్తూనే ఉన్నాము, అలాగే అనేక ప్రోజెక్టులు ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత చిత్తశుద్ధితో పేద ప్రజలను కాపాడాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు తీసు కొన్నాము, అది ప్రజలకు తెలుసు ఈరోజు అపోజిషన్ పార్టీతో కూర్చున్నంతమాత్రన తెలుగుదేశంపార్టీని విమర్శించినట, పరిపాటి అయితిని ఇది ప్రజలక్కు తెలియనీ విషయం కాదు. ఈ 5 సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత అదనంగా ఎంత అభివృద్ధి చేసిందో వారిదృష్టికి తీసుకురావలసిన అవసరం ఉందని సభా ముఖ్యంగా తెలియజేస్తున్నాను. 1982 _ 83 సంవత్సరం వరకు ఉన్న పొటెన్షియాలిటీ అఫ్ అగ్రి కల్చర్ లాక్స్ అఫ్ ఏకర్స్‌లో చూసుకుంటే 13.09 ఉంటే ఈ 5 సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 4.34 లక్షల ఎకరాలు ఇరిగేషన్ ప్రొడక్షన్ కల్పించింది. ఆలాగే లిఫ్ట్ ఇరిగేషన్ 1982 _ 83 లో 63 మాత్రం 35 సంవత్సరాల కాలంలో కాంగ్రెసు గవర్నమెంటు ఇస్తే. తెలుగుదేశం వచ్చాక ఈ 5 సంవత్సరాలలో 44 లిఫ్ట్ ఇరిగేషన్ ఇచ్చిన విషయం ఒక్కసారి గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది. బోర్‌వెల్స్. ఎ. పి. ఎస్. ఇ.. ఎస్. ఐ. డి. సి., 1982 _ 83 వరకూ 2592 ఉంటే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 7585 ఈ 5 సంవత్సరాలలో చేసుకొన్న విషయం వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పటికి మొత్తం 19.177 బోర్‌వెల్స్ వేసాము. ఆలాగే చెక్‌డామ్స్‌గానీ, లేక సర్క్యులేషన్ ట్యాంక్సుగాని 1982 _ 85 సం॥ రాల వరకూ మనరాష్ట్రంలో ఎక్కడాకూడా ఏమీ చేయని విషయం వారి దృష్టికి తీసుకు వస్తున్నాను. టి. డి. డి. వచ్చిన దగ్గర నుంచీ 26.149 చెక్‌డామ్స్‌గాని. సర్క్యులేషన్ ట్యాంక్స్‌గానీ కట్టడం జరిగింది. పంప్‌సెట్స్‌గురించి ఆలోచిస్తే నర్సిరెడ్డిగారు మాట్లా డుతూ టి. డి. పి. వచ్చిన తరువాత మొత్తం అంతా కలసినా 6 లక్షల అగ్రికల్చర్ పంప్‌సెట్స్‌కూడా ఇవ్వలేదని చెప్పారు. అది కరక్టుకాదు. అప్పటి కాంగ్రెసు ప్రభుత్వం 53,36,000 పంప్‌సెట్స్ ఇస్తే. ఈ 5 సంవత్సరాలలో టి. డి. పి. వచ్చిన తరువాత 4.09 లక్షల పంప్‌సెట్స్ అగ్రికల్చర్‌కు ఇవ్వడం జరిగింది. అంతేగాక టి. డి. పి. వచ్చిన తరువాత చిత్తశుద్ధితో ఇరిగేషన్ డెవలప్‌చేయాలని తెలుగు గంగ ప్రాజెక్టు తీసు కొంటే, ఆరోజున ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీగారు ఉన్నప్పుడు ముడు

రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ కలిసి ఆ ప్రాజెక్టు ఇవ్వాలని సహృదయంతో మద్రాసు పట్టణానికి 5 టి. ఎం. సి. వాటర్ ఆంధ్రప్రదేశ్ నుంచి ఇవ్వాలని ఆ ప్రాజెక్టు తీసుకొన్న విషయం మీదృష్టికి తీసుకువస్తున్నాను. కానీ ఇంతవరకూ కేంద్రప్రభుత్వం సరయిన క్లియరెన్సు ఇవ్వక, దానిమీద అనేక ఇబ్బందులు పెడుతున్న విషయం అందరికీ తెలుసు. లీడర్స్ అందరూ మాట్లాడారు. తెలుగు గంగ ప్రాజెక్టు సక్రమంగా కంప్లీట్ చేయగలిగితే అధోగతిగా ఉన్నటువంటి కర్నూలు, కడప రాయలసీమకు దగ్గర దగ్గరగా 111- లక్షల హెక్టార్సు ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఇవ్వడానికి అవకాశం ఏర్పడుతుంది. నెల్లూరు- చిత్తూరు జిల్లాలకు 124 లక్షల హెక్టార్సు ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఇవ్వడానికి అవకాశం ఉంది. సోమశిల ప్రాజెక్టు ఇదివరకుఉన్న 119 లక్షల హెక్టార్సుకాకుండా అదనంగా ఈ ప్రభుత్వం వచ్చాక 44.235 హెక్టార్లకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. శ్రీశైలం రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ లెక్కవేసుకొంటే ఈరోజు కర్నూలు, కడప రైట్ కేనాల్ ద్వారా దగ్గర దగ్గర 76,298 హెక్టార్లకు. మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలకు 121 వేల హెక్టార్లకు ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఈ ప్రభుత్వం వచ్చినతరువాత ఏర్పాటు చేసిన విషయం పెద్దలందరి దృష్టికి తీసుకువస్తున్నాను. తుంగభద్రా హైలెవల్ స్టేజ్-2 ఆల్ మోస్ట్ ఆల్ కంప్లీట్ అయ్యే పొజిషన్ లో ఉంది. జూరాల ప్రాజెక్టు గురించి ఇంతకు ముందు నర్సిరెడ్డిగారు చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లాలో 41.360 హెక్టార్ల భూమి ఇరిగేషన్ ఫెసిలిటీస్ కలుగజేసిన విషయం అందరికి తెలుసు. వంశధార ప్రాజెక్టు గురించి దివాకర్ రెడ్డిగారు చెప్పారు, 160 ఎకరాలు ఒరిస్సా రాష్ట్రం వారిది మునిగిపోతోంది. ఇప్పుడు ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఏమీ చేయలేక మెదలకుండా కూర్చున్నారని నింద వేసారు. అక్కడఉన్న గవర్నమెంటు కాంగ్రెసు వారే కదా. వారు ఎందుకు టేకప్ చేసి 106 ఎకరాలకు ఎగ్జంప్షన్ ఇచ్చి ఆ ప్రాజెక్టు ఎందుకు ఇప్పించలేదని కాంగ్రెసుపార్టీ నాయకులను అడుగుతున్నాను.

ఏలేరు రిజర్వాయర్ గురించి ప్రొద్దునకూడా శాసనసభలో అనేక విషయాలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంటుకు వాటర్ సప్లయిచేసే విషయమేగాక, వైజాగ్ డిస్ట్రిక్టు ఈస్ట్ కు 27 వేల హెక్టార్లకు నీరు సరఫరాచేసే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను.

ఇరిగేషన్ విషయంలో ఇదివరకు మా చిన్నతనంలో కృష్ణా నదికి అనేకసార్లు వరదలు రావడం, కొట్టుకుపోవడం జరుగుతుండెను. కాని శ్రీశైలం డాం కట్టిన తరువాత కృష్ణా రివర్ కు ఎప్పుడూ కూడా వరదలు రావడం జరగలేదు. అదే విధంగా గోదావరిలో ప్రతి సంవత్సరం దగ్గర, దగ్గర ఈ 4, 5 సంవత్సరాలలోనే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు సార్లు వరదలకు గురికావడం జరిగింది. ఇలాంటప్పుడు ఈ గోదావరి మీద పోలవరం బ్యారెజ్ కాని, అలాగే ఇంకా ఏదయినా బ్యారేజ్ కానీ కట్టి వరదలు రాకుండా ఏర్పాటుచేయాలి. పోలవరం ప్రాజెక్టు విషయం ఈరోజు కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. దానిని మనం కట్టుకొంటే 2 లక్షల 95 వేల హెక్టార్ల

ఇరిగేషన్ ఫెసిలిటీ కల్పించవచ్చు. అలాగే విశాఖపట్టణానికి వాటర్ సప్లయి యివ్వవచ్చు. అక్కడినుంచి కృష్ణా నదికి దగ్గర, దగ్గర 80 టి. ఎం. సి.ల నీటిని తెచ్చుకోవాడానికి అవకాశం వున్నది. అక్కడ పవర్ ఇరిగేషన్ కూడా 700 మెగావాట్లకు సప్లయి చేసుకొనే అవకాశ వుంది. నీటన్నిటిని కూడ కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే ఇంతవరకు క్లియరెన్స్ రాకపోవడం దురదృష్టకరము. దీనితో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం పైన ఎంత సవతి తల్లి ప్రేమ వుందో ఒక్కసారి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. తరువాత ఫండ్స్ విషయం గురించి చాలామంది మిత్రులు చెప్పారు. ఈ సంవత్సరం ఫండ్స్‌కు బాగానే అలకేషన్ ఇచ్చారు. పోయిన సంవత్సరం ఇచ్చిన ఫండ్స్‌లో అంతా ఖర్చు పెట్టలేదని చెప్పారు. అది చాలా దరదృష్టకరమైన విషయం. ప్రభుత్వం ఫండ్స్‌ను సక్రమమైన మార్గంలో యుటిలైజ్ చేయవలసిన ఆవసరం వున్నది. మూడు వందల కోట్ల రూపాయలు పెట్టుకొని కూడా సరిగ్గా ఖర్చు పెట్టకపోతే అది మంచి పద్ధతి కాదు.

మైనర్ ఇరిగేషన్ విషయానికి వస్తే ఈరోజున మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం కూడా వరదలు రావడం ట్యాంకులు తెగిపోవడం జరుగుతున్నది. నీరుపోసిన కట్టలు కూడా తెగిపోయాయని ఓంకార్‌గారు చెప్పారు. ఇలాంటి పరిస్థితికి ఈరోజున రాష్ట్రంలో వున్నది. అది డిపార్ట్‌మెంట్ తప్పో, గవర్నమెంట్ తప్పో అని నేను చెప్పడంలేదు. మొన్న కురిసిన వర్షాలవలన మా జిల్లాలో దగ్గర, దగ్గర చాలా చెరువులు తెగిపోయాయి ఇలాంటి పరిస్థితులలో మనకు మైనర్ ఇరిగేషన్‌కు ఇచ్చిన ఎలోకేషన్ తక్కువగా వున్నది. దానిని పెంచుకోవలసిన అవసరం వున్నది. మైనర్ ఇరిగేషన్ సక్రమమైన మార్గంలో పనిచేస్తే ఈరోజున మన రాష్ట్రంలో ఆహార ఇబ్బంది వుందని సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

ఇక డ్రైనేజ్ విషయానికి వస్తే ఇది మేజర్ కానీ, మైనర్ కానీ చాలా అసంతృప్తిగా వున్నది. ప్రతి సంవత్సరం వరదలు రావడం డ్రైనేజ్ ఇబ్బందుల మూలాన అనేక లక్షల ఎకరాలు మునిగిపోవడం జరుగుతున్నది. డ్రైనేజ్ గురించి బడ్జెట్‌లో ఎలోకేషన్ లేదు. గోదావరి, కృష్ణా డెల్టాలలో ఈ విధమైన ఇబ్బందులు లేకుండా డ్రైనేజ్ చేయటానికి మిషనరీ కొనడానికి దగ్గర, దగ్గర 4 కోట్ల రూపాయలన్నా ఈ రోజున ఎలోకేషన్ పెట్టాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ఈ రోజున ఏరాష్ట్రం అయినా, ఏదేశం అయినా సమృద్ధిగా వుండాలంటే ఎలక్ట్రిసిటీ చాలా అవసరం. ఇది ప్రతివారికి నిత్యావసర వస్తువయిపోయింది. ఇదివరకు పెద్ద పెద్ద భవంతులలో వున్న వారికే తప్ప వేరే వారికి ఎలక్ట్రిసిటీ అవసరం వుండేది కాదు ఆ పరిస్థితి ఈరోజున లేదు. ప్రతి పల్లెటూరిలో ఈరోజు ఎలక్ట్రిసిటీ అవసరం ఎంతయినా, వుంది. ఈవాళ కాంగ్రెస్ పెద్దలు కొంతమంది జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రాష్ట్రంలో సర్‌ప్లస్ ఎలక్ట్రిసిటీ వుండినదని అప్పుడప్పుడు ఉపన్యాసాలు

చెబుతున్నారు. ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఎన్ని మెగావాట్లు విద్యుత్ ఈ రాష్ట్రంలో వుత్పత్తి అయినదో ఒకసారి ఆలోచించమని చెబుతున్నాను. ఆయన అదృష్టం బాగుండి ఆరోజున ఎమర్జెన్సీ రావడం ఏదో జరిగిపోయింది. 35 సంవత్సరాలలో 2 వేల 6 వందల 6 మెగావాట్ల విద్యుత్ వుత్పాదన చేశారు అదే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ 5 సంవత్సరాలలో దగ్గర, దగ్గర వెయ్యి మెగావాట్ల విద్యుత్‌ను వుత్పత్తి చేసుకొన్నాము. విజయవాడ ధర్మల్ పవర్ స్టేషన్ స్టేజ్-టు నుండి రెండు, మూడు సంవత్సరాలలో 400 మెగావాట్ల విద్యుత్‌ను వుత్పత్తి చేసుకొన్నాము. దానిని ఓపన్ చేసుకోడానికి సిద్ధంగా వున్నాము. అదేగాకుండా ఈవాళ ముద్దనూర్‌లో 400 మెగావాట్ల విద్యుత్ వుత్పాదక పవర్ స్టేషన్‌కు ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేశారు. విజయవాడ ధర్మల్ పవర్ స్టేజ్-3 కూడా 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదకత అనుమతి కొరకు కేంద్ర ప్రభుత్వానికి పంపిన విషయం ఒకసారి వారి దృష్టికి తెస్తున్నాము. ఈ విధంగా మేము ఏదో చేశాము తెలుగుదేశ ప్రభుత్వం చేయలేదనేది మంచి పద్ధతి కాదు. ఈవాళ విద్యుద్ వుత్పాదక శక్తి 10 వేల 245 మెగావాట్లు వుంటే 30-3-1988 నాటికి 13 వేల 842 మెగావాట్లు వున్నది. అంటే 35 శాతం ఎక్సెస్ పెంచుకోగలిగాము.

అలాగే హరిజన వాడలలో 19 వేల 963 గ్రామాలకు ఎలక్ట్రిసిటీ సౌకర్యం 1983 వరకు వుంటే 1983వ సంవత్సరంలో 28 వేల 626 గ్రామాలకు ఎలక్ట్రిసిటీ సౌకర్య పెంచుకోగలిగాము. శివారు గ్రామాలు చూస్తే ఇంతకు క్రితం 8 వేల 121 మెగావాట్ల విద్యుత్ వుంటే ఈవాళ 13 వేల 643 మెగావాట్ల విద్యుత్ అంటే 63 శాతం ఈ విధంగా పెంచుకోగలిగాము. రాష్ట్రంలో ప్లాంట్ లోడ్ వుత్పాదన శక్తి తీసుకొంటే 1982-83వ సంవత్సరంలో 51 శాతం మనరాష్ట్రంనందు వుంటే భారత దేశంలో 49 సాతం, 1987-88వ సంవత్సరంలో మన రాష్టంలో 16.2 శాతం వుంటే, భారతదేశంలో 56.5 శాతం వున్నది. ఈవిధంగా ఎలక్ట్రిసిటిలో ఎంతో అభివృద్ధి చెందాము. ఈవిషయంలో ఎలక్ట్రిసిటీ బోర్డు కూడా చిత్తశుద్ధితో పని చేస్తున్నది. విజయవాడ ధర్మల్ పవర్ స్టేషన్ 1987వ సంవత్సరంలో విద్యుత్ వుత్పాదన శక్తి పెంచినందుకు నగదు బహుమతి వచ్చింది. అదే విధంగా కొత్తగూడెం ధర్మల్ పవర్ స్టేషన్‌కు రెండు పర్యాయములు బహుమతి వచ్చింది. ధర్మల్ విద్యుత్, హైడ్రో విద్యుత్ రెండు లెక్క చూసుకుంటే మన రాష్ట్రంలో హైడ్రో విద్యుత్ 67 శాతం వుంటే, ధర్మ విద్యుత్ 33 శాతం వుంది. కానీ ఇది చేసింది ఎవరు? ఆ రోజు ఉన్న కాంగ్రెస్ గవర్నమెంటు చేసిందా? నాలుగు సంవత్సరాలనుంచి వర్షాలులేక నదులు నిండకపోవడం మూలాన కొంత కరెంటు కోత వున్నది. అదే నదులు నిండి వుంటే కరెంటు కోత మనకు వచ్చే అవసరం వుండేది కాదని నవినయంగా మనవి చేస్తున్నాను. ఈ రోజున సూపర్ ధర్మల్ పవర్ స్టేషన్ లెక్కకు వస్తే మన దగ్గర రామగుండంలో సూపర్ ధర్మల్ పవర్ స్టేషన్ ఉంది. అక్కడ దగ్గర,దగ్గర ఆరువందల మెగావాట్ల విద్యుత్ వుత్పత్తి జరుగుతూ వున్నది. దానిలో మన రాష్ట్రానికి ఇచ్చేది 162

మెగావాట్లు, తమిళనాడు రాష్ట్రానికి 132 మెగావాట్లు ఇస్తున్నారు. తమిళనాడులో కల్పాక విద్యుత్ కేంద్రము వున్నది. అక్కడ 450 మెగావాట్ల విద్యుత్ వుత్పత్తి అయితే వా 300 మెగావాట్లు వాడుకొని మన రాష్ట్రానికి 40 మెగావాట్ల విద్యుత్‌ను ఇస్తున్నార ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం మన ప్రభుత్వం పైన సవితితల్లి ప్రేమ చూపిస్తున్న

మిస్టర్ డిప్యూటి స్పీకర్:- ఇంతటితో ఈ సమావేశమును వాయిదా వే

(సభ తిరిగి బుధవారము 10 జూలై 1988, ఉదయం 8-30 గం॥లకు సమావేశమగుట మ॥ 1-40 గం॥లకు వాయిదాపడినది)